
'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 171

SUNDAY Special | ఆదివారం 10-9-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


మొరాకోలోని మర్రకేశ్‌లో ఇల్లు కూలిపోవడంతో విలపిస్తున్న మహిళ

వణికిన మొరాకో

7లో

మొరాకో దేశాన్ని భారీ భూకంపం వణికించింది. శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన భూప్రకంపనలతో గాఢ నిద్రలో ఉన్న జనం ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి, వీధుల్లోకి పరుగులు తీశారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదవ్వగా.. మర్రకేశ్ నగరంలో చారిత్రక కట్టడాలు సహా వందలాది భవనాలు నేల మట్టమయ్యాయి. 1,000 మందికి పైగా ప్రజలు మృతి చెందారు. 600 మందికి పైగా గాయపడ్డారు.

A1 చంద్రబాబు అరెస్ట్

'స్కిల్' కుంభకోణంలో అరెస్ట్ చేసిన సీఐడీ.. కేసు దర్యాప్తును తప్పుదారి పట్టించే అవకాశాలున్నందుకే..

నంద్యాల నుంచి రోడ్డు మార్గంలో విజయవాడకు బాబు తరలింపు

తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారణ.. ఏమాత్రం విచారణకు సహకరించని చంద్రబాబు

'తెలియదు.. గుర్తు లేదు.. మర్చిపోయాను' అంటూ దాటవేత

3లో

సీఐడీ కార్యాలయంలో బాబుతో అరగంట పాటు కుటుంబ సభ్యుల భేటీ

నేడు న్యాయస్థానంలో హాజరు పరచనున్న సిట్ అధికారులు


గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో చంద్రబాబును విచారిస్తున్న సీఐడీ బృందం

14 ఏళ్లు ముఖ్యమంత్రి.. మరో 14 ఏళ్లు ప్రతిపక్షనేత.. మొత్తంగా 40 ఏళ్ల రాజకీయ జీవితం... కనుసన్నలతో రాజకీయాలను, రాజ్యాంగ వ్యవస్థలను శాసించగలరని సన్నిహితులు కీర్తించే నాయకుడు.. మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు. ఏలేరు కుంభకోణం మొదలు ఎన్నో అవినీతి ఆరోపణలు.. రెండెకరాల నుంచి రూ.రెండు లక్షల కోట్లకు ఆస్తులు పెరిగాయన్న విమర్శలు.. ఎన్నో కేసులు.. స్టేలు.. ఎన్నడూ కోర్టుమెట్లెక్కిందే లేదు.... అరదండాలు ఆయన అరచేతులను తాకలేదు... కానీ చట్టం ఎవరికీ చుట్టం కాదు.. అది తన పని తాను చేసుకుపోతుంది. నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క చిన్న గాలివానకే కూలిపోయినట్లు.. సప్త సముద్రాలను ఈదిన గజ ఈతగాడు చిన్న గుంతలో పడి ప్రాణాలొదిలినట్లు.. ఓ చిన్న స్కామ్‌లో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు.

ఆయన ఎదుర్కొన్న ఆరోపణలతో పోలిస్తే ఇది సముద్రంలో ఇసుకరేణువంత... ఆయన ఆస్తులలో 0.0000001 శాతం కూడా లేనంత.. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన కుంభకోణమిది. అధికారులు వారిస్తున్నా కాదని రూ.371 కోట్ల ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా చంద్రబాబు షెల్ కంపెనీలకు తరలించారు. కమీషన్లు పోను తిరిగి రూ.241 కోట్లు చంద్రబాబుకు చేరాయి. స్పష్టమైన ఆధారాలు దొరకడంతో చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. మాజీ సీఎం కావడంతో పటిష్టమైన భద్రత మధ్య హెలికాప్టర్‌లో నంద్యాల నుంచి విజయవాడకు తీసుకురావాలని అధికారులు భావించినా రోడ్డుమార్గంలో.. అదీ తన కాన్వాయ్‌లో వస్తానని చంద్రబాబు పట్టుబట్టారు. అదేం విచిత్రమో.. వలయంలా నిలబడి తనకు రక్షణ కల్పిస్తారని భావించిన ప్రజలు, నిరసనలతో దారిపొడవునా బోలెడంత ప్రచారానికి పనికివస్తారనుకున్న పార్టీ శ్రేణులు ముఖం చాటేయడం అరెస్టును మించిన షాక్‌కు బాబును గురిచేసింది. విజయవాడ చేరుకున్న అనంతరం సీఐడీ కార్యాలయంలో బాబును అధికారులు విచారిస్తున్నారు. ఆదివారం ఉదయం ఆయనను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశముందని తెలుస్తోంది.

ఏపీ ఎస్‌ఎస్‌డీసీ కుంభకోణం కేసులో నిందితులు

- ఏ–1 చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి
- ఏ–2 కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రి
- ఏ–3 గంటా సుబ్బారావు, టీడీపీ ప్రభుత్వంలో ఏపీఎస్‌ఎస్‌డీసీ ఎండీ–సీఈవో
- ఏ–4 కె.లక్ష్మీ నారాయణ, రిటైర్డ్ ఐఏఎస్, ఏపీఎస్‌ఎస్‌డీసీ సలహాదారు
- ఏ–5 నిమ్మగడ్డ వెంకట కృష్ణ ప్రసాద్, మాజీ ఓఎస్డీ, ఏపీఎస్‌ఎస్‌డీసీ
- ఏ–6 అపర్ణ ఉపాధ్యాయుల, ఐఏఎస్, టీడీపీ ప్రభుత్వంలో ఏపీఎస్‌ఎస్‌డీసీ డిప్యూటీ సీఈవో
- ఏ–7 ప్రతాప్ కుమార్ కర్, టీడీపీ ప్రభుత్వంలో ఫైనాన్సియల్ ఆఫీసర్, ఏపీఎస్‌ఎస్‌డీసీ
- ఏ–8 సుమన్ బోస్, సీమెన్స్ ఇండియా మాజీ ఎండీ
- ఏ–9 జీవీఎస్ భాస్కర్ ప్రసాద్, ఏపీఎస్‌ఎస్‌డీసీ ప్రాజెక్ట్ హెడ్
- ఏ–10 వికాస్ వినాయక్ కన్వేల్కర్, డిజైన్‌టెక్ ఎండీ

వీరితోపాటు మొత్తం 40మందిని నిందితులుగా పేర్కొన్నారు.



బాబు చేసింది పెద్ద నేరమే!

ప్రజా సేవకుడు చేయకూడని నేరాలు చేసిన చంద్రబాబు!

11 ఐపీసీ సెక్షన్లు, రెండు పీసీ చట్టాల కింద సీఐడీ కేసు

నేరం నిరూపణ అయితే 7 నుంచి 25 ఏళ్ల జైలు శిక్ష, భారీ జరిమానా

2లో

'షెల్' మింగిన 'స్కిల్'

- 'స్కిల్' స్కాం కర్త, క్రియ, కర్మ బాబే.. ప్రాజెక్ట్ రూపకల్పన నుంచి లూటీ దాకా అంతా ఆయనే
- సీమెన్స్‌కి తెలియకుండానే ఆ కంపెనీ పేరుతో తెరపైకి
- రూ.370 కోట్ల ప్రాజెక్ట్ రూ.3,300 కోట్లకు పెంపు
- ఉన్నతాధికారుల అభ్యంతరాలను బేఖాతర్ చేస్తూ నిధుల విడుదల
- షెల్ కంపెనీల ద్వారా బాబు ఇంటికి రూ.241 కోట్లు
- ఇప్పటికే నిర్ధారించిన ఈడీ, కాగ్

2లో

రూ.6 లక్షల కోట్లు

అక్రమార్జనతో ఎదిగిన బాబు

ఏలేరు నుంచి స్కిల్ స్కాం వరకు ప్రజాధనం దోపిడీ

రాజకీయ అరంగేట్రం నుంచే 'మేత'కు మరిగిన నేత

'స్కాం'ల కోసమే స్కీంలు ప్రవేశ పెట్టిన ఘనత

8లో



కుట్రదారుడు చంద్రబాబే



- మీడియాతో సీఐడీ అదనపు డీజీ సంజయ్
- కొల్లగొట్టిన నిధులు షెల్ కంపెనీల ద్వారా ఆయనకే చేరాయి.. సాక్షులను బెదిరించి కేసును ప్రభావితం చేసే అవకాశం
- ఇప్పటికే సీఐడీ నోటీసులు అందుకున్న ముగ్గురు పరారీ.. ఇది పదేళ్లు జైలు శిక్ష పడే నాన్ బెయిలబుల్ కేసు.. కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉంది.. స్కాంలో లోకేశ్ పాత్ర ఉంది.. ఆయన్నూ విచారిస్తాం
- విచారణ కోసం విదేశాలకు ప్రత్యేక బృందాలు

3లో

లోకేశ్ హైడ్రామా

తన తండ్రి చంద్రబాబును చూడటానికి విజయవాడ వెళ్తానని పట్టు

రాజోలు మండలం పొదలాడలో రోడ్డుపై బైఠాయింపు

ఎస్కార్ట్‌తో విజయవాడకు తరలింపు

- వివరాలు 14లో

నోటీసులిచ్చాకే బాబు అరెస్టు



హోం మంత్రి తానేటి వనిత స్పష్టీకరణ

14లో

సూత్రధారి అతడే..



బలమైన సాక్ష్యాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది: సజ్జల రామకృష్ణారెడ్డి

11లో

డ్రామా.. డీలా

బాబు తరఫున ఖరీదైన న్యాయవాది

టీడీపీ ప్రత్యేక విమానాలు

కదిలిన అవినీతి పునాది

మరిన్ని కథనాలు 2,3,8,9,10,11లో

శాంతి, సౌభాగ్యం

జీ20 సదస్సులో 'న్యూఢిల్లీ జీ20 సమ్మిట్ లీడర్స్ డిక్లరేషన్'

ఏకాభిప్రాయంతో ఆమోదించిన కూటమి సభ్య దేశాలు

కూటమి దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞతలు

ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని 'తీర్మానం' పిలుపు

సమస్యలకు యుద్ధాలే పరిష్కారం కాదని స్పష్టీకరణ

అణ్వాయుధాలను ప్రయోగిస్తామని బెదిరించడం గర్హనీయమని వెల్లడి

న్యూఢిల్లీ: ప్రపంచంలోని శక్తివంతమైన దేశాలతో కూడిన జీ20 కూటమికి ఈ ఏడాది సారథ్యం వహిస్తున్న భారత్‌కు ప్రశంసనీయమైన విజయం దక్కింది. శనివారం ఢిల్లీలో ప్రారంభమైన జీ20 శిఖరాగ్ర సదస్సులో, ప్రపంచ శాంతి, సౌభాగ్యమే ధ్యేయంగా వివిధ కీలక అంశాలతో కూడిన 'న్యూఢిల్లీ జీ20 సమ్మిట్ లీడర్స్ డిక్లరేషన్'కు కూటమి సభ్యదేశాల ఆమోదం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. డిక్లరేషన్‌పై కూటమి దేశాల మధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైందని, వెంటనే ఆమోదం పొందిందని

మిగతా 7వ పేజీలో ▶

చరిత్ర సృష్టించాం: మోదీ

జీ20 సదస్సులో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం ద్వారా చరిత్ర సృష్టించామని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకారం అందించిన కూటమి దేశాల అధినేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మరింత ఉత్తమమైన, సౌభాగ్యవంతమైన, సామరస్యపూర్వమైన భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పనిచేయాలని తాము ప్రతిజ్ఞ చేసినట్లు వివరించారు.

చారిత్రక ఎఫ్‌టీఏ కోసం చర్యలు వేగవంతం

- మోదీ, సునాక్ అంగీకారం
- ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

అపనమ్మకాన్ని తొలగిద్దాం

పరస్పర విశ్వాసాన్ని పాదుగొల్పుదాం

జీ20 సదస్సులో అగ్రరాజ్యాధినేతలకు ప్రధాని మోదీ పిలుపు

6లో



ఢిల్లీలో జీ20 సదస్సులో నిర్వహించిన గ్లోబల్ బయో ఫ్యూయెల్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో సింగపూర్ ప్రధాని లీ హీన్ లూంగ్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, ఇటలీ ప్రధాని గియోర్గియా మెలోని, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో, అర్జెంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్, యూఏఈ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లాతో భారత ప్రధాని మోదీ


బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో మోదీ


ఇటలీ ప్రధాని మెలోనితో మోదీ కరచాలనం


ప్రపంచ జీవ ఇంధనాల కూటమి

పెట్రోల్‌లో 20% ఇథనాల్ బ్లెండింగ్ చేసుకోవాలి: మోదీ

6,7లో

జీ20లో లేపాక్షి స్టాల్..

'అశోక స్తూపం' లేఖనాలను ఉటంకిస్తూ..



క్లుప్తంగా...

చంద్రబాబు తరఫున ఖరీదైన న్యాయవాది

ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు లూథ్రా బృందం


చంద్రబాబు కేసును వాదించడానికి వచ్చిన సిద్ధార్థ్ లూథ్రా

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టైన మాజీ సీఎం నారా చంద్రబాబు తన తరఫున ఏసీబీ కోర్టులో వాదనలు వినిపించేందుకు దేశంలోనే అత్యంత ఖరీదైన, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాను నియమించుకున్నారు. శనివారం లూథ్రా బృందాన్ని ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు తీసుకొచ్చారు. దేశంలోని అగ్రశ్రేణి, అత్యంత ఖరీదైన న్యాయవాదుల్లో లూథ్రా ఒకరు. ఢిల్లీ వెలుపల ప్రాంతాల్లో కేసులు వాదించేందుకు ఆయనకు రోజుకు రూ.1.50 కోట్లు వరకు ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. దీనికి అదనంగా ప్రత్యేక విమానం, లగ్జరీ కారు, స్టార్‌హోటల్‌లో బస సౌకర్యాలు కల్పించాలి. ఇటీవల చంద్రబాబుకు సంబంధించి కేసులను తరచూ లూథ్రానే వాదిస్తుండటం గమనార్హం. అమరావతి భూములు, ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు తరఫున లూథ్రానే వాదనలు వినిపించారు.

టీడీపీ ప్రత్యేక విమానాలు ఏర్పాటు

బాబుకు మద్దతు పలికేందుకు ఎవరొచ్చినా అవి రెడీ

సాక్షి, అమరావతి : స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతి కేసులో చంద్రబాబు అరెస్టయిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రత్యేక విమానాలు సిద్ధంచేసింది. రూ.కోట్ల ఖర్చుతో అప్పటికప్పుడు మూడు ప్రత్యేక విమానాలు సిద్ధంచేయగా చివరి నిమిషంలో ఒకటి రద్దయింది. చంద్రబాబుకు మద్దతు పలికేందుకు హైదరాబాద్, ఢిల్లీ నుంచి ఎవరు విజయవాడ వస్తామన్నా ప్రత్యేక విమానాలు ఏర్పాటుచేస్తోంది. ఆయన బెయిల్ పిటిషన్‌పై వాదించేందుకు ఢిల్లీ నుంచి సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా బృందాన్ని ఆఘమేఘాల మీద గన్నవరం ఎయిర్‌పోర్టుకు తీసుకొచ్చారు. ఈ విమానం కోసం భారీగా ఖర్చుచేసింది. అలాగే.. బాలకృష్ణ, ఆయన కుమార్తె, చంద్రబాబు కోడలు బ్రాహ్మణి హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ విజయవాడ వస్తాననగానే ఆయన కోసం హైదరాబాద్‌లో ప్రత్యేక విమానాన్ని సిద్ధంచేశారు. కానీ, శాంతిభద్రతల సమస్య వస్తుందనే ఉద్దేశంతో అనుమతి నిరాకరించడంతో ఆ విమానం రాలేదు. ఆదివారం పలువురు ప్రముఖులు రావడానికి టీడీపీ మరికొన్ని విమానాలను బుక్ చేసినట్లు తెలిసింది. నంద్యాలలో అరెస్టయినప్పుడు హెలికాప్టర్‌లో విజయవాడ తీసుకెళ్తామని పోలీసులు చెప్పినా.. రోడ్డు మార్గంలో వెళ్తే పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజలు దారి పొడవునా వస్తారని ఆశించి రోడ్డు మార్గంలో సొంత వాహనంలో వస్తానని చెప్పి అలాగే వచ్చిన చంద్రబాబు.. తన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు రావడానికి మాత్రం ప్రత్యేక విమానాలు ఏర్పాటుచేస్తూ కోట్ల రూపాయల డబ్బును నీళ్లప్రాయంలా ఖర్చుచేయడంపై రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

‘షెల్’ మింగిన ‘స్కిల్’

- ‘స్కిల్’ డెవలప్‌మెంట్ స్కామ్ కర్త, క్రియ, కర్మ చంద్రబాబే
- ప్రాజెక్ట్ రూపకల్పన నుంచి లూటీ దాకా అంతా ఆయనే
- సీమెన్స్‌కి తెలియకుండానే ఆ కంపెనీ పేరుతో తెరపైకి ప్రాజెక్ట్
- రూ.370 కోట్ల ప్రాజెక్ట్ అడ్డగోలుగా రూ.3,300 కోట్లకు పెంపు
- ఉన్నతాధికారుల అభ్యంతరాలను బేఖాతర్ చేస్తూ నిధుల విడుదల
- షెల్ కంపెనీల ద్వారా బాబు ఇంటికి చేరిన రూ.241 కోట్లు
- ఈ అక్రమాలను ఇప్పటికే నిర్ధారించిన ఈడీ, కాగ్




సాక్షి, అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ అంతా మాజీ సీఎం చంద్రబాబేనని రుజువైంది. అడ్డగోలుగా ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు సీమెన్స్ కంపెనీకి తెలియకుండా, ఆ కంపెనీ ముసుగులో ప్రాజెక్టును రూపొందించారు. అందుకోసం రూ.370 కోట్ల ప్రాజెక్ట్‌ను చంద్రబాబే స్వయంగా ఏకంగా రూ.3,300 కోట్లకు పెంచేయడం గమనార్హం. అనంతరం తన బినామీ ముఠాతో కథ నడిపించి షెల్ కంపెనీల ద్వారా ప్రజాధనాన్ని లూటీ చేశారు. ఒప్పందంలో చెబుతున్నట్లుగా సీమెన్స్ కంపెనీ తన 90 శాతం వాటాలో ఒక్క రూపాయి కూడా చెల్లించకపోయినా 10 శాతం ప్రభుత్వ వాటా కింద రూ.371 కోట్లను అడ్డగోలుగా చెల్లించేలా చంద్రబాబే ఆదేశించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని ఉన్నతాధికారులు వారించి ఏకంగా నోట్ ఫైళ్లలోనే అభ్యంతరం తెలిపినా బేఖాతర్ చేస్తూ షెల్ కంపెనీలకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. అనంతరం ఆ నిధులు వివిధ షెల్ కంపెనీల ద్వారా హైదరాబాద్‌లోని చంద్రబాబు బంగ్లాకే చేరిపోయాయి. ఈ మొత్తం అవినీతి బాగోతంలో చంద్రబాబు సర్వం తానై వ్యవహరించినట్లు నిర్ధారణ అయింది. 40 ఇయర్స్ ఇండస్ట్రీ, నిప్పులా బతికానంటూ తరచూ చెప్పుకునే చంద్రబాబు అవినీతి వ్యవహారాలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

విద్యా శాఖ స్థానంలో ఏపీఎస్ఎస్‌డీసీ

2014లో అధికారంలోకి రాగానే ప్రజాధనాన్ని కొల్లగొట్టటాన్నే చంద్రబాబు లక్ష్యంగా చేసుకున్నారు. డిజైన్ టెక్ కంపెనీకి చెందిన సంజయ్ దంగాను పిలిపించుకుని యువతకు నైపుణ్యాల శిక్షణ పేరిట ఉత్తుత్తి ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ముసుగులో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. వాస్తవానికి సీమెన్స్ కంపెనీకి ఈ ప్రాజెక్టు గురించి ఏమాత్రం తెలియదు. భారత్‌లో ఆ కంపెనీ ఎండీగా ఉన్న సుమన్ బోస్, డిజైన్‌టెక్ ఎండీ వికాస్ వినాయక్ కన్విల్కర్ సహ కారంతో చంద్రబాబు అక్రమాలకు తెర తీశారు. మొదట విద్యా శాఖ ద్వారా సీమెన్స్ కంపెనీ పేరుతో 2014 ఆగస్టులో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆమేరకు జీవో జారీ చేశారు. అయితే అడ్డగోలుగా నిధులు కొల్లగొట్టడానికి కనీసం కేబినెట్ ఆమోదం కూడా లేకుండానే చంద్రబాబు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్‌డీసీ)ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏపీఎస్ఎస్‌డీసీతో సీమెన్స్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకున్నట్టు మభ్యపుచ్చారు.


GOVERNMENT OF ANDHRA PRADESH ABSTRACT
SKILL DEVELOPMENT, ENTREPRENEURSHIP & INNOVATION (SKILLS) DEPARTMENT
ORDER:

ఏపీఎస్ఎస్‌డీసీ - డిజైన్‌టెక్ ఒప్పందాన్ని ఖరారు చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జీవో




అడ్డగోలుగా ప్రజాధనం కొల్లగొట్టేందుకు వీలుగా సీమెన్స్ కంపెనీ ముసుగులో చంద్రబాబు రూపొందించిన ఏపీఎస్ఎస్‌డీసీ - డిజైన్ టెక్ ఒప్పందం


సీమెన్స్-డిజైన్ టెక్ కంపెనీకి నిధుల విడుదల నిబంధనలు విరుద్ధం అని అభ్యంతరం వ్యక్తం చేస్తూ నోట్ ఫైల్ లో పేర్కొన్న ఆర్థిక శాఖ అధికారులు. కానీ అప్పటి సీఎం చంద్రబాబు ఆదేశాలతో నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు.

నాడే గుట్టు రట్టు.. ఫైళ్లు మాయం

టీడీపీ హయాంలోనే 2018లో ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణం గుట్టు రట్టైంది. కేంద్ర జీఎస్టీ అధికారులు పుణెలోని పలు షెల్ కంపెనీల్లో సోదాలు చేసి భారీగా నకిలీ ఇన్వాయిస్‌లను గుర్తించారు. వాటిలో ఏపీఎస్ఎస్‌డీసీకి సరఫరా చేసిన నకిలీ ఇన్వాయిస్‌లను గుర్తించడంతో ఏపీ ఏసీబీ అధికారులకు సమాచారమిచ్చారు. అయితే దీనిపై విచారణ చేయకుండా ఏసీబీని చంద్రబాబు అడ్డుకున్నారు. ఆ వెంటనే ఏపీఎస్ఎస్‌డీసీ ఆఫీసులో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫైళ్లను మాయం చేశారు.

రూ.370 కోట్ల నుంచి రూ.3,300 కోట్లకు పెంచేసి..

సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఇతర అంశాల ఇన్వాయిస్‌లు, ప్రాథమిక నివేదిక ప్రకారం ఈ ప్రాజెక్టు విలువ రూ.370 కోట్లు మాత్రమే. బాబు దీన్ని అమాంతం రూ.3,300 కోట్లకు పెంచేసి ఆ మేరకు నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూరిస్తే సీమెన్స్, డిజైన్‌టెక్ 90 శాతం నిధులు పెట్టుబడి పెట్టేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు 2015 జూన్ 30న ఉత్తర్వులిచ్చారు.

అంతా బాబు ముఠానే..

ఈ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు బినామీలు, సన్నిహితులే అంతా తామై వ్యవహరించారు. ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్‌గా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, చంద్రబాబు సన్నిహితుడు కే. లక్ష్మీనారాయణ, ఎండీ గంటా సుబ్బారావు ఇందులో కీలకంగా వ్యవహరించారు. గంటా సుబ్బారావుకు ఏకంగా ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ-సీఈవో పోస్టుతోపాటు ఉన్నత విద్యా శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ - ఇన్నోవేటివ్ కార్పొరేషన్ కార్యదర్శి, ముఖ్యమంత్రికి ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా ఏకంగా నాలుగు పోస్టులను కట్టబెట్టారు. తద్వారా ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఎలాంటి పాత్ర లేకుండా గంటా సుబ్బారావుతో నేరుగా నిధులు మంజూరు ప్రక్రియ కొనసాగించేలా పథకం రచించారు. అనంతరం సీమెన్స్ కంపెనీ సీనియర్ డైరెక్టర్ జీవీఎస్ భాస్కర్ సతీమణి, యూపీ క్యాడర్ ఐఏఎస్ అధికారి అపర్ణను ఏపీఎస్ఎస్‌డీసీ డిప్యూటీ సీఈవోగా నియమించారు. ఇది పరస్పర ప్రయోజనాల విరుద్ధ చట్టానికి విరుద్ధమైనా సరే చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదు.

నో రూల్స్... ‘ఏఐ’.. రూ.371 కోట్లు ఇచ్చేయండి

ఒప్పందంలో చెబుతున్నట్లుగా సీమెన్స్ కంపెనీ తన వాటా 90 శాతంలో ఒక్కరూపాయి కూడా ఇవ్వకుండానే ఏపీఎస్ఎస్‌డీసీ తన వాటా కింద జీఎస్టీ కలిపి డిజైన్ టెక్ కంపెనీకి రూ.371 కోట్ల విడుదలకు ప్రతిపాదనలు పంపింది. దీనిపై అప్పటి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీవీ రమేశ్, ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సునీత అభ్యంతరం తెలిపారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఏర్పడిన ఏపీఎస్ఎస్‌డీసీ తరఫున నిధులు ఎలా మంజూరు చేస్తామని పీవీ రమేశ్ తన నోట్ ఫైల్‌లో పొందుపరిచారు. సీమెన్స్, డిజైన్‌టెక్ కంపెనీలు ఒక్క రూపాయి కూడా వెచ్చించకుండా ప్రభుత్వం తన వాటా రూ.371 కోట్లు ఎందుకు చెల్లించాలని సునీత లిఖితపూర్వకంగా అభ్యంతరం తెలిపారు. ఇంత పెద్ద ప్రాజెక్టును ముందు ఏదో ఒక జిల్లాలో పైలట్‌గా అమలుచేసి తరువాత నిర్ణయం తీసుకోవాలన్నారు. అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు కూడా నిధులు విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఉన్నతాధికారుల అభ్యంతరాలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోలేదు. గంటా సుబ్బారావు చెప్పినట్లుగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావును ఆదేశించారు. దీంతో నోట్ ఫైళ్లలో సీఎం కాలమ్‌లో ‘ఏఐ’ (ఆఫ్టర్ ఇష్యూ..) అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోట్ చేశారు. నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారని, నిధులు విడుదల చేసిన తరువాత ఆ ఫైల్‌ను సీఎంకు పంపించాలని పేర్కొన్నారు. అదే విషయాన్ని పీవీ రమేశ్ ఆర్థిక శాఖ కార్యదర్శి సునీతకు తెలియచేశారు. నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించినట్లుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తనతో చెప్పారని, గంటా సుబ్బారావు తనను వచ్చి కలిశారని పేర్కొన్నారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా డిజైన్ టెక్ కంపెనీకి రూ.371 కోట్లను మంజూరు చేశారు.

షెల్ కంపెనీల ద్వారా బాబు బంగ్లాకు

డిజైన్ టెక్‌కు చెల్లించిన రూ.371 కోట్లలో సాఫ్ట్‌వేర్ కొనుగోలు కోసం రూ.56 కోట్లు చెల్లించారు. మిగతా రూ.315 కోట్లను షెల్ కంపెనీల ద్వారా బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి వివిధ దశల్లో అక్రమంగా తరలించారు. ప్రతి దశలోనూ షెల్ కంపెనీల సృష్టికర్తలు, దళారుల కమీషన్లు పోనూ చంద్రబాబుకు రూ.241 కోట్లు చేర్చారు.

దర్యాప్తు చేపట్టిన ఈడీ..

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టడం గమనార్హం. షెల్ కంపెనీల బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించాక సింగపూర్‌కు ఎలా వెళ్లాయి..? తిరిగి దేశంలోని ఏ ఖాతాలకు వచ్చాయనే విషయాన్ని గుర్తించింది. ఇప్పటికే రూ.70 కోట్లను హవాలా మార్గంలో తరలించినట్టు నిర్ధారించింది. డిజైన్ టెక్‌కు చెందిన రూ.31.20 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఈడీ ఇటీవల జప్తు చేసింది. చంద్రబాబు సన్నిహితులు, ఆ కుంభకోణంతో ప్రమేయమున్న షెల్ కంపెనీల ప్రతినిధులు మొత్తం 26 మందికి నోటీసులు జారీ చేసి పలువురిని విచారించింది. ఇప్పటికే సౌమ్యాద్రి శేఖర్ బోస్ అలియాస్ సుమన్ బోస్ (సీమెన్స్ కంపెనీ మాజీ ఎండీ), వికాస్ ఖన్విల్కర్ (డిజైన్ టెక్ కంపెనీ ఎండీ), ముకుల్‌చంద్ర అగర్వాల్ (స్కిల్లర్ కంపెనీ ప్రతినిధి), సురేశ్ గోయల్(చార్టెడ్ అకౌంటెంట్)లను అరెస్టు చేసింది.

కడిగిపారేసిన కాగ్

రాజ్యాంగబద్ధ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్(కాగ్) కూడా బాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నిర్ధారించింది. ఆ ప్రాజెక్టులో రూ.355 కోట్ల మేర ఖజానాకు గండి పడిందని పేర్కొంది. వాస్తవ లెక్కల ప్రకారం ప్రాజెక్ట్ విలువను రూ.370 కోట్లుగా చూపించి ఉంటే ప్రభుత్వం తన వాటాగా రూ.33 కోట్లే విడుదల చేయాలి. అయితే అంచనాలను అమాంతం పెంచేసి రూ.3,300 కోట్లుగా చూపించి ప్రభుత్వ వాటా 10 శాతంతోపాటు జీఎస్టీ, ఇతర అంశాలను కలిపి ఏకంగా రూ.371 కోట్లు విడుదల చేశారు. రూ.333 కోట్లు కొల్లగొట్టారు. ప్రాజెక్టు మొదలు కాకుండానే నిధులను విడుదల చేయడంతో ప్రభుత్వం రూ.22 కోట్ల వడ్డీ రూపంలో రావాల్సిన ఆదాయాన్ని కోల్పోయింది. వెరసి ప్రభుత్వ ఖజానాకు రూ.355 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ తెలిపింది.

- ప్రజాధనాన్ని షెల్ కంపెనీల ద్వారా తరలించిన దాంట్లో ఇదొక భాగం మాత్రమే
- వివిధ కంపెనీలోకి డబ్బు ప్రవాహం ఇలా..

ఏపీఎస్ఎస్‌డీసీ రూ.371.25 కోట్లు
↓
డిజైన్ టెక్ రూ.371.25 కోట్లు
↓
పీవీఎస్‌పీ రూ.238.29 కోట్లు | ఏసీఐ (షెల్ కంపెనీ) రూ.1.19 కోట్లు
↓

ఏసీఐ (షెల్ కంపెనీ) రూ.56 కోట్లు	నాలెడ్జ్ పోడియం (షెల్) రూ.45.28 కోట్లు
ఈటీఏ (షెల్) రూ.14.12 కోట్లు	పత్రిక్ (షెల్) రూ.3.13 కోట్లు
ఐటీ స్మిత్ (షెల్) రూ.3.13 కోట్లు	భారతీయ గ్లోబల్ (షెల్) రూ.3.13 కోట్లు
ఇన్‌వెబ్ (షెల్) రూ.1.56 కోట్లు	పోలారిస్ (షెల్) రూ.2.2 కోట్లు
కాడెన్స్ పార్ట్‌నర్స్ రూ.12 కోట్లు	విదేశీ కంపెనీలు రూ.3.22 కోట్లు
ఇతర కంపెనీలు రూ.84.5కోట్లు	

ఉప్పందించిన పుణె సామాజిక కార్యకర్త

2019లో పుణెకి చెందిన ఓ సామాజిక కార్యకర్త ఈ కుంభకోణం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించింది. సిట్ దర్యాప్తులో చంద్రబాబు అవినీతి బాగోతం అంతా బట్టబయలైంది. ఈ క్రమంలో జర్మనీలోని సీమెన్స్ కంపెనీ ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించగా అసలు తమకు ఆ ప్రాజెక్టు గురించే తెలియదని స్పష్టం చేసింది. ఆ వెంటనే సీమెన్స్ కంపెనీ భారత్‌లోని తమ ఎండీ సుమన్ బోస్‌ను పదవి నుంచి తొలగించింది. ఎండీ, డైరెక్టర్ల పేర్లు, హోదాలు ఒప్పంద పత్రాల్లో పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఫోరెన్సిక్ నివేదికలు వెల్లడించడం గమనార్హం. డిజైన్ టెక్, ఇతర షెల్ కంపెనీల ద్వారా సాగించిన కుంభకోణాన్ని కూడా సిట్ అధికారులు ఛేదించారు. ఆ కంపెనీల బ్యాంకు ఖాతాలు, నగదు బదిలీ వ్యవహారాలకు సంబంధించి కీలక ఆధారాలు సేకరించారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులు చెల్లింపులో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని నోట్ ఫైళ్ల ద్వారా నిర్ధారించారు. ఈ కేసులో కీలక సాక్షులైన ఐవైఆర్ కృష్ణారావు, పీవీ రమేశ్, సునీత తదితరులు చంద్రబాబు ఆదేశాలతోనే నిబంధనలకు విరుద్ధంగా నిధులను విడుదల చేసినట్లు వాంగ్మూలం ఇచ్చారు. నిధుల తరలింపులో నారా లోకేశ్ కీలక భూమిక పోషించినట్లు కూడా వెల్లడైంది. ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణానికి కర్త కర్మ క్రియ అంతా చంద్రబాబే అన్నది నిర్ధారణ అయింది. మొదటి ఎఫ్ఐఆర్‌లో లేనప్పటికీ అందుకే తుది చార్జ్‌షీట్‌లో చంద్రబాబును ఏ-1గా పేర్కొంటూ సిట్ కేసును పకడ్బందీగా నమోదు చేసింది. చంద్రబాబుతోసహా ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసింది.

చంద్రబాబు అవినీతి నెట్‌వర్క్ ఇదీ..

- గత ప్రభుత్వం పుణేకు చెందిన డిజైన్ టెక్ కంపెనీకి రూ.371 కోట్లు చెల్లించింది.
- డిజైన్ టెక్ కంపెనీ నుంచి పుణెలోని పీవీఎస్‌పీ అనే షెల్ కంపెనీకి రూ.238.29 కోట్లు, ఢిల్లీలోని ఏసీఐ కంపెనీకి రూ.2.71 కోట్లు అంటే మొత్తం రూ.241 కోట్లు తరలించారు.
- పీవీఎస్‌పీ కంపెనీ నుంచి మళ్లీ ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్‌లో ఉన్న వివిధ షెల్ కంపెనీలతోపాటు దుబాయ్, సింగపూర్‌లోని కంపెనీలకు నిధుల తరలింపు ఇలా సాగింది...

ఏసీఐ: రూ.56 కోట్లు
నాలెడ్జ్ పోడియమ్: రూ.45.28 కోట్లు
ఈటా: రూ.14.1 కోట్లు
పాట్రిక్స్: రూ.3.13 కోట్లు
ఐటీ స్మిత్: రూ.3.13 కోట్లు
భారతీయ గ్లోబల్: రూ.3.13 కోట్లు
ఇన్‌వెబ్: రూ.1.56 కోట్లు
పోలారీస్: రూ.2.2 కోట్లు
కాడెన్స్ పార్టనర్స్: రూ.12 కోట్లు

- మొత్తం రూ. 140.53 కోట్లను ఆ కంపెనీల బ్యాంకు ఖాతాల నుంచి యోగేశ్ గుప్తా డ్రా చేసి మనోజ్ వాసుదేవ్ పార్థసానికి అందించారు. మనోజ్ పార్థసాని ఆ నగదు మొత్తాన్ని చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లో ముట్టజెప్పారు. అంటే ఆ రూ.140.53 కోట్లను చంద్రబాబు బంగ్లాకు చేర్చారు.
- ఇక మిగిలిన రూ.100.47 కోట్లను పీవీఎస్‌పీ కంపెనీ దుబాయి, సింగపూర్‌లోని కంపెనీలకు మళ్లించింది. ఆ నిధులను మళ్లీ హవాలా మార్గంలో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ మనోజ్ పార్థసాని ద్వారా చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌కు అందించారు. అనంతరం చంద్రబాబు బంగ్లాకు చేర్చారు.
- ఏపీఎస్ఎస్‌డీసీకి చెందిన రూ.241 కోట్లు అవినీతి నెట్‌వర్క్ ద్వారా ఇలా గుట్టు చప్పుడు కాకుండా చంద్రబాబు బంగ్లాకు వచ్చి చేరాయి.

డ్రామా.. డీలా!

బెడిసికొట్టిన చంద్రబాబు ఎత్తుగడలు

- సానుభూతి నాటకం, అల్లర్ల పథకం విఫలం
- అరెస్టును పట్టించుకోని టీడీపీ శ్రేణులు
- అక్రమాల వ్యవహారంలో కళ్లెదుటే కనిపిస్తున్న అవినీతి
- అలాంటప్పుడు అరెస్టులోతప్పేముందంటున్న ప్రజానీకం

సాక్షి, అమరావతి: ఆధారాలతో అడ్డంగా దొరికిపోవడంతో తన అరెస్టు ఖాయమని రెండు రోజుల ముందే గ్రహించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సానుభూతి నాటకానికి ప్రయత్నించి భంగపడ్డారు. ఆయన అరెస్ట్‌ను ప్రజానీకం అసలు పట్టించుకోలేదు. తనను అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో విధ్వంసం, అల్లకల్లోలం సృష్టించాలని టీడీపీ శ్రేణులకు చంద్రబాబు ముందుగానే సందేశాన్నిచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించాలని పథకం పన్నారు. రెండు రోజులుగా టీడీపీ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల టీడీపీ నేతలకు ఫోన్లు వెళ్లాయి. వాట్సాప్ సందేశాలు పంపారు. తన అరెస్టును టీడీపీ శ్రేణులు సైతం పట్టించుకోకపోవడంతో చంద్రబాబు హతాశుడయ్యారు. బాబును అరెస్టు చేసిన అనంతరం నంద్యాల నుంచి విజయవాడకు తరలిస్తుండగా చిలకలూరిపేట లాంటి ఒకటి రెండు చోట్ల మినహా ఎక్కడా స్పందన లభించలేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 175 కి.మీ. ప్రయాణించినా పార్టీ క్యాడర్‌లో స్పందన కనబడలేదు.

కళ్లెదుటే కనిపిస్తున్న అవినీతి..

తన అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో బాబులో కొంతకాలంగా ఆందోళన పెరుగుతోంది. నిధులు కొల్లగొట్టేందుకు పకడ్బందీగా నిర్మించుకున్న అక్రమ నెట్‌వర్క్‌ను కేంద్ర ఆదాయపన్ను శాఖ, సీఐడీ అధికారులు ఛేదించడంతో ఆయన అడ్డంగా దొరికిపోయారు. దీంతో ఇక తన అరెస్ట్ తప్పదని గుర్తించిన చంద్రబాబు సాను భూతి పొందాలని ఎత్తుగడ వేశారు. రాజకీయంగా తెలివైన ఎత్తుగడ వేశానని భావించారు. అయితే ప్రజలు వీటిని ఏమాత్రం పట్టించుకోలేదు. సీఐడీతోపాటు కేంద్ర ఆదాయపన్ను శాఖ, ఈడీలు కూడా ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంలో చంద్రబాబు అవినీతి పాల్పడ్డారని అప్పటికే ఆధారాలతో స హా నిర్ధారించాయి. ఈడీ కూడా నలుగురు నిందితులను అరెస్ట్ చేయడంతోపాటు షెల్ కంపెనీల ఆస్తులను అటాచ్ చేసింది. ఇక సీఐడీ అప్పటికే ఎనిమిదిమంది నిందితులను అరెస్ట్ చేసింది. ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంలో భారీ అవినీతి జరిగిందన్న ఏకాభిప్రాయం సర్వత్రా వినిపించింది. ఆయన అవినీతి కళ్లెదుటే కనపడుతున్నప్పుడు బాబు అరెస్ట్ అయితే అందులో తప్పేమిటి? అనే ప్రజలు భావించారు.


పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నాలుక బయటపెట్టి ‘ఉత్తినేలే’ అంటూ కార్యకర్తలకు సైగ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

పుంగనూరు, భీమవరం తరహాలో..

తన అరెస్ట్‌ను ప్రజలు పట్టించుకోకపోయినా కనీసం టీడీపీ శ్రేణులైనా తీవ్రంగా పరిగణించాలని ఆశించిన చంద్రబాబుకు నిరాశే మిగిలింది. తన అరెస్ట్‌కు వ్యతిరేకంగా రాష్ట్రాన్ని అట్టుడికించాలని ఆయన భావించారు. ఇటీవల అన్నమయ్య, చిత్తూరు జిల్లాల పర్యటనల్లో పోలీసులపై దాడులకు పాల్పడేలా టీడీపీ నేతలు, కార్యకర్తలను చంద్రబాబు ప్రేరేపించారు. తాజాగా భీమవరంలోనూ అదే రీతిలో లోకేశ్ ఘర్షణలు సృష్టించారు. అదే రీతిలో మరోసారి కార్యకర్తల్ని రెచ్చగొట్టేందుకు చంద్రబాబు యత్నించారు. విధ్వంసం సృష్టించడం ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ఆయన టీడీపీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలు పంపారు. అయితే దీన్ని ఏ జిల్లాలోనూ టీడీపీ నేతలు, కార్యకర్తలు పట్టించుకోలేదు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తరువాత ఆ పార్టీ శ్రేణుల నుంచి ఆయన ఆశించిన ప్రతిస్పందన లభించ లేదు. సీనియర్ నేతలు కూడా తూతూ మంత్రంగా మీడియాతో మాట్లాడి సరిపెట్టారు. పూర్తి ఆధారాలతో చంద్రబాబు అవినీతి నిర్ధారణ అయిన తరువాత ఇక తాము చేసేదేముందీ అని పలువురు టీడీపీ నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం కనిపించింది. చంద్రబాబు మాటలను నమ్మి విధ్వంసాలకు దిగితే తరువాత పోలీసు కేసులు ఎదుర్కోవాల్సింది తామే గానీ పార్టీ పట్టించుకోదని వారు గ్రహించారు. తమ అధినేత అవినీతి స్పష్టంగా తేలిన తరువాత కూడా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుగుదేశం పార్టీ నేతలు గుర్తించారు.


నేడు నిరాహార దీక్షలకు టీడీపీ పిలుపు

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మమ్మల్ని అరెస్టు చేయండి ప్లీజ్..

కొందరు టీడీపీ నేతలు పోలీసులకు ఫోన్లు చేసి తమను అరెస్టు చేయాలని, గృహ నిర్బంధం చేయాలని వేడుకోవడం విశేషం. గుడివాడలో టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరావు అలా బయటకు వచ్చి పోలీసులు అడ్డుకోగానే వెంటనే ఇంట్లోకి వెళ్లిపోయారు. తణుకులో ఆ పార్టీ ఇన్‌చార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ పోలీసులు తనను లాక్కెళుతున్నట్లు సీన్ క్రియేట్ చేసి వెంటనే ఏమీ లేదన్నట్లు తన అనుచరుడికి సైగ చేస్తున్న దృశ్యం నెట్టింట వైరల్ అవుతోంది.

బాబు చేసింది పెద్ద నేరమే!



సాక్షి, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై సీఐడీ బలమైన ఆధారాలతో అంతకంటే బలమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ముఖ్యంగా చట్టం పట్ల విధేయత చూపుతానని ప్రమాణం చేసిన ప్రజా సేవకుడు దురుద్దేశంతో ఆ చట్టాలను ఉల్లంఘించడం, తప్పుడు లేదా నకిలీ సంస్థలను సృష్టించి ప్రజా ధనాన్ని సొంతం చేసుకునేందుకు ఫోర్జరీ పత్రాలను నిజమైనవిగా వినియోగించడాన్ని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఈ నేరాలకు పాల్పడినట్లు సీఐడీ భావిస్తోంది. మొత్తం 11 ఐపీసీ సెక్షన్లు, రెండు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అరెస్టు చేసింది. తీవ్రమైన నేరాలు చేయడంతో పాటు నేరాలను ప్రోత్సహించిన చంద్రబాబుకు ఈ చట్టాల కింద 7 నుంచి 25 ఏళ్ల కారాగార శిక్ష, భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. బాబుపై నమోదైన కేసులో సెక్షన్లు ఏం చెబుతున్నాయంటే..

ఐపీసీ సెక్షన్లు

120-బీ: నేరపూరిత కుట్ర
166: ప్రభుత్వ సేవకుడు ఎవరికైనా హాని కలిగించే ఉద్దేశంతో చట్టాన్ని ఉల్లంఘించడం, చట్టం పట్ల విధేయత చూపుతానని ప్రమాణం చేసిన వారు దురుద్దేశంతో చట్టాన్ని ఉల్లంఘించి నేరానికి పాల్పడటం
167: పబ్లిక్ సర్వెంట్ ఉద్దేశపూర్వకంగా లేని/తప్పుడు సంస్థలను, పత్రాలను సృష్టించి మోసం చేయడం
418: ఎవరికైనా నష్టం వాటిల్లుతుందని తెలిసీ ఉద్దేశ పూర్వకంగానే మోసం చేయడం
420: మోసం చేయడం
465: ఫోర్జరీ చేయడం
468: మోసం చేయాలనే ఉద్దేశంతో ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించడం
471: ఫోర్జరీ పత్రాలను అసలైన పత్రాలుగా ఉపయోగించడం
409: నేరపూరిత విశ్వాస ఘాతుకం
201: నేరానికి సంబంధించిన సాక్ష్యాలను మాయం చేయడం, లేదా నేరస్థుడు దొరక్కుండా తప్పుడు సమాచారం ఇవ్వడం
109: నేరాన్ని ప్రేరేపించడం, ఆ నేరం లేదా కుట్రలో భాగస్వామిగా ఉండటం

పీసీ (ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్) యాక్ట్

12(బి)(1): అవినీతికి పాల్పడటం
13(1)(సి)(డి): పబ్లిక్ సర్వెంట్‌గా ఉండి అవినీతికి పాల్పడడం



ఎవరేమన్నారంటే..

చట్టానికి ఎవరూ అతీతులు కాదు



చట్టానికి ఎవరూ అతీతులు కాదు. తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరు. 2014లో ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు తెరతీశారు. దీనిపై అప్పట్లోనే ఫిర్యాదు వస్తే.. పట్టించుకోలేదు. చివరకు 2021లో ఎఫ్ఐఆర్ నమోదైంది. చంద్రబాబు తప్పు చేశారని ఆధారాలు లభించిన తర్వాతే సీఐడీ ఆయన్ని అరెస్ట్ చేసింది.

– డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

ఎవరున్నా చర్యలు తప్పవు



ఇదేమీ కొత్త కేసు కాదు. అవినీతి జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సహా పలు కేంద్ర సంస్థలు దర్యాప్తు చేశాయి. మరోవైపు సీమెన్స్ సంస్థ కూడా తమ పేరును తప్పుగా వాడుకున్నారని స్పష్టం చేసింది. చట్టం ముందు చంద్రబాబుతో సహా అందరూ సమానులే. టీడీపీ పాలనలో అవినీతి చేసినందుకే ఇప్పుడు చంద్రబాబు అరెస్టయ్యారు. లోకేశ్ సహా ఎవరున్నా చర్యలు తప్పవు.

– విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

బాబు అవినీతి పుట్ట బద్దలైంది



చంద్రబాబు అవినీతి పుట్ట బద్దలయ్యింది. 2014లో సీఎం పదవి చేపట్టాక ఆయన విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ప్రజాధనాన్ని అడ్డంగా దోచేశారు. షెల్ కంపెనీల ద్వారా ప్రజల సొమ్మును విదేశాలకు, తన బినామీలకు తరలించుకున్నారు. ఆయన అవినీతి ఒక్కటొక్కటిగా రుజువవుతోంది. త్వరలో మరిన్ని చంద్రబాబు స్కాంలు బయటపడే అవకాశముంది.

– వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజలకు బాబు ద్రోహం



ఇన్నాళ్లకు అవినీతి స్వరూపం బయటపడటంతో చంద్రబాబు ప్రజల ముందు దోషిగా నిలబడ్డారు. తన ధన దాహంతో రాష్ట్ర ప్రజలకు ఆయన తీవ్ర ద్రోహం చేశారు. ఆయన అవినీతిని ఐటీ, ఈడీ, జీఎస్టీ, సెబీ, సీఐడీ వంటి దర్యాప్తు సంస్థలు తగిన ఆధారాలతో బయటపెడుతున్నాయి. అయినా ప్రజల సానుభూతి కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారు.

– బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు

చంద్రబాబు ఆర్థిక నేరస్తుడు



ఆర్థిక నేరాల్లో చంద్రబాబు సిద్ధహస్తుడు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్న అవినీతిపరుడు. అమరావతి నిర్మాణం, పేదలకు ఇళ్లు, నిరుద్యోగ యువతకు నైపుణ్యమంటూ ప్రజాధనాన్ని లూటీ చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అన్ని ఆధారాలు బయటపెట్టి.. కొందరిని అరెస్ట్ చేశాయి. ఇప్పుడు సీఐడీ కూడా అవినీతిపరుడైన చంద్రబాబును అరెస్ట్ చేసింది.

– మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్

సంబంధం లేకుంటే ఆందోళన ఎందుకు?



'స్కిల్' స్కాంతో సంబంధం లేకపోతే చంద్రబాబుకు ఆందోళన ఎందుకు? ఈ స్కాంకు సంబంధించి 2021లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చంద్రబాబు చెబుతున్నట్టుగా వేధింపులు నిజమైతే అప్పట్లోనే అరెస్టు చేసేవారు కదా? కానీ అధికారులు నిజాయితీగా దర్యాప్తు చేసి తగిన సాక్ష్యాధారాలు సంపాదించి.. చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని తేలిన తర్వాతే అరెస్ట్ చేశారు.

– రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుంది



చంద్రబాబుకు శిక్ష పడితే నందమూరి తారక రామారావు ఆత్మ శాంతిస్తుంది. 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు. సానుభూతి కోసం ఎన్ని నాటకాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనే విషయాన్ని టీడీపీ నాయకులు గుర్తెరగాలి.

– కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

చేసిన తప్పుకు తప్పదు శిక్ష



చంద్రబాబు అరెస్ట్ చట్ట ప్రకారమే జరిగింది. ఇందులో కక్షసాధింపు చర్యలేమీ లేవు. ప్రజాధనమంతా షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు అండ్ బ్యాచ్ జేబుల్లోకి చేరింది. తప్పు చేసిన చంద్రబాబు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందే.

– ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

కుట్రదారుడు చంద్రబాబే

మీడియాతో సీఐడీ అదనపు డీజీ సంజయ్.. కొల్లగొట్టిన నిధులు షెల్ కంపెనీల ద్వారా ఆయనకే చేరాయి

సాక్షి, అమరావతి: రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో ప్రధాన కుట్రదారు మాజీ సీఎం చంద్రబాబేనని, కొల్లగొట్టిన ప్రజాధనం షెల్ కంపెనీల ద్వారా ఆయనకే చేరిందని, పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం సమగ్ర దర్యాప్తు కోసం ఆయన్ను అరెస్టు చేసినట్లు సీఐడీ అదనపు డీజీ సంజయ్ వెల్లడించారు. కొల్లగొట్టిన ప్రజాధనం రూ.241 కోట్లను చంద్రబాబుకు చేర్చడంలో పాత్రధారులుగా ఉన్న ముగ్గురికి నోటీసులు ఇవ్వగా వారు వెంటనే విదేశాలకు పరారైనట్లు చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షులను చంద్రబాబు బెదిరించి దర్యాప్తును ప్రభావితం చేసేందుకు అవకాశం ఉన్నందునే ఆయన్ను అరెస్టు చేశామన్నారు. నిబంధనల ప్రకారమే చంద్రబాబును అరెస్టు చేశామని, మరింత సమగ్రంగా విచారించేందుకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబును హెలికాప్టర్ ద్వారా తరలిస్తామని చెప్పినప్పటికీ ఆయన రోడ్డు మార్గంలోనే వస్తానని చెప్పారన్నారు. దీంతో ఆయన కోరినట్లుగానే రోడ్డు మార్గంలో విజయవాడ తీసుకొచ్చామన్నారు. మంగళగిరిలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో సంజయ్ శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు పూర్వాపరాలను వివరించారు.

అన్ని దర్యాప్తు సంస్థలు పాటించే విధానమే..

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంలో చంద్రబాబే కుట్రదారు. ఆయన్ను ప్రధాన నిందితుడు (ఏ–1)గా పేర్కొంటూ న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేస్తాం. కేసు పురోగతి సాగుతున్న కొద్దీ లభించే ఆధారాలను బట్టి రివైజ్డ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం దర్యాప్తు సంస్థలకు ఉంటుంది. ఇది దేశంలో అన్ని దర్యాప్తు సంస్థలు పాటించే విధానమే. అదే రీతిలో ఈ కేసు ప్రాథమిక దశలో ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులను ప్రధాన నిందితులుగా గుర్తించి దర్యాప్తు చేపట్టాం. దర్యాప్తులో భాగంగా లభించిన ఆధారాలతో చంద్రబాబే ఈ కుంభకోణం ప్రధాన సూత్రధారి అన్నది నిగ్గు తేలింది. అందుకే ఆయన్ను ప్రధాన నిందితుడుగా పేర్కొని దర్యాప్తు కొనసాగిస్తున్నాం. మనీ లాండరింగ్‌కు పాల్పడి నిధులు తరలించిన ఈ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసి సమాంతరంగా దర్యాప్తు చేస్తోంది. ఇది తీవ్రమైన ఆర్థిక నేరం. కనీసం పదేళ్ల పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉన్న నాన్ బెయిలబుల్ కేసు ఇది. కుంభకోణానికి సంబంధించి పూర్తి వాస్తవాలను వెలికి తీసేందుకు చంద్రబాబును సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉంది. ఆయనకు జ్యుడీషియల్ రిమాండ్ విధించాలని న్యాయస్థానాన్ని కోరతాం. కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉంది. అదే విషయాన్ని న్యాయస్థానానికి నివేదిస్తాం.

ఉన్నతాధికారులు వారించినా బేఖాతర్..

సీమెన్స్ కంపెనీ ఒక్క రూపాయి కూడా వెచ్చించకుండానే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద జీఎస్టీతో కలిసి రూ.371 కోట్లను డిజైన్‌టెక్ కంపెనీకి విడుదల చేసింది. దీనిపై అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి పీవీ రమేశ్, సునీత అభ్యంతరం తెలిపారు. వాటిని బేఖాతర్ చేస్తూ ముఖ్యమంత్రి హోదాలో రూ.371 కోట్లు విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అందులో రూ.241 కోట్లను వివిధ షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబుకే చేర్చారు. ఆ నిధుల తరలింపులో యోగేశ్ గుప్తా, మనోజ్ వాసుదేవ్ పార్థసాని, చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్ పాత్రధారులుగా వ్యవహరించారు. వారిని విచారించేందుకు నోటీసులు జారీ చేయగా పెండ్యాల శ్రీనివాస్ అమెరికాకు, మనోజ్ వాసుదేవ్ పార్థసాని దుబాయ్‌కు పరారయ్యారు. దీంతో ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేసేందుకు అవకాశం ఉన్నందున చంద్రబాబును అరెస్టు చేశాం.

సీమెన్స్ కంపెనీకి ఏమాత్రం తెలియకుండా..

చంద్రబాబు సర్వం తానై ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణానికి పాల్పడ్డారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు కనుసన్నల్లోనే ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణానికి రూపకల్పన చేశారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాల శిక్షణ కోసం జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీతో విద్యా శాఖ ఒప్పందం కుదుర్చుకున్నట్టు జీవో జారీ చేశారు. ఆ తరువాత విద్యా శాఖ స్థానంలో ఏపీఎస్ఎస్‌డీసీని తెరపైకి తెచ్చారు. కనీసం మంత్రి మండలి ఆమోదం కూడా లేకుండానే ఆ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఏపీఎస్ఎస్‌డీసీని ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా చేస్తూ సీమెన్స్, డిజైన్ టెక్ కంపెనీలతో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3,300 కోట్ల ప్రాజెక్టులో 90 శాతం నిధులను సీమెన్స్ కంపెనీ, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలన్నది ఒప్పందం. అసలు విషయం ఏమిటంటే ఈ ప్రాజెక్ట్ గురించి సీమెన్స్ కంపెనీకి ఏమాత్రం తెలియదు. జర్మనీలోని సీమెన్స్ ప్రధాన కార్యాలయానికి తెలియకుండా ఆ కంపెనీ పేరుతో కథ నడిపించారు. సీమెన్స్ కంపెనీ ఇండియా హెడ్‌గా ఉన్న సుమన్ బోస్, డిజైన్ టెక్ కంపెనీ ఎండీ వికాస్ వినాయక్ ఖన్వేల్కర్, ఏపీఎస్ఎస్‌డీసీ సలహాదారుగా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీ నారాయణ ఈ కుంభకోణంలో చంద్రబాబుకు సహకరించారు. ఆ ఒప్పందం కుదుర్చుకున్న వెంటనే గంటా సుబ్బారావును ఏపీఎస్ఎస్‌డీసీకి ఎండీ–సీఈవోగా చేయడంతోపాటు ఆ వెంటనే ఆయన్ను ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో కార్యదర్శి, విద్యా శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి, స్కిల్ డెవలప్‌మెంట్ – ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి పోస్టుల్లో నియమించారు. అంటే ఏకంగా నాలుగు పోస్టులు ఇచ్చారు. అనంతరం డిజైన్ టెక్ కంపెనీకి చెందిన జీవీఎస్ భాస్కర్ రంగంలోకి వచ్చారు. ఆయన భార్య, ఉత్తర ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అపర్ణ ఛటోపాధ్యాయను ఏపీఎస్ఎస్‌డీసీ డిప్యూటీ సీఈవోగా చేశారు.

లోకేశ్ పాత్ర కూడా ఉంది..

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంతోపాటు ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కుంభకోణాల్లో నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారు. లోకేశ్, ఆయన సన్నిహితుడు కిలారు రాజేశ్ ఈ కుంభకోణాల్లో ప్రధాన భూమిక పోషించినట్లు ఆధారాలు సేకరించాం. వారిద్దరిని కూడా త్వరలోనే విచారిస్తారు. ఈ కేసులో తదుపరి విచారణ కోసం అమెరికా, యూఏఈలకు ప్రత్యేక బృందాలను పంపాలని నిర్ణయించాం. పరారైన పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ పార్థసానిని అరెస్టు చేసి మన దేశానికి రప్పించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలతో పాటు ఇంటర్‌పోల్ సహకారం తీసుకుంటాం.

A1 చంద్రబాబు అరెస్ట్

'స్కిల్' కుంభకోణంలో అరెస్ట్ చేసిన సీఐడీ

సాక్షి, అమరావతి /నంద్యాల/ నెట్‌వర్క్

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డీసీ) కుంభకోణానికి ప్రధాన సూత్రధారి, ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ–1) అయిన నారా చంద్రబాబు నాయుడును సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శనివారం నంద్యాలలో అరెస్టు చేసింది. జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీకి తెలియకుండా ఆ కంపెనీ ముసుగులో రూ.3,300 కోట్ల ప్రాజెక్ట్‌కు ఒప్పందం కుదుర్చుకుని, ఎలాంటి ప్రాజెక్ట్ చేపట్టకుండానే నిబంధనలకు విరుద్ధంగా రూ.371 కోట్లు విడుదల చేయించి.. అందులో రూ.241 కోట్లను కొల్లగొట్టిన చంద్రబాబు అవినీతి బండారం ఆధారాలతోసహా బట్టబయలైంది. ఏపీఎస్ఎస్డీసీ కుంభకోణానికి కర్త కర్మ క్రియ అంతా ఆయనే అని సిట్ నిర్ధారించింది. దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ బయటపడిన కీలక ఆధారాలతో ఈ కేసులో చంద్రబాబును ఏ–1గా పేర్కొంటూ చార్జిషీట్ నమోదు చేసింది. ఆయనపై ఐపీసీ సెక్షన్లు 120(బి), 166, 167, 418, 420, 465, 468, 471, 477(ఏ), 409, 201, 109 రెడ్‌విత్ 34, 37లతోపాటు అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 13(2) రెడ్‌విత్ 13(1) (సి), (డి) కింద అభియోగాలు నమోదు చేశారు.

టీడీపీ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా వ్యవహరించిన కింజరాపు అచ్చెన్నాయుడు ఏ–2గా, మరో 38 మందిని నిందితులుగా పేర్కొంటూ సిట్ కేసు నమోదు చేసింది. కాగా, చంద్రబాబు తనయుడు నారా లోకేశ్ కూడా ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంలో కీలక పాత్ర పోషించారన్నది తాజాగా బయటపడటం గమనార్హం. దాంతో ఈ కేసులో లోకేశ్ను కూడా విచారించాలని సిట్‌నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో చంద్రబాబుతోసహా సిట్ ఇప్పటి వరకు 9 మందిని అరెస్ట్ చేసినట్లయింది.

దర్యాప్తును ప్రభావితం చేసేందుకు చంద్రబాబు విఫలయత్నం

ఏపీఎస్ఎస్డీసీ కుంభకోణంలో తన అవినీతి బండారం బయట పడటంతో దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు చంద్రబాబు యత్నించారు. ఈ కేసులో షెల్ కంపెనీల ద్వారా నిధులు తరలించిన తన పీఎస్ పెండ్యాల శ్రీనివాస్, షాపూర్జీ– పల్లోంజీ కంపెనీ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసాని, షెల్ కంపెనీల సృష్టికర్త యోగేశ్ యాదవ్‌లకు సిట్ నోటీసులు జారీ చేయడంతో బెంబేలెత్తిన ఆయన సాక్షులను ప్రభావితం చేసేందుకు యత్నించారు. ఆయన బెదిరింపులతోనే పెండ్యాల శ్రీనివాస్ అమెరికాకు, మనోజ్ పార్థసాని దుబాయ్‌కి పరారయ్యారు. దాంతో సిట్ వెంటనే అప్రమత్తమైంది. చంద్రబాబును అరెస్ట్ చేయకపోతే సాక్షులు, ఇతరులను బెదిరించడం ద్వారా దర్యాప్తును ప్రభావితం చేసి కేసును తప్పుదారి పట్టించే అవకాశం ఉందని గుర్తించారు. అప్పటికే ఆయన అవినీతి ఆధారాలు లభించడంతో అరెస్ట్ చేయాలని నిర్ణయించారు.

నడిరోడ్డుపై ప్రజాస్వామ్యం హత్య: చంద్రబాబు

ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డుపై హత్య చేశారని చంద్రబాబు ఆరోపించారు. తనను అరెస్ట్ చేయడంపై నంద్యాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాను ఏం తప్పు చేశానో చెప్పాలన్నారు. నాలుగున్నరేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నందుకు అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. తప్పు చేసుంటే నిరూపించి కేసు పెట్టాలన్నారు. ఏదేమైనా న్యాయం, ధర్మం గెలుస్తుందన్నారు.

నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్

సిట్ అధికారులు శుక్రవారం రాత్రి కార్యాచరణకు దిగారు. సిట్ ఇన్‌చార్జి కె.రఘురామిరెడ్డి, దర్యాప్తు అధికారి ధనుంజయ నేతృత్వంలో సిట్ బృందం నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు వద్దకు బయలుదేరింది. తనను అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలని అప్పటికే చంద్రబాబు టీడీపీ శ్రేణులను ఆదేశించారు. దాంతో ముందు జాగ్రత్తగా పెద్ద ఎత్తున పోలీసు బలగాలను చంద్రబాబు బస చేసిన ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మోహరించారు. సిట్ ఇన్‌చార్జి కె.రఘురామిరెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, సిట్ దర్యాప్తు అధికారి ధనుంజయ తదితరులు శనివారం తెల్లవారుజామున 3 గంటలకు నంద్యాలలో చంద్రబాబు బస చేసిన ఆర్కే ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఆ ఫంక్షన్ హాల్‌కు వెళ్లే రహదారిలో వారిని అడ్డుకునేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు అడ్డంగా నిలిపిన వాహనాల మధ్య నుంచి అక్కడకు వెళ్లారు. సిట్ అధికారులు చంద్రబాబును కలవనివ్వకుండా టీడీపీ నేతలు కాల్వ శ్రీనివాసులు, భూమా బ్రహ్మానందరెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డిలు సిట్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు చంద్రబాబు బస చేసిన బస్సు తలుపులు తట్టినా ఆయన బయటకు రాలేదు. మరోవైపు టీడీపీ నాయకులు ఎంతగా రెచ్చిపోతున్నా పోలీసులు సంయమనంతో వ్యవహరిస్తూ వారికి ఓపికగా సమాధానం ఇస్తూ.. చంద్రబాబు బయటకు వచ్చేంత వరకు వేచి చూశారు.

2.30 గంటలపాటు నచ్చజెప్పి..

చంద్రబాబు వద్దకు వెళ్లడానికి అడ్డుగా ఉంచిన వాహనాలను ఎంత సేపటికీ తొలగించకపోవడంతో పోలీసులు వాటికి తాడు కట్టి బుల్డొజర్ సాయంతో పక్కకు జరిపారు. ఆ విధంగా సిట్ అధికారులు శనివారం తెల్లవారుజామున 3గంటల నుంచి 5.30 గంటల వరకు టీడీపీ నేతలు, న్యాయవాదులతో మాట్లాడుతూ నచ్చజెప్పేందుకు యత్నించారు. పోలీసులు, టీడీపీ నాయకుల మధ్య చర్చలు, వాగ్వాదం జరుగుతుండగా టీడీపీ అధినేత చంద్రబాబు ఉదయం 5.30 గంటలకు బస్సు నుంచి కిందకు దిగారు. ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణం కేసులో అరెస్ట్ చేయడానికి వచ్చామని చెప్పి తమకు సహకరించాలని పోలీసు అధికారులు ఆయన్ను కోరారు. 'ఎఫ్ఐఆర్ ఎప్పుడు వేశారు.. అందులో నా పేరు ఉందా.. నా పేరు లేకుండా ఎలా అరెస్ట్ చేయడానికి వచ్చారు?' అని బాబు ప్రశ్నించారు. రెండేళ్ల క్రితమే ఎఫ్ఐఆర్ వేశామని, అందులో మీ పేరు ఉందని వారు తెలుపగా, కేసుకు సంబంధించిన మొత్తం వివరాలు ఇవ్వాలని బాబు పోలీసులను కోరారు. కోర్టులో హాజరు పరిచే సమయంలో పూర్తి వివరాలు ఇస్తామని పోలీసులు చెప్పారు. అయినప్పటికీ ఎలా అరెస్ట్ చేస్తారని న్యాయవాదులు, చంద్రబాబు.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అన్ని వివరాలు అప్పుడే ఇస్తామని చెబుతూ పోలీసులు చంద్రబాబుతో సంతకం తీసుకొని, వైద్య పరీక్షలు నిర్వహించి, ఉదయం 6 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. ఆర్కే ఫంక్షన్ హాల్ నుంచి బయటకు వస్తున్న చంద్రబాబు వాహనానికి కొందరు టీడీపీ కార్యకర్తలు అడ్డం పడుకోవడానికి వెళ్లగా పోలీసులు వారిని పక్కకు తప్పించారు.



సీఐడీ నుంచి నోటీసులు తీసుకుని సంతకం పెడుతున్న చంద్రబాబు



సిట్ కార్యాలయంలో చంద్రబాబు కుటుంబ సభ్యులు

రోడ్డు మార్గంలో విజయవాడకు తరలింపు

హెలికాప్టర్లో విజయవాడకు తీసుకెళ్తామని సిట్ అధికారులు చంద్రబాబుతో చెప్పారు. అందుకు ఆయన తిరస్కరించారు. తాను తన వాహనంలో రోడ్డు మార్గంలోనే వస్తానన్నారు. అందుకు సిట్ అధికారులు సమ్మతించి ఆయనను నంద్యాల నుంచి విజయవాడకు రోడ్డు మార్గంలో తరలించారు. మధ్యలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అక్కడక్కడ తప్ప ఎక్కడా ఎలాంటి అవాంతరాలు ఏర్పడ లేదు. బాపట్ల జిల్లా జే.పంగలూరు మండలం ముప్పవరం గ్రామం సమీపంలో టీడీపీ నేతలు జాతీయ రహదారిపై టైర్లు తగలబెట్టి చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు స్వల్పంగా లాఠీ చార్జీ చేసి కాన్వాయిని ముందుకు పంపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద టీడీపీ నేతలు ముందస్తు ప్రణాళికతో కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. పోలీసులను దుర్భాషలాడుతూ, తోసివేస్తూ దూసుకువచ్చారు. కొందరు టీడీపీ కార్యకర్తలు పోలీసులపై దాడికి ప్రయత్నించారు. ఎన్ఆర్టీ సెంటర్లో రోడ్డుపై తెలుగు తమ్ముళ్లు టైర్లు కాల్చి, చేతిలో పెట్రోల్ బాటిళ్లతో బెదిరింపులకు దిగారు. దాంతో జాతీయ రహదారిపై చంద్రబాబు కాన్వాయ్ అరగంటకుపైగా నిలిచిపోయింది. టీడీపీ కార్యకర్తలు సాధారణ ప్రజలను కూడా దూషిస్తూ వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పెషల్ పార్టీ పోలీసులను తీవ్ర పదజాలంతో దూషిస్తూ వారి అంతు చూస్తామని హెచ్చరిస్తూ జెండా కర్రలతో దాడికి ప్రయత్నించారు. పోలీసులు అతి కష్టం మీద అల్లరి మూకలను చెదరగొట్టి కాన్వాయ్ని ముందుకు పోనిచ్చారు. గుంటూరు శివారులోని లాల్పురం వై.జంక్షన్ టీడీపీ కార్యకర్తలు కాన్వాయ్ను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు సిట్ అధికారులు చంద్రబాబును గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సిట్ కార్యాలయానికి తరలించారు.

బాబుపై ప్రశ్నల వర్షం

సిట్ విచారణకు చంద్రబాబు ఏమాత్రం సహకరించ లేదు. అధికారులు ఏ ప్రశ్నలు వేసినా సరే తెలియదు.. గుర్తు లేదు.. మర్చిపోయాను.. అంటూ సమాధానాలు చెప్పి తప్పించుకునేందుకు యత్నించారు. తాడేపల్లిలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న తర్వాత చంద్రబాబు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు అధికారులు అనుమతించారు. రాత్రి 7 గంటల అనంతరం సిట్ అధికారులు విచారణ ప్రక్రియ మొదలు పెట్టారు. చంద్రబాబు లిఖితపూర్వక విజ్ఞప్తి మేరకు ఆయన న్యాయవాదులను లోపలికి అనుమతించారు. అనంతరం ఓ గదిలో చంద్రబాబును కూర్చోబెట్టి, సిట్ దర్యాప్తు అధికారి ధనుంజయ, ఇతర అధికారులు ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాబట్టేందుకు ప్రయత్నించారు. సీమెన్స్ కంపెనీ పేరిట ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ ఒప్పందం కుదుర్చుకున్న విధానంపై సిట్ అధికారులు చంద్రబాబుపై ప్రశ్నల వర్షం కురిపించారు. కేవలం ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకే ఈ ప్రాజెక్ట్‌పై ఒప్పందం కుదుర్చుకోవడంలో సర్వం తానై చంద్రబాబు వ్యవహరించారనడానికి ఆధారాలను ఆయన ముందు ఉంచి ఒక్కొక్కటిగా ప్రశ్నించారు. అసలు సీమెన్స్ కంపెనీకి తెలియకుండానే ఆ కంపెనీ పేరుతో ప్రాజెక్ట్ కుదుర్చుకోవడం ఏమిటి? డిజైన్‌టెక్ కంపెనీని ఎందుకు తెరపైకి తెచ్చారు? అసలు ప్రాజెక్ట్ వ్యయం రూ.3,300 కోట్లుగా ఎలా నిర్ధారించారు? ముఖ్య కార్యదర్శిని పక్కనబెట్టి మరీ ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ గంటా సుబ్బారావుకు ఏకంగా నాలుగు పోస్టులు ఎందుకు కట్టబెట్టారు? ఒప్పందం ప్రకారం ప్రాజెక్ట్ వ్యయంలో 90 శాతం నిధులు సమకూర్చకుండా ప్రభుత్వ వాటా 10 శాతం కింద రూ.371 కోట్లు ఎందుకు విడుదల చేశారు? అందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులు నోట్‌ఫైల్లో లిఖిత పూర్వకంగా తెలిపిన అభ్యంతరాలను ఎందుకు బేఖాతరు చేశారు? షెల్ కంపెనీల ద్వారా ఆయనకు చేరిన నిధుల విషయం ఏమిటి.. ఇలా పలు ప్రశ్నలను ఒక్కొక్కటిగా అడిగారు.

తెలియదంటూ సమాధానాలు దాటవేత

ప్రధానంగా ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఆదేశించడంతోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిధులు డిజైన్ టెక్ కంపెనీకి విడుదల చేశామన్న ఆర్థిక శాఖ అధికారుల వాంగ్మూలాల ప్రతులను చూపిస్తూ సూటిగా ప్రశ్నించారు. సిట్ ప్రశ్నలతో కంగుతిన్న చంద్రబాబుకు చాలా సేపు నోట మాట రాలేదని సమాచారం. అధికారులు ఎన్ని ప్రశ్నలు సంధిస్తున్నా అన్నింటికీ 'నాకు తెలియదు.. గుర్తు లేదు.. మరచిపోయాను' అనే చంద్రబాబు సమాధానం చెప్పినట్టు తెలుస్తోంది. సిట్ అధికారుల ప్రశ్నలకు సమాధానాలు దాటవేసేందుకే ఆయన ప్రయత్నించారు తప్ప విచారణకు ఏమాత్రం సహకరించ లేదు.

స్కిల్ స్కామ్ కేసులో ఇప్పటి వరకు అరెస్టైన వారు..

- నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి
- గంటా సుబ్బారావు, టీడీపీ ప్రభుత్వంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ
- సుమన్ బోస్, అప్పట్లో సీమెన్స్ ఎండీ
- వికాస్ వినాయక్ కన్వేల్కర్, డిజైన్ టెక్ ఎండీ
- ముకుల్‌చంద్ర అగర్వాల్, స్కిల్లర్ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి
- శిరీష్ చంద్రకాంత్ షా, డైరెక్టర్ ఏసీఐఎల్ కంపెనీ
- విపిన్‌కుమార్ శర్మ, చార్టెడ్ అకౌంటెంట్
- నీలమ్ శర్మ (విపిన్‌కుమార్ శర్మ భార్య)
- జీవీఎస్ భాస్కర్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ హెడ్

చంద్రబాబుతో కుటుంబ సభ్యుల భేటీ

సిట్ కార్యాలయంలో చంద్రబాబును విచారిస్తుండగానే ఆయన భార్య భువనేశ్వరి, తనయుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, బావమరిది బాలకృష్ణ అక్కడకు చేరుకున్నారు. తాము చంద్రబాబును కలవాలని అధికారులతో చెప్పారు. దాంతో చంద్రబాబు విచారణకు కాసేపు విరామం ఇచ్చి కుటుంబ సభ్యులను కలిసేందుకు అధికారులు అనుమతించారు. సిట్ కార్యాలయంలో ఓ గదిలో చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారు. అరగంటకుపైగా మాట్లాడారు. అనంతరం సిట్ అధికారులు మరోసారి విచారణను కొనసాగించారు. ఈ విధంగా శనివారం అర్ధరాత్రి వరకు.. అంటే 6 గంటలకు పైగా విచారించారు. అనంతరం ఆయన నిద్రించేందుకు అవకాశం కల్పించారు. ఆదివారం తెల్లవారుజామున న్యాయస్థానంలో హాజరు పరుస్తారని భావిస్తున్నారు.

ఎప్పుడేం జరిగిందంటే..

- **శుక్రవారం రాత్రి 8.40 గంటలు:** నంద్యాల పట్టణం రాజ్‌థియేటర్ వద్ద ముగిసిన చంద్రబాబు సభ
- **రాత్రి 9 గంటలు:** ఆర్‌కే ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న బసకు చేరుకున్న చంద్రబాబు
- **రాత్రి 9.30 నుంచి 11 వరకు:** నాయకులతో మాట్లాడిన చంద్రబాబు
- **రాత్రి 12:** టీడీపీ నాయకుల హైడ్రామా మొదలు. ఫంక్షన్ హాల్ రహదారి, లోపల, రోడ్డుపైన వాహనాలను అడ్డంగా పెట్టిన టీడీపీ నేతలు. చంద్రబాబు అరెస్టును అడ్డుకుంటామంటూ నినాదాలు, ఫంక్షన్ హాల్ గేటు ముందే బైఠాయింపు
- **శనివారం తెల్లవారుజాము 3 గంటలు:** భారీ సంఖ్యలో పోలీసులు వాహనాల్లో రాక. టీడీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో డీఐజీ రఘురామిరెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి చర్చలు
- **తెల్లవారుజామున 4 గంటలు:** రోడ్ల పైన ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తల అరెస్టు. అడ్డంగా పెట్టిన వాహనాల తొలగింపు.
- **ఉదయం 5.30:** బయటకు వచ్చిన చంద్రబాబుతో ఆయన న్యాయవాదుల సమక్షంలో కేసు వివరాలను వివరించిన పోలీసు అధికారులు
- **శనివారం ఉదయం 6 గంటలు:** చంద్రబాబు అరెస్టు
- **ఉదయం 6.30:** చంద్రబాబుకు వైద్య పరీక్షలు. అనంతరం రెడీ అవడానికి బస్సులోకి వెళ్లిన బాబు
- **ఉదయం 7.15:** బస్సులో నుంచి బయటకు వచ్చిన బాబు
- **ఉదయం 7.20 గంటలు:** జెడ్ ప్లస్ వాహనంలోనే విజయవాడకు వస్తానన్న చంద్రబాబు. పోలీసుల సమక్షంలో ఫంక్షన్ హాల్ నుంచి బయటకు రాక
- **ఉదయం 7.20 నుంచి 7.30 వరకు:** మీడియాతో మాట్లాడిన బాబు
- **ఉదయం 7.45 గంటలు:** చంద్రబాబును విజయవాడకు తరలించిన పోలీసులు
- **సాయంత్రం 5 గంటలు:** చంద్రబాబు తాడేపల్లిలోని సిట్ కార్యాలయానికి చేరిక
- **సాయంత్రం 5 నుంచి 6:** విశ్రాంతి తీసుకున్న చంద్రబాబు
- **సాయంత్రం 6 గంటలు:** సిట్ అధికారులచే చంద్రబాబు విచారణ ప్రారంభం
- **రాత్రి 8 గంటలు:** విచారణకు కాసేపు విరామం
- **రాత్రి 8 నుంచి 8.30:** చంద్రబాబుతో కుటుంబ సభ్యుల భేటీ. అప్పుడే భోజనం చేసిన చంద్రబాబు.
- **రాత్రి 8.45 నుంచి 11 వరకు:** చంద్రబాబును విచారించిన సిట్ అధికారులు
- **రాత్రి 11 గంటలు:** సిట్ కార్యాలయంలో ప్రత్యేక గదిలో నిద్రకు ఉపక్రమించిన చంద్రబాబు



దుష్టులు ప్రబలినప్పుడు చెడుతనము ప్రబలును.
వారు పడిపోవుటను నీతిమంతులు కన్నులారా చూచెదరు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, నిజ శ్రావణ మాసం, **తిథి:** బ.ఏకాదశి రా.10.24 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** పునర్వసు రా.7.17 వరకు, తదుపరి పుష్యమి, **వర్జ్యం:** ఉ.6.23. నుండి 8.05 వరకు, తిరిగి తె.4.01 నుండి 5.47 వరకు (తెల్లవారితే సోమవారం), **దుర్ముహూర్తం:** సా.4.25 నుండి 5.14 వరకు, **అమృతఘడియలు:** సా.4.42 నుండి 6.22 వరకు

సూర్యోదయం : 5.50
సూర్యాస్తమయం : 6.05
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

శశి థరూర్ (కాంగ్రెస్ ఎంపీ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

బయటి నుంచి వచ్చిన వాళ్లు ఈ రోజు ఉంటారు రేపు వెళ్లిపోతారు. వాళ్లను ఎక్కువ చేయడంలో పడిపోయి లోపలి వాళ్లను తక్కువ చేసుకుంటున్నారు మోదీజీ! రేపు చైనాతో యుద్ధం వస్తే మోదీ పక్కన జో బైడెన్ ఉంటారా, సునాక్ ఉంటారా, క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఉంటారా... లేక ఖర్గేజీ, రాహుల్, సోనియాజీ ఉంటారా?

మల్లికార్జున్ ఖర్గే ఎవరో తెలియక పోయినందు వల్ల.. శనివారం శ్రీమతి ముర్ము ఇచ్చిన డిన్నర్‌లో వివిధ దేశాల అధినేతలు "ఆయన ఎక్కడ ?" అని అడిగి ఉండక పోవచ్చు. కానీ "ఆయన్ని ఎందుకు పిలవలేదు?!" అనే సందేహం భారతదేశ ప్రజలకు రాకుండా ఉంటుందా? ఖర్గేజీని మాత్రమే కాదు.. రాహుల్‌నీ, సోనియాజీని, అపొజిషన్ పార్టీల అధినేతల్ని, ఫ్లోర్ లీడర్లను కూడా డిన్నర్‌కు పిలవలేదు!

"మనమంతా ఒక్కటి" అని లోపలి వాళ్లను కలుపుకోకుండా.. "మనమంతా ఒకే కుటుంబం, మనదంతా ఒకే భవిష్యత్తు" అని మోదీజీ ప్రపంచ దేశాధ్యక్షులను, ప్రధానులను ఎలా



ఆలింగనం చేసుకోగలుగుతున్నారు?!

మోదీ క్యాబినెట్‌లో ఖర్గేజీ మినిస్టర్ కాకపోవచ్చు. కానీ ఆయనది క్యాబినెట్ మినిస్టర్ ర్యాంకే కదా! కేంద్ర మంత్రులందర్నీ పిలిచి ఖర్గేజీని పిలవకపోవడం ఏమిటి?! అదేమీ ప్రధాని ఇస్తున్న విందు కాదే. రాష్ట్రపతి విందు. పిలవక పోవడం మర్యాదేనా?

ఈ మర్యాద తప్పిన మనిషికి భలే మర్యాదగా సమాధానం చెప్పినందుకు ముఖ్యమంత్రులందర్నీ అభినందించాలి. కొందరు చెప్పాలని చెప్పారు. మరికొందరు చెప్పకనే చెప్పారు. మోదీజీ అది గ్రహించి ఉంటారా? "మరికొంచెం వేసుకోండి.. ఏదీ నేను వడ్డించనా?" అంటూ అతిథి దేశాధినేతల్ని అలరించే పనిలో మైమరచి ఉంటారా?

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య "ఒంట్లో బాగోలేదు. రాలేను" అన్నారు. రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోత్ "కాలిబొటన వేళ్లింకా బాగవలేదు. రాలేను" అన్నారు. ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘేల్ "ఎయిర్ ట్రాఫిక్ ఉంది. రాలేను" అన్నారు. కేరళ సీఎం పినరయి విజయ్ "వీకెండ్‌లో పనులేమీ పెట్టుకోను. రాలేను" అన్నారు. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫ్యామిలీతో ఇంగ్లండ్ వెళ్లారు. తెలంగాణ సీఎం కేసీఆర్ మీకు జీ-20, మాకు టీ-119 అని ఇన్విటేషన్‌ని పక్కన పడేశారు. ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ ఎప్పట్లా ఏమీ మాట్లాడకుండా ఉండిపోయారు.

కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం కాబట్టి ఆయనకు వెళ్లక తప్పలేదు. ఆయనకు తప్పలేదు కాబట్టి పంజాబ్ సీఎం భగ్వంత్ మాన్‌కు తప్పలేదు.

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వెళ్లారు కానీ.. వాళ్లనీ వీళ్లనీ కలవొచ్చు కదా అని వెళ్లారు. తమిళనాడు సీఎం స్టాలిన్, సొరేన్ ఏదో మర్యాద కోసం వెళ్లారు. స్టాలిన్, సొరేన్, మమతా వెళుతున్నారు కదా అని బిహార్ సీఎం నితీశ్ కుమార్ వెళ్తానన్నారు. అంతేతప్ప, వెళ్లాలని ఒక్కరైనా వెళ్లారా?!

పిలుపు రాకపోవడం అవమానం కాదు. పిలిస్తే రాకపోవడం అవమానం.

ఐదేళ్ల క్రితం ఎన్నికలకు ముందు జైరామ్ రమేశ్ ఒక మాట అన్నారు. "ప్రతిదానికీ మోదీని దయ్యంలా చూపించడం తప్పు..." అని. అప్పుడు నాకూ తప్పుగానే అనిపించింది.

ఇప్పుడు మోహన్ కుమారమంగళం మోదీని... 'మోదీ రూపంలోని మనువు' అంటున్నారు! అలా అనడం తప్పో కాదో నేను తేల్చుకోలేక పోతున్నాను.

"ఖర్గే దళితనేత. అందుకే ఆయన్ని జీ20 డిన్నర్‌కి పిలవలేదు. శ్రీమతి ముర్ము ఆదివాసీ. అందుకే ఆమెను కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి పిలవలేదు. రామ్‌నాథ్ కోవింద్ ఎస్సీ. అందుకే ఆయన్ని అయోధ్య రామాలయం భూమి పూజకు పిలవలేదు.." అని.. మోహన్ కుమారమంగళం!!

దయ్యమా, మనువా?

దయ్యమూ కాని, లోపల మనువూ లేని మోదీజీని నేను చూడాలనుకుంటున్నాను.

ఎన్నెన్ని పాపాల్... ఎన్నెన్ని శాపాల్!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

చేసిన పాపాలు శాపాలై వెంటాడతాయంటారు. ఎన్నెన్ని శాపాలు మనల్ని వెంటాడుతున్నాయో లెక్కవేసి చూశారా బాబుగారూ ఎప్పుడైనా? ఎన్టీ రామారావు గుర్తున్నారా? ఎలా మరిచిపోగలరు? ఈమధ్యనే పురందేశ్వరి కుటుంబంతో కుదిరిన రాజీకి గుర్తుగా సహకుటుంబస్య ఓ చెల్లని బిళ్లను ఆవిష్కరించారు గదా! ఆయనకు మీరూ, మీ సహ నిందితుడైన పత్రికాధిపతి జాయింటుగా చేసిన నమ్మకద్రోహం గుర్తున్నదా? పొడిచిన వెన్నుపోటు జ్ఞాపకమున్నదా? ఆయన చేసిన ఆర్తనాదాలు, పెట్టిన శాపనార్థాలు జ్ఞాపకమున్నాయా? ఆలస్యమైనా సరే ఏ జన్మలో చేసిన పాపపుణ్యాల ఆవర్జా ఖాతాలను ఆ జన్మలోనే ముగించాలి. ఇది మీ సహనిందితునికి కూడా వర్తిస్తుంది.

వంగవీటి మోహనరంగారావు గుర్తున్నారా? కోస్తాంధ్ర నడిగడ్డ మీద ఆయన పొందిన ప్రజాదరణ ఎప్పుడైనా జ్ఞాపకమొస్తున్నదా? అది మీకు కంటగింపుగా మారడం నిజం కాదా? హరిరామజోగయ్యను అడగండి చెబుతారు. మల్లెల బాబ్జీ కూడా తెలుసు కదా! డేర్ డెవిల్ జర్నలిస్ట్ పింగళి దశరథరామ్ గుర్తే కదా! ఐఏఎస్ అధికారి రాఘవేంద్రరావు తెలిసినవాడే కదా! ఇటువంటి వారి ఆత్మలు కూడా ఎవరినో శపించాయనీ, ఆ శాపాలు లక్ష్యసాధన కోసం ఈ గాలిలో తిరుగుతూనే ఉన్నాయని ఆంధ్ర ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు.

తొలివిడత తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిత్వ కాలంలో వ్యవసాయం దండగ అనేది బాబు ఫిలాసఫీ. అందుకు అనుగుణమైన విధానాలు అవలంబించిన ఫలితంగా తెలుగు నాట పంటపొలాలన్నీ మృత్యు బీళ్లుగా మారిన సంగతి ఆయన కూడా మరిచిపోయి ఉండరు. ఆ కాలంలో వేలాదిమంది రైతులు ఉరితాళ్లకు వేలాడారు. మరికొన్ని వేలమంది పురుగుల మందును ఆశ్రయించారు. వారి కుటుంబాలు ఎంత క్షోభించాయో, ఎంత రోదించాయో, ఎంత శపించాయో ఆయనకెట్లా తెలుస్తుంది? తెలుసుకునే ప్రయత్నం కూడా ఆయన చేయలేదు. రైతు ఉద్యమాన్ని రక్తసిక్తం చేసిన బషీర్‌బాగ్ దారుణం గుర్తున్నదా బాబూ! మీ సర్కార్ తుపాకుల గర్జనకు నేలకొరిగిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వాముల కుటుంబాలనడగండి, మిమ్మల్ని ఏమని దీవిస్తారో? క్షతగాత్రులైన డజన్లకొద్దీ యువతీ యువకులను అడగండి, వారు ఎలుగెత్తి మిమ్మల్ని ఏమని సంబోధిస్తారో! మీ ప్రభుత్వం చేసిన కాల్దరి కాల్పుల అమానుషత్వానికి రైతులు చేసిన హాహాకారం మీ చెవుల్లో ప్రతిధ్వనించడం లేదా?

నాగరికతకే మాయని మచ్చను తెచ్చిన ఉదంతం కాల్‌మనీ సెక్స్ రాకెట్. మహిళలకు అప్పులిచ్చి సమయానికి చెల్లించని వారిపై లైంగిక దాడులకు పాల్పడిన కీచకస్వామ్యానికి కర్తకర్మ క్రియలైన దుర్మార్గులను శిక్షించడానికి బదులు వారికి మీరు వీరతాళ్లు వేసి సత్కరించారు. బాధిత కుటుంబాలు శపించకుండా ఎట్లా ఉంటాయి. నయీమ్ అనే రాక్షసుడికి ప్రాణప్రతిష్ఠ చేసి, గిట్టని వారి మీదకు, ఉద్యమకారుల మీదకు అతడి ముఠాను ఉసిగొల్పిందెవరు? మనకేమీ సంబంధం లేదా బాబుగారూ? కానీ అతని బాధితులైన వందలాది కుటుంబాల వారు ఇప్పటికీ నయీమ్‌తోపాటు మిమ్మల్ని కూడా స్మరించుకుంటున్నారు. మీ అమానుష పాలనలోని కొన్ని మచ్చుతునకలు మాత్రమే ఇవి. ఇక అవినీతి కథలు కోకొల్లలు. వచ్చిన ప్రతి అవినీతి కథనూ వెంటనే కంచికి పంపడంలో బాబు ప్రావీణ్యం సాధించారు. కానీ ఇప్పుడు కంచి హౌస్‌ఫుల్. ఎప్పటికప్పుడు కథల పంచనామా జరిగి తీరవలసిందే!

ఇప్పుడు బాబును అరెస్టు చేసిన కేసులో తాను దొంగతనం చేసినట్టు ఆయనకు తెలుసు. అన్ని ఆధారాలతో సహా దొరికిపోయానని కూడా తెలుసు. కానీ అలవాటు ప్రకారం ఆయన బుకాయింపులనే ఆశ్రయించారు. అవినీతికి సంబంధించిన ఆరోపణలను ఎదుర్కోవడంలో ఆయనకు ఒక విజయవంతమైన వ్యూహం ఉన్నది. యెల్లో మీడియా సహకారంతో ఒళ్లంతా నోరు చేసుకొని అదిలించడం, బెదిరించడం మొదటిదశ. ఆరోపణలు చేసినవారు విజయవంతంగా ఈ దశను దాటగలిగితే తనకున్న వ్యవస్థల నియంత్రణా నైపుణ్యాన్ని వెలికితీస్తారు. న్యాయస్థానాల్లోనూ, దర్యాప్తు సంస్థల్లోనూ కేసు కదలకుండా ఉండేందుకు స్టే భిక్షను యాచిస్తారు. ఈ విధంగా సాఫీగా సాగిపోతున్న ఆయన అవినీతి జీవనయాత్రకు సడన్‌గా ఒక పెద్ద కుదుపు.

వాములు మింగే స్వామికి గడ్డిపోచ ఫలహారం అంటారు. మన స్కాములు మింగే స్వామికి రెండు ఫలహారం గడ్డిపోచలే గొంతుకు అడ్డంపడి బండారం బయటపెట్టాయి. అలా బయట పెట్టింది కూడా కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలేనన్న విషయం ఇక్కడ



వైస్రాయ్ హోటల్ ఘటన



దీక్షలో వంగవీటి రంగా



బషీర్‌బాగ్ కాల్పుల ఘటన

గమనించాలి. ఒక స్కామ్‌ను ఇన్‌కమ్‌ట్యాక్స్ వారు పట్టుకున్నారు. ముంబైలో మనోజ్ వాసుదేవ పార్థసాని అసోసియేట్స్ సంస్థలో వారు వేరే కేసులో సోదాలు చేస్తుండగా ఈ తీగ దొరికింది. అమరావతిలో తాత్కాలిక భవనాల నిర్మాణం కాంట్రాక్టును దక్కించుకున్న షాపూర్‌జీ పల్లోంజి సంస్థకూ, ముఖ్యమంత్రికీ మధ్య ఈ పార్థసానిది బ్రోకరేజీ పాత్ర. అమరావతిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణానికి 600 కోట్ల కాంట్రాక్టును ఇచ్చినందుకు గాను 119 కోట్ల రూపాయలను ముడుపులుగా షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబుకు చేర్చినట్టు ఐటీ వారికి పక్కా ఆధారాలు దొరికాయి. దాంతో వారు బాబుకు నోటీసులు పంపించారు. ఈ కేసులో కూడా బాబు స్పష్టమైన సమాధానం చెప్పకుండా బుకాయించడాన్ని చూస్తూనే ఉన్నాం. కానీ, కేసు నుంచి బయటపడటం బాబుకు సాధ్యం కాకపోవచ్చు.

చంద్రబాబు అరెస్టయిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ పట్టపగటి నిలువు దోపిడీతో సమానం. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉపాధి కోసం శిక్షణ

కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగి కొన్ని అరెస్టులు చేసింది. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సీబీఐ ప్రవేశానికి అనుమతి నిరాకరిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్న ఘటన పాఠకులకు గుర్తుండే ఉంటుంది. 'నన్ను అరెస్టు చేస్తారట. ప్రజలంతా నా చుట్టూ రక్షణగా నిలబడా'లంటూ అప్పట్లో బహిరంగ సభల్లో చంద్రబాబు విజ్ఞప్తులు చేయడం కూడా తెలిసిందే. అప్పుడు రాష్ట్రంలో చంద్రబాబే ముఖ్యమంత్రి. అప్పుడున్న ఆరోపణల కొనసాగింపే ఈరోజున జరిగిన పరిణామం. దీనికి రాజకీయ రంగు పులిమి జగన్ ప్రభుత్వ కక్షసాధింపుగా కొందరు వ్యాఖ్యానించడాన్ని విజ్ఞతారాహిత్యంగానే భావించాలి. రాజధాని తాత్కాలిక భవనాల నిర్మాణం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో మాత్రమే కాదు... ఫైబర్ నెట్‌లో కూడా చంద్రబాబు దొరికిన దొంగ! మరో అరడజన్ స్కాముల్లో కచ్చితంగా దొరకనున్న నిందితుడు!!

ఇవ్వాలని సంకల్పిస్తున్నట్టు ఒక జీవోను విడుదల చేశారు. ఇందుకోసం జర్మనీకి చెందిన సీమెన్స్ అనే మల్టీనేషనల్ సంస్థతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకున్నట్టు జీవోలో పేర్కొన్నారు. కానీ జీవోలో చెప్పిన దానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) అనే కొత్త సంస్థను విద్యాశాఖకు బదులుగా రంగంలోకి దించారు. సీమెన్స్, ఎస్‌డీసీ, డిజైన్ టెక్ అనే సంస్థల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరినట్టు ప్రకటించారు. ఈ ఒప్పందం ప్రకారం 3,300 కోట్ల రూపాయల విలువైన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 90 శాతం నిధులు గ్రాంట్–ఇన్–ఎయిడ్‌గా సీమెన్స్ అందజేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పదిశాతం సమకూరిస్తే చాలు. ఒక ప్రైవేట్ సంస్థ మన దగ్గర స్కిల్ డెవలప్‌మెంట్ కోసం మూడు వేల కోట్లు ఉదారంగా ఇవ్వడమేమిటని ఆశ్చర్యపోవద్దు. స్కామ్‌లంటేనే ఇలాంటి అనేక ఆశ్చర్యాలుంటాయి.

సీమెన్స్ నుంచి ఒక్క పైసా విడుదల కాకుండానే రాష్ట్ర ప్రభుత్వం డిజైన్‌టెక్ కంపెనీకి తన వాటా పది శాతంతోపాటు జీఎస్టీ కలిపి రూ.371 కోట్లను విడుదల చేసింది. అయితే ఈ ఫైలుపై సంతకం చేయడానికి నాటి చీఫ్ సెక్రెటరీ ఐవైఆర్ కృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి పీవీ రమేశ్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం సీమెన్స్ నుంచి నిధులు విడుదలైతే, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను నిష్పత్తి ప్రకారం విడుదల చేయాలి. ఇది ఆనవాయితీ. కానీ ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్‌చేసి విడుదల చేయాలని చెప్పడంతో సీఎస్ ఆ విషయాన్ని స్పష్టంగా ఫైల్‌పై పేర్కొని విడుదల చేశారు. ఇంత కంటే స్పష్టమైన ఆధారం ఏముంటుంది? సీమెన్స్‌తో ఒప్పందం ఒక డ్రామా అని రుజువైంది. సీమెన్స్ తరఫున ఇండియా విభాగం హెడ్‌ను రంగంలోకి దించి బాబు కథ నడిపించారు. విషయం అసలు కంపెనీకి తెలియగానే ఇండియా హెడ్ రాజీనామా చేశారు. ఈ ఒప్పందంతో తమ సంస్థకు సంబంధం లేదని సీమెన్స్ ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వం డిజైన్‌టెక్ సంస్థకు విడుదల చేసిన నిధుల్లో రూ.241 కోట్లు చంద్రబాబు సృష్టించిన షెల్ కంపెనీల ద్వారా సింగపూర్, దుబాయ్‌లలోని ఖాతాలకు బదిలీ చేశారు. అవి హవాలా మార్గంలో ముంబైకి చేరాయి. ఆ క్యాష్‌ను యోగేశ్ గుప్తా తీసుకుని మనోజ్ వాసుదేవ్ పార్థసానికి అందజేశారు. మనోజ్ హైదరాబాద్‌కు తెచ్చి చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌కు అప్పగించారు. పెండ్యాల శ్రీనివాస్ జూబిలీహిల్స్ ప్యాలెస్‌కు చేర్చారు. ఐటీ కుంభకోణంలో కూడా మనకు అచ్చంగా ఇవే పేర్లు కనిపించాయి. ఐటీ నోటీసుల విషయం మీడియా ద్వారా బహిర్గతం కాగానే మనోజ్ దుబాయికి,

వాములు మింగే స్వామికి గడ్డిపోచ ఫలహారం అంటారు. మన స్కాములు మింగే స్వామికి రెండు ఫలహారం గడ్డిపోచలే గొంతుకు అడ్డంపడి బండారం బయటపెట్టాయి. అలా బయటపెట్టింది కూడా కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలేనన్న విషయం ఇక్కడ గమనించాలి. ఒక స్కామ్‌ను ఇన్‌కమ్‌ట్యాక్స్ వారు పట్టుకున్నారు. ముంబైలో మనోజ్ వాసుదేవ పార్థసాని అసోసియేట్స్ సంస్థలో వారు వేరే కేసులో సోదాలు చేస్తుండగా ఈ తీగ దొరికింది. అమరావతిలో తాత్కాలిక భవనాల నిర్మాణం కాంట్రాక్టును దక్కించుకున్న షాపూర్‌జీ పల్లోంజి సంస్థకూ, ముఖ్యమంత్రి చంద్రబాబుకూ మధ్య ఈ పార్థసానిది బ్రోకరేజీ పాత్ర. అమరావతిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణానికి 600 కోట్ల కాంట్రాక్టును ఇచ్చినందుకు గాను 119 కోట్ల రూపాయలను ముడుపులుగా షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబుకు చేర్చినట్టు ఐటీ వారికి పక్కా ఆధారాలు దొరికాయి. దాంతో వారు బాబుకు నోటీసులు పంపించారు. ఈ కేసులో కూడా బాబు స్పష్టమైన సమాధానం చెప్పకుండా బుకాయించడాన్ని చూస్తూనే ఉన్నాం. కానీ, కేసు నుంచి బయట పడటం బాబుకు సాధ్యం కాకపోవచ్చు.

శ్రీనివాస్ అమెరికాకు పారిపోయినట్టు సమాచారం. యోగేశ్ గుప్తా అడ్రస్ లేదు.

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం చంద్రబాబు అధికారంలో ఉండగానే వెలుగు చూసింది. డిజైన్‌టెక్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం 371 కోట్ల రూపాయలను చెల్లించడం కోసం పుణేలో వుండే షెల్ కంపెనీల నుంచి నకిలీ ఇన్వాయిస్‌లను తెప్పించింది. ఈ కుంభకోణం 2015లో జరిగింది. 2018లో పుణే షెల్ కంపెనీలపై జీఎస్టీ అధికారులు జరిపిన సోదాల్లో మన నకిలీ ఇన్వాయిస్‌ల భాగోతం బయటపడింది. ఈ సమాచారాన్ని రాష్ట్ర ఏసీబీకి జీఎస్టీ అధికారులు చేరవేశారు. ఏసీబీ కూడా ఈ విషయాన్ని అప్పటి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. కానీ సీఎం మౌనాన్ని అర్థం చేసుకున్న ఏసీబీ ఈ కేసులో ముందుకు వెళ్లలేదు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగి కొన్ని అరెస్టులు చేసింది. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సీబీఐ ప్రవేశానికి అనుమతి నిరాకరిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్న ఘటన పాఠకులకు గుర్తుండే ఉంటుంది. 'నన్ను అరెస్టు చేస్తారట. ప్రజలంతా నా చుట్టూ రక్షణగా నిలబడా'లంటూ అప్పట్లో బహిరంగ సభల్లో చంద్రబాబు విజ్ఞప్తులు చేయడం కూడా తెలిసిందే. అప్పుడు రాష్ట్రంలో చంద్రబాబే ముఖ్యమంత్రి. అప్పుడున్న ఆరోపణల కొనసాగింపే ఈ రోజున జరిగిన పరిణామం. దీనికి రాజకీయ రంగు పులిమి జగన్ ప్రభుత్వ కక్షసాధింపుగా కొందరు వ్యాఖ్యానించడాన్ని విజ్ఞతా రాహిత్యంగానే భావించాలి. రాజధాని తాత్కాలిక భవనాల నిర్మాణం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో మాత్రమే కాదు... ఫైబర్ నెట్‌లో కూడా చంద్రబాబు దొరికిన దొంగ! మరో అరడజన్ స్కాముల్లో కచ్చితంగా దొరకనున్న నిందితుడు!!

అందుకే ఆయన్ను అరెస్టు భయం వెన్నాడుతున్నది. ఢిల్లీ పెద్దల మద్దతు కోసం ఏడాది కాలంగా బాబు చేస్తున్న ప్రయత్నాలు కూడా అందుకే! ఎన్టీఆర్ కూతురే బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలిగా ఉన్నందున అవసరమైతే ఆ సాకుతో తన పార్టీని విలీనం చేస్తానన్నంత దాకా చంద్రబాబు వెళ్లినట్టు సమాచారం. ఈ బిస్కట్‌తోనే దగ్గుబాటి కుటుంబాన్ని ఆయన దారిలోకి తెచ్చుకున్నట్టు వినికిడి. చంద్రబాబు మాటలు నమ్మి ఎన్నిసార్లు మోసపోయినా మళ్లీ మళ్లీ సరికొత్తగా మోసపోవడమే దగ్గుబాటి కుటుంబం ప్రత్యేకత కాబోలు. ఢిల్లీ రాయబారం సీన్ పండలేదమో! మొన్నటికి మొన్న కూడా బహిరంగ సభల్లో 'నన్ను అరెస్టు చేస్తారట తమ్ముళ్లూ'... అంటూ మొరపెట్టుకున్నారు. 'నేను నిప్పులా బతికినవాడిని. నన్నెవరూ తాకలేర'ని బీరాలు పోవడం కూడా చూశాము. నిప్పు కథలూ, పప్పు కథలూ నెమ్మదిగా క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయి. ఈ కేసులో చంద్రబాబు, అచ్చెన్నాయుడులతోపాటు లోకేశ్ పాత్రపై కూడా దర్యాప్తు అధికారులు కీలక సాక్ష్యాలు సేకరించారు. ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ కుంభకోణాల్లో కూడా లోకేశ్ పాత్ర సందేహాలకు అతీతంగా రుజువైనట్టు విశ్వసనీయ సమాచారం. నేడో రేపో చినబాబు అరెస్టు కూడా తప్పకపోవచ్చు!

vardhelli1959@gmail.com

హరిజనాభ్యుదయానికి నిరాహార దీక్ష

సందర్భం




డా॥ నాగసూరి వేణుగోపాల్

ఇక్కడ కనబడే ఫోటో గమనించారా? ఆంధ్ర రాష్ట్రం సాధించడానికి మొదలు పెట్టిన దీక్ష ముందు రోజు అంటే 1952 అక్టోబరు 18న మదరాసులో తీసిన ఫోటో ఇది! కుర్చీలో కూర్చున్న ఆ వ్యక్తి 52 ఏళ్ళ పొట్టి శ్రీరాములు. ఈ ఫొటో దాదాపు మనందరికీ పరిచయం కానిదే!

ఇదే విధంగా ఆ మహానుభావుడి గురించి తెలియని విషయాలు చాలా ఉన్నాయనిపిస్తుంది. ఉత్తర భారత దేశంలో హిందూ–ముస్లిం మతపరమైన విభేదాలే అతి పెద్ద సమస్య అని ఆ తరం మహానాయకులంతా భావించారు. అయితే దక్షిణ భారతదేశంలో అంటరానితనంతో దాపురించిన అట్టడుగు వర్గాల అధ్వాన్న స్థితి చాలా పెద్ద అవరోధమనీ, ఆ సమస్య గురించి ఆలోచించాలనీ నాలుగుసార్లు నిరాహారదీక్షలు చేసినవారు అమరజీవి పొట్టి శ్రీరాములు! బ్రిటిష్ పాలనలో 1946 మార్చి 7వ తేదీన పది రోజులపాటు నెల్లూరు మూలాపేట వేణుగోపాల స్వామి గుడిలో నిరాహారదీక్ష చేసి హరిజన ప్రవేశాన్ని సాధించారు. అటు సింహాచలం నుంచి ఇటు తిరుమల దాకా తెలుగు ప్రాంతాలలోనే కాక; మదరాసు ప్రెసిడెన్సీలోని తమిళ, కన్నడ ప్రాంతపు దేవాలయాలన్నింటిలోనూ హరిజనులకు ప్రవేశం కల్గించే బిల్లును ఆమోదింపచేయడానికి అదే 1946 నవంబర్ 25 నుంచి 19 రోజులపాటు నిరాహారదీక్ష చేసి విజయం సాధించారు.

నిజానికి 1944 అక్టోబరు 2 గాంధీజీ 75వ జన్మదినోత్సవ సందర్భంగా అస్పృశ్యతకు వ్యతిరేకంగా కావలిలో వివిధ కార్యక్రమాలు ప్రారంభించారు. దానికి ముందు శ్రీరాములు సబర్మతీ ఆశ్రమంలో మూడు సంవత్సరాలుండి నూరుపాళ్ళు గాంధేయవాదిగా మారారు. మేనమామ, తన భార్య సీతమ్మ తండ్రి అయిన గునుపాటి నర్సయ్య తీవ్ర అనారోగ్యానికి లోను కావడంతో, 1937 నుంచి నెల్లూరు జిల్లాతోపాటు ఇతర తెలుగు ప్రాంతాలు పొట్టి శ్రీరాములుకు కార్యక్షేత్రాలయ్యాయి. హరిజనులకు దేవాలయ ప్రవేశంతో అన్ని సమస్యలు తీరవని ఖాదీ ప్రచారం, మద్యపాన నిషేధం. జైళ్ళ సంస్కరణలు, వివాహ సంప్రదాయాలలో మార్పులు వంటి వాటికి సంబంధించి కృషి చేస్తూ వచ్చారు. తన స్ఫూర్తిదాత గాంధీజీ మరణించడంతో కలత చెందిన శ్రీరాములు, ఆయన స్మృతి కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేశారు. ఆ ప్రతిపాదనలను ఉమ్మడి మదరాసు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దానితో ఏడు న్నర దశాబ్దాల క్రితం అంటే 1948 సెప్టెంబర్ 10న మదరాసులో అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయం ఎదుట శ్రీరాములు నిరాహారదీక్ష ప్రారంభించారు.



హరిజనాభ్యున్నతికి చట్టపరమైన చర్యలు కోరుతూ పొట్టి శ్రీరాములు దీక్ష చేసిన రోజు నేడు

మన సమాజానికి చాలా కీలకమైన తేదీగా సెప్టెంబర్ 10ని గుర్తు పెట్టుకోవాలి. స్వాతంత్ర్యం సంపాదించుకున్న భారతదేశంలో పొట్టి శ్రీరాములు చేసిన తొలి దీక్ష కూడా ఇది. హరిజనుల అభ్యున్నతి కోసం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మొదలైన ఈ దీక్ష ఫలితంగా న్యూసెన్స్ యాక్ట్ కింద మదరాసులోనే శ్రీరాములు నెలరోజుల శిక్ష మీద జైలు పాలయ్యారు. జైల్లో కూడా అలాగే దీక్ష కొనసాగించారు. జైలులో రక్తాన్ని కక్కుకునే పరిస్థితి కూడా దాపురించింది. అలాంటి స్థితిలో విడుదలైతే మరల దీక్షకు పూనుకోకుండా తనను వికలాంగుణ్ణి చేయాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్టు పొట్టి శ్రీరాములు (1948 సెప్టెంబర్ 29 ఆయనే రాసిన ఉత్తరంలో) భావించారు. దాంతో ఆయన అర్ధంతరంగా దీక్షను ఆపివేసినపుడు జైలు నుంచి విడుదల చేశారు. తన లక్ష్య సాధన కోసం దీక్షా రంగస్థలాన్ని వార్ధా ఆశ్రమానికి మార్పు చేసి, 1949 జనవరి 12 నుంచి మళ్ళీ ప్రారంభించారు. ఈ నాలుగో సత్యాగ్రహ దీక్ష 28 రోజుల పాటు చేసి ఉమ్మడి మదరాసు ప్రభుత్వంతో ప్రతి నెల 30వ తేదీ (ఫిబ్రవరి నెల అయితే 28 లేదా 29) 'హరిజన సేవా దినోత్సవం'గా జరిపేలా చట్టం చేయించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతిని వాంఛించారు. ఆ చట్టమయితే వచ్చింది కానీ ఫలితం మాత్రం హుళక్కి!

వ్యాసకర్త ఆకాశవాణి మాజీ ఉన్నతోద్యోగి
మొబైల్: 94407 32392

అలుపెరగని వీరుడు

మహత్తర శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటంతో ముడి వేసుకొని మూడు దశాబ్దాల పాటు తన జీవిత సర్వస్వాన్ని ధారబోసిన కామ్రేడ్ పోతనపల్లి అప్పలస్వామి (కుమారన్న) 1998 సెప్టెంబర్ 10న బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమై నేటికి 25 ఏళ్లు. 'పెదగంతారు' ఆదివాసీ గ్రామంలో అనారోగ్యంతో పడి ఉన్న కుమారన్నను, ఆయన సహచరుడు సీతారాములును సెప్టెంబర్ 9న చుట్టుముట్టి మరుసటి రోజు మధ్యాహ్నం కల్లా పోలీసులు నోట్లో తుపాకీ పెట్టి కాల్చిచంపి 'ఎన్కౌంటర్' అని ప్రకటించారు.

1960 దశాబ్దంలో వినూత్న నక్సల్బరియైన శ్రీకాకుళ ఉద్యమం 1970వ దశకంలో నా లాంటి ఎంతోమంది చిరు మెదళ్లను కదిలించింది. కుమారన్న సీపీఐ (ఎం-ఎల్) రాష్ట్ర మహాసభల్లో 1980లో పరిచయమైనాడు. ఒరియా, తెలుగు, సవర భాషల్లో కుమారన్న పాడే పాటలు వినసొంపుగా ఉండేవి. 1997 రాష్ట్ర ప్లీనంలో ఇద్దరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపికయ్యే దాక కామ్రేడ్లీ సంబంధాలు కొనసాగాయి. 1998 సమావేశాల్లో మేము కలుసుకున్న కొన్నాళ్ళకే కుమారన్న హత్య జరిగింది. 'నేలకొరిగినావా కుమారా/ మహేంద్రగిరి తనయా' అంటూ స్మృతి గీతం రాసుకున్నాను.

శ్రీకాకుళం ఉద్దానంలోని పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో 1950 ప్రాంతంలో కుమారన్న జన్మించాడు. ఎస్ఎస్ఎల్‌సి చదువుతుండగానే, నూనూగు మీసాలతోనే విప్లవోద్యమంలోనికి వచ్చాడు. శ్రీకాకుళోద్యమ అగ్రశ్రేణి నాయకుల వద్ద కొరియర్‌గా పని చేశాడు. విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రాహి రచనల్ని స్వదస్తూరితో రాసి పెట్టేవాడట. ముఖ్యమైన సమాచారంతో కూడిన చిట్టీతో వెళుతుండగా ఒరిస్సా రాష్ట్రంలోని గునుపురంలో కుమారన్న పోలీసులకు చిక్కాడు. రెప్పపాటులో తన వద్ద ఉన్న సమాచారాన్ని నమిలి మింగేశాడు. పోలీసులు చిత్రహింసలు పెట్టినా నోరు విప్పలేదు. జైలు బద్దలు కొట్టి బయటకు రావాలన్న పథకం బయటపడి 'గంజికొట్టు'లో చిత్ర హింసలు ఎదుర్కొని 'తీహార్' జైలుకు తరలించబడ్డాడు. జైలు నుంచి బయటికి వచ్చేనాటికి ఉద్యమ ప్రధాన నాయకత్వం ఎన్‌కౌంటర్‌లలో హతమైంది. ఉద్యమం చెల్లాచెదురయింది. పార్టీ అనేక చీలికలకు గురయ్యింది. 1972 నాటికి కుమార్ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శిగా ఎన్నికైనాడు. 1992లో ఏర్పడిన సీపీఐ (ఎం–ఎల్) 'జనశక్తి'లో చేరి 1997లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైనాడు. ఎత్తిన తుపాకీ దించని విప్లవ యోధుడిగా ప్రజల గుండెల్లో సజీవ శక్తిగా నిలిచాడు.

– అమర్ (నేడు శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడులో కామ్రేడ్ కుమార్ 25వ వర్ధంతి సభ)

హార్టీకల్చర్ హబ్‌గా ఏపీ


కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కారుమంచి గ్రామంలో సాగు చేసిన డ్రాగన్ పంట

డ్రై ల్యాండ్ హార్టీకల్చర్ ద్వారా ఉద్యాన పంటల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

- డ్వామా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 75 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రణాళిక
- 63,289 ఎకరాలకు అనుమతులు మంజూరు
- 49,476 ఎకరాల్లో ఇప్పటికే సాగు
- మొక్కలతోపాటు అన్ని ఖర్చులకు వంద శాతం సబ్సిడీ
- మూడేళ్ల సాగు ఖర్చులు
- డ్రాగన్, మామిడి, జామ, అన్నిరకాల పండ్లు, పూల తోటల సాగు
- 2018–19తో పోలిస్తే 5.2 లక్షల ఎకరాల్లో పెరిగిన పండ్ల తోటల సాగు
- పండ్ల తోటల అభివృద్ధికి రూ.750 కోట్లకు పైగా ఉపాధి నిధులు

ఇక 'లక్ష'ణంగా ఆదాయం!



కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఈ రైతు పేరు నర్సిరెడ్డి. ఈయనకు అర ఎకరం పొడి భూమి ఉంది. వర్షాధారంగా పత్తి, మిరప వంటి పంటలు సాగు చేసేవాడు. అన్నీ అనుకూలిస్తే.. ఏటా రూ.15 వేల వరకు ఆదాయం వచ్చేది. వర్షాలు మొహం చాటేస్తే నష్టాలు చవిచూడాల్సి వచ్చేది. 2020 వరకు ఇదే పరిస్థితి. 2021–22లో డ్రైలాండ్ హార్టీకల్చర్ స్కీమ్ కింద డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశాడు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇచ్చింది. పొలంలో గుంతలు తవ్వడం నుంచి మొక్కల వరకూ పూర్తిగా ప్రభుత్వమే రూ.1.70 లక్షల ఖర్చు భరించింది. తొలి ఏడాది రూ.22 వేలు, రెండో ఏడాది రూ.55 వేల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది రూ.లక్ష దాటుతుందని నర్సిరెడ్డి చెప్పాడు. ఈ పంట సాగువల్ల ఏటా ఆదాయం పెరుగుతూనే ఉంటుందంటున్నాడు.

సాక్షి ప్రతినిధి కర్నూలు: వర్షాలపై ఆధారపడి అదృష్టాన్ని పరీక్షించుకునే రైతులకు ఏటా కచ్చితమైన ఆదాయం లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పొడి భూముల్లో ఉద్యాన పంటలు (డ్రై ల్యాండ్ హార్టీకల్చర్) కార్యక్రమం కింద రైతులకు మొక్కలు నాటే సమయం నుంచి 100 శాతం సబ్సిడీ ఇవ్వడంతోపాటు మూడేళ్లపాటు సాగు ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తోంది. దీంతో రాష్ట్రంలో పండ్ల తోటలు సాగు చేసే రైతుల సంఖ్య పెరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులు స్థిరంగా లాభాల పంటను పండిస్తూ ఆర్థికంగా బలపడుతున్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులను చూసి సంప్రదాయ పంటలు సాగు చేసే పొరుగు రైతులు కూడా పండ్ల తోటల సాగువైపు మళ్లుతున్నారు. సన్న, చిన్నకారు రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వమే దన్నుగా నిలుస్తుండటంతో దేశంలోనే 'హార్టికల్చర్ హబ్'గా ఏపీ అభివృద్ధి చెందుతోంది.

నాలుగేళ్లలో 2.35 లక్షల ఎకరాల్లో..

2018–19 వరకూ రాష్ట్రంలో 17,62,240 ఎకరాల్లో పండ్ల తోటలు సాగయ్యేవి. ఆ విస్తీర్ణం ప్రస్తుతం 19,97,467.5 ఎకరాలకు సాగు పెరిగింది. అంటే నాలుగేళ్లలో రికార్డు స్థాయిలో 2,35,227.5 ఎకరాల్లో పండ్ల తోటల సాగు పెరిగింది. 2018–19లో 1,76,43,797 టన్నుల పండ్ల దిగుబడులు రాగా.. ప్రస్తుతం 2,03,70,557 టన్నులకు పెరిగింది. అంటే 27,26,760 టన్నుల దిగుబడి పెరిగింది. పండ్ల తోటలతో పాటు పూలు, కూరగాయలు కలిపి మొత్తం రాష్ట్రంలో 47.02 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. వీటిద్వారా 3.63 కోట్ల టన్నుల దిగుబడులు వస్తున్నాయి. ప్రస్తుత ఏడాది 2023–24లో రికార్డు స్థాయిలో 75 వేల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల అభివృద్ధికి అవకాశం కల్పిస్తోంది. సాధారణంగా పండ్ల తోటల సాగు, అభివృద్ధి మోతుబరి రైతులు మాత్రమే చేసేవారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు ఇస్తుండటంతో సన్న, చిన్నకారు రైతులు కూడా పండ్ల తోటలను సాగు చేయగలుగుతున్నారు.

ఆ రెండు జిల్లాలపై ప్రత్యేక దృష్టి

పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. వీరిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పండ్ల తోటల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుండటం విశేషం. ఈ జిల్లాల్లో ప్రత్యేకంగా 10 వేల ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేస్తున్నారు. కాగా.. పొండి భూములు అధికంగా ఉండే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 వేల ఎకరాల్లోను, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 11వేల ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి జరుగుతోంది.

రూ.750 కోట్లతో తోటల అభివృద్ధి

పండ్ల తోటల అభివృద్ధికి ఎకరాకు కనిష్ఠంగా రూ.40 వేల నుంచి గరిష్ఠంగా రూ.2.44 లక్షల వరకు ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తోంది. ఎకరాకు సగటున రూ.లక్ష వరకూ సబ్సిడీ ఇస్తోంది. 2023–24లో 75 వేల ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి జరుగుతోంది. మామిడి, చీనీ, నిమ్మ, కొబ్బరి, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, తైవాన్ జామ తదితర పండ్ల తోటలతో పాటు పూల తోటలను రైతులు అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హార్టీకల్చర్ అభివృద్ధికి ఈ ఏడాది రూ.750 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని 26 జిల్లాలకు సంబంధించి 64,544 ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధికి అంచనాలు రూపొందించగా.. 63,250 ఎకరాలకు పరిపాలన అనుమతులు లభించాయి. మరోవైపు పండ్ల మొక్కలు నాటే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

రెండెకరాల్లో మామిడి సాగు



మాకు 2 ఎకరాల పొలం ఉంది. గత ఏడాది వర్షాధారం కింద ఆముదం, సజ్జ, కంది సాగు చేశాం. ఏ పంట వేసినా నష్టం తప్ప లాభం లేదు. ఈ ఏడాది ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో మామిడి మొక్కలు అందించింది. 2 ఎకరాల్లో 140 మామిడి మొక్కలు నాటుకున్నాం. కాపు వచ్చేదాకా 3–4ఏళ్లు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఏ ఖర్చు లేకుండా పండ్ల తోటలు సాగు చేశాం. సంతోషంగా ఉంది. కాపు వస్తే మా బతుకు మారుతుంది.

– వై.లక్ష్మీదేవి, ప్యాపిలి, నంద్యాల జిల్లా

గుణదల మేరిమాత శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం



గుణదల (విజయవాడ తూర్పు): ప్రముఖ క్రైస్తవ ఆధ్యాత్మిక క్షేత్రం గుణదల మేరీమాత ఆలయంలో శతాబ్ది ఉత్సవాలు శనివారం ఆరంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు శతాబ్ది ఉత్సవాల పతాకాన్ని ఎగురవేసి ఉత్సవాలను ప్రారంభించారు. పుణ్యక్షేత్ర ప్రధానాలయం దిగువన ఉన్న బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై దివ్యబలి పూజ సమర్పించారు. ప్రత్యేకంగా రూపొందించిన మరియమాత స్వరూపాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అన్ని కథోలిక ప్రార్థనా మందిరాలకు యాత్ర నిర్వహించనున్నారు.విజయవాడ కథోలిక పీఠం పరిధిలోని అన్ని విచారణలలో శతాబ్ది ఉత్సవాల ప్రార్థనలు నిర్వహించనున్నట్లు బిషప్ రాజారావు తెలిపారు. ఈ ఉత్సవాలు రాబోయే ఫిబ్రవరి 11వ తేదీ వరకూ కొనసాగుతాయని పేర్కొన్నారు. విజయవాడ కథోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు అవినీతిపై ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు.. ఇప్పుడు దొరికాడు..!

- చంద్రబాబు అరెస్ట్ సమర్థనీయమే..
- వివిధ సంఘాల నేతల స్పష్టీకరణ

సాక్షి, అమరావతి/సాక్షి, భీమవరం: అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకు పాల్పడిన టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ సమర్థనీయం. ప్రజాధనాన్ని లూటీ చేసిన చంద్రబాబు అన్ని వ్యవస్థలను మేనేజ్ చేయగలడు. చంద్రబాబు అవినీతి గురించి ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు. ఇన్నాళ్లకు ఆధారాలతో సహా సీఐడీ అరెస్ట్ చేసింది. ప్రభుత్వం ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి ఈ కేసు విచారణను వేగవంతంగా పూర్తిచేసి నిందితులు అందరికీ తగిన శిక్షలు విధించాలి. నిజంగా చంద్రబాబు, లోకేశ్ ఏ తప్పూ చేయకపోతే విచారణకు సహకరించి తమ నిజాయతీని నిరూపించుకోవాలి...' అని పలు సామాజికవర్గాలు, వివిధ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. 'స్కిల్' స్కామ్‌లో ప్రధాన పాత్రధారి చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో పలువురు నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

బాబు, లోకేశ్‌లకు జైలు భయం పట్టుకుంది



ఇష్టారీతిలో ప్రజాధనం లూటీ చేసిన చంద్రబాబు, ఆయన కొడుకు లోకేశ్‌లకు జైలు భయం పట్టుకుంది. అధికారంలో ఉన్న ఐదేళ్ల తండ్రి, కొడుకు అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ఇప్పుడు 'స్కిల్' స్కామ్‌లో సీఐడీ పోలీసులు చంద్రబాబును అరెస్ట్ చేయడంతో ప్రజల నుంచి సానుభూతి పొందాలని ఎత్తులు వేస్తున్నారు. చంద్రబాబు, లోకేశ్‌లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే చట్టానికి లోబడి దర్యాప్తునకు సహకరించాలి.

– చింతపల్లి గురుప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ కులాల జేఏసీ

రెండెకరాల ఆసామికి రూ.లక్షల కోట్లు ఎలా?



రాజకీయాల్లోకి వచ్చే నాటికి రెండెకరాల ఆసామిగా ఉన్న చంద్రబాబు రూ.లక్షల కోట్లు ఎలా సంపాదించాడు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక నేరాలు, ఘోరాలు చేసి సంపాదించిన ప్రతి పైసాకు చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో బడుగు బలహీన వర్గాలను దగా చేసి రూ.వందల కోట్లు కొట్టేసిన చంద్రబాబును ఆధారాలతో సహా సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడం అభినందనీయం. – సత్తా యోనారాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు

చంద్రబాబు చట్టానికి అతీతుడు కాదు



ఆర్థిక నేరానికి పాల్పడిన చంద్రబాబు చట్టానికి అతీతుడు కాదు. టీడీపీ హయాంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. వాటిలో ఏ ఒక్క విషయంలోనూ విచారణకు చంద్రబాబు సహకరించలేదు. తాజాగా స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో పక్కా ఆధారాలతో సీఐడీ అరెస్ట్ చేసింది. ఈ కేసులో మరింత లోతైన విచారణ చేస్తే చంద్రబాబుతోపాటు లోకేశ్, టీడీపీ నేతల ప్రమేయం కూడా వెలుగులోకి వస్తుంది. ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఉపేక్షించకూడదు.

– వడిత్యా శంకర్ నాయక్, ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు

18 నుంచి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

- ఆలయం వద్ద ముమ్మర ఏర్పాట్లు
- తొమ్మిది రోజులు వివిధ వాహన సేవల్లో తరించనున్న స్వామి వారు



యాదమరి(చిత్తూరు జిల్లా): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సిద్ధి, బుద్ధి సమేతంగా స్వామివారు నిత్యం వివిధ వాహన సేవల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వినాయక చవితి మరుసటి రోజు ధ్వజారోహణం నిర్వహించనున్నారు. ఆ తర్వాత హంస వాహన సేవ, మయూర వాహన సేవ, మూషిక వాహన సేవ, చిన్న, పెద్ద శేష వాహన సేవ, వృషభ వాహన సేవ, గజవాహన సేవ, రథోత్సవం, అశ్వవాహన సేవ, ఏకాంత సేవలు తొమ్మిది రోజుల పాటు వేడుకగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు మాట్లాడుతూ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆలయ పరిసరాలు, అనుబంధ ఆలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అన్నప్రసాదాల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు.

జిల్లాల సమగ్రాభివృద్ధికి పూర్తి సహకారం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి



సాక్షి, పాడేరు: జిల్లాలను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల అధికారులతో శనివారం పాడేరు కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అమలుజేయాల్సిన పనులు, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మాతాశిశు మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రసవ సమయానికి సకాలంలో ఆస్పత్రులకు తరలించాలని చెప్పారు. నెల రోజుల ముందుగా గర్భిణులను ఆస్పత్రులకు చేర్చి, సుఖ ప్రసవాలతో తల్లీబిడ్డలు క్షేమంగా ఉండేలా చూడాలని సూచించారు. కాగా, అల్లూరి, పార్వతీపురం జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలన్నింటిని పారదర్శకంగా అమలు జేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా, జిల్లా కేంద్రం పాడేరులో రూ.500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనాల నిర్మాణ పనులను సీఎస్ పరిశీలించారు.

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మిశ్రా



ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ సోమయాజులు

తిరుమల: తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా, టీటీడీ ఈవో ధర్మారెడ్డి లడ్డు ప్రసాదాలతో సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు కూడా ఉన్నారు. కాగా ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై శనివారం 3వ విడత అయోధ్య కాండ అఖండ పారాయణం చేశారు.

బాబుకు బహుజనుల ఉసురు తగిలింది

1,077వ రోజు రిలే దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నేతలు



తాడికొండ: బహుజనుల ఉసురు తగిలి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్ అయ్యాడని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బహుజనులకు చంద్రబాబు చేసిన మోసాలకు తగిన శాస్తి జరిగిందని మండిపడ్డారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారానికి 1,077వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అధికారం కోసం సొంత మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు... 14 ఏళ్ల అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకు కూడా వెన్నుపోటు పొడిచారని, పాపం పండి నేడు అవినీతి స్కాంలో ఇరుక్కుని అరెస్ట్ అయ్యారన్నారు. అమరావతిలో చంద్రబాబు చేసిన కుంభకోణాలపై కూడా సమగ్ర విచారణ జరిపి ఆయన బినామీలను సైతం జైలుకు పంపాలని కోరారు. నాయకులు ఈపూరి ఆదాం, పల్లె బాబు, పులి దాసు, మాదిగాని గురునాథం, పెరికె వరప్రసాద్, బేతపూడి సాంబయ్య, నూతక్కి జోషి పాల్గొన్నారు.

సాహితీవేత్త డాక్టర్ జంధ్యాల కన్నుమూత



విజయవాడ కల్చరల్: ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జంధ్యాల మహతీశంకర్ (84) శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. మహతీశంకర్ సుదీర్ఘకాలం విజయవాడ నగరంలోని శాతవాహన కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. ఆయనకు ముగ్గురు సంతానం. రాష్ట్రంలో జరిగిన వందలాది శతావధాన కార్యక్రమాల్లో పృచ్ఛకునిగా పాల్గొన్నా రు. వేలూరి శివరామశాస్త్రి కృతులు అంశంగా పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. 15 పైగా పుస్తకాలను ప్రచురించారు. ఆయన సాహిత్య సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనను కళారత్న పురస్కారంతో సత్కరించింది. పలు సాహిత్య సభల్లో పత్ర సమర్పణ చేశారు. మహతీశంకర్ మృతికి శాతవాహనా కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమాసత్యనారాయణ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. వీరితోపాటు కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, సాహితీ ప్రముఖులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, గోళ్ల నారాయణరావు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు.

కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారాల ప్రదానం

'దైవ సంకల్పము' కావ్యాన్ని ఆవిష్కరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు



సీతంపేట (విశాఖ ఉత్తర): కొప్పరపు కవుల కళాపీఠం 21వ వసంతాల వేడుక శనివారం సాయంత్రం లలితానగర్ లలితా పీఠంలో కుర్తాళ పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతి మహాస్వామి సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. కొప్పరపు వేంకట సుబ్బరాయ కవి, కొప్పరపు వేంకట రమణ తమ జీవిత కాలంలో చేసిన ప్రతిపదార్థ, తాత్పర్య, విశేష వ్యాఖ్యాసహితం 'దైవ సంకల్పము' కావ్యాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు ఆవిష్కరించారు. తొలి ప్రతిని శాంతా బయోటిక్స్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ కేవీ వరప్రసాద్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు శలాక రఘునాథశర్మకు కొప్పరపు సోదర కవుల పేరిట ఏర్పాటు చేసిన జాతీయ ప్రతిభా పురస్కారం–2023, అవధాన కళాప్రపూర్ణ గండ్లూరి దత్తాత్రేయ శర్మకు అవధాన పురస్కారం అందజేశారు. కళాపీఠం వ్యవస్థాపకుడు మాచవరం వెంకట చెంచురామ మారుతీ సుబ్బరాయ శర్మ (మాశర్మ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బేతవోలు రామబ్రహ్మం, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకుడు తోటకూర ప్రసాద్, వ్యాఖ్యాత రాంభట్ల నృశింహశర్మ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌తో ఎన్టీఆర్ ఆత్మకు శాంతి

ఎన్టీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


మూలపాడులో ఎన్టీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అభిమానులు

మూలపాడు (ఇబ్రహీంపట్నం): ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఆత్మకు శాంతి కలిగిందని ఎన్టీఆర్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో శనివారం రాత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు మేడపాటి నాగిరెడ్డి, గరికపాటి రాంబాబు తదితరులు అభిమానులతో కలసి క్షీరాభిషేకం చేశారు. గతంలో ప్రజాభిమానంతో సీఎంగా గద్దెనెక్కిన ఎన్టీఆర్‌ను కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబు గద్దెదించి టీడీపీని, ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. ఆ ఘటన ఎన్టీఆర్ ఆత్మక్షోభకు దారితీసి మరణానికి కారణమైందన్నారు. చంద్రబాబు పాపాలు పండి అరెస్ట్ కావడంతో ఎన్టీఆర్ ఆత్మ శాంతించినట్టు పేర్కొన్నారు.

వెల్‌డన్..



బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్‌తో ప్రధాని మోదీ ఆత్మీయ ముచ్చట

స్మయిల్ ప్లీజ్...



ఇటలీ ప్రధాని మెలోనీతో నవ్వులు చిందిస్తున్న మోదీ

కార్నివాల్ వాక్...



శిఖరాగ్ర ప్రాంగణానికి సతీసమేతంగా వస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా

అపనమ్మకాన్ని తొలగిద్దాం

పరస్పర విశ్వాసాన్ని పాదుగొల్పుదాం • జీ20 సదస్సులో అగ్రరాజ్యాధినేతలకు ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ: కోవిడ్ మహా సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధంతో విశ్వవ్యాప్తంగా దేశాల మధ్య వేళ్లూనుకుపోయిన అపనమ్మకాలు, భయాలను పారద్రోలాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. జీ20 సదస్సులో తొలి రోజు అగ్రరాజ్యాధినేతలతో శిఖరాగ్ర చర్చల సందర్భంగా ప్రపంచం ఎదుర్కొంటున్న పెను సవాళ్లను మోదీ ప్రస్తావించారు. 'కోవిడ్ మహమ్మారి కారణంగా ప్రపంచ దేశాల్లో కొత్త భయాలు, అపనమ్మకాలు గూడుకట్టుకున్నాయి. వెనువెంటనే వచ్చిపడిన ఉక్రెయిన్ యుద్ధ భయాలు ఆ అగాథాలను మరింత పెంచాయి. ఇప్పుడు అపనమ్మకాలను పోగొట్టాల్సిన సమయం వచ్చింది. విశ్వాసం దిశగా ప్రపంచదేశాలు కలిసి నడవాలి. అవిశ్వాసంపై మనం విజయం సాధించాలి. విశ్వ శ్రేయస్సు కోసం కలసి ముందడుగేద్దాం' అని పిలుపునిచ్చారు. ప్రసంగం ప్రారంభంలోనే మొరాకోను పెను భూకంపం కుదిపేసిన దుర్ఘటనను ప్రస్తావించి వందలాది మంది మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా సహా జీ20 అధినాయకగణం సమక్షంలో మోదీ ప్రసంగించారు. ప్రసంగంలోని ముఖ్యాంశాలు కొన్ని ఆయన మాటల్లోనే..

ఏటా 100 బిలియన్ డాలర్లు ఇవ్వాల్సిందే

పెను వాతావరణ మార్పులు సంభవించకుండా ముందస్తు నివారణ చర్యలకు సమాయత్తమవుదాం. శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధన వ్యవస్థల వైపు మారాలంటే ట్రిలియన్ల కొద్దీ భారీ నిధులు అత్యావశ్యకం. ఈ సమూల మార్పు ప్రక్రియలో అభివృద్ధి చెందిన దేశాలు అత్యంత కీలకమైన పాత్ర పోషించాలి. 2009లో కోపెన్‌హాగెన్‌లో ఐక్యరాజ్యసమితి 'వాతావరణ' చర్చల సందర్భంగా 2020 నాటికల్లా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్ల నిధులు ఇస్తామన్న వాగ్దానాలను సంపన్న దేశాలు నిలబెట్టుకోవాల్సిందే. 55 దేశాల ఆఫ్రికన్ కూటమిని జీ20లోకి ఆహ్వానించడం నాకు గర్వకారణం. కోవిడ్ తెచ్చిన మహా విషాదం దేశాల మధ్య విశ్వాసం తగ్గించేసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, ఉత్తరార్ధ గోళ దేశాలు, దక్షిణార్ధ గోళ దేశాల మధ్య లోపించిన సఖ్యత, ఆహారం, ఇంధనం, ఎరువులు, ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్యం, ఇంధనం, నీటి భద్రత అంశాల్లో పరిష్కారాలు వెతికి ప్రపంచ సుస్థిరాభివృద్ధికి సమష్టిగా పాటుపడదాం.

'ఒకే కుటుంబం' స్ఫూర్తితో సుస్థిరాభివృద్ధి

'ఒకే కుటుంబం' స్ఫూర్తితో అభివృద్ధిని సుస్థిరం చేసుకుందాం. దీనిని సాంకేతికత వారధి తోడుగా నిలవనుంది. ప్రతి వర్గం, ప్రతి ప్రాంతాన్ని అనుసంధానిస్తూ సహాయ వ్యవస్థను నిర్మించుకుందాం.

అప్పుడే గణనీయమైన మార్పు

మహిళల సారథ్యంలో జరిగే అభివృద్ధితోనే 21వ శతాబ్దంలో గణనీయమైన మార్పును చూడగలం. ఇప్పుడు భారత్‌లో సైన్స్, టెక్నాలజీ, గణితం, ఇంజనీరింగ్ విభాగాల్లో పట్టభద్రులైన వారిలో 45 శాతం మంది అమ్మాయిలే. సైన్స్, టెక్నాలజీలో ప్రతిభ చూపిన వారికి అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు 'జీ20 టాలెంట్ వీసా' అనే ప్రత్యేక కేటగిరీని త్వరలో ప్రారంభిస్తాం.

గ్లోబల్ బయో–బ్యాంక్‌లు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ బయో–బ్యాంక్‌ల ఏర్పాటు సంతోషదాయకం. హృద్రోగాలు, సికెల్ సెల్ అనీమియా, రొమ్ము క్యాన్సర్లపై దృష్టిసారించేందుకు మరింత అవకాశం చిక్కుతుంది. దేశాలను, మనుషులను కేవలం మార్కెట్ల కోణంలో చూడొద్దు. మనకు సహానుభూతి, దీర్ఘకాలిక లక్ష్యాలు తప్పనిసరి.



ప్రధాని మోదీ ముందున్న నేమ్ ప్లేట్‌పై భారత్

47 ఏళ్లు కాదు ఆరేళ్లలో సాధించాం

ఆర్థిక సమ్మిళితకు 47 ఏళ్లు పడుతుందని ప్రపంచ బ్యాంక్ చెప్పింది. కానీ దానిని భారత్ కేవలం ఆరేళ్లలోనే సాధించింది. గత పదేళ్లలో ఏకంగా 360 బిలియన్ డాలర్ల మొత్తాలను నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమచేసింది. 33 బిలియన్ డాలర్ల నిధులు పక్కదారి పట్టకుండా నివారించింది. ఇది స్థూల దేశీయోత్పత్తిలో 1.25 శాతానికి సమానం. మహిళా సాధికారత ను సరికొత్త శిఖరాలకు చేర్చేందుకు జీ20 ఎంతగానో కృషిచేస్తోంది. అంతర్జాతీయ సరకు రవాణా గొలుసులో విశ్వాసం, పారదర్శకత పెరగాలి.

జీ20లోకి ఆఫ్రికన్ యూనియన్

న్యూఢిల్లీ: జీ20 సదస్సు తొలి రోజే కీలకమైన నిర్ణయం ఒకటి వెలువడింది. అదే ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20 కూటమిలోకి ఆహ్వానం పలకడం. ఆఫ్రికన్ యూనియన్(ఏయూ)కు జీ20 సభ్యత్వ హోదా ఇవ్వాలంటూ ప్రధాని మోదీ చేసిన ప్రతిపాదనకు జీ20 సభ్య దేశాలన్నీ ఆమోదం తెలిపాయి. దీంతో ఏయూ.. జీ20లో భాగమైపోయింది. ఈ చారిత్రక ఘట్టానికి హస్తిన సాక్ష్యంగా నిలిచింది. 1999లో ఏర్పడ్డ నాటి నుంచి ఏయూ ఇలా ఒక శక్తివంతమైన కూటమిలో చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఏయూలో 55 సభ్య దేశాలు ఉన్నాయి. 'జీ20 కుటుంబంలోకి ఏయూకు ఆహ్వానం పలకడం నాకు నిజంగా గర్వంగా ఉంది. సబ్‌కా సాథ్(అందరం కలిసి) అనే భావనను దృష్టిలో ఉంచుకునే ఏయూను జీ20లో భాగస్వామిని చేయాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చా. ఏయూ రాకతో జీ20 మరింత పటిష్టమవడంతో పాటు దక్షిణార్ధ గోళ దేశాల వాణిని అంతర్జాతీయ వేదికపై వినిపించే సువర్ణావకాశం లభించింది' అని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్లు చేశారు. ఏయూకు సభ్యత్వం ఖరారయ్యాక అగ్రనేతలతో కలసి సదస్సు వేదికను పంచుకోవాలంటూ ఏయూ చైర్‌పర్సన్ అజలీ అసౌమనీకి మోదీ ఆహ్వానం పలికారు. ప్రపంచనేతల హర్షధ్వానాల మధ్య అజలీని విదేశాంగ మంత్రి జైశంకర్ అక్కడికి తోడ్కొని రాగా ప్రధాని మోదీని అజలీ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. ' గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను నెరవేర్చేందుకు మరో అడుగు ముందుకు వేశాం. ఏయూ అధ్యక్షుడు అజలీకి ఇదే మా సాదర స్వాగతం' అని మోదీ ట్వీట్‌చేశారు. 'అన్ని పక్షాల, వర్గాల గొంతుక వినిపించకపోతే, వారిని గుర్తించకపోతే మానవాళి భవిష్యత్ ప్రణాళికలు అసమగ్రంగానే మిగిలిపోతాయి. పూర్తిగా విజయవంతంగా కాబోవు' అని ఇటీవల పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మోదీ వ్యాఖ్యానించడం తెల్సిందే.



మోదీ ఏయూ చైర్‌పర్సన్ అజాలీ ఆలింగనం. చప్పట్లు కొడుతున్న బ్రెజిల్ అధ్యక్షుడు లులా

ఆఫ్రికన్ యూనియన్ ముఖ చిత్రం

అడీస్ అబాబా కేంద్రంగా పనిచేస్తున్న ఏయూ కూటమిలో 55 ఆఫ్రికా దేశాలు సభ్యత్వం తీసుకున్నాయి. భిన్న కారణాలు, పరిస్థితుల కారణంగా కొన్ని దేశాల సభ్యత్వం సస్పెండ్ అయింది. 1963 సంవత్సరంలో 32 సభ్యదేశాలతో ఏర్పడిన 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటీ' తదనంతరకాలంలో రూపురేఖలు మార్చుకుని 2002లో ఏయూగా అవతరించింది. ఏయూ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 3 ట్రిలియన్ డాలర్లు కాగా, ఆ దేశాల్లో 140 కోట్ల మంది నివసిస్తున్నారు.

ఇండియా–మిడిల్‌ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్

- భారత్, అమెరికా తదితర దేశాల సంయుక్త ప్రకటన
- అవగాహనా ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ: చైనాకు చెందిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌కు దీటుగా, దేశాల మధ్య వేగవంతమైన అనుసంధానమే ధ్యేయంగా భారత్, అమెరికా తదితర దేశాలు ప్రతిష్టాత్మక ఆర్థిక నడవా(ఎకనామిక్ కారిడార్)ను తెరపైకి తీసుకొచ్చాయి. ఇండియా–మిడిల్‌ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్ నూతన ప్రాజెక్టును భారత్, అమెరికా, సౌదీ అరేబియా, యూఏఈ, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు శనివారం సంయుక్తంగా ప్రకటించారు. ఈ మేరకు అవగాహనా ఒప్పందం(ఎంఓయూ)పై వారు సంతకాలు చేశారు. ఈ కారిడార్‌తో ఆసియా, అరేబియన్ గల్ఫ్, యూరప్ మధ్య భౌతిక అనుసంధానం మాత్రమే కాదు, ఆర్థిక అనుసంధానం సైతం మరింత పెరుగుతుందని నిర్ణయానికొచ్చారు. దేశాల నడుమ అనుసంధానాన్ని ప్రోత్సాహిస్తూనే అన్ని దేశాల ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమత్వాన్ని తాము గౌరవిస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. కనెక్టివిటీని ప్రాంతీయ సరిహద్దుల వరకే పరిమితం చేయాలని తాను అనుకోవడం లేదన్నారు. దేశాల నడుమ పరస్పర నమ్మకం బలోపేతం కావాలంటే అనుసంధానం పెరగడం చాలా కీలకమని స్పష్టం చేశారు.



బైడెన్, మోదీలతో ఈయూ ప్రెసిడెంట్ ఉర్సులా

రెండు భాగాలుగా ప్రాజెక్టు

ఇండియా–మిడిల్‌ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్‌లో రెండు వేర్వేరు కారిడార్‌లో ఉంటాయి. ఇందులో ఈస్ట్ కారిడార్ ఇండియాను, పశ్చిమ ఆసియా/మధ్య ప్రాచ్యాన్ని కలుపుతుంది. ఉత్తర కారిడార్ పశ్చిమ ఆసియా/మిడిల్‌ఈస్ట్‌ను యూరప్‌తో అనుసంధానిస్తుంది. సముద్ర మార్గమే కాకుండా రైల్వే లైన్ కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగమే. ఇదొక సీమాంతర షిప్–టు–రైలు ట్రాన్సిట్ నెట్‌వర్క్. దీంతో దేశాల నడుమ నమ్మకమైన, చౌకైన రవాణా సాధ్యమవుతుంది. వస్తువులను సులభంగా రవాణా చేయొచ్చు. రైలు మార్గం వెంట డిజిటల్, విద్యుత్ కేబుల్స్, క్లీన్ హైడ్రోజన్ ఎగుమతి కోసం పైపులు ఏర్పాటు చేస్తారు. ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్ అనేది చరిత్రాత్మకమని ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభివర్ణించారంటే దీని ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు.

చారిత్రక ఎఫ్‌టీఏ కోసం చర్యలు వేగవంతం

ప్రధాని మోదీ, సునాక్ అంగీకారం • ద్వైపాక్షిక సంబంధాలపై నేతల చర్చలు

లండన్/న్యూఢిల్లీ: భారత, బ్రిటన్‌ల మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)ను ఖరారు చేసే దిశగా చర్యలను వేగవంతం చేయాలని భారత ప్రధాని మోదీ, యూకే ప్రధాని రిషి సునాక్ నిర్ణయించారు. జీ20 శిఖరాగ్రం అనంతరం ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారని లండన్‌లోని రిషి సునాక్ కార్యాలయం తెలిపింది. రెండు దేశాల మధ్య పెరుగుతున్న సన్నిహిత సంబంధాలను ఇద్దరు నేతలు గుర్తించారు. రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, దౌత్య సంబంధ అంశాలపై చర్చించారని వివరించింది. ఎఫ్‌టీఏ దిశగా సాగిన వీరి చర్చలు ఫలవంతమయ్యాయని పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న సంభాషణల పురోగతిని ఇద్దరు నేతలు సమీక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విభేదాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాలని వారు తీర్మానించారని పేర్కొంది. చారిత్రక ఎఫ్‌టీఏ కార్యరూపం దాలిస్తే రెండు దేశాల వాణిజ్య సంస్థలు, నిపుణులు లబ్ధి పొందుతారని, వస్తువులు, సేవల్లో వాణిజ్యం పెరుగుతుందని తెలిపింది. ఒప్పందం ఖరారు దిశగా మంత్రులు, అధికారుల బృందాలు తమ పనిని కొనసాగించాలని తెలిపింది. జీ20 శిఖరాగ్రాన్ని విజయవంతం చేసిన ప్రధాని మోదీకి సునాక్ అభినందనలు తెలిపారని, ఈ సదస్సు ద్వారా ప్రపంచ నేతగా భారత్ తన పలుకుబడిని చాటుకుందని వెల్లడించింది. త్వరలో మరోసారి కలుసుకునేందుకు ఇద్దరు నేతలు ఆసక్తి కనబరిచారని తెలిపింది. యూకే ప్రధాని రిషి సునాక్‌తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, పెట్టుబడులకు ఊతమివ్వడానికి గల అవకాశాలపై చర్చించినట్లు అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

జపాన్ ప్రధానితో వాణిజ్య బంధం

ప్రధాని మోదీ శనివారం జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాతో భేటీ అయ్యారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఏమన్నారంటే..ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించాం. కనెక్టివిటీ, వాణిజ్యం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు రెండు దేశాలు ఆసక్తిగా ఉన్నాయి. జపాన్ ప్రధాని కిషిదాతో చర్చలు ఫలప్రదమయ్యాయి'అని పేర్కొన్నారు.

ఇటలీ ప్రధానితో ద్వైపాక్షిక అంశాలపై చర్చ

ప్రధాని మోదీ శనివారం ఇటలీ ప్రధానమంత్రి మెలోనీతో సమావేశమయ్యారు. ఇద్దరు నేతలు అనేక ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మెలోనీతో సమావేశం అద్భుతంగా సాగింది. వాణిజ్య వ్యాపార రంగాలతోపాటు రక్షణ, ఆధునిక సాంకేతిక వంటి రంగాలపై చర్చలు జరిపాం. ప్రపంచ అభ్యున్నతి కోసం భారత్, ఇటలీలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం'అని అనంతరం మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.

జీవ ఇంధనాల కూటమి

- పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్ చేసుకోవాలి
- పర్యావరణం కోసం ప్రపంచదేశాలన్నీ కలిసి పనిచేయాలి
- జీ20 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ దిశగా భారత్ కీలకమైన ముందడుగు వేసింది. 'ప్రపంచ జీవ ఇంధనాల కూటమి'ని ప్రకటించింది. భూతాపానికి, తద్వారా పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించుకోవాలని, ఇందుకోసం పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి వాడుకోవాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసింది. జీ20 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం జీవ ఇంధనాల కూటమిపై ప్రకటన చేశారు. ఈ కూటమిలో చేరాలని, పుడమిని కాపాడుకొనేందుకు చేతులు కలపాలని జీ20 సభ్యదేశాలకు పిలుపునిచ్చారు. 'వన్ ఎర్త్' అంశంపై జరిగిన చర్చలో మోదీ మాట్లాడారు. 'జీ20 శాటిలైట్ మిషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ అబ్జర్వేషన్'ను కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. 'గ్రీన్ క్రెడిట్ అంకురార్పణ'పై కార్యాచరణ ప్రారంభించాలని జీ20 దేశాలను కోరారు. ఇంధన బ్లెండింగ్ రంగంలో ప్రపంచదేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని, పరస్పరం సహకరించుకోవాలని, ఈ విషయంలో ఎంతమాత్రం జాప్యం తగదనిమోదీ స్పష్టం చేశారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి వాడుకోవడం చాలా ఉత్తమమని అభిప్రాయపడ్డారు. లేకపోతే ప్రత్యామ్నాయంగా మరో రకమైన బ్లెండింగ్ మిక్స్‌ను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. స్థిరమైన ఇంధన సరఫరా కావాలని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ సైతం ముఖ్యమేనని తేల్చిచెప్పారు. ప్రపంచ జీవ ఇంధనాల కూటమిలో భారత్, అర్జెంటీనా, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఇటలీ, మారిషస్, సౌతాఫ్రికా, యూఏఈ, అమెరికా సభ్యదేశాలుగా ఉన్నాయి. కెనడా, సింగపూర్ పరిశీలక దేశాలుగా ఉన్నాయి. క్లీన్ ఎనర్జీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఒక ప్రకటన చేసింది.

సమీకృత ఇంధన పరివర్తన

వాతావరణ మార్పులు అనే పెనుసవాళ్లు ఎదురవుతున్న నేటి తరుణంలో 'ఇంధన పరివర్తన' చాలా అవసరమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. సమీకృత ఇంధన పరివర్తన కోసం కోట్లాది డాలర్లు వ్యయం చేయాల్సి ఉంటుందని, అభివృద్ధి చెందిన దేశాలు దీనిపై మరింత చొరవ తీసుకోవాలని సూచించారు. క్లైమేట్ ఫైనాన్స్ కోసం ఏటా 100 బిలియన్ డాలర్లు ఇచ్చేందుకు అభివృద్ధి చెందిన దేశాలు 2009లో అంగీకరించడం హర్షణీయమని పేర్కొన్నారు. అయితే, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో అభివృద్ధి చెందిన దేశాలు విఫలమవుతున్నాయని మోదీ అసంతృప్తి వ్యక్తం చేశారు.


ఏమిటీ కూటమి?

ప్రపంచంలో ప్రజలందరికీ శుద్ధమైన సౌర శక్తి చౌకగా అందాలని భారత్ ఆకాంక్షించింది. ఇందుకోసం 2015లో పారిస్‌లో జరిగిన సదస్సులో ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్(ఐఎస్ఏ)ను తెరపైకి తీసుకొచ్చింది. అదే తరహాలో ఇప్పుడు ప్రపంచ జీవ ఇంధన కూటమిని ప్రకటించింది.

థర్మల్ విద్యుత్తును తగ్గిద్దాం..

పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుదాం

న్యూఢిల్లీ: థర్మల్ విద్యుదుత్పత్తిని తగ్గించే ప్రయత్నాలను అవసరాలను బట్టి వేగవంతం చేయాలని జీ20 దేశాలు నిర్ణయించాయి. అయితే, చమురు, గ్యాస్ సహా అన్ని కాలుష్య కారకాలైన శిలాజ ఇంధనాల వినియోగాన్ని దశలవారీగా తగ్గించుకోవాలనే ఒప్పందానికి కట్టుబడి ఉండలేమని స్పష్టం చేశాయి. 2030నాటికి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని తెలిపాయి. శిలాజ ఇంధన సబ్సిడీల తొలగింపు, హేతుబద్ధీకరణలకు సంబంధించి 2009లో పిట్స్‌బర్గ్‌లో చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నాయి. శనివారం ఈ మేరకు జీ20 శిఖరాగ్రం ఒక తీర్మానం విడుదల చేసింది. దీని లోని ముఖ్యాంశాలు కొన్ని..




- గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ పరిమితం చేసుకోవడానికి గ్రీన్ హౌస్ ఉద్గారాలను 2030 కల్లా 43 శాతం అంటే 2019 నాటి స్థాయికి వేగంగా, స్థిరంగా తగ్గించుకోవాల్సి ఉంటుంది.
- ఈ మేరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు కార్యాచరణకు పూనుకోవాలంటే 5.9 ట్రిలియన్ డాలర్ల మేర సాయం అందజేయాల్సిన అవసరం ఉంది.
- 2050 నాటి ఉద్గారాలను సున్న స్థాయికి తేవాలంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు క్లీన్ ఎనర్జీ సాంకేతికలను సమకూర్చుకునేందుకు ఏడాదికి సుమారు 4 ట్రిలియన్ డాలర్ల చొప్పున 2030 వరకు అందజేయాల్సి ఉంది.
- అన్ని వనరులను సమీకరిస్తూ పెట్టుబడి, వాతావరణ ఫైనాన్స్ స్థాయిలను గణనీయంగా పెంచాలని జీ20 పిలుపునిచ్చింది.
- 2019 స్థాయిలతో పోలిస్తే 2025 నాటికి తమ ఉమ్మడి ఫైనాన్స్ ప్రొవిజన్‌ని రెట్టింపు చేసేందుకు నిబద్ధతను చాటుకోవాలని అభివృద్ధి చెందిన దేశాలను కోరింది.
- అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ వాతావరణ లక్ష్యాలు, ప్రాధాన్యతలు, అవసరాలకు అనుగుణంగా ఆర్థిక, సాంకేతికత వనరులను సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది.

ప్రత్యేక ఆకర్షణగా కోణార్క్ దేవాలయ చక్రం

తదేకంగా చూస్తుండిపోయిన బైడెన్ • నేతలందరికీ అక్కడే స్వాగతం పలికిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: భారతీయ వారసత్వ రాతి కట్టడాలను ప్రపంచ దేశాలకు మరోసారి పరిచయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వినూత్న ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా జీ20 వేదిక వద్ద కోణార్క్ సూర్య దేవాలయం చక్రం నమూనాను సిద్ధంచేసింది. సదస్సుకు విచ్చేస్తున్న జీ20 ప్రపంచదేశాధినేతలను సాదరంగా ఆహ్వానించేందుకు ప్రధాని మోదీ ఈ సూర్య చక్రం నమూనా వద్దే వేచి ఉన్నారు. మోదీ వైపుగా వచ్చిన నేతలు ఆయనతో కరచాలనం చేసి ఫొటో దిగి వెనక వైపు టీవీగా కనిపిస్తున్న కోణార్క్ చక్రాన్ని చూసి అమితాసక్తి కనబరిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అయితే అలాగే చూస్తుండిపోయారు. సూర్య దేవాలయ చక్రం విశేషాలను, విశిష్టతను బైడెన్‌కు మోదీ విడమరిచి చెప్పారు. ఒడిశా రాష్ట్రంలోని కోణార్క్ సూర్య దేవాలయాన్ని 13వ శతాబ్దంలో ఆనాటి రాజు నరసింహదేవ-1 నిర్మించారు. ఈ చక్రంలో 24 చువ్వలు ఉంటాయి. త్రివర్ణపతాకం మధ్యలోని అశోక చక్రంలోని చువ్వల సంఖ్య కూడా ఇరవై నాలుగే. ఈ సంఖ్యనే మువ్వన్నెల జెండాలో వాడారు. భారతీయ ప్రాచీన విజ్ఞానం, ఆధునిక నాగరికత, నిర్మాణకౌశల్యానికి ప్రతిబింబంగా ఈ చక్రాన్ని వినియోగించారు. త్రివర్ణ పతాకంలోని చక్రం గిర్రున తిరుగుతున్నట్లుగా ఉంటుంది. ఇది ఆగని కాలచక్రానికి ప్రతీక. పురోభివృద్ధికి, నిరంతర మార్పునకు సూచికగానూ భావిస్తారు. ప్రజాస్వామ్యయుత ఆదర్శాలకు, ప్రగతిశీల అంకిత భావానికి ఈ చక్రం నిదర్శనం.



చక్రం విశేషాలను బైడెన్‌కు వివరిస్తున్న మోదీ

సమయానికి ప్రతీకం

'కోణార్క్ చక్రం నిజంగా కాలచక్రమే. చక్రంలోని 12 జతల చువ్వలు ఏడాదిలోని 12 నెలలను సూచిస్తాయి. సూర్య దేవాలయాన్ని రాజరికం రథం ఆకృతిలో నిర్మించారు. రథాన్ని ఒక్కోటి 10 అడుగుల వ్యాసమున్న 24 చక్రాలు లాగుతున్నట్లుగా నిర్మించారు. ఈ రథాన్ని ఏడు మేలుజాతి అశ్వాలు లాగుతున్నట్లు చెక్కారు. ఈ 24 చువ్వలు, ఏడు గుర్రాలు అనేవి ఏడు వారాలు, రోజులో 24 గంటలను స్ఫురణకు తెస్తాయి' అని ఒడిశా రచయిత, చరిత్రకారుడు కేదార్ మిశ్రా వ్యాఖ్యానించారు.

నిర్మాణశైలి

భారతీయ కళా, నిర్మాణ పాటవానికి నిలువెత్తు నిదర్శనం ఈ ఆలయం. దైనందిన జీవితం తాలూకు ఘటనలు, నాటి మనుష్యుల చిత్రాలు, అలనాటి అపురూప ఆకృతులను చక్రాలపై చెక్కారు. చక్రంలోని చువ్వలను సన్‌డయల్‌గా భావించవచ్చు. సరిగ్గా లెక్కిస్తే అప్పుడు సమయం ఎంత అయిందనేది తెల్సుకోవచ్చు.

ఆధ్యాత్మిక కోణం

సృష్టి, స్థితి, లయల మేలు కలయికగా ఈ చక్రాన్ని అభివర్ణించవచ్చు. పగలూ రేయీ, జనన మరణాల తాలూకు చిహ్నాలనూ చెక్కారు.

వారసత్వ సంపద

తూర్పు గాంగుల వంశానికి చెందిన ఒకటో నరసింహదేవ రాజు కాలంలో నిర్మించిన ఈ దేవాలయాన్ని గతంలోనే వరల్డ్ హెరిటేజ్ జాబితాలో చేర్చారు. దేశంలోని ప్రఖ్యాత దేవాలయాల్లో ఇదీ ఒకటి.

ప్రస్తుత స్థితి

శతాబ్దాలు గడిచిపోవడం, అశ్రద్ధ, ప్రకృతి విపత్తులు, నిర్లక్ష్యం, మానవ తప్పిదాల కారణంగా దేవాలయం పాక్షికంగా దెబ్బతింది. అయినా సరే కాలపరీక్షకు ఎదురునిలిచి చక్రాలు దాదాపు చెక్కు చెదరకుండా ఉండటం విశేషం.



భూకంపం ధాటికి మౌలా ఇబ్రహీం గ్రామంలో దెబ్బతిన్న మసీదు మినార్



సహాయక చర్యల్లో నిమగ్నమైన సిబ్బంది



భూకంపం భయాలతో ఇళ్లు వదిలి వెళ్లిపోతున్న స్థానికులు

వణికిన మొరాకో

- భారీ భూకంపం.. వెయ్యి మందికిపైగా మృతి
- 600 మందికి పైగా గాయాలు

మర్రకేశ్: మొరాకోను భారీ భూకంపం వణికించింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక సంభవించిన భూప్రకంపనలతో గాఢ నిద్రలో ఉన్న జనం ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి, వీధుల్లోకి పరుగులు తీశారు. అట్లాస్ పర్వతాల్లోని గ్రామాలు మొదలుకొని చారిత్రక మర్రకేశ్ నగరం వరకు వందలాదిగా భవనాలు ధ్వంసం కాగా 1,000 మందికి పైగా ప్రజలు మృతి చెందారు. సుమారు 45 లక్షల మంది నివసించే మర్రకేశ్–సఫి ప్రాంతంలోనే భూకంప నష్టం, మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అంచనా. సుదూర ప్రాంతాల్లోని భూకంప ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవాల్సి ఉండగా మరణాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

మర్రకేశ్‌లోని 12వ శతాబ్దం నాటి చారిత్రక కౌటౌబియా మసీదు భూకంప ధాటికి దెబ్బతింది. ఈ మసీదులోని 226 అడుగుల ఎత్తైన మినారెట్ 'రూఫ్ ఆఫ్ మర్రకేశ్'గా ప్రసిద్ధి. అదేవిధంగా, నగరం చుట్టూతా ఉన్న ఎర్రటి గోడ అక్కడక్కడా దెబ్బతిన్న దృశ్యాలు స్థానికులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ గోడను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించింది. భూకంప కేంద్రానికి చుట్టుపక్కలున్న మర్రకేశ్, మరో అయిదు ప్రావిన్స్‌ల్లో వెయ్యి మందికి పైగా చనిపోయినట్లు అంచనా వేస్తున్నారు. మరో 672 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 205 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు మొరాకో ప్రభుత్వం తెలిపింది. భూకంప కేంద్రం సమీపంలోని ఓ పట్టణంలో చాలా వరకు ఇళ్లు పూర్తిగా లేదా పాక్షికంగా కూలిపోయాయి. రహదారులు దెబ్బతిన్నాయి. పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని స్థానికుడొకరు వెల్లడించారు. అట్లాస్ పర్వతప్రాంతంలోని అల్ హౌజ్ ప్రావిన్స్‌లోని తలత్ ఎన్ యాకూబ్ పట్టణంలో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో అంబులెన్సుల్లో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడం ఇబ్బందిగా మారిందని అధికారులు చెప్పారు. సహాయక చర్యల నిమిత్తం ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. పర్యాటకులను అక్కడి నుంచి సురక్షితంగా బయటకు పంపించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రహదారులు దెబ్బతినడంతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు. అత్యవసర బృందాలు భవనాల శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి కోసం గాలిస్తున్నాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలిస్తున్నారు.

ఈ ప్రాంతంలో చాలా అరుదు

ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలో భూకంపాలు చాలా అరుదు. మొరాకోలోని పర్వత ప్రాంతంలో ఇంతటి అత్యంత తీవ్ర భూకంపం గతంలో ఎన్నడూ సంభవించలేదని నిపుణులు చెబుతున్నారు. 1960లో 5.8 తీవ్రతతో మొరాకోలోని అగడిర్ నగరంలో సంభవించిన భూకంపంలో వేలాదిగా జనం చనిపోయారు. 2004లో తీరప్రాంత నగరం అల్ హొసైమాలో భూకంపంతో 600 మంది చనిపోయారు. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని దేశంలోని నగరాలు, పట్టణాల్లో భూకంపాలను తట్టుకునే విధంగా భవనాల నిర్మాణం జరిగింది. అయితే, పల్లెల్లో మాత్రం ఇలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. తాజా భూకంపం ప్రభావం పోర్చుగల్, అల్జీరియా వరకు ఉంది.

సాధ్యమైనంత సాయం అందజేస్తాం: మోదీ

మొరాకోలో భూకంపంతో పెద్ద సంఖ్యలో ప్రజలు మృతి చెందడంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో మొరాకోకు భారత్ సాధ్యమైనంత మేర ఆదుకుంటుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారం మొదలైన జీ20 భేటీ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మొరాకో భూకంప మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ కష్ట సమయంలో అంతర్జాతీయ సమాజం మొరాకోకు మద్దతుగా నిలవాలనీ, సాధ్యమైనంత మేర సాయం అందించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

ప్రమాదకర భూకంపం

భూకంప తీవ్రత అర్ధరాత్రి 11.11 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైందని, భూకంపం సంభవించిన 19 నిమిషాల తర్వాత తీవ్రత 4.9గా ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. భూకంప కేంద్రం అల్ హౌజ్ ప్రావిన్స్‌లోని ఇఘిల్ పట్టణం సమీపంలో, మర్రకేశ్‌కు దక్షిణాన సుమారు 70 కిలోమీటర్ల దూరంలో భూమిలో 18 కిలోమీటర్ల లోతున ఉందని తెలిపింది. తక్కువ లోతులో సంభవించే ఇటువంటి భూకంపాలు అత్యంత ప్రమాదకరమని పేర్కొంది.

ప్రపంచదేశాల ఆపన్న హస్తం

సాయం కోసం మొరాకో ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి విజ్ఞాపన చేయనప్పటికీ..ఈ ఘోర ప్రకృతి విపత్తుపై ప్రపంచ దేశాల నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొరుగునున్న యూరప్ దేశాలు, మధ్యప్రాచ్యం తమ వంతుగా సాయం అందజేస్తామని ప్రకటించాయి. భారత్‌తోపాటు తుర్కియే, ఫ్రాన్స్, జర్మనీ, రష్యాతోపాటు ఉక్రెయిన్ కూడా కష్టాల్లో ఉన్న మొరాకో ప్రజలను ఆదుకుంటామని ఇప్పటికే తెలిపాయి.

శాంతి, సౌభాగ్యం

▶ మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం విషయంలో దేశాల మధ్యనున్న భేదాభిప్రాయాలను అధిగమించి మరీ డిక్లరేషన్‌పై ఆమోద ముద్ర పడడం గమనార్హం. డిక్లరేషన్ ఆమోదం పొందడానికి కృషి చేసిన జీ20 దేశాల మంత్రులు, అధికార ప్రతినిధులు(షెర్పాలు), అధికారులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారంతా ప్రశంసలకు అర్హులని పేర్కొన్నారు. జీ20 శిఖరాగ్ర సదస్సులో శనివారం ఢిల్లీలో అట్టహాసంగా ఆరంభమైంది. భారత ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, యూకే ప్రధానమంత్రి రిషి సునాక్, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ సల్మాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ సిల్వా తదితరులు పాల్గొన్నారు. చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ హాజరు కాలేదు. ఉక్రెయిన్‌లో సంఘర్షణ, ఉగ్రవాదం, అవినీతి, ఆర్థిక వ్యవస్థ, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రగతి, విద్య, నైపుణ్యాల వృద్ధి, పునరుత్పాదక ఇంధనాల వినియోగ అంశాలు డిక్లరేషన్‌లో చోటుచేసుకున్నాయి.

ఉక్రెయిన్‌లో శాంతికి పాటుపడాలి

ఉక్రెయిన్‌లో నెలకొన్న సంఘర్షణపై న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నేటి యుగం యుద్ధాల యుగం కాదని తేల్చిచెప్పింది. ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వంతో కూడిన అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని పేర్కొంది. సమస్యలకు యుద్ధం పరిష్కారం కాదని వెల్లడించింది. శాంతియుత చర్చలు, దౌత్యమార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. శాంతి తీర్మానం ముఖ్యమని తెలిపింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి, సాధారణ సభలో చేసి న తీర్మానాలకు కట్టుబడి ఉండాలని, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను అన్ని దేశాలు పాటించాలని వెల్లడించింది. ఇతర దేశాల భూభాగా లను ఆక్రమించుకోవడం, అందుకోసం బెదిరింపులకు దిగడం లేదా బల ప్రయోగానికి పాల్పడ దం ఆమోదనీయం కాదని స్పష్టం చేసింది. అణ్వాయుధాలను ప్రయోగిస్తామని బెదిరించడం లేదా ప్రయోగించడం ఆక్షేపణీయమని పేర్కొంది. 'ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సరే ఖండించాల్సిందే. అంతర్జాతీయ శాంతికి, భద్రతకు ఉగ్రవాదం తీవ్రమైన ముప్పుగా మారింది. మతం, జాతి పేరిట ప్రజల మధ్య చిచ్చు రేపడం క్షమార్హం కాదు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఉమ్మడిగా కృషి చేయాలి. ఆయుధాల అక్రమ రవాణా కూడా ఆందోళనకరంగా మారింది. ఈ అవాంఛనీయ ధోరణిని అరికట్టాల్సిందే. ఆయుధాల ఎగుమతులు, దిగుమతులపై అన్ని దేశాలు గట్టి నిఘా పెట్టాలి''అని డిక్లరేషన్ సూచించింది.

మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రపంచంలో అందరికీ సమాన స్థాయిలో, నాణ్య మైన విద్య, నైపుణ్య శిక్షణను అందించాల్సిన ఆవశ్యకతను న్యూఢిల్లీ డిక్లరేషన్ నొక్కిచెప్పింది. మానవ వనరుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ప్రజల మధ్య డిజి టల్ అంతరాలను తొలగించడానికి డిజిటల్ సాంకేతికలను సమర్థంగా ఉపయోగించుకోవాలని జీ20 దేశాలు తమ డిక్లరేషన్‌లో తీర్మానించుకున్నాయి. కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొనేలా విద్యాసంస్థలకు, టీచర్లకు సహకరించాలని నిర్ణయించుకున్నాయి. విద్యార్థులు, నిపుణులు, పరిశోధకులు, సైంటిస్టులు పరిశోధనా సంస్థలతో, ఉన్నత విద్యా సంస్థలతో కలిసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు. దుర్బల పరిస్థితుల్లో ఉన్నవారికి సైతం సమగ్ర, సమాన, నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఉన్నత విద్య, ఉద్యోగాల సాధనకు ఫౌండేషనల్ లెర్నింగ్ ప్రాముఖ్యతను తాము గుర్తించామని పేర్కొన్నారు. హై–క్వాలిటీ టెక్నికల్ అండ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్(టీవీఈటీ)ని డిక్లరేషన్‌లో ప్రస్తావించారు.

స్వేచ్ఛాయుత, పారదర్శక వాణిజ్యం

ప్రపంచమంతటా నిత్యావసరాల ధరలు, జీవన వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయం, ఆహారం, ఎరువుల రంగంలో స్వేచ్ఛాయుత, పారదర్శక, నిబంధనల ఆధారిత వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) నిబంధనలకు అనుగుణంగా ఎగుమతులపై నిషేధం విధించరాదని ఉద్ఘాటించారు. ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు సాగిస్తున్న ప్రయత్నాలకు, వాటి సామర్థ్యాలకు మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం చౌకగా అందేలా కలిసి పని చేయాలని నిర్ణయించారు. చాలినంత ఆహారం అనేది అందరి హక్కు అని పేర్కొన్నారు. ప్రపంచ ఆహార భద్రతను మరింత పెంచడానికి తాము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అలాగే అగ్రికల్చరల్ మార్కెట్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ(ఏఎంఐఎస్)లోకి ఎరువులు, వెజిటబుల్ ఆయిల్స్‌ను కూడా తీసుకోవాలని నిర్ణయించారు. ఆహార ధరల్లో హెచ్చుతగ్గులను అరికట్టడానికి గ్రూప్ ఆన్ ఎర్త్ అబ్జర్వేషన్స్ గ్లోబల్ అగ్రికల్చరల్ మానిటరింగ్(జియోగ్లామ్) వ్యవస్థను తీసుకురానున్నారు. ఏఎంఐఎస్ పరిధిలో ప్రస్తుతం బియ్యం, గోధుమలు, మొక్కజొన్న, సోయా ఉన్నాయి. మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం మహిళా ఆహార భద్రత, పౌష్టికాహారం ప్రాధాన్యతను డిక్లరేషన్ వివరించింది.

శిలాజ ఇంధనాల వాడకం తగ్గించుకుందాం

పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న శిలాజ ఇంధనాల వాడకాన్ని దశల వారీగా తగ్గించుకొనే ప్రయత్నాలను మరింత వేగవంతం చేయాలంటూ న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించారు. అలాగే 2009లో పిట్స్‌బర్గ్‌లో చేసిన ప్రతిజ్ఞ ప్రకారం శిలాజ ఇంధనాలపై సబ్సిడీలను హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. అతితక్కువ ఉద్గారాలతో కూడిన ఇంధన వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడానికి టెక్నాలజీని వాడుకోవాలని పేర్కొన్నారు. కాలుష్య రహిత, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లేలా పేద దేశాలకు సహకరించాలని తీర్మానించారు. వాతావరణ మార్పుల నియంత్రణ లక్ష్యాల సాధనకు శుద్ధ ఇంధనాల వాడకాన్ని పెంచుకోవాలని, ఇందుకోసం ఉమ్మడి ప్రయత్నాలు కొనసాగించాలని జీ20 నాయకులు డిక్లరేషన్‌ను ఆమోదించారు. నవీన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా, టెక్నాలజీ ప్రయోజనాలను పరస్పరం పంచుకొనేలా సానుకూల వాతావరణాన్ని సృష్టించుకోవాలని తీర్మానించారు. ఇంధన భద్రతను, మార్కెట్ స్థిరత్వాన్ని పెంచుకోవడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు

ప్రజలకు సేవలు అందించడానికి, నూతన ఆవిష్కరణలకు భద్రమైన, నమ్మకమైన, పారదర్శకతతో కూడిన సమగ్ర డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల(డీపీఐ) అవసరాన్ని జీ20 నేతలు గుర్తించారు. 'ఇంటర్నేషనల్ గవర్నెన్స్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'పై అంతర్జాతీయ స్థాయిలో పరస్పరం సహకరించుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు. డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం జీ20 ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను డిక్లరేషన్ స్వాగతించింది. గౌరవప్రదమైన మానవ హక్కులు, వ్యక్తిగత డేటా, గోప్యత, మేధో సంపత్తి హక్కుల గురించి కూడా డిక్లరేషన్‌లో ప్రస్తావించారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో విశ్వాసాన్ని, భద్రతను పెంపొందించాలని తెలిపారు. 'మంచి కోసం, అందరి కోసం'అనే నినాదంతో కృత్రిమ మేధ(ఏఐ)ను వాడుకోవాలన్నారు. ఏఐతో లాభాలు అందరికీ సమానంగా దక్కాలని, రిస్క్‌ను సైతం సమానంగా పంచుకోవాలని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెస్పిరేటరీ(జీడీపీఐఆర్) ఏర్పాటు చేస్తామన్న భారత్ ప్రకటన పట్ల డిక్లరేషన్ సానుకూలంగా స్పందించింది. మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ బ్యాంకులు అవసరమని తెలియజేసింది.

సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ కావాలి

ప్రపంచ ఆర్థిక రంగానికి ఎదురవుతున్న సవాళ్లు, నెలకొన్న సంక్షోభాలపై జీ20 డిక్లరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థిక వృద్ధిలో దేశాల మధ్య అసమానతలను తగ్గించడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ఆర్థిక సహకార విధానాలు, నిర్మాణాత్మక చర్యలు ప్రారంభించాలని పేర్కొంది. ధరల్లో స్థిరత్వం కోసం సెంట్రల్ బ్యాంకులు సహకరించాలని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలంటే సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ, నిర్మాణాత్మక ప్రభుత్వ విధానాలు అవసరమని ఉద్ఘాటించింది. ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు(ఎఫ్ఎస్‌బీ) తీసుకున్న చర్యలను డిక్లరేషన్ ప్రశంసించింది. పాలసీ క్రెడిబిలిటీని కొనసాగించాలంటే సెంట్రల్ బ్యాంకులకు స్వతంత్ర ప్రతిపత్తి చాలా అవసరమని అభిప్రాయపడింది. దేశాల అభివృద్ధిలో స్టార్టప్ కంపెనీలు, ఎంఎస్ఎంఈల పాత్ర కీలకమని స్పష్టం చేసింది.

అవినీతిపై యుద్ధమే

అవినీతి సహించడానికి ఎంతమాత్రం వీల్లేదని జీ20 నేతలు తీర్మానించారు. అవినీతికి యుద్ధం సాగించాలని డిక్లరేషన్‌లో ప్రస్తావించారు. ఈ విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయానికొచ్చారు. అవినీతిని ఎదుర్కొనే దిశగా ఆస్తులను స్వాధీనం చేసుకొనే యంత్రాంగాలను బలోపేతం చేయాలన్నారు. అవినీతిపై పోరాడే బాధ్యతలను నిర్వర్తించే ప్రభుత్వ సంస్థలు, అధికారులు ప్రభావవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని తీర్మానంలో పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడానికి అంతర్జాతీయ స్థాయిలో జరిగే ప్రయత్నాలకు మద్దతు ఇస్తామన్నారు.

నైపుణ్యాల అంతరాలను తొలగించాలి

ప్రపంచవ్యాప్తంగా జనంలో నైపుణ్యాల అంతరాలను తొలగించి, నిపుణులను తయారు చేయడానికి కార్యాచరణ చేపట్టాలని నేతలు ప్రతిన బూనారు. సమీకృత సామాజిక రక్షణ విధానాలను అందరికీ వర్తింపజేయాలని తీర్మానించారు. సామాజిక భద్రత ప్రయోజనాలను ద్వైపాక్షిక, బహుముఖీన ఒప్పందాల ద్వారా అర్హులకు అందించేందుకు సదస్సులో నేతలు అంగీకరించారు. సమగ్ర ఆర్థిక ప్రగతి కోసం గ్లోబల్ స్కిల్స్ పెంచడం డిక్లరేషన్ తేల్చిచెప్పింది. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక పరిరక్షణ పథకాలు, మెరుగైన పని వసతులు కల్పించాలన్న ప్రతిపాదనను కూటమి నేతలు ఆమోదించారు.

జీ20కి పిలవకుండా ఎలా వెళ్లాలి?: ఖర్గే

బనశంకరి: ఢిల్లీలో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సమావేశానికి తనకు ఆహ్వానం అందలేదని, అలాంటప్పుడు ఎలా వెళ్లాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్రంలోని కలబురిగిలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ఇంతవరకు ఇలాంటి రాజకీయాలు చేయలేదని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జీ20 సదస్సుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం ఇవ్వకపోవడం వంటి పనికిమాలిన రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కర్ణాటకలో బీజేపీ, జేడీఎస్ పొత్తుపై పత్రికల్లో చూశానని, దేవెగౌడ, నరేంద్ర మోదీ చేతులు కలపడం చూశానని అన్నారు. ఇద్దరూ ఒకటి కావడానికి ప్రయత్నిస్తున్నారని, వారి మధ్య సీట్ల పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదని పేర్కొన్నారు. కానీ, వారు కాంగ్రెస్‌ను ఏమీ చేయలేరని చెప్పారు. సనాతన ధర్మం విషయంలో రాజకీయాలు తీసుకురాకూడదని, అందరూ ఒక్కటే అనే భావనతో వెళ్లాలని సూచించారు.

నేతలకు పేదరికం కనిపించకుండా దాస్తోంది

మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: జీ20 భేటీని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో చేపట్టిన చర్యలపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మురికి వాడలను కనిపించకుండా చేయడం, ధ్వంసం చేయడం వంటి వాటితోపాటు వీధుల్లో తిరిగే కుక్కలు తదితర జంతువులను క్రూరంగా బంధించడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. అతిథుల ఎదుట మన దేశ వాస్తవాలను దాచాల్సిన అవసరం లేదన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న రాహుల్ శనివారం ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న మురికివాడల చుట్టూ పచ్చని పాలిథిన్ షీట్లను కప్పి ఉంచినట్లుగా ఉన్న వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. 'ప్రభుత్వం మమ్మల్ని పురుగులుగా భావిస్తోంది. మేం మనుషులం కామా?' అని స్లమ్ నివాసి ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లుగా ఉంది. ఈ విషయమై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్.. మోదీ చర్యలను విమర్శించారు. 'మోదీ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జీ20 శిఖరాగ్రం వేళ మురికివాడలను కనిపించనీయడం లేదు. ఎందుకంటే రాజు పేదలను ద్వేషిస్తాడు'అని కాంగ్రెస్ ప్రధాని మోదీనుద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించింది.

జీ20 అతిథులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందు

పసందైన వంటకాలతో ఘనమైన ఆతిథ్యం



విందు సందర్భంగా రాష్ట్రపతి ముర్ముతో మోదీ, సునాక్, అక్షతా మూర్తి



విందు సందర్భంగా మంత్రి నిర్మలతో ఐఎంఎఫ్ డెప్యూటీ డైరెక్టర్ గీతా గోపీనాథ్

న్యూఢిల్లీ: జీ20 కూటమి నేతలు, అతిథులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం రాత్రి ఢిల్లీలో భారత్ మండపం వద్ద ఘనమైన విందు ఇచ్చారు. తృణధాన్యాలు, కశ్మీరీ కాహ్వాతో తయారు చేసిన పసందైన వంటకాలను ఈ సందర్భంగా అతిథులు రుచి చూశారు. ముంబై పావ్, బాకార్ఖానీ అనే రొట్టెలు వడ్డించారు. డార్జిలింగ్ టీ ఏర్పాటు చేశారు. భారతీయ వంటకాల్లోని వైవిధ్యం ఇక్కడ సాక్షాత్కారించింది. తొలుత రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ జీ20 నేతలకు స్వాగతం పలికారు. స్వాగత వేదిక వెనుక ప్రాచీన నలందా విశ్వవిద్యాలయ శిథిలాల చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే జీ20 థీమ్ 'వసుధైవ కుటుంబం' అని లిఖించారు. రాష్ట్రపతి ఇచ్చిన విందులో అమెరికా అధ్యక్షుడు బైడెన్, యూకే ప్రధాని రిషి సునాక్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 300 మంది హాజరయ్యారు. సునాక్ వెంట ఆయన భార్య అక్షతా మూర్తి కూడా వచ్చారు. నలందా విశ్వవిద్యాలయం గురించి బైడెన్‌కు, సునాక్ దంపతులకు ప్రధాని మోదీ తెలియజేశారు. జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా భార్య యోకో కిషిదా భారతీయ సంప్రదాయ చీరను ధరించి రావడం విశేషం.

జీ20లో లేపాక్షి స్టాల్



ఆహూతులను అలరిస్తున్న బొబ్బిలి వీణ, చెక్కబొమ్మలు

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ హస్తకళలు జీ20 విశ్వవేదికపై ఆహూతులను అలరిస్తున్నాయి. జీ20 సదస్సులో భాగంగా భారత మండపం ఇండియన్ క్రాఫ్ట్ బజార్‌లో ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళ వారసత్వం, సంస్కృతిని ప్రతిబింబిస్తూ లేపాక్షి స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో భాగంగా హస్తకళలు, చేనేత వస్త్రాలకు ప్రాధాన్యం ఇచ్చారు. శ్రీకాళహస్తి కలంకారి చీరలు, ఉప్పాడ జమ్దానీ చీరలు, బొబ్బిలి వీణ, తిరుపతి చెక్కబొమ్మలు సహా పలు ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచారు. విదేశాల నుంచి ఆహూతులకు లేపాక్షి ఈడీ విశ్వ ఆయా ఉత్పత్తుల ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నారు. ఉత్పత్తుల నేపథ్యాన్ని, వాటికున్న వారసత్వం, సంస్కృతిని చెబుతున్నారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ.. రాష్ట్రానికి చెందిన హస్తకళలు, చేనేత వస్త్రాలకు విదేశీ ప్రతినిధుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. మరోవైపు, గిరిజన ఉత్పత్తుల స్టాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అరకు కాఫీని ప్రదర్శనకు ఉంచారు.

వృద్ధి విధానాలకు మద్దతు

న్యూఢిల్లీ: అందరికీ వృద్ధి, శ్రేయస్సు కారకాలుగా పనిచేయడానికి వాణిజ్యం, పెట్టుబడిని అనుమతించే విధానాలకు మద్దతు ఇవ్వాలని జీ–20 సభ్య దేశాలు అంగీకరించాయి. 'ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రధాన కేంద్రంగా ఉన్న నిబంధనల ఆధారంగా వివక్షత లేని, న్యాయ, బహిరంగ, కలుపుకొని, సమాన, స్థిర, పారదర్శక బహుళ పక్ష వాణిజ్య వ్యవస్థ అనివార్యం' అని జీ–20 వేదికగా నాయకులు ప్రకటించారు. రక్షణవాదం, మార్కెట్‌ను వక్రీకరించే పద్ధతులను నిరుత్సాహపరచడం ద్వారా అందరికీ అనుకూల వాణిజ్యం, పెట్టుబడి వాతావరణాన్ని పెంపొందించడానికి న్యాయమైన పోటీ వాతావరణాన్ని సృష్టించాలన్న నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. 2024 నాటికి సభ్యులందరికీ అందుబాటులో ఉండేలా పూర్తి, మెరుగ్గా పనిచేసే వివాద పరిష్కార వ్యవస్థను కలిగి ఉండాలనే ఉద్దేశంతో చర్చలు నిర్వహించడానికి కట్టుబడి ఉన్నట్టు ప్రకటించారు. వాణిజ్యం, పర్యావరణ విధానాలు ప్రపంచ వాణిజ్య సంస్థ, పర్యావరణ ఒప్పందాలకు అనుగుణంగా పరస్పరం మద్దతునిచ్చేవిగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

క్రిప్టో సమాచారం ఇచ్చిపుచ్చుకుందాం

న్యూఢిల్లీ: క్రిప్టో ఆస్తులకు సంబంధించిన సమాచార వ్యవస్థ క్రిప్టో అసెట్ రిపోర్టింగ్ ఫ్రేమ్‌వర్క్ (సీఏఆర్ఎఫ్) ఏర్పాటును వేగంగా అమలు చేయాలని జీ–20 సభ్య దేశాలు అభిప్రాయపడ్డాయి. ఆర్థికేతర ఆస్తులపై సమాచార మార్పిడిని 2027 నాటికి ప్రారంభించాలని నిర్ణయించాయి. 21వ శతాబ్దపు అవసరాలకు తగినట్టుగా ప్రపంచవ్యాప్తంగా న్యాయ, స్థిర, ఆధునిక అంతర్జాతీయ పన్నుల వ్యవస్థ పట్ల సహకారాన్ని కొనసాగించాలనే నిబద్ధతను అభివృద్ధి చెందుతున్న, చెందిన 20 దేశాల నాయకులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పెద్ద కంపెనీల కోసం పన్ను నియమాలను మార్చడానికి, బహుళజాతి సంస్థల పన్ను ప్రణాళికను పరిమితం చేయడానికి మరింత శాశ్వత, సమర్థవంత ప్రణాళికను కొన్నేళ్లుగా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో–ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) చర్చిస్తోంది. ఇందులో భాగంగా కంపెనీలు పన్నులు చెల్లించే అంశాలను మార్చడం, ప్రపంచవ్యాప్తంగా కనీస పన్నును ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను రెండు మూల స్తంభాలుగా పేర్కొంటూ కసరత్తు చేస్తున్నారు. రెండు స్తంభాల పరిష్కారంలో జీ–20 దేశాలు గణనీయమైన పురోగతిని సాధించాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఓఈసీడీ సహకారంతో పన్ను, ఆర్థిక నేర పరిశోధన కోసం దక్షిణాసియా అకాడమీ పైలట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు.

సెంట్రల్ ఢిల్లీలో డ్రోన్ కలకలం

న్యూఢిల్లీ: జీ20 శిఖరాగ్రం జరుగుతున్న సెంట్రల్ ఢిల్లీ ప్రాంతంలో ఓ డ్రోన్ ఎగరడంతో పోలీస్ అధికారులను చెమటలు పట్టించింది. ఆ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి బర్త్‌డే పార్టీని షూట్ చేసేందుకు వాడిన డ్రోన్ అని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు. డ్రోన్‌ను స్వాధీనం చేసుకుని సంబంధీకుడిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. జీ20 సదస్సు నేపథ్యంలో అధికారులు ముందు జాగ్రత్తగా ఆగస్ట్ 29 నుంచి ఈ నెల 12 వరకు పలు భద్రతా చర్యలు ప్రకటించారు. పారా గ్లైడర్లు, బెలూన్లు, డ్రోన్‌ల వంటివి ఎగరేయడంపై నిషేధం కూడా అందులో ఉంది. ఇవేమీ పట్టించుకోకుండా సెంట్రల్ ఢిల్లీలోని షాది ఖాంపూర్‌కు చెందిన హర్మన్‌జీత్ సింగ్(29) బంధువు పుట్టిన రోజు వేడుకను తన నివాసం టెర్రస్‌పై ఏర్పాటు చేశాడు. దీనిని షూట్ చేసేందుకు డ్రోన్‌ను వాడాడు. జీ20 శిఖరాగ్రం జరుగుతున్న ప్రాంతంలో ఇది ఆకాశంలో ఎగురుతుండటం గమనించిన కంట్రోల్ స్టేషన్ అధికారులు, అక్కడి పోలీసులను అలర్ట్ చేశారు. వారు వెంటనే డ్రోన్‌ను వినియోగిస్తున్న హర్మన్‌జీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రోన్‌లోని ఫుటేజీని పరిశీలించడగా అది బర్త్‌డే పార్టీకి సంబంధించిందేనని తేలింది. డ్రోన్‌ను స్వాధీనం చేసుకుని అతడిపై పలు సెక్షన్ల కింద కేసులు పెట్టారు.

'అశోక స్తూపం' లేఖనాలను ఉటంకిస్తూ..

జీ20 ప్రారంభోపన్యాసంలో ప్రస్తావించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన అశోక చక్రవర్తి ఏర్పాటుచేసిన స్తూపాల్లో ఒకదానిపై చెక్కిన వాక్యాలను ప్రధాని మోదీ తన జీ20 ప్రారంభోపన్యాసంలో ప్రస్తావించారు. 'అశోక స్తూపంపై లిఖించినట్లు 'మానవాళి సంక్షేమం, సంతోషం ఎల్లప్పుడూ పరిరక్షించబడాలి'అంటూ భారతదేశం 2,000 సంవత్సరాల క్రితమే ప్రపంచానికి సందేశాన్ని ఇచ్చింది''అని మోదీ వ్యాఖ్యానించారు. ఆ స్తూపం మీద చెక్కిన ఆరో శాసనంలో ఈ వాక్యం ఉంది. ప్రజా సంక్షేమం కోసం పాలకులు అవలంబించాల్సిన పాలనా విధానాలను ఆ శాసనాలు విశదీకరిస్తున్నాయి. తమ ప్రజల పట్ల పాలకులు దయ, క్షమాగుణం, జాగరూకతతో మెలగాలని ఆ శాసనాలు ఉద్బోధిస్తున్నాయి. ఈ శాసనాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో శాశ్వతత్వం కోసం శిలాశాసనాలుగా ఆయా స్తూపాలపై అశోక చక్రవర్తి చెక్కించారు. పాళీ, సంస్కృత భాషల సమ్మేళనమైన ప్రాకృత భాషలో ఆ శాసనాలు లిఖించబడ్డాయి. ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా రాజప్రాసాదం పైన ఉన్న తోప్రా అశోక స్తూపంపై ఈ వాక్యాలను చెక్కారు. 43 అడుగుల ఎత్తయిన సున్నపురాయి శిల నుంచి ఈ స్తూపాన్ని చెక్కారు.

నేతల సతీమణులకు ప్రత్యేక విందు

స్ట్రీట్ ఫుడ్, మిల్లెట్ వంటకాల వడ్డింపు

న్యూఢిల్లీ: జీ20 శిఖరాగ్రానికి వచ్చిన ప్రపంచ నేతల సతీమణులకు శనివారం జైపూర్ హౌస్‌లో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. అనంతరం వారందరికీ నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌లో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో కళాకృతులను తిలకించేందుకు అవకాశం కల్పించారు. విందులో భాగంగా వారికి మిల్లెట్‌లతో చేసిన వంటకాలను వడ్డించారు. స్ట్రీట్ ఫుడ్ రుచి చూపించారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ విందుకు తుర్కియే అధ్యక్షుడి సతీమణితోపాటు, జపాన్ ప్రధాని సతీమణి యోకో కిషిదా, యూకే ప్రధాని సతీమణి అక్షతామూర్తి, ఆస్ట్రేలియా, మారిషస్ తదితర దేశాల ప్రధానుల సతీమణులు, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సతీమణి రితు బంగా తదితర 15 మంది వరకు హాజరయ్యారని వెల్లడించాయి. అంతకు ముందు, వీరంతా సుమారు 1,200 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐఏఆర్ఐ)పుసా క్యాంపస్‌కు వెళ్లారు. వీరికి విదేశాంగ మంత్రి జైశంకర్, ఆయన భార్య కియోకో స్వాగతం పలికారు. తృణధాన్యాల సాగు గురించి తెలుసుకున్నారు. ప్రముఖ చెఫ్‌లు లైవ్ కుకింగ్ సెషన్స్‌లో తృణధాన్యాల వంటకాలను వివరించారు. మధ్యప్రదేశ్‌లోని డిండోరికి చెందిన గిరిజన మహిళా రైతు లహరీ బాయి తదితర 20 మంది మహిళా రైతులతో వీరు ముచ్చటించారు.



రూ.6 లక్షల కోట్లు!

అక్రమార్జనతో ఎదిగిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

ఏలేరు నుంచి స్కిల్ స్కాం వరకు ప్రజాధనం దోపిడీ

- రాజకీయ అరంగేట్రం నుంచే 'మేత'కు మరిగిన నేత
- ఎన్టీఆర్‌కు వెన్నుపోటుతో దొడ్డిదారిన అధికారంలోకి
- ఏలేరు స్కాంతో దేశంలో సంచలనం సృష్టించిన బాబు
- 1995-2004 మధ్య ప్రజాధనం దోపిడీలో విశ్వరూపం
- కుంభకోణాల బాబును 2004లో ఇంటికి పంపిన జనం
- విభజన నేపథ్యంలో హామీలు ఎర వేసి మోసం
- అధికారంలోకి వచ్చాక నిజ స్వరూపాన్ని చాటిన వైనం
- 'స్కాం'ల కోసమే స్కీంలు ప్రవేశ పెట్టిన ఘనత
- రూ.371 కోట్లు దోచేసిన 'స్కిల్' స్కామ్ ఇందుకు నిదర్శనం
- రాజధాని పేరుతో రూ.లక్షల కోట్లకు స్కెచ్
- 'పోలవరం'ను ఏటీఎంగా మార్చుకున్నారని సాక్షాత్తు ప్రధాని వ్యాఖ్య

కష్టపడి, చెమటోడ్చి ఎదగడం ఒక మార్గం.. ఖజానాకు కన్నం వేసి, కుంభకోణాలు చేసి పైకెదగడం మరొక మార్గం. సగటు మనిషి మొదటి మార్గాన్ని ఎంచుకుంటారు. చెమటోడ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తారు. కానీ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు రెండో మార్గాన్ని ఎంచుకున్నారు. కుంభకోణాలపై కోర్టుల్లో వేసిన కేసుల్లో 'స్టే'లు తెచ్చుకుని విచారణ నుంచి తప్పించుకుంటూ అక్రమార్జనలో ఆరితేరిపోయారు. రెండెకరాల నుంచి తప్పుడు మార్గాల్లో రూ.6 లక్షల కోట్లకు పడగలెత్తారు.

సాక్షి, అమరావతి : స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ప్రభుత్వ ఖజానా నుంచి రూ.371 కోట్లను డిజైన్ టెక్ అనే ప్రైవేటు సంస్థకు దోచిపెట్టి.. షెల్ కంపెనీలకు మళ్లించి.. వాటిని తన జేబులో వేసుకున్న చంద్రబాబు బాగోతాన్ని సీఐడీ సిట్ విభాగం గుట్టు రట్టు చేసింది. దీంతో చంద్రబాబును అరెస్టు చేయడంతో రెండెకరాల నుంచి రూ.6 లక్షల కోట్లకు అధిపతిగా ఆయన ఎదిగిన తీరుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. వాస్తవానికి చంద్రబాబు చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో నారావారిపల్లెకు చెందిన రెండెకరాల రైతు. 1978 ఎన్నికల్లో అక్కడి నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన చంద్రబాబు.. తొలి రోజు నుంచే అక్రమార్జనకు తెరతీశారు. ఐదేళ్లు చంద్రబాబు దోపిడీని కళ్లారా చూసిన చంద్రగిరి ప్రజలు 1983 ఎన్నికల్లో ఓడించి.. సొంత నియోజకవర్గం నుంచి ఆయన్ను తరిమేశారు. ఆ దెబ్బకు భయపడి.. 1989 ఎన్నికల్లో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని కుప్పానికి వలస వెళ్లి.. భారీ ఎత్తున దొంగ ఓట్లను చేర్చుకుని.. యథేచ్ఛగా డబ్బులు, మద్యం వెదజల్లుతూ.. రౌడీయిజం చేస్తూ గెలుస్తూ వస్తున్నారు.

ఏలేరు స్కాంతో సంచలనం

ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. అక్రమార్జనే లక్ష్యంగా పాలన సాగించారు. ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం, కాలువల తవ్వకం కోసం జరిపిన భూసేకరణలో అక్రమాలకు పాల్పడి దేశంలో సంచలనం సృష్టించారు. బంజరు భూముల్లో కొబ్బరి చెట్లున్నట్లు.. ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములుగా చిత్రీకరిస్తూ ఏలిన వారు ప్రభుత్వ ఖజానాను ఎలా కొల్లగొట్టొచ్చో ఆ కుంభకోణం ద్వారా దేశానికి చాటిచెప్పారు. అదే ఊపులో విద్యుత్ కొనుగోలు, మద్యం కొనుగోలు, డిస్ట్రిబ్యూటరీలకు అనుమతులు ఇలా అన్నింటా అక్రమాలకు పాల్పడ్డారు. ఊరూ పేరులేని ఐఎంజీ భారత్ అనే సంస్థకు క్రీడా మైదానాలను నిర్మించే పేరుతో ఖరీదైన భూములు కట్టబెట్టి.. వాటిని కాజేయడానికి పథకం వేయడం.. దాన్ని కప్పి పుచ్చడానికి ఒలింపిక్స్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తామని ఎల్లో మీడియాతో ప్రచారం చేయించుకోవడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. నక్సల్స్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్న చంద్రబాబు.. అదే సానుభూతితో గెలిచేందుకు 2004లో ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. అయితే ఆ సానుభూతి నాటకాలను ప్రజలు తిప్పికొట్టారు. ఘోరంగా ఓడించడం ద్వారా అవినీతి పాలనకు తెరదించారు.

నిజ స్వరూపాన్ని చాటిన నేత

విభజన నేపథ్యంలో 2014 ఎన్నికల్లో 600కుపైగా హామీలను ఎర వేసిన చంద్రబాబు అత్తెసరు మెజార్టీతో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే తన నిజ స్వరూపాన్ని ప్రదర్శించడం మొదలుపెట్టారు. చంద్రన్న కానుక నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ వరకు స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు ప్రవేశ పెట్టారు. ప్రభుత్వ ఖజానాను అడ్డగోలుగా దోచేశారు. సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో కమీషన్లు ఎలా దండుకోవచ్చో దేశానికి చాటిచెప్పారు. రాజధాని లేని రాష్ట్రానికి దేవతల రాజధాని అమరావతిని తలదన్నే రీతిలో నిర్మిస్తానంటూ బీరాలు పలికారు. ఆ ముసుగులో రూ.లక్షల కోట్లు కొట్టేసేందుకు స్కెచ్ వేశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా రాజధానిలో రైతుల భూములను తక్కువ ధరలకే కాజేశారు. అంతటితో ఊరుకోకుండా వాటిని ల్యాండ్ పూలింగ్ నుంచి తప్పించి రింగ్ రోడ్డును ఆ భూములకు సమీపంలో పోయేలా అలైన్‌మెంట్ రూపొందించి.. వాటికి ధరలు పెంచుకున్నారు. స్విస్ ఛాలెంజ్ విధానం ముసుగులో సింగపూర్ కంపెనీలతో కలిపి రాజధాని స్టార్టప్ ఏరియా ప్రాజెక్టులోనే రూ.లక్ష కోట్లు కాజేసేందుకు పథకం వేశారు. ఇది చాలదన్నట్టు రాజధానిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణంలోనూ కాంట్రాక్టు సంస్థలకు ప్రజాధనాన్ని దోచిపెట్టి.. వాటి నుంచి రూ.118.98 కోట్లు లంచంగా తీసుకుని ఐటీ శాఖకు అడ్డంగా దొరికపోయారు. కేంద్రమే కట్టాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను దక్కించుకుని.. కమీషన్ల కోసం దాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని సాక్షాత్తు ప్రధాని మోదీ చెప్పడం చంద్రబాబు అవినీతికి పరాకాష్ట.

పవన్ కళ్యాణ్‌కు అక్కడే 2.40 ఎకరాలు

చంద్రబాబు దత్తపుత్రుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు అవినీతి పాపంలో పిడికెడు వాటా ఇచ్చారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్‌కు సమీపంలోనే ఆయనకు 2.4 ఎకరాల భూమి ఉంది. లింగమనేని కుటుంబం నుంచి ఆ భూములను ప్రభుత్వ ధర ప్రకారం ఎకరా రూ.8 లక్షలు చొప్పున కొనుగోలు చేసినట్టు చూపించారు. ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయింపు కల్పించిన భూమినే పవన్ కళ్యాణ్‌కు ఇవ్వడం గమనార్హం.

చంద్రబాబు కుంభకోణాలు (రూ. కోట్లలో)

ఇరిగేషన్ కుంభకోణాలు మొత్తం: 1,03,030.42	
జలవనరుల శాఖలో అంతులేని దోపిడీ	56,750
పోలవరంలో దోపిడీకి పన్నాగం	25,000
సీఎం రమేశ్‌కు రెడ్‌కార్పెట్	4,834
ఇద్దరు సీఎస్‌లు కాదన్నా ఆగని దోపిడీ	3,000
అడ్డగోలు దోపిడీకే అర్థం లేని అనుసంధానం	3,000
కోటరీ కాంట్రాక్టర్లకు లబ్ధి	2,000
తెలుగుగంగ అంచనాల్లో వంచన	1,608
రాతి, మట్టి కట్టల పనుల అంచనా వ్యయం మూడురెట్లు హెచ్చింపు	1,590.47
ఈపీసీకి టాటా... అదనపు చెల్లింపుల్లో వాటా	1,500
పోలవరం హెడ్‌వర్క్స్‌లో మళ్లీ అదనం	1,000
మెగాకే పురుషోత్తపట్నం, కొండవీటివాగు టెండర్లు	930.5
ముడుపులకోసమే పట్టిసీమ	710
చింతలపూడి విస్తరణ పనుల్లో ముఖ్యమంత్రి కైంకర్యం	573
సూక్ష్మ ముడుపుల పథకంలో నొక్కేశారు	400
తోటపల్లి కాంట్రాక్టర్లు దోచింది	352.68
మధ్య పెన్నార్‌లో నాలుగు రెట్లు దోపిడీ	320
వెలిగొండ రెండోటన్నెల్‌లో సీఎం రమేశ్‌కి లబ్ధి	200
బినామీకి కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు	120
తెలుగుగంగలో ముఖ్యమంత్రి స్వాహా	100
హంద్రీనీవాలో కాంట్రాక్టరుకు, మంత్రి దేవినేనికి అందిన ముడుపులు	78.82
పోగొండలో కొండంత అవినీతి	43.97
యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్‌కు నజరానా	38.98
భూ కబ్జాలతో దోచిన మొత్తం: 1,74,755.85	
విశాఖలో కబ్జాల భూకంపం	1,00,000
రాష్ట్రంలో భూములపై వాలిన ఎల్లో మాఫియా	58,933
ఈనాం భూములు స్వాహా	5,907
కార్పొరేట్లకు రాజధాని భూముల సంతర్పణ	3,245
దొంగడాక్యుమెంట్లతో విశాఖ దసపల్లా హిల్స్ కైంకర్యం	1,500
కబ్జాచేసిన భూమిని కట్టబెట్టారు	1,000
సదావర్తి సత్రం భూముల దోపిడీ యత్నం	978
విశాఖలో లూలూకు 12.52 ఎకరాల అప్పగింత	905
విశాఖ శివారు భూముల్లో మంత్రి కుంభకోణం	604
విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్‌కు భారీగా లబ్ధి	400
ఆర్టీసీ స్థలాలు ప్రైవేటు సంస్థలకు సంతర్పణ	350
మిత్రుడికి కారుచౌకగా భూమి	338
ఆ చేత్తో దరఖాస్తు.. ఈ చేత్తో అనుమతి	133.5
రేపల్లె ఎమ్మెల్యే ఖాతాలో 508 ఎకరాలు	100
పేదల భూములు గీతం కబ్జా	100
లింగమనేనికి 6.19 కోట్లు ధారాదత్తం	69
బెజవాడలో 'బొండా'గిరీ	50
గల్లాకు భూ నజరానా	40
బ్యాంకు తనఖా భూములు లింగమనేని పరం	39.55
విజయవాడలో పార్టీ కార్యాలయానికి 93సెంట్లు	25
ముక్తేశ్వరుని గుడి భూమికీ ఎసరు	25
టీడీపీ నేతకు భూ నజరానా	13.80
రాజధాని భూముల మాయాజాలం: 1,66,000	
రాజధాని నిర్ణయంతోనే లక్ష కోట్లు లాగేశారు	1,00,000
రాజధానిలో స్విస్ ఛాలెంజ్ కుంభకోణం	66,000
కుంభకోణాల్లో కాజేసిన మొత్తం: 1,60,618.3	
అగ్రిగోల్డ్ కుంభకోణం	35,000
నీరు, చెట్టు దోపిడీ	34,399
విద్యుత్తు కొనుగోలులో పంగనామాలు	21,000
నామినేషన్‌దే డామినేషన్	12,331
పవన విద్యుత్ మూల్యం	11,625
శాశ్వత భవనాల టెండర్లలో గోల్‌మాల్	9,000
మద్యం సిండికేట్ల నుంచి దండుకున్న ముడుపులు	8,391.6
కేంద్ర నిధులు తమ్ముళ్ల పరం	5,817
విద్యుత్ శాఖలో పెద్దఎత్తున స్వాహా	4,000
నాలుగేళ్లలో చంద్రబాబు ఆర్భాటం, దుబారా..	2,615.76
ఐదు టవర్ల పేరుతో హడావుడి	2,176
అమరావతి బాండ్లతో జనానికి బ్యాండ్	2,000
ఆరోగ్యశాఖలో అవినీతి రాజ్యం	1,827
మెడ్‌టెక్ పార్కులో అవినీతి చెట్లు	1,723
బినామీకి బడా ప్రాజెక్టులు	1,400
తాత్కాలిక సచివాలయం పేరిట దోపిడీ	1,031
పేదల కానుకలో కక్కుర్తి	800
పుష్కర నిధులు గోదావరిపాలు	750
కృష్ణార్పణం	735
ట్రాన్స్‌కోలో అక్రమాల లైన్	675
జెన్‌కో థర్మల్ ప్రాజెక్టుల్లో దోపిడీ	670
హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడిలో గోల్‌మాల్	380
నచ్చినోళ్లకే నామినేషన్‌పై చెరువులు	367.72
ఎస్డీఎఫ్ నిధులు.. తమ్ముళ్ల జేబుల్లోకే...	301.5
సీసీటీవీల్లో స్వాహా	270
అధికార పార్టీ ఎంపీ చెప్పిందే ధర	240
ఫైబర్ గ్రిడ్ కాంట్రాక్టుల్లో కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి పన్నాగం	220
సోలార్ గోల్‌మాల్	155
భూమి చదును పేరిట దోపిడీ స్కెచ్	152
స్టార్ హోటళ్లకే రాయితీల వరం	150
ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య పరికరాల నిర్వహణ పేరిట దోపిడీ	120
రెయిన్‌గన్స్ నిర్వహణ పేర దోపిడీ	103
చంద్రన్న కానుక	100
జ్ఞానభేరి పేరిట పక్కదారి పట్టిన సొమ్ము	100
గ్రామీణ రోడ్ల నిర్మాణం పేరుతో చినబాబు స్కెచ్	80
చంద్రన్న మజ్జిగ పథకం	39
బాబు ప్రచారం ఖర్చు	23.72
మైనింగ్ శాఖలో తవ్వుకున్నది: 14,502	
ఇసుక మాఫియా దోపిడీ	7,950
దేవినేని ఉమా ఇలాకాలో అక్రమ మైనింగ్	1,962
తెల్లరాయినీ దోచేశారు	1,000
గ్రానైట్ ఖనిజంకోసం నాటి మంత్రి ప్రత్తిపాటి స్కెచ్	2,000
మైనింగ్ అక్రమార్కులు.. అపరాధ రుసుం ఎగ్గొట్టే స్కీం	1,000
బెరైటీస్ గనుల్లో దందా	390
విదేశీ బొగ్గును మింగేశారు.	200
మొత్తం	**6,20,106.57**



దోపిడీకి రాచబాట

అధికారులను బెదిరించి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు

చంద్రబాబుతో పాటు నారాయణ, లోకేశ్‌లదీ కీలక 'భూ'మిక

లింగమనేనితో క్విడ్ ప్రో కో

రోడ్డు అలైన్‌మెంట్‌లో అవినీతి మెలికలు

ప్రతిగా కరకట్ట నివాసం, లింగమనేని నుంచి భూములు

రూ.2 వేల కోట్ల భూ దోపిడీకి బాబు స్కెచ్

రాజధాని అమరావతిని చంద్రబాబు తన అవినీతికి అక్షయపాత్రగా మార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తన అవినీతికి సాధనంగా చేసుకుని యథేచ్ఛగా దోపిడీకి పాల్పడ్డారు. అందుకు మరో ఉదాహరణ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్. కేవలం కాగితాల మీదే ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో ఇష్టానుసారంగా మార్పులు చేసి వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టడం చంద్రబాబుకే చెల్లింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్‌డీఏ చైర్మన్‌గా అప్పటి సీఎం చంద్రబాబు, వైస్ చైర్మన్‌గా అప్పటి మంత్రి పొంగూరు నారాయణ బరితెగించి పాల్పడ్డ అవినీతి విస్మయ పరుస్తోంది. అందుకోసం లింగమనేని రమేశ్‌తో క్విడ్ ప్రో కోకు పాల్పడిన ఈ కేసులో చినబాబు లోకేశ్ కూడా ప్రధాన పాత్ర పోషించారు. చంద్రబాబు బినామీ, సన్నిహితుడు లింగమనేని భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లకు.. రాజధాని నిర్మాణం అనంతరం ఏకంగా రూ.2,130 కోట్లుకు చేరేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేయడం భారీ దోపిడీకి నిదర్శనం. ఈ అవినీతి పాపంలో చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌కు కూడా పిడికెడు వాటా ఇవ్వడం కొసమెరుపు. ఇంతటి భారీ అవినీతికి రాచబాట వేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ వెనుక గూడు పుఠాణీ ఇలా సాగింది.

-సాక్షి, అమరావతి

A-1 చంద్రబాబు, A-6 లోకేశ్

ఇన్నర్ రింగ్ రింగ్‌రోడ్డు కుంభకోణంపై సీఐడీ సమగ్ర దర్యాప్తు జరిపి కీలక ఆధారాలు సేకరించింది. ఏ-1 చంద్రబాబు, ఏ-2 నారాయణ, ఏ-3 లింగమనేని రమేశ్, ఏ-4 లింగమనేని రాజశేఖర్, ఏ-5 అంజినీ కుమార్, ఏ-6గా లోకేశ్‌లపై కేసు నమోదు చేసింది. ఈ కేసులో క్విడ్ ప్రో కో కింద చంద్రబాబు పొందిన కరకట్ట నివాసం, నారాయణ కుటుంబ సభ్యులకు చెందిన బ్యాంకు ఖాతాలను అటాచ్ చేయాలని సీఐడీ నిర్ణయించింది. ఈ మేరకు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు దర్యాప్తును సీఐడీ వేగవంతం చేసింది.

చంద్రబాబు అలైన్‌మెంట్‌కు కన్సల్టెన్సీ ద్వారా రాజముద్ర

సీఆర్‌డీఏ అధికారులు 94 కిలోమీటర్ల పొడవుతో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ రూపొందించడంపై చంద్రబాబు, నారాయణ మండిపడ్డారు. ఎందుకంటే ఆ అలైన్‌మెంట్ ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు అమరావతిలోని పెద్దపరిమి, నిడమర్రు, చిన వడ్లపూడి, పెద వడ్లపూడి మీదుగా వెళ్తుంది. అంటే చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్, లింగమనేని కుటుంబానికి చెందిన భూములకు 3 కి.మీ. దూరం నుంచి నిర్మించాల్సి వస్తుంది. దాంతో తమ భూముల విలువ అమాంతం పెరగదని వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి ఆదేశాలతో సీఆర్‌డీఏ అధికారులు ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు. చంద్రబాబు, లింగమనేని కుటుంబానికి చెందిన వందలాది ఎకరాలు ఉన్న తాడికొండ, కంతేరు, కాజలను పరిగణనలోకి తీసుకున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. దక్షిణానికి జరిపారు. హెరిటేజ్ ఫుడ్స్, లింగమనేని కుటుంబానికి కంతేరు, కాజలలో ఉన్న భూములను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మించేలా 97.50 కి.మీ. మేర అలైన్‌మెంట్‌ను రూపొందించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి సింగపూర్‌కు చెందిన సుర్బానా జ్యూరాంగ్ కన్సల్టెన్సీని రంగంలోకి తీసుకొచ్చారు. అప్పటికే ఖరారు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్ డిజైన్‌ను అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేర్చారు. అనంతరం ఎస్టీయూపీ అనే కన్సల్టెన్సీని నియమించారు. కానీ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన అలైన్‌మెంట్‌కు అనుగుణంగానే ఉండాలని షరతు విధించారు. అప్పటికే సీఆర్‌డీఏ అధికారుల ద్వారా తాము ఖరారు చేసిన అలైన్‌మెంట్‌నే ఎస్టీయూపీ కన్సల్టెన్సీ ద్వారా ఆమోదించేలా చేశారు. తాడికొండ, కంతేరు, కాజలలో హెరిటేజ్ ఫుడ్స్, లింగమనేని భూములను ఆనుకునే అలైన్‌మెంట్‌ను ఎస్టీయూపీ ఖరారు చేసింది.

రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లు

ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుతో చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్, ఆయన బినామీ, సన్నిహితుడైన లింగమనేని రమేశ్ కుటుంబానికి చెందిన భూముల విలువ భారీగా పెరిగింది. కంతేరు, కాజలలో లింగమనేని కుటుంబానికి 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన 13 ఎకరాలకు ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారు చేశారు. చంద్రబాబు, నారాయణ తమ కుటుంబ సంస్థలు హెరిటేజ్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్‌లతోపాటు తమ బినామీ లింగమనేని రమేశ్ తన సంస్థల పేరిట ఇన్నర్ రింగ్ రోడ్డుకు అటూ ఇటూ భారీగా భూములు కొన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారుకు ముందు లింగమనేని కుటుంబం ఆ ప్రాంతంలో ఎకరా భూమి రూ.8 లక్షల రిజిస్టర్ విలువ చొప్పున విక్రయించింది. మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.50 లక్షలు ఉండేది. అంటే ఆ భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్లుగా ఉండేది. కాగా ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ తర్వాత ఎకరా రూ.36 లక్షల రిజిస్టర్ విలువ చొప్పున విక్రయించింది. అంటే రిజిస్టర్ విలువే నాలుగున్నర రెట్లు పెరిగింది. కాగా మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.2.50 కోట్లు పలికింది. అంటే 355 ఎకరాల విలువ మార్కెట్ ధర ప్రకారం అమాంతం రూ.887.50 కోట్లకు పెరిగినట్టే. ఇక రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయితే ఎకరా విలువ సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో రూ.4 కోట్లకు చేరుతుందని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అప్పట్లోనే ప్రకటించారు. ఇక ఇన్నర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న భూముల విలువ ఎకరా రూ.6 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. అంటే అమరావతి నిర్మాణం పూర్తయితే ఆ 355 ఎకరాల విలువ ఏకంగా రూ.2,130 కోట్లకు చేరుతుందని అంచనా. మార్కెట్ ధర ప్రకారం హెరిటేజ్ ఫుడ్స్ 9 ఎకరాల విలువ రూ.4.50 కోట్ల నుంచి రూ.22.50 కోట్లకు పెరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే అది రూ.54 కోట్లకు చేరుతుందని లెక్క తేలింది. హెరిటేజ్ ఫుడ్స్ ఒప్పందం చేసుకున్న మరో 4 ఎకరాల విలువ కూడా రూ.24 కోట్లకు చేరుతుంది.

కృష్ణా నదికి ఇవతలా అవినీతి మెలికలే

కృష్ణానదికి ఇవతల విజయవాడ శివారులో నారాయణ తమ ఆస్తుల విలువ భారీగా పెంచుకున్నారు. సీఆర్‌డీఏ అధికారులు మొదట రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డును గుంటూరు జిల్లాలోని అమరావతి నుంచి కృష్ణా జిల్లాలోని నున్న మీదుగా నిర్మించాల్సి ఉంటుంది. అందుకోసం కృష్ణా నదిపై వంతెన నిర్మిస్తారు. గుంటూరు జిల్లాలోని నూతక్కి–కృష్ణా జిల్లా పెద్దపులిపర్రు మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించి అక్కడ నుంచి తాడిగడప–ఎనికేపాడు మీదుగా నున్న వరకు ఇన్నర్ రింగ్‌రోడ్డు కొనసాగుతుంది. అయితే అలా నిర్మిస్తే ఆ ప్రాంతంలోని నారాయణ విద్యా సంస్థల భవనాలను భూసేకరణ కింద తొలగించాల్సి వస్తుంది. దీంతో ఈ అలైన్‌మెంట్‌పై నారాయణ సీఆర్‌డీఏ అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. సీఆర్‌డీఏ సమావేశంలో అధికారులను పరుష పదజాలంతో దూషిస్తూ అలైన్‌మెంట్‌ను మార్చాలని ఆదేశించారు. దాంతో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. తూర్పు దిశగా మార్చారు. ఆ ప్రకారం గుంటూరు జిల్లాలో రామచంద్రాపురం–కృష్ణా జిల్లా చోడవరం మధ్య వంతెన నిర్మిస్తారు. అక్కడి నుంచి పెనమలూరు మీదుగా నిడమానూరు నుంచి నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డును నిర్మిస్తారు. దాంతో నారాయణ కుటుంబానికి చెందిన 9 విద్యా సంస్థల భవనాలను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు.

'ఫైబర్‌గ్రిడ్'లోనూ అదే స్కిల్





టెరాసాఫ్ట్ పేరుతో రూ.284 కోట్లు కొట్టేసిన లోకేశ్ సన్నిహితులు

- నెట్సాప్ పేరుతో డొల్ల కంపెనీ సృష్టించి కొట్టేసిన వేమూరి హరికృష్ణ
- ఫైబర్‌గ్రిడ్ కుంభకోణంపై సీఐడీ దర్యాప్తు
- ఇప్పటికే ఈ కేసులో నలుగురు సూత్రధారుల అరెస్టు
- త్వరలో కీలక సూత్రధారుని అరెస్టుకూ రంగం సిద్ధం

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్, రాజధాని తాత్కాలిక నిర్మాణాల్లో నిధులు కొట్టేయడానికి అనుసరించిన మార్గాన్నే ఫైబర్‌గ్రిడ్‌లోనూ టీడీపీ పెద్దలు అనుసరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టులో కూడా యథేచ్ఛగా అవినీతికి తెగబడ్డారు. రూ.333 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టు మొదటి దశ పనులను నిబంధనలకు విరుద్ధంగా లోకేశ్ సన్నిహితుడైన వేమూరి హరికృష్ణకు చెందిన టెరాసాఫ్ట్‌కు కేటాయించారు. ఈ ప్రజాధనాన్ని అనేక డొల్ల కంపెనీల ద్వారా కొట్టేశారు. ఇందుకు కనుమూరి కోటేశ్వరరావు సహకారాన్ని వేమూరి తీసుకున్నాడు. వేమూరికి చెందిన కాఫీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో కనుమూరి కోటేశ్వరరావును భాగస్వామిగా చేర్పించారు. వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపీచంద్, రామ్‌కుమార్ రామ్మూర్తిలతో కలిసి అప్పటికప్పుడు విజయవాడ కేంద్రంగా నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ ఎల్‌ఎల్‌పీ అనే మ్యాన్‌పవర్ సప్లై కంపెనీ పేరిట ఓ షెల్ కంపెనీని సృష్టించారు. ఆ కంపెనీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టుకు అవసరమైన సిబ్బందిని సమకూర్చినట్లు, పర్యవేక్షించినట్లు కథ నడిపించారు. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న టెరాసాఫ్ట్ కంపెనీ, ఇతర కంపెనీలకు గత సర్కారు ఏకంగా రూ.284 కోట్లు విడుదల చేసింది. ఈ వ్యవహారంలో టెరాసాఫ్ట్ లావాదేవీలను సీఐడీ అధికారులు స్వతంత్ర సంస్థ ఐబీఐ గ్రూప్ ద్వారా ఆడిటింగ్ జరపడంతో బాగోతం బట్టబయలైంది. టెరాసాఫ్ట్ కంపెనీ నిబంధనలను ఉల్లంఘించిందని, నాసిరకం పరికరాలు సరఫరా చేసి ప్రభుత్వాన్ని మోసగించిందని ఐబీఐ గ్రూప్ నిర్ధారించింది. దీనిపై కేసు నమోదు చేసిన సీఐడీ ఇప్పటివరకు ఇన్‌క్యాప్ వీసీగా ఉన్న కె.సాంబశివరావు, ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్ విప్లవకుమార్ (ఏ–20), జెమిని కమ్యూనికేషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ రామ్మూర్తి (ఏ–21)లతో పాటు కనుమూరి కోటేశ్వరరావును అరెస్టుచేసింది. ఈ డొల్ల కంపెనీల ద్వారా కాజేసిన సొమ్మును అందుకున్న అసలు వ్యక్తులను అరెస్టుచేసేందుకు సీఐడీ రంగం సిద్ధంచేస్తోంది.

నెటాప్స్ ద్వారా ఇలా కొట్టేశారు..

- నెటాప్స్ కంపెనీకి చెల్లించిన రూ.8.35 కోట్లను వేమూరి హరికృష్ణకు చెందిన ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు మళ్లించారు.
- నెటాప్స్ కంపెనీ నుంచి రూ.1.49 కోట్లను వేమూరి హరికృష్ణ కుమార్తె వేమూరి అభిజ్ఞ ఖాతాకు మళ్లించారు. విదేశాల్లో ఉన్న ఆమె ఇక్కడ తమ కంపెనీలో పనిచేస్తున్నట్లు చూపించి జీతం కింద నెలకు రూ.1.35 లక్షలు చెల్లించారు.
- వేమూరి హరికృష్ణ భార్య వేమూరి నీలిమ ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్‌గా రూ.39.74 లక్షలు నెటాప్స్ కంపెనీ బదిలీచేసింది.
- నెటాప్స్ కంపెనీ 2017 జూన్ నుంచి 2020 జూన్ మధ్య ఎలాంటి సేవలు, పరికరాల సరఫరా లేకుండానే వేమూరి హరికృష్ణకు రూ.95.90 లక్షలు బదిలీ చేసింది.
- నెటాప్స్ కంపెనీ 2017 జనవరి నుంచి 2019 మార్చి మధ్యలో సేవలు, పరికరాల సరఫరా లేకుండా స్ఫూర్తి ఇన్నోవేషన్స్‌కు రూ.76 లక్షలు బదిలీ చేసింది.

టిడ్కో ఇళ్లకూ రూ.8,929 కోట్ల 'టెండర్'



- ఐదు లక్షల మంది పేదలను దోచుకునేందుకు స్కెచ్
- 2,08,160 టిడ్కో యూనిట్ల కాంట్రాక్టును ఎనిమిది సంస్థలకు కట్టబెట్టిన వైనం
- చ.అ. నిర్మాణ వ్యయం రూ.వెయ్యిలోపే ఉంటే.. రూ.2,203 చెల్లింపు
- అధికంగా ముడుపులు ఇచ్చిన సంస్థకు ఎక్కువగా చెల్లించిన బాబు
- నిర్మాణ సంస్థను బట్టి రూ.2,534.75 నుంచి రూ.2,034.59 చెల్లింపు
- మొత్తం రూ.8,929.81 కోట్ల అవినీతి గుర్తింపు
- చంద్రబాబును నమ్మి ఉంటే లబ్ధిదారులకు 20 ఏళ్లపాటు ఆర్థిక కష్టాలు

సాక్షి, అమరావతి : మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తన అక్రమాలకు, అవినీతికీ పట్టణాల్లోని టిడ్కో ఇళ్లనూ వదిలిపెట్టలేదు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 2016–17లో ఎక్కడా లేనంతగా నిర్మాణ వ్యయాన్ని చూపించి దోచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) ద్వారా రాష్ట్రంలోని పట్టణాల్లో నివసిస్తున్న ఇళ్లులేని 5 లక్షల మంది పేదలకు ప్రభుత్వ స్థలాల్లో 300, 365, 415 చ.అ విస్తీర్ణంలో జీ+3 విధానంలో ఫ్లాట్లు కట్టిస్తామని నమ్మబలికారు. 300 చ.గ విస్తీర్ణం గల ఫ్లాట్‌కు రూ.2.60 లక్షల ధర నిర్ణయించి బ్యాంకు రుణాలు ఇప్పించి, నెలకు రూ.3 వేల చొప్పున 20 ఏళ్ల చెల్లించాలని (రూ.7.20 లక్షలు) షరతు పెట్టారు. ఇక్కడే చంద్రబాబు బృందం నిర్మాణ కంపెనీల నుంచి ముడుపులు తీసుకుని, ఎక్కువ ముడుపులు చెల్లించిన కంపెనీకి అధిక ధరకు.. తక్కువ ఇచ్చిన కంపెనీకి ఆ మేర తక్కువ ధరకు నిర్మాణ అనుమతులు కట్టబెట్టారు. ఎంతగా అంటే.. ఆనాడు మార్కెట్‌లో ఏ ప్రైవేటు బిల్డర్ కూడా వసూలుచేయనంత ధర నిర్ణయించారు.

ఇచ్చుకున్నోడికి ఇచ్చుకున్నంత..

నిజానికి.. 2016–17లో మార్కెట్‌లో చ.అడుగు నిర్మాణ ధర రూ.వెయ్యి కంటే తక్కువే ఉండగా.. చంద్రబాబు మాత్రం కంపెనీలు ఇచ్చుకున్న ముడుపుల స్థాయిని బట్టి రూ.2,534.75 నుంచి రూ.2,034.59గా నిర్ణయించి, సగటున చ.అ నిర్మాణ ధర రూ.2,203.45గా చెల్లించారు. అంటే అప్పటి మార్కెట్ ధరతో పోలిస్తే రూ.1,203.45 అదనంగా నిరుపేదల నుంచి వసూలు చేశారు. వాస్తవానికి ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు మార్కెట్ ధర కంటే ఇంకా తగ్గాల్సింది పోయి భారీగా పెంచేశారు. ఇలా టీడీపీ ప్రభుత్వం తలపెట్టిన 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణానికి ప్లాన్ చేసిన చంద్రబాబు ప్రభుత్వం 3.15 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అందులో తొలి విడతగా 2,08,160 యూనిట్లను 7,42,01,820 చ.అ. విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతులిచ్చి చంద్రబాబు సర్కారు రూ.8,929.81 కోట్ల అవినీతికి పాల్పడింది.

వ్యాట్ నుంచి గడ్డి వరకు..



సాక్షి, అమరావతి: చంద్రబాబు జమానా అంతా అవినీతి, అక్రమాలే. రాష్ట్ర విభజన నాటికి రైసు మిల్లర్లకు బకాయి పడిన రూ.500 కోట్ల వ్యాట్ బకాయిలను మాఫీ చేస్తూ 2015లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం వెనుక లోకేశ్ హస్తం ఉందని బహిరంగంగానే ఆరోపణలు విన్పించాయి. మిల్లర్లతో లోకేశ్ రాయబేరాలు సాగించి బకాయిలు రద్దు చేయాలంటే రూ.200 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో బియ్యం ఎగుమతులపై కూడా వ్యాట్ రద్దు చేస్తే, అడిగింది ఇచ్చేందుకు సిద్ధమని మిల్లర్లు చెప్పారు. దీంతో మిల్లర్ల వ్యాట్ బకాయిల మాఫీ అతి వేగంగా జరిగిపోయింది.

పత్తి రైతుల పేరిట రూ.200 కోట్లు స్వాహా



నాసిరకం పత్తిని సీసీఐకు అమ్మేసి, చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ప్రత్తిపాటి పుల్లారావు రూ.200 కోట్లు తినేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇందులో సగభాగం చంద్రబాబుకు ముట్టినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ కూడా జరుగుతోంది. పుల్లారావు ఓ వ్యాపారితో కలిసి రైతుల పేరిట నాసిరకం పత్తిని కొన్నారు. దీనిని బంధువులు, దళారుల పేర్లతో సీసీఐకు అమ్మేశారు. అంతేకాదు సీసీఐ సేకరించిన పత్తిలో 80 శాతం బోగస్ రైతుల నుంచి కొన్నట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కూడా తేల్చింది.

పచ్చిగడ్డిలోనూ పచ్చ నేతల మేత



పశువుల గడ్డిలోనూ టీడీపీ నేతల మేత బాగానే ఉంది. సైలేజ్ (పాతర గడ్డి) పేరిట 'కోట్లు' స్వాహా చేశారు. ప్రభుత్వం ఏటా 75 శాతం సబ్సిడీపై రైతులకు పశుగ్రాసం సరఫరా చేస్తుంటుంది. అప్పటి స్పీకర్ కోడెల శివప్రసాద్ కుమార్తె సాయికృపా పేరిట ఏర్పాటు చేసిన కంపెనీ పేరుతో రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు సబ్సిడీ సొమ్మును కాజేశారు. రైతులు చెల్లించాల్సిన వాటాను బినామీల పేరిట చెల్లించి 75 శాతం సబ్సిడీ సొమ్మును స్వాహా చేశారు. ఈ వ్యవహారంపై జరిగిన విజిలెన్స్ విచారణను సైతం చంద్రబాబు బుట్టదాఖలు చేశారు.

చంద్రన్న కానుక పేరిట కోట్లు స్వాహా




2015 సంక్రాంతి పండుగ వేళ చంద్రన్న కానుక పేరిట నాణ్యత లేని రేషన్ సరుకులను కార్డుదారులకు పంచిపెట్టారు. ఈ పథకం కింద ఒక్కో కార్డుదారునికి కానుక కోసం రూ.270 చొప్పున కాంట్రాక్టర్లకు రూ.430 కోట్లు ఇచ్చారు. అయినా ఎందుకూ పనికిరాని రేషన్ సరుకులు సరఫరా చేశారు. పురుగులు పట్టిన కందిపప్పు, పనికిరాని బెల్లం, దుర్వాసన కొట్టే గోధుమ పిండి పంచి పెట్టి రూ.100 కోట్లకు పైగా వెనకేసుకున్నారు.

కార్మికుల సొమ్మూ తినేశారు

సాక్షి, అమరావతి: నెలనెలా జీతం నుంచి ఈఎస్‌ఐ కోసం డబ్బులు చెల్లించే కార్మికుల సొమ్మునూ కాజేశారు టీడీపీ నేతలు. 2014 – 2019 మధ్య రూ.150 కోట్లకు పైగా కార్మికుల సొమ్మును తినేశారు. అప్పటి కార్మిక శాఖ మంత్రి హోదాలో అచ్చెన్నాయుడు ఇచ్చిన సిఫార్సు లేఖలతో నామినేషన్‌పై ఆర్డర్లు ఇచ్చి ఈఎస్‌ఐలో మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో భారీ దోపిడీకి పాల్పడినట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. ఈ అవినీతి బాగోతంపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు 2020లో అచ్చెన్నాయుడిని అరెస్టు చేశారు. ఈఎస్‌ఐ మాజీ డైరెక్టర్లు డాక్టర్ సీకే రమేష్‌కుమార్, డాక్టర్ జి.విజయ్‌కుమార్ సహా పలువురిని కూడా అప్పట్లో అరెస్టు చేశారు. ఈ కుంభకోణం దర్యాప్తు తుది దశకు చేరింది. త్వరలో ఏసీబీ చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేయనుంది.

కార్మికుల సొమ్ము తినేశారిలా..



నిబంధనల ప్రకారం ఏ కాంట్రాక్టు అయినా రూ.10 లక్షల విలువ దాటితే ఈ–టెండర్లు నిర్వహించాలి. ఇందుకు విరుద్ధంగా అప్పటి కార్మిక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఎవరికి ఏ కాంట్రాక్టు ఇవ్వాలో అధికారులను ముందే ఆదేశించారు. ఈమేరకు లెటర్‌హెడ్‌పై సిఫార్సులు చేస్తూ అప్పటి ఈఎస్‌ఐ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా ఆయన సూచించిన కంపెనీలకు మందులు, వైద్య పరికరాల సరఫరా, ఇతర కాంట్రాక్టులు అప్పజెప్పారు. అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు ఒత్తిడితో టెలీ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కాల్ సెంటర్, టోల్‌ఫ్రీ, ఈసీజీ కాంట్రాక్టు ఇచ్చారు. ఎక్కడైనా రూ.200 మాత్రమే ఉండే ఈసీజీకి రూ.480 చొప్పున చెల్లించారు. కాల్ సెంటర్‌లో కాల్స్‌కి కాకుండా సర్వీస్ ప్రొవైడర్ మొత్తం రిజిస్టర్ ఐపీ, ఫేక్ కాల్ లాగ్స్‌కి కూడా రూ.1.80 చొప్పున బిల్ క్లెయిమ్ చేశారు. ఎలాంటి టెండర్లు లేకుండా నామినేషన్ ప్రాతిపదికన రూ.89.58 కోట్ల విలువైన మందులు కొన్నారు. లెజెండ్ ఎంటర్‌ప్రైజెస్, ఎవెంటార్, ఓమ్ని మెడి తదితర సంస్థలకు భారీ లబ్ధి చేకూర్చారు. ఆయా సంస్థల నుంచి అచ్చెన్న, కొందరు అధికారులు భారీగా ప్రయోజనం పొందారు. లేబొరేటరీ కిట్‌ల కోసం రూ.237 కోట్లు ఖర్చు చేశారు. రూ.16 వేలు విలువ చేసే బయోమెట్రిక్ మెషీన్లను రూ.70 వేలకు కొన్నారు. ఫ్యాబ్రికేటెడ్ కొటేషన్ల ద్వారా మందులు, శస్త్రచికిత్సల పరికరాలు, ఫర్నీచర్, ఈసీజీ మెషీన్లు కొన్నారు. సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంటు పనులు ఎలాంటి టెండరు లేకుండా జలం ఎన్విరాన్‌మెంట్ సంస్థకు అప్పగించారు. కార్మికులకు షాంపూలు, క్రీముల పేరుతో రూ.10.50 కోట్లు ఖర్చు చేశారు. ఏటా బడ్జెట్టే రూ. 300 కోట్లు ఉండగా, రూ.500 కోట్లకు పైగా ఆర్డర్లు పెట్టి దోచేశారు.



రెయిన్‌గన్లు, రైతు రథాల్లోనూ చేతివాటం..



- రూ.163 కోట్లతో 13,650 రెయిన్‌గన్ల కొనుగోలు
- పక్కదారి పట్టిన రూ.112 కోట్ల విలువైన పరికరాలు
- మరమ్మతులు.. నిర్వహణ కోసం రూ.103 కోట్లు హాంఫట్
- 11,449 రెయిన్ గన్లు, ఇతర పరికరాలు స్వాధీనం
- రైతురథాల పేరిట పచ్చ నేతలకే మినీ ట్రాక్టర్లు
- మార్కెట్ రేటు కంటే 30 శాతం అధిక ఇన్వాయిస్‌తో కొనుగోలు

సాక్షి, అమరావతి: అవినీతికి అదీ ఇదీ లేదు అన్నట్లుగా చంద్రబాబు సర్కారు వ్యవహరించింది. స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్‌గ్రిడ్, టిడ్కో ఇళ్ల స్కాం మాదిరిగా స్కాంల జాబితాలో ఇంకా ఉన్నాయి. రెయిన్‌గన్లతో కరువును జయించాం అంటూ చంద్రబాబు ప్రభుత్వం పాల్పడిన అవినీతి కూడా ఇందులో భాగమే.

బాబు పాలనలో ఐదేళ్లూ కరువు కాటకాలే అన్నది అందరికీ తెలిసిందే. ఏటా సగటున 279 పైగా కరువు మండలాలు ఉండేవి. పంట పొలాలన్నీ బీడు వారడంతో పెద్దఎత్తున రైతులు వలస బాటపట్టారు. 2016–2018 మధ్య రూ.163 కోట్లు ఖర్చుచేసి 13,650 రెయిన్‌గన్లు, 13,650 స్ప్రింక్లర్లు, 3.50 లక్షల నీటిసరఫరా పైపులు, 8,109 ఆయిల్ ఇంజన్లను అప్పటి టీడీపీ సర్కారు కొనుగోలు చేసింది. వీటి నిర్వహణ, మరమ్మతుల కోసం మరో రూ.103 కోట్లు విడుదల చేసింది. కొనుగోళ్లలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడడమే కాక నిబంధనలకు పాతరేస్తూ పచ్చచొక్కాలు వేసుకున్న వారికి పప్పుబెల్లాల్లా వాటిని పంచిపెట్టింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెయిన్‌గన్ల వ్యవహారంపై జరిపిన విచారణలో భారీ అవినీతి బాగోతం వెలుగుచూసింది. మూలపడిన వాటితో పాటు టీడీపీ కార్యకర్తల ఇళ్లకు చేరిన పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఈ విధంగా పక్కదారి పట్టిన రూ.112 కోట్ల విలువైన 11,449 రెయిన్‌గన్లు, 6,354 ఆయిల్ ఇంజన్లతో పాటు 13,778 స్ప్రింక్లర్లు, 7.99 లక్షల వాటర్ పైపులను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పరికరాలివే..

జిల్లా	రెయిన్ గన్లు	ఆయిల్ ఇంజన్లు	వాటర్ పైపులు	స్ప్రింక్లర్లు
శ్రీకాకుళం	30	195	10,149	80
విజయనగరం	63	40	3,763	92
పశ్చిమ గోదావరి	210	0	6,527	94
కృష్ణా	118	146	5,610	34
గుంటూరు	321	205	15,589	412
ప్రకాశం	376	445	57,454	833
కర్నూలు	3,111	1,227	2,02,168	5,213
అనంతపురం	5,090	3,533	4,00,877	4,782
వైఎస్సార్ కడప	236	100	15,224	437
చిత్తూరు	1,751	463	79,431	1,735
నెల్లూరు	143	0	2,208	66
మొత్తం	11,449	6,354	7,99,000	13,778

రైతురథాల పేరిట 'కోట్లు' స్వాహా

వ్యక్తిగత, గ్రూపుల పేరిట ఇచ్చిన యంత్ర పరికరాల కంటే రైతురథాల పేరిట చంద్రబాబు సర్కారు ఇచ్చిన ట్రాక్టర్ల కొనుగోలులోనే ఎక్కువగా అవినీతి జరిగింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల సిఫార్సుతో 2017–18లో 12,204 ట్రాక్టర్లు,, 2018–19లో 11,072 ట్రాక్టర్లు పచ్చనేతలకు పంచిపెట్టారు. ఏ కంపెనీ డీలర్ వద్ద ఏ ట్రాక్టర్ కొనాలో ప్రభుత్వమే నిర్దేశించేది. సబ్సిడీ మొత్తం కూడా ఆయా డీలర్ల ఖాతాలకే జమచేసేది. ట్రాక్టర్లతో సహా యంత్ర పరికరాల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీ డీలర్ల నుంచే, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. పైగా.. మార్కెట్ రేటు కంటే 30 శాతం అధికంగా కోట్‌చేసి ఆ సొమ్ము దర్జాగా జేబుల్లో వేసుకున్నారు. రైతుల పేరిట దొడ్డిదారిన చేజిక్కించుకున్న ట్రాక్టర్లను దర్జాగా మార్కెట్‌లో అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఈ పథకం పేరిట రూ.200 కోట్లకు పైగా సబ్సిడీ సొమ్ము స్వాహా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

'సాగునీటి'లోనూ అక్రమాల ప్రవాహం

కేవలం రూ.17,368 కోట్లతో 40 ప్రాజెక్టుల్లో మిగిలినవి పూర్తిచేస్తానన్న చంద్రబాబు

- రూ.41,833.12 కోట్లు ఖర్చుచేసినా ఒక్కటీ పూర్తికాలేదు
- కమీషన్ల కోసమే రూ.3,199.92 కోట్లు పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు వ్యయం
- నీరు–చెట్టు పేరుతో ఖజానా నుంచి రూ.12,400.23 కోట్లు దోపిడీ
- పోలవరం ప్రాజెక్టు పనుల్లో చంద్రబాబు అంతులేని అవినీతి



సాక్షి, అమరావతి : సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసే ముసుగులో చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఖజానాను అడ్డగోలుగా దోచేశారు. ఐదేళ్లలో రూ.68,293.94 కోట్లు ఖర్చుచేసినా ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేకపోయారు. ఇంత ఖర్చుచేసినా కొత్త, పాత కలిపి కేవలం 3.4 లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీళ్లందించగలిగారు. వీటిని పరిశీలిస్తే.. సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో చంద్రబాబు ఏ స్థాయిలో దోపిడీ చేశారో అర్థంచేసుకోవచ్చు.

టీడీపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాగానే.. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మినహా జలయజ్ఞం కింద చేపట్టి, పూర్తికాని 40 ప్రాజెక్టుల్లో మిగిలిన పనులను పూర్తిచేయడానికి కేవలం రూ.17,368 కోట్లు మాత్రమే అవసరమని 2014, జూలై 28న నాటి సీఎం చంద్రబాబు శ్వేతపత్రంలో ప్రకటించారు. ఈ ప్రాజెక్టుల కోసం 2014, జూన్ 8 నుంచి 2019, మే 29 వరకూ రూ.68,293.94 కోట్లను ఖర్చుచేసినట్లు చంద్రబాబు ఘనంగా ప్రకటించుకుంటున్నారు. ఇందులో పోలవరంపై ఖర్చుపెట్టిన రూ.10,860.67 కోట్లు, నీరు–చెట్టు పేరుతో కాజేసిన రూ.12,400.23 కోట్లు.. కమీషన్ల కోసం చేపట్టిన పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతలపై వ్యయం చేసిన రూ.3,199.92 వెరసి.. రూ.26,460.82 కోట్లను మినహాయిస్తే.. జలయజ్ఞం కింద చేపట్టిన 40 ప్రాజెక్టులకు రూ.41,833.12 కోట్లు వ్యయం చేసినట్లు స్పష్టమవుతోంది. అంటే.. చంద్రబాబు చెప్పిన ప్రకారం ఆ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అవసరమైన దానికంటే రూ.24,465.12 కోట్లను అధికంగా వ్యయం చేశారు. పోనీ.. ఒక్క ప్రాజెక్టునైనా పూర్తిచేశారా అంటే అదీ లేదు. దీన్నిబట్టి చూస్తే.. కేవలం జలయజ్ఞం ప్రాజెక్టుల్లో మాత్రమే కాంట్రాక్టర్లకు ప్రభుత్వ ఖజానా నుంచి రూ.24 వేల కోట్లను దోచిపెట్టి.. అందులో చాలావరకూ ముడుపుల రూపంలో చంద్రబాబు రాబట్టుకున్నారన్నది బహిరంగ రహస్యం.

'పోలవరం'తో కేంద్ర ఖజానాను సైతం..

ఇక కేంద్రమే నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను చంద్రబాబు దక్కించుకుని.. కేంద్ర ప్రభుత్వ ఖజానాను దోచేశారు. దేశ చరిత్రలో ఎక్కడాలేని రీతిలో పోలవరం హెడ్‌వర్క్స్‌లో రూ.2,917 కోట్ల విలువైన పనులను రామోజీరావు వియ్యంకుడికి చెందిన నవయుగకు.. ఎడమ కాలువలో ఐదో ప్యాకేజీలో రూ.142 కోట్ల విలువైన పనులను అప్పటి ఆర్థికమంత్రి యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్‌కు కట్టబెట్టి అక్రమాల్లో రికార్డు నెలకొల్పారు. అందుకే చంద్రబాబు కమీషన్ల కోసం పోలవరాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని ప్రధాని మోదీ సైతం ఆరోపించారు.

కరెంటును కమ్మేసిన 'బాబు' అవినీతి

ప్రైవేటు విద్యుత్ కొనుగోళ్లలో రూ.15 వేల కోట్ల అవకతవకలు



సాక్షి, అమరావతి: చంద్రబాబు సీఎంగా ఉన్నన్ని రోజులూ విద్యుత్ శాఖను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా దోచుకున్నారు. వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఇందుకు నిదర్శనం ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు). అనవసర పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లతో పాటు అధిక బిడ్డింగ్, నాణ్యతలేని బొగ్గు సేకరణ, విదేశీ బొగ్గు కొనుగోలు వరకూ దేనినీ వదిలిపెట్టలేదు. వీటిలో అవినీతిని సాక్షాత్తూ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్)నే వెల్లడించింది. ముడుపుల కోసం విద్యుత్ రంగాన్ని కకావికలం చేసి, డిస్కంలను అప్పులపాలు చేసి, విద్యుత్ వ్యవస్థను కుంగదీసి భారీ అవినీతిని పెంచి పోషించిన 'బాబు'ను అరెస్ట్ చేయడం ఏమాత్రం తప్పు కాదని ఇంధన రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేటు విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతి

చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే అవసరం లేకపోయినా ఏకంగా 2 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్ళకు ఆర్డర్లు ఇచ్చారు. 2014 మే నుంచి 2015 అక్టోబరు వరకు దాదాపు ఏడాదిన్నరలోనే 13,180 మిలియన్ యూనిట్ల ప్రైవేటు విద్యుత్ కొన్నారు. దీని విలువ రూ.8,286 కోట్లకు పైనే. ఇందులో కొంత విద్యుత్‌ను ఎక్కడా లేని విధంగా యూనిట్ రూ.10కు కొన్నారు. జెన్‌కో విద్యుత్ యూనిట్ రూ.4.50 మాత్రమే ఉంది. అయితే జెన్‌కో ఉత్పత్తి పెంచకుండా చంద్రబాబు ఎంత డబ్బు ఖర్చు చేసైనా ప్రైవేటు కొనుగోళ్ళకే ప్రాధాన్యం ఇచ్చారు. ఇందులో రూ. 15 వేల కోట్ల అవకతవకలు జరిగినట్లు ఆరోపణ. ఇందులో ప్రైవేటు ఉత్పత్తిదారుల నుంచి అప్పటి ప్రభుత్వ పెద్దలకు దాదాపు రూ.4 వేల కోట్లు ముడుపులుగా అందినట్లు అంచనా. దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ట్రేడింగ్ కార్పొరేషన్ అయిన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఈఎక్స్) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి రాసిన లేఖలో చంద్రబాబు ప్రభుత్వం తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతున్నా అధిక ధరలకు ప్రైవేటు నుంచి కొంటున్న విషయాన్ని బయటపెట్టింది.

మూసేస్తే రూ.675.69 కోట్లు నష్టం

చంద్రబాబు హయాంలో బొగ్గు కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్వాకాలను కాగ్ కడిగిపారేసింది. ఇష్టారాజ్యంగా బొగ్గు కొనుగోళ్లు, థర్మల్ విద్యుత్ కేంద్రాలను బలవంతంగా మూసివేయడం వల్ల ఏపీ జెన్‌కోకు భారీ నష్టం వాటిల్లిన వైనాన్ని ఎండగట్టింది. నాసిరకం బొగ్గును అధిక ధరకు కొన్న ప్రభుత్వ పెద్దల తీరును తప్పుబట్టింది. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీటీపీఎస్), రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) 2011–12లో 22.235 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి. కానీ 2015–16 నాటికి విద్యుదుత్పత్తి 19.359 మిలియన్ యూనిట్లకు పడిపోయింది. దీని వల్ల విద్యుదుత్పత్తి ధర యూనిట్‌కు రూ.2.94 నుంచి రూ.4.34కు పెరిగింది. బలవంతంగా మూసివేయడం వల్ల ఆ రెండు విద్యుత్ కేంద్రాలకు రూ.675.69 కోట్లు నష్టం వాటిల్లింది.

అధిక ధరకు నాణ్యత లేని బొగ్గు

మహానది కోల్ లిమిటెడ్ (ఎంసీఎల్) బొగ్గు సరఫరా చేయడంలేదనే సాకు చూపి 2014 జూలైలో 26.61 లక్షల మిలియన్ టన్నుల బొగ్గును, 2015–16లో ఎలాంటి అవగాహన ఒప్పందం కుదుర్చుకోకుండానే 63.5 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ నుంచి ప్రీమియం ధరకు టీడీపీ ప్రభుత్వం కొనుగోలు చేసింది. 2014 నుంచి 2016 వరకూ కోల్ ఎనాలిసిస్ నివేదికలు, కోల్ ఇన్వాయిస్‌లను సమీక్షిస్తే జెన్‌కో కొన్న బొగ్గు నాణ్యతలో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు తేలింది. నాణ్యత లేని రూ.3,179.32 కోట్ల విలువైన 86.02 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును అధిక ధరకు కొనడం వల్ల జెన్‌కోకు రూ.918.61 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కాగ్ సైతం తేల్చింది. విదేశీ బొగ్గునూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరకు కొన్నారు. ఇందులో ప్రభుత్వ సంస్థలను ముందు పెట్టి తెర వెనుక కోల్ మాఫియా చక్రం తిప్పింది. రూ.500 కోట్లకు పైగా ప్రజాధనం వృథా అయ్యింది. ఇందులో రూ.200 కోట్లు బాబు అండ్ కోకు ముడుపులుగా వెళ్లాయనే ఆరోపణలున్నాయి.



ఇది ఆరంభమే

- జీవితాంతం జైల్లో ఉండాల్సినన్ని కుంభకోణాలు చేసిన చంద్రబాబు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి



సాక్షి, అమరావతి: కాస్త ఆలస్యమైతే అయ్యిండొచ్చుగానీ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును పక్కా ఆధారాలతోనే సీఐడీ అరెస్ట్ చేసిందని వైఎస్సార్‌సీపీ కో–ఆర్డినేటర్, పార్లమెంటరీ పార్టీ నేత ఎంపీ వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. జీవితాంతం జైల్లో ఉండాల్సినన్ని నేరాలతో కూడిన కుంభకోణాలు చంద్రబాబు అండ్ కో చేశారని మండిపడ్డారు. చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీరావుకు కూడా చట్టం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఇన్నాళ్లూ తప్పించుకోగలిగారు గానీ ఇక శిక్ష సమయం ఆసన్నమైందంటూ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

నిజాయితీ నిరూపించుకో బాబు

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబు తన నిజాయితీని కోర్టులో నిరూపించుకోవాలి. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పేరుతో యువతను అడ్డగోలుగా మోసం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు ఉంటాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదు. ప్రజాధనాన్ని దోపిడీ చేసే వ్యక్తులకు శిక్ష తప్పదు. దోపిడీదారులపై చట్టప్రకారం జరగాల్సిన చర్యలు జరుగుతాయి.

– తమ్మినేని సీతారామ్, శాసనసభ స్పీకర్

చంద్రబాబు స్కిల్డ్ క్రిమినల్

చంద్రబాబు స్కిల్డ్ క్రిమినల్. ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచేసిన వ్యక్తికి తగిన శాస్తి జరిగింది. చంద్రబాబుకు తప్పు చేసినట్లు స్పష్టంగా తెలుసు. అందుకే నేను త్వరలో అరెస్ట్ అవుతా అంటూ ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు.

– కె.నారాయణస్వామి, ఉప ముఖ్యమంత్రి

పక్కా ఆధారాలతోనే అరెస్ట్

పక్కా ఆధారాలతోనే సీఐడీ అధికారులు చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఇది చంద్రబాబు స్వయంకృత అపరాధం. తన అరెస్ట్‌ను ప్రచారానికి వాడుకోవడం మాని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కాజేసిన నిధులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలి. అవినీతి చేసి కూడా సానుభూతి కోసం వాడుకుంటున్నారు.

– బూడి ముత్యాలనాయుడు, డిప్యూటీ సీఎం

అక్రమాల డొంక కదిలింది

చంద్రబాబు అవినీతి డొంక కదిలింది. అతడి శేషజీవితం జైల్లోనే. రూ.కోట్లు కొట్టేసిన చంద్రబాబును అరెస్టు చేస్తే.. అది తప్పు అంటూ కొన్ని మీడియా సంస్థలు, కొంతమంది వ్యక్తులు గుండెలెందుకు బాదుకుంటున్నారో అర్థం కావడం లేదు. పురందేశ్వరి, పవన్ కల్యాణ్, సీపీఐ, సీపీఎం నాయకులు తెగ బాధ పడిపోతున్నారు.

– గుడివాడ అమర్‌నాథ్, మంత్రి

ఇది మొదటి అరెస్టేమీ కాదు

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ సూత్రధారి చంద్రబాబే. ప్రజాధనాన్ని ఎంత దుర్మార్గంగా, ఎంత దారుణంగా దోచుకున్నారో చెప్పడానికి ఈ కుంభకోణం ఒక ఉదాహరణ. ఈ కుంభకోణంలో చంద్రబాబుది మొదటి అరెస్టేమీ కాదు. ఇంతకుముందే ఈ కేసులో కొంతమంది బాధ్యులను సీఐడీ అరెస్టు చేసింది. అవినీతి చేసినవారిపై చర్యలుగానే వీటిని చూడాలి.

– విడదల రజిని, రాష్ట్ర మంత్రి

అరెస్ట్ కాదు.. శిక్ష పడాలి

కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబును అరెస్ట్ చేయడం కాదు. తక్షణమే ఆయనకు శిక్ష పడాలి. చంద్రబాబు మోసాల పుట్ట. చట్టానికి ఎవరూ అతీతుల కారు. అవినీతికి పాల్పడిన వారికి శిక్ష పడాల్సిందే ఎన్నో పాపాలు చేసిన చంద్రబాబుకు శిక్ష పడాలి.

– సీదిరి అప్పలరాజు, మంత్రి

పెడబొబ్బలు పెట్టకండి

స్కిల్ స్కామ్‌లో దర్యాప్తు అనంతరం చంద్రబాబును ఏ1గా నిర్ధారించాకే పక్కా ఆధారాలతో అరెస్టు చేశారు. టీడీపీ శ్రేణులు, ఎల్లో మీడియా పెడబొబ్బలు పెట్టడం అనవసరం. చిన్నచిన్న వాటిల్లోనే వందల కోట్ల దోపిడీ చేసిన చంద్రబాబును చూస్తుంటే.. చిట్టా ఇంకా పెద్దగా ఉంటుందనిపిస్తుంది.

– నందిగం సురేశ్, బాపట్ల ఎంపీ

చంద్రబాబు స్కామ్‌స్టర్..


రూ.371 కోట్లను స్వాహా చేసిన చంద్రబాబు.. స్కామ్‌స్టర్, ఫ్రాడ్‌స్టర్. తాము రాష్ట్ర ప్రభుత్వంతో ఏ విధమైన ఒప్పందం చేసుకోలేదని సీమెన్స్ ప్రకటించింది. అందుకే ఆయన్ను సీఐడీ అరెస్టు చేసింది. స్కామ్‌లో లోకేశ్‌కు ప్రమేయం ఉందని తెలుస్తోంది.. ఆయననూ విచారించి చర్యలు తీసుకోవాలి.

– మార్గాని భరత్, రాజమండ్రి ఎంపీ

ఆధారాలు సేకరించాకే అరెస్ట్

చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట భారీగా నిధులను దారి మళ్లించారు. సీఐడీ అధికారులు ఆధారాలను సేకరించాకే చంద్రబాబును అరెస్టు చేశారు. ఈ విషయంలో చట్టం ఎవరికీ చుట్టం కాదు.. తన పని తాను చేసుకుపోతుంది.

– ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ



కదిలిన అవినీతి పునాది!

తాత్కాలిక భవనాలు, పేదల టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో చంద్రబాబు లూటీ

- ఈ కుంభకోణాలను సాక్ష్యాధారాలతో వెల్లడించిన ఆదాయపన్ను శాఖ
- షాపూర్జీ పల్లోంజీ, ఎల్‌అండ్‌టీ నుంచి రూ.118.98 కోట్లు కొట్టేసిన బాబు
- డొల్ల కంపెనీల ద్వారా ముడుపుల తరలింపు
- పార్టీ ఫండ్ రూపంలో కాకుండా నేరుగా నగదు కావాలని డిమాండ్
- మనోజ్ పార్థసాని ద్వారా చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌కు నగదు తరలింపు
- లోకేశ్ సన్నిహితుడైన కిలారు రాజేష్‌కు నగదు చేరవేత
- పేదల ఇళ్లలోనూ రూ.8,000 కోట్లకు 'టెండర్'

సాక్షి, అమరావతి: మాజీ సీఎం చంద్రబాబు నాయుడు రాజధానిలో తాత్కాలిక భవనాలు, పేదల టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో సాగించిన ముడుపుల దందా స్పష్టంగా బయటపడింది. కాంట్రాక్టు సంస్థలను బెదిరించి రూ.వందల కోట్ల ముడుపులను షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు ఎలా కాజేశారో ఐటీ శాఖ సాక్ష్యాధారాలతో సహా బహిర్గతం చేసింది. డొల్ల కంపెనీల ద్వారా తరలించిన రూ.118.98 కోట్లను లెక్క చూపని ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ ఐటీ శాఖ చంద్రబాబుకు తాజాగా నోటీసులు జారీ చేసింది. 46 పేజీల ఆ సుదీర్ఘ లేఖలో నగదును ఏ విధంగా తరలించారు? బ్యాంకు ఖాతాల లావాదేవీలు, మెసేజ్‌లు, ఎక్సెల్ షీట్లు, కోడ్ భాషలో రాసుకున్న సంకేతాలను విశదీకరిస్తూ అన్ని సాక్ష్యాధారాలతో మరీ నోటీసులిచ్చింది. అమరావతిలో తాత్కాలిక భవనాల నిర్మాణాల్లో అత్యధిక కాంట్రాక్టులు పొందిన షాపూర్జీ పల్లోంజీ కంపెనీకి చెందిన ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసానికి తన వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌ను చంద్రబాబు స్వయంగా పరిచయం చేశారు. పీఎస్ శ్రీనివాస్ ఎప్పటికప్పుడు అన్ని వివరాలను తనకు చేరవేస్తుంటారని, అతడి ద్వారా తాను సూచనలు చేస్తుంటానని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ముడుపులపై మనోజ్ వాసుదేవ్ పార్థసానికి దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబుకు ముడుపులు ఏ రూపంలో, ఎలా ఇవ్వాలో ఆయన పీఏ శ్రీనివాస్ చెప్పేవారని, లేదంటే తమ బిల్లులు పాస్ కాకుండా పెండింగ్‌లో పెట్టేవారని పార్థసాని వాంగ్మూలంలో వెల్లడించాడు. చంద్రబాబుకు రూ.వందల కోట్లను ముడుపులుగా చెల్లించినట్లు మనోజ్ పార్థసాని తన వాంగ్మూలంలో ఐటీ శాఖకు తెలియచేశాడు.

వితండ వాదనతో మళ్లీ నోటీసులు..

మనోజ్ పార్థసానికి చెందిన కార్యాలయాలపై 2019లో సోదాలు జరిపిన ఐటీ శాఖ అదే ఏడాది నవంబరు 1, 5వ తేదీల్లో అతడిని విచారించి వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా 2020లో చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్ ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపింది. అందులో చంద్రబాబు పాత్రను నిర్ధారించే పలు కీలక డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. దీంతో చంద్రబాబుకు ఐటీ నోటీసులు జారీ అయ్యాయి. అయితే తనకు నోటీసులిచ్చే అధికారం మీకు లేదంటూ చంద్రబాబు వితండ వాదన చేయడంతో ఐటీ శాఖ తాజాగా వివిధ చట్టాలను ఉటంకిస్తూ ఆయనకు మళ్లీ నోటీసులిచ్చింది. ఆ నోటీసులతో పాటు మనోజ్ పార్థసాని ఇచ్చిన వాంగ్మూలాన్ని కూడా జత చేయటంతో చంద్రబాబు ముడుపుల దందా కళ్లకు కట్టినట్లు వెల్లడైంది. అక్రమంగా రూ.118.98 కోట్లు చంద్రబాబుకు ఎలా చేరాయన్న విషయాన్ని ఐటీ శాఖ స్పష్టంగా ఓ పట్టిక రూపంలో వివరించింది. ఇంత స్పష్టమైన ఆధారాలున్నందున దీన్ని అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో వెల్లడించాలని నోటీసుల్లో పేర్కొంది.

పేదల ఇళ్లలోనూ..

తాత్కాలిక భవనాల నిర్మాణాల్లో అడ్డంగా దోచేసిన చంద్రబాబు పేదల ఇళ్లను సైతం వదల్లేదు. రూ.వేల కోట్ల విలువైన కాంట్రాక్టులను ఒకే నిర్మాణ రంగ సంస్థకు అప్పగించి భారీ దోపిడీకి వేసిన పథకం ఐటీ నోటీసుల్లో బయటపడింది. 'ఈడబ్ల్యూఎస్' పథకం కింద పేదలకు ఉద్దేశించిన టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో ముడుపులు కొట్టేసేందుకు ప్రణాళిక వేశారు. ఇదే విషయాన్ని మనోజ్ వాసుదేవ్ పార్థసాని 2019 నవంబర్ 5న ముంబైలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో వెల్లడించాడు. తాత్కాలిక సచివాలయం భవనాలే కాకుండా రాష్ట్రంలో వివిధ నిర్మాణాలకు సంబంధించి 2018 డిసెంబర్ నాటికి సుమారు రూ.8,000 కోట్ల విలువైన కాంట్రాక్టులను షాపూర్జీ పల్లోంజీకి చంద్రబాబు అప్పగించినట్లు మనోజ్ వాసుదేవ్ తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఇందులో ఈడబ్ల్యూఎస్ హౌసింగ్ ప్రాజెక్టు కింద సుమారు రూ.7,000 కోట్ల విలువైనవి కర్నూలు, గుంటూరు, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉన్నట్లు తెలిపాడు. అమరావతిలో రూ.700 కోట్ల హౌసింగ్ ప్రాజెక్టును 2019 ఫిబ్రవరిలో కేటాయించారని, దీని తర్వాతే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఇంటికి పిలిచి ఆయన పీఏ శ్రీనివాస్‌తో టచ్‌లో ఉండాలని చెప్పారని, పార్టీ ఫండ్ రూపంలో కాకుండా డొల్ల కంపెనీల ద్వారా తనకు నగదు ఇవ్వాలని సూచించినట్లు వాంగూల్మంలో స్పష్టంగా పేర్కొన్నాడు. 2017లో షాపూర్జీ పల్లోంజీ 1.40 లక్షల ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును దక్కించుకోగా 2019 మార్చి నాటికి కేవలం 23 వేల ఇళ్ల నిర్మాణాన్నే పూర్తి చేసింది.

లోకేశ్‌కూ అవినీతి సొమ్ము

ముడుపులు పిండుకోవడంలో 'చినబాబు' కూడా చేతివాటం చూపారు. ఈమేరకు చంద్రబాబుకు జారీ చేసిన సుదీర్ఘ నోటీసుల్లో నారా లోకేశ్ పేరును కూడా ఆదాయపు పన్ను శాఖ ప్రస్తావించింది. లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడు, టీడీపీ కార్యదర్శిగా ఉన్న కిలారు రాజేష్ అక్రమ నగదు తరలింపులో కీలక పాత్ర పోషించినట్లు ఐటీ శాఖ స్పష్టమైన సాక్ష్యాధారాలతో వెల్లడించింది. 'మీ కుమారుడు నారా లోకేశ్ సన్నిహితులు నగదు తీసుకున్నారనేందుకు పక్కా ఆధారాలున్నాయి. వీటిపై మీరు ఏం సమాధానం చెబుతారు?' అని ప్రశ్నిస్తూ బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఎక్సెల్ షీట్లు, నగదు తరలింపు సమయంలో జరిపిన వాట్సాప్ మెసేజ్‌లను స్క్రీన్‌షాట్ల రూపంలో జత చేసి మరీ నోటీసులను జారీ చేసింది. విశాఖకు చెందిన ఆర్‌వీఆర్ నిర్మాణ రంగ సంస్థకు చెందిన రఘు రేలా ఆయన సన్నిహితుల ద్వారా కూడా భారీ మొత్తాలను తరలించినట్లు సాక్ష్యాలతో స్పష్టం చేసింది. ఈ చాటింగ్‌లన్నీ చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ ఇంట్లో 2020 ఫిబ్రవరిలో సోదాలు జరిపినప్పుడు స్వాధీనం చేసుకున్న శ్యాంసంగ్ ఫోన్ నుంచి సేకరించినవి కావడం గమనార్హం. వీటిని శ్రీనివాస్ ధృవీకరించినట్లు ఐటీ శాఖ చంద్రబాబుకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడైన కిలారు రాజేష్‌కు రూ.4.5 కోట్లను నగదు రూపంలో ఎలా చేరవేశారో ఐటీ శాఖ పూర్తి సాక్ష్యాధారాలతో నోటీసుల్లో వివరించింది. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా వీరు ముడుపుల వ్యవహారాన్ని యధేచ్ఛగా కొనసాగించారు. 2019 మే 22న చంద్రబాబు పీఎస్ పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ పార్థసాని మధ్య జరిగిన వాట్సాప్ సంభాషణలు దీన్ని ధృవీకరిస్తున్నాయి. ఆ రోజు చంద్రబాబు పీఎస్ శ్రీనివాస్ డబ్బుల పంపిణీ గురించి ప్రస్తావించగా కిలారు రాజేష్‌కు రూ.4.5 కోట్లను టీడీపీ ఆఫీసులో అందించినట్లు పార్థసాని పేర్కొన్నాడు. అంకిత్ బలదూత ద్వారా రూ.2.2 కోట్లు పంపగా, రఘు రేలాకు సన్నిహితుడైన శ్రీకాంత్ ద్వారా మిగిలిన మొత్తాన్ని పంపినట్లు చెప్పడంతో ''అయితే ఓకే..'' అంటూ చంద్రబాబు పీఎస్ శ్రీనివాస్ బదులిచ్చాడు. ఈమేరకు నగదు తరలింపులకు సంబంధించి శ్రీకాంత్ ఫోన్ నుంచి జరిగిన వాట్సాప్ సంభాషణలను కూడా ఐటీ అధికారులు జత చేశారు. వాంగ్మూలం నమోదు సమయంలో ఈ సంభాషణలను మనోజ్ వాసుదేవ్‌కు చూపగా అది నిజమేనని అంగీకరించినట్లు ఐటీశాఖ పేర్కొంది. డేటా చౌర్యం ఐటీ గ్రిడ్ కేసులో కూడా కిలారు రాజేష్ కీలక పాత్రధారిగా వ్యవహరించిన విషయం విదితమే.

సూత్రధారి, లబ్ధిదారుడు అంతా అతడే..

- బలమైన సాక్ష్యాధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది: సజ్జల
- ఇందులో రాజకీయ దురుద్దేశాలు, కక్ష సాధింపులు లేవు
- దేశ చరిత్రలో అత్యంత దారుణమైన ఆర్థిక నేరం స్కిల్ స్కామ్
- 2017–18లోనే ఈ కుంభకోణాన్ని బహిర్గతం చేసిన జీఎస్టీ ఇంటెలిజెన్స్
- చంద్రబాబు ఆదేశాలతోనే నిధులిచ్చామని ఇద్దరు సీనియర్ ఐఏఎస్‌లు కోర్టులో చెప్పారు
- స్కిల్ డెవలప్‌మెంట్, డిజైన్ టెక్, గత ప్రభుత్వంతో తమకు సంబంధం లేదన్న సీమెన్స్
- నిన్నటి వరకూ బాబు గొంతెత్తి అరుస్తూ తిరుగుతున్నారు కదా?
- అరెస్టు చేయగానే హఠాత్తుగా బీపీనా?.. చౌకబారు రాజకీయాలొద్దు

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ ముసుగులో ప్రభుత్వ ఖజానా నుంచి డిజైన్ టెక్, ఇతర షెల్ కంపెనీల ద్వారా రూ.371 కోట్ల దోపిడీలో ప్రధాన సూత్రధారి, పాత్రధారి, లబ్ధిదారుడు మాజీ సీఎం చంద్రబాబేనని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు ఆర్థిక నేరానికి పాల్పడ్డారని బలమైన సాక్ష్యాధారాలు ఉన్నందు వల్లే సీఐడీ సిట్ విభాగం శనివారం ఉదయం 6 గంటలకు ఆయన్ను అరెస్టు చేసిందని తెలిపారు. నేరానికి సంబంధించి ఒక వ్యక్తి పాత్రపై కచ్చితమైన ఆధారాలు ఉన్నప్పుడు దర్యాప్తు సంస్థలు విచారణలో భాగంగా వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం సాధారణమేనన్నారు. ఈ కేసులో అసలు విషయాన్ని మరుగున పరుస్తూ రాజకీయంగా కక్ష సాధింపులో భాగంగానే అరెస్టు చేశారంటూ చంద్రబాబుతోపాటు టీడీపీ నేతలు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పూర్తి నిగ్రహం, సంయమనం పాటిస్తూ ఎలాంటి దురుద్దేశాలు లేకుండా బలమైన సాక్షాధారాలు లభించిన తరువాతే చంద్రబాబును సిట్ అరెస్టు చేసిందని స్పష్టం చేశారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు.

దేశ చరిత్రలో తీవ్ర ఆర్థిక నేరమిదే..

2017–18లో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డిజైన్ టెక్‌కు చేసిన చెల్లింపులపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తు చేసింది. ఇందులో రూ.240 కోట్లు షెల్ కంపెనీల ద్వారా దారి మళ్లినట్లు తేల్చింది. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని 2018లో విజిల్ బ్లోయర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై ఏసీబీ విచారణను అప్పటి సీఎం చంద్రబాబు తొక్కి పట్టి నోట్ ఫైల్స్‌ను మాయం చేశారు. ఆధారాలను ధ్వంసం చేయడం ద్వారా తన అక్రమాలను అప్పట్లోనే ఆయన అంగీకరించారు. ఏసీబీ దర్యాప్తును చంద్రబాబు తొక్కిపెడితే.. 2021 డిసెంబర్ 9న సీఐడీ సిట్ విభాగం విచారణ ప్రారంభించింది. ఈ కుంభకోణంపై దర్యాప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నలుగురిని అరెస్టు చేసి డిజైన్ టెక్‌కు చెందిన రూ.31 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. తాము వద్దని వారించినా డిజైన్ టెక్‌కు నిధులు విడుదల చేయాలని అప్పటి సీఎం చంద్రబాబు ఆదేశించడం వల్లే నిధులు విడుదల చేశామని సెక్షన్ 164 కింద న్యాయస్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారులు సాక్ష్యమిచ్చారు. తమ పేరుతో డిజైన్ టెక్, నాటి రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంతో తమకు సంబంధమే లేదని.. 90 శాతం గ్రాంట్–ఇన్–ఎయిడ్‌గా ఇస్తామని తాము ఎక్కడా చెప్పలేదని సెక్షన్–164 కింద న్యాయస్థానంలో సీమెన్స్ ప్రతినిధులు సాక్ష్యమిచ్చారు. ప్రభుత్వ ఖజానా నుంచి రూ.371 కోట్లను డిజైన్ టెక్‌కు దోచిపెట్టి షెల్ కంపెనీల ద్వారా వాటిని చంద్రబాబు తిరిగి తన ఇంటికి తెచ్చుకున్నారు. దేశ చరిత్రలో అత్యంత దారుణమైన ఆర్థిక నేరమిది. ఈ కుంభకోణంపై దర్యాప్తు చేసిన సీఐడీ విభాగం కోర్టులో అఫిడవిట్లు దాఖలు చేసింది. చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారనడానికి బలమైన సాక్ష్యాధారాలు లభించడంతోనే ఆయన్ను అరెస్టు చేసింది. ఇందులో ఎలాంటి కక్ష సాధింపులు లేవు.

చట్టం ముందు అందరూ సమానులే..

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో తనను అరెస్ట్ చేస్తారని చంద్రబాబుకు ముందే తెలుసు. తనపై నేరారోపణ బలంగా ఉందని తెలుసు. అందుకే వారం క్రితమే తనని అరెస్ట్ చేస్తారని ప్రకటించారు. ఒకవేళ అరెస్ట్ జరగకపోతే తాను నిజాయితీపరుడిని కాబట్టే అరెస్టు చేయలేదని చెప్పుకునే ప్రయత్నం చేశారు. చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేశారంటూ ఆరోపణలు చేయడం విడ్డూరం. బాగా తెల్లవారిన తర్వాతే ఆయన్ను అరెస్టు చేశారు. తమిళనాడులో కరుణానిధిని అరెస్టు చేసినట్లుగా అర్ధరాత్రి వెళ్లి లేపి అరెస్టు చేయలేదు. చట్టం ముందు యువకుడైనా, వృద్ధుడైనా ఒకటే. ఆర్థిక నేరానికి పాల్పడ్డ కేసులో నిందితుడిని అరెస్టు చేయడానికి ముందు నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎఫ్ఐఆర్‌లోనే అన్నీ ఉంటే ఇక విచారణ ఎందుకు? సీఐడీ దర్యాప్తులో తీగ లాగితే డొంకంతా కదిలి చంద్రబాబు వద్దకు చేరింది. అందుకే ప్రధాన నిందితుడిగా చేర్చి అరెస్టు చేశారు. కక్ష సాధింపులు చంద్రబాబుకే అలవాటు. వాటిని సీఎం జగన్‌కు ఆపాదిస్తే ఎలా? తన తండ్రి చంద్రబాబును పరామర్శించేందుకు లోకేష్ వెళ్తే ఎందుకు రానివ్వరు? అక్కడకు వెళ్లి రచ్చ చేయాలని చూస్తేనే సమస్య.

హఠాత్తుగా అనారోగ్యమా?

చంద్రబాబును న్యాయస్థానంలో సీఐడీ అధికారులు ప్రవేశపెడతారు. అవసరమైతే కస్టడీకి అడుగుతారు. అరెస్టు చేయగానే తనకు బీపీ ఉందని చంద్రబాబు అంటున్నారు. అనారోగ్యం సడన్‌గా వస్తుందా? నిన్నటి వరకూ గొంతెత్తి అరుస్తూ తిరుగుతున్నారే? ఉదయం లేవగానే హైపర్ టెన్షన్ ఎలా వస్తుంది? చౌకబారు రాజకీయ ఎత్తుగడలతో ఉపయోగం ఉండదు. టీడీపీ తన ఉనికిని ఎప్పుడో కోల్పోయింది. చంద్రబాబు సహా ఆ పార్టీ నేతలు ప్రజల సమస్యలను మర్చిపోయారు. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ప్రజల గురించి ఆలోచించలేదు. ఇప్పుడు కూడా అంతే. ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి రావాలనుకున్నారు. గతంలో అలానే అధికారంలోకి వచ్చారు. సీఎం జగన్‌ను, వైఎస్సార్‌సీపీని దూషిస్తూ టీడీపీ బూతుల పార్టీగా మారింది. ఆ పార్టీకి ఓ స్పష్టమైన అజెండా అంటూ లేదు. సీఎం జగన్ చేస్తున్న మంచి పనులతో ప్రజల్లో మంచి స్పందన వస్తోంది. ఇది ప్రతి ఎన్నికల్లోనూ నిరూపితమవుతూనే ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ అదే జరుగుతుంది.

చంద్రబాబు అరెస్టు సమర్థనీయం కాదు


దగ్గుబాటి పురందేశ్వరి ట్వీట్



సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టును బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సోషల్‌మీడియా వేదికగా ఖండించారు. 'సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు పెట్టకుండా, వివరణ తీసుకోకుండా, ప్రొసీజర్ ఫాలో కాకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం సమర్థనీయం కాదు. ఈ సంఘటనను బీజేపీ ఖండిస్తుంది' అంటూ పురందేశ్వరి ట్వీట్ చేశారు.

బాబు అరెస్ట్ విధానం దారుణం

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



తిరుపతి కల్చరల్: చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన విధానాన్ని ఖండిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మద్దతుతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని నారాయణ ఆరోపించారు. తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్‌లో శనివారం సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ..ఒకేసారి దేశమంతా ఎన్నికల నిర్వహణ అసాధ్యమని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఇండియా కూటమితో మోదీకి ముచ్చెమటలు పడుతున్నాయని, దీంతో జమిలి ఎన్నికలంటూ లీకులిస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమి బలోపేతానికి కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, నాయకులు అక్కినేని వనజ, రావుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేయకుండా పూలబొకే ఇవ్వాలా?

చంద్రబాబు అరెస్టు అక్రమం కాదు అనివార్యం

- రూ.371 కోట్ల ప్రజాధనాన్ని ఆయన జేబులో వేసుకున్నారు
- సీఐడీ బలమైన ఆధారాలను సేకరించింది
- జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచేసి.. ఆధారాలతో పట్టుబడ్డ చంద్రబాబును అరెస్టు చేయకుండా పూలబొకే ఇవ్వాలా అని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. డిజైన్ టెక్ అనే ప్రైవేటు సంస్థకు దోచిపెట్టి.. షెల్ కంపెనీల ద్వారా రూ.371 కోట్లను తన జేబులో వేసుకున్న చంద్రబాబును సీఐడీ అరెస్టు చేయడం అక్రమం కాదని.. అనివార్యమని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం అంబటి మీడియాతో మాట్లాడారు. అరెస్టు చేయడం వల్ల చంద్రబాబుకు సానుభూతి వస్తుందనుకోవడం భ్రమేనన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగమే ఇదని ఎల్లో మీడియా, టీడీపీ నేతలు, పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలను కొట్టిపారేశారు. చంద్రబాబును ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందో ప్రజలు లోతుగా తెలుసుకోవాలని కోరారు.

బాబు జమానా కుంభకోణాలమయం..

2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అనేక కుంభకోణాలకు పాల్పడి ప్రజాధనాన్ని దోచేశారని అంబటి రాంబాబు మండిపడ్డారు. అనేక తప్పులు చేసిన వ్యక్తిని అరెస్టు చేయకపోతే వ్యవస్థలు వృథా అని తెలిపారు. చంద్రబాబును అరెస్ట్ చేయకపోతే రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయనివారమవుతామనే సీఐడీకి సీఎం వైఎస్ జగన్ స్వేచ్ఛ ఇచ్చారన్నారు. బలమైన సాక్ష్యాధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందని స్పష్టం చేశారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే జీఎస్టీ ఇంటెలిజెన్స్, ఈడీ దర్యాప్తు చేసి.. సీమెన్స్ ఇండియా మాజీ ఎండీ సుమన్ బోస్, డిజైన్ టెక్ ఎండీ వికాస్, స్కిల్లర్ ఎంటర్‌ప్రైజెస్ ఎండీ చంద్ర అగర్వాల్, చార్టర్డ్ అకౌంటెంట్ సురేష్ గోయల్‌ను అరెస్టు చేసిందని గుర్తుచేశారు. ఈ కుంభకోణంపై 2018లో ఒక విజిల్ బ్లోయర్ ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్న ఏసీబీని చంద్రబాబు వారించారని ఆరోపించారు. ఆ తర్వాత నోట్ ఫైల్స్‌ను మాయం చేసి, అక్రమాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. సీమెన్స్ ప్రతినిధులు, ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు న్యాయస్థానంలో చెప్పిన సాక్ష్యాలు, విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగానే చంద్రబాబును ప్రధాన నిందితుడిగా ఈ కేసులో అరెస్టు చేశారని చెప్పారు. అరెస్టు చేయడం అన్యాయం, అక్రమమని ఆయన తాబేదారులు, దత్తపుత్రుడు మాట్లాడటం హేయమన్నారు. చంద్రబాబు అక్రమాలపై విచారణ చేయాలని అప్పట్లో బీజేపీ డిమాండ్ చేసిందని.. ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బంధుప్రీతితో మాట్లాడటం శోచనీయమన్నారు. ఈ అరెస్టుపై ఏవైనా అభ్యంతరాలుంటే న్యాయస్థానాలకు వెళ్లొచ్చని సూచించారు. చంద్రబాబు ఆర్థికంగా బలశాలి కాబట్టి.. ఆయన తరఫున వాదించడానికి ఓ వంద మంది లాయర్లు హైదరాబాద్, ఢిల్లీ నుంచి కూడా వస్తారని ఎద్దేవా చేశారు.

అనుభవం ఉంటే అరెస్టు చేయకూడదా?

స్కిల్ పేరుతో నొక్కేసిన రూ. కోట్లు హవాలా మార్గంలో బాబుకు చేరాయి

- పురందేశ్వరి, పవన్, నారాయణ, రామకృష్ణ.. అరెస్టును ఖండించడం దౌర్భాగ్యం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజం

సాక్షి, తిరుపతి: 'స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టయ్యారు.. రాజకీయ అనుభవం ఉంటే, స్కాములు చేస్తే అరెస్టు చేయొద్దా?' అని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. తిరుపతిలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్లో మీడియా చంద్రబాబు అరెస్ట్ తప్పు అంటూ వాదనలు చేస్తుండడాన్ని తప్పుబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో రూ. 371 కోట్లను చంద్రబాబు అండ్ కో మింగేశారని చెప్పారు. ఏ కారణం లేకుండా ఒక ప్రైవేటు కంపెనీ ప్రభుత్వం తరఫున రూ.3 వేల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తుంది..? అని నిలదీశారు. ఈ చిన్న లాజిక్ కూడా తెలియకుండా చంద్రబాబు స్కామ్ చేశారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, ఈడీ విచారించి పలువురిని అరెస్టు చేశాయని గుర్తు చేశారు. అందులో సీమెన్స్, డిజైన్ టెక్, స్కిల్లర్ కంపెనీల ప్రతినిధులు ఉన్నారన్నారు. వారంతా ఈ కుట్రలో పాత్రధారులని తెలిపారు. సీమెన్స్ కంపెనీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. ప్రభుత్వం 10 శాతం కింద ఇచ్చిన 371 కోట్ల రూపాయలను చంద్రబాబు మింగేశారని విమర్శించారు. షెల్ కంపెనీల ద్వారా, హవాలా మార్గంలో డబ్బులు ఆయనకు చేరాయన్నారు. స్కిల్ కుంభకోణంలో రూ.371 కోట్లు చంద్రబాబుకు, ఆ పార్టీ నేతలకే చేరాయని మంత్రి పెద్దిరెడ్డి తేల్చిచెప్పారు. చంద్రబాబు స్వయంగా చేసిన స్కామ్ కాబట్టే.. ఆయన ఈ విషయంపై ఏమీ మాట్లాడటంలేదన్నారు. ఐటీ నోటీసులు ఇస్తే.. ఆ ఐటీ సర్కిల్‌కు నోటీసు ఇవ్వడానికి హక్కు లేదంటూ అడ్డగోలు వాదనలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు బంధువు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్, సీపీఐ నారాయణ, రామకృష్ణ వీళ్లందరి కళ్లకు స్కామ్.. కక్ష సాధింపు చర్యగా కనిపించడం దౌర్భాగ్యమన్నారు. ఈ రూ.371 కోట్లు చంద్రబాబు తిన్నారో, లేదో పురందేశ్వరి చెప్పాలన్నారు.



మీడియా సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఓటుకు కోట్లు కేసులోనూ ఇదే అడ్డగోలు వాదన

ఓటుకు కోట్లు కేసులో కూడా ఇదేవిధంగా చంద్రబాబు అడ్డగోలుగా వాదించారని మంత్రి పెద్దిరెడ్డి గుర్తు చేశారు. ఆనాడు కూడా ఎల్లో మీడియా ఇదేవిధంగా ఆయనకు మద్దతు తెలిపిందని మండిపడ్డారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఏపీ ఫైబర్ నెట్‌ల్లో కూడా అవకతవకలు జరిగాయన్నారు. పుంగనూరు అల్లర్లలో ఒక్క వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా లేరని చెప్పారు. రూట్ మ్యాప్ మార్చి పుంగనూరులోకి ప్రవేశించాలని చంద్రబాబు చూస్తే.. పోలీసులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ పోకల అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

'జ్ఞానభేరి'.. లూటీ భారీ

రూ.100 కోట్లకు పైగా బాబు దుర్వినియోగం

సాక్షి, అమరావతి : ఉన్నత విద్యకోసం విద్యార్థులు వర్సిటీలకు చెల్లించే నిధులను సైతం చంద్రబాబునాయుడు తన హయాంలో పక్కదారి పట్టించారు. అప్పట్లో యూనివర్సిటీల్లో నిర్వహించిన జ్ఞానభేరి సదస్సుల పేరిట ఆయన భారీ స్థాయిలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన ప్రచారాల కోసం చంద్రబాబు ఈ సదస్సులను నిర్వహించారు. వీటి కోసం యూనివర్సిటీకి రూ.కోటి చొప్పున ఖర్చవుతుందని.. ఉన్నత విద్యామండలి, ఆయా యూనివర్సిటీలు చెరిసగం చొప్పున భరించాలని ఉన్నత విద్యాశాఖ తొలుత ఉత్తర్వులిచ్చింది. సదస్సుల నిర్వహణా వ్యయం భారాన్ని ఉన్నత విద్యామండలి, వర్సిటీలపై వేశారు. దీంతో విద్యార్థుల నుంచి ఫీజుల రూపేణా వసూలుచేసే నిధుల నుంచి యూనివర్సిటీలే ఈ వ్యయాన్ని భరించాయి. వర్సిటీల మౌలిక వసతులకు నిధులు ఇవ్వకపోగా, కేవలం తన ప్రచారం కోసం విద్యార్థుల సొమ్మును చంద్రబాబు దుబారా చేశారు. జ్ఞానభేరి సదస్సుల కోసం జిల్లాకు రూ.కోటి అంటూ చెబుతూ వచ్చిన నాటి ప్రభుత్వం .. ఆ తర్వాత ఖర్చును రూ.పది కోట్లకు పెంచేసింది. జ్ఞానభేరి సదస్సుకు ఎంత భారీగా ఖర్చుచేసినా జిల్లాకు రూ.2 కోట్లకు మించదని, కానీ.. ఏకంగా జిల్లాకు రూ.10 కోట్ల చొప్పున కేటాయించి భారీస్థాయిలో నిధుల దోపిడీకి పాల్పడ్డారు. ఈ సదస్సులకు జిల్లాకు రెండు కోట్ల చొప్పున భారీగా ఖర్చుచేసినా, మొత్తం ఖర్చు రూ.30కోట్లు కూడా దాటబోదు. అయినా రూ.130 కోట్లు కేటాయించడం ద్వారా అప్పటి సీఎంగా చంద్రబాబు అండ్ కో రూ.100 కోట్లను పక్కదారి పట్టించారు.



ప్రజ్ఞానందకు మూడో స్థానం

ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ ఓపెన్ బ్లిట్జ్ టైటిల్‌ను అలెగ్జాండర్ గ్రిషుక్ (రష్యా) గెలుచుకున్నాడు. కోల్‌కతాలో శనివారం ముగిసిన ఈ టోర్నీలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. రెండు సార్లు వరల్డ్ బ్లిట్జ్ చాంపియన్ అయిన గ్రిషుక్ ఈ టోర్నీలోనూ సత్తా చాటాడు. మొత్తం టోర్నీలో అతను ఒకే ఒక రౌండ్‌లో ఓడాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దుసత్తరోవ్ రెండో స్థానం (11 పాయింట్లు) సాధించగా...భారత టీనేజ్ సంచలనం ఆర్.ప్రజ్ఞానంద (11)కు మూడో స్థానం దక్కింది. ఇతర భారత ఆటగాళ్లలో అర్జున్ ఇరిగేశి (4వ), పెంటేల హరికృష్ణ (6వ), విదిత్ గుజరాతీ (7వ), డి.గుకేశ్ (8వ) టాప్-10లో ముగించారు. నాలుగు రౌండ్‌లలో వరుసగా ఓటమి లేకుండా నిలిచినా...ఆ తర్వాత అబ్దుసత్తరోవ్, గ్రిషుక్, విదిత్ చేతుల్లో పరాజయం పాలు కావడంతో ప్రజ్ఞానంద వెనుకబడిపోయాడు. భారత నంబర్‌వన్ గుకేశ్ చివరి రోజు 9 రౌండ్లలో ఆరింటిలో ఓటమిపాలయ్యాడు. 18 ఏళ్ల ప్రజ్ఞానంద ఇటీవల జరిగిన ప్రపంచ కప్ చెస్ టోర్నీ ఫైనల్లో కార్ల్‌సన్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచాడు.



ఆటనా... వర్షమా!

నేడు మళ్లీ భారత్ X పాకిస్తాన్
- ఆసియా 'సూపర్ 4'లో ఇరు జట్ల పోరు
- మ్యాచ్‌కు వాన గండం
- మ.గం.3.00 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

కొలంబో: ఆసియా కప్‌లో మరోసారి భారత్, పాకిస్తాన్ మధ్య సమరానికి సమయం ఆసన్నమైంది. 'సూపర్ 4' దశలో భాగంగా ప్రేమదాస స్టేడియంలో నేడు జరిగే పోరులో ఇరు జట్లు తలపడనున్నాయి. లీగ్ దశలో ఈ నెల 2న భారత్, పాక్ తలపడిన మ్యాచ్ వర్షం కారణంగా అర్ధాంతరంగా రద్దయింది. దాంతో అభిమానుల ఆసక్తి, ప్రసారకర్తల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని నేటి మ్యాచ్‌కు 'రిజర్వ్ డే'ను కేటాయించారు. అయితే ఆదివారం నగరంలో 90 శాతం వర్షసూచన ఉండగా...సోమవారం కూడా పరిస్థితి దాదాపు అలాగే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వాన అంతరాయం లేకుండా మ్యాచ్‌లో ఫలితం వస్తుందా అనేది ఆసక్తికరం. పిచ్ కూడా బౌలర్లకే అనుకూలంగా కనిపిస్తోంది. ఇటీవల రికార్డు చూస్తే బ్యాటింగ్‌లో సాధారణ స్కోర్లే నమోదయ్యాయి.

రాహుల్‌పైనే దృష్టి...

పాకిస్తాన్‌లో జరిగిన తొలి పోరులో భారత బ్యాటింగ్ తడబడింది. 66 పరుగులకే టాప్-4 వెనుదిరిగారు. హార్దిక్ పాండ్యా, ఇషాన్ కిషన్ ఆదుకోవడంతో జట్టు కాస్త చెప్పుకోదగ్గ స్కోరు నమోదు చేయగలిగింది. ఈ నేపథ్యంలో మన బ్యాటింగ్ మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది. నేపాల్‌తో జరిగిన గత మ్యాచ్‌తో పోలిస్తే టీమ్‌లో రెండు మార్పులు ఖాయం. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్ ఆడని బుమ్రా తిరిగొచ్చి జట్టుతో చేరాడు. దాంతో షమీ స్థానంలో అతను ఆడటం ఖాయమైంది. బ్యాటింగ్ విభాగంలో ఇప్పుడు అందరి దృష్టి కేఎల్ రాహుల్‌పైనే నిలిచింది. ఈ ఏడాది మార్చి తర్వాత రాహుల్ వన్డే మ్యాచ్ ఆడలేదు. గాయం నుంచి కోలుకున్న తర్వాత ఇప్పుడు అతని బ్యాటింగ్‌తో పాటు ఫిట్‌నెస్ ప్రదర్శన కూడా కీలకం కానుంది. తుది జట్టులో ఇషాన్ కిషన్ స్థానంలో అతను జట్టులోకి వస్తాడు. తాను ఆడిన గత నాలుగు వన్డేల్లో నాలుగు అర్ధ సెంచరీలు చేసినా... మిడిలార్డర్‌లో రాహుల్ కోసం కిషన్‌ను పక్కన పెట్టక తప్పదు. కోచ్ రాహుల్ ద్రవిడ్ వరల్డ్ కప్ ప్రణాళికల్లో భాగంగా కేఎల్ రాహుల్‌ను ఇప్పుడు అన్ని విధాలా అన్ని మ్యాచ్‌లలో పరీక్షించాల్సి ఉంది. రోహిత్, గిల్, కోహ్లి ఈ సారైనా జట్టు స్కోరుకు మంచి పునాది వేయాల్సి ఉంది. పాక్‌తో మ్యాచ్‌లో విఫలమైన శ్రేయస్ కూడా తన ఫామ్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. బౌలింగ్ విభాగం బుమ్రా, సిరాజ్, జడేజా, కుల్దీప్‌లతో పటిష్టంగా ఉంది. ఆల్‌రౌండర్‌గా శార్దుల్‌కు ఇది మరో కీలక అవకాశం.

ఆ ముగ్గురు...

పాకిస్తాన్ పేస్ బౌలింగ్ త్రయం షాహిన్, రవూఫ్, నసీమ్ ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో పదునైన బౌలింగ్ బృందంగా కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో భారత్‌ను ఈ ముగ్గురూ బాగా ఇబ్బంది పెట్టారు. వారు అదే జోరు కొనసాగించి తమ జట్టును ముందంజలో నిలపాలని పాక్ మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. భారత్‌తో గత మ్యాచ్‌లో టీమ్‌కు బ్యాటింగ్ అవకాశమే రాలేదు కాబట్టి వారి ప్రదర్శనపై ఒక అంచనాకు రావడం కష్టం. అయితే ఇతర మ్యాచ్‌లను బట్టి చూస్తే ఓపెనర్లు ఇమామ్, ఫఖర్‌లతో పాటు మూడో స్థానంలో కెప్టెన్ బాబర్ బ్యాటింగే జట్టు గెలుపోటములను నిర్దేశించవచ్చు. మిడిలార్డర్‌లో రిజ్వాన్, సల్మాన్, ఇఫ్తికార్ మెరుగైన ప్రదర్శన ఇవ్వగలరు. సూపర్ 4 దశలో పాక్ తమ తొలి మ్యాచ్‌లో బంగ్లాను చిత్తు చేసింది. భారత్‌తో ఆడిన గత మ్యాచ్‌తో పోలిస్తే ఈ సారి పాక్ టీమ్‌లో ఒక మార్పు జరిగింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ నవాజ్ స్థానంలో పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఫహీమ్‌కు అవకాశం దక్కింది.

శ్రీలంక 'రికార్డు' విజయం

21 పరుగులతో ఓడిన బంగ్లాదేశ్



సమరవిక్రమ

కొలంబో: ఆసియా కప్ 'సూపర్ 4'లో శ్రీలంక శుభారంభం చేసింది. శనివారం జరిగిన పోరులో లంక 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సదీరా సమరవిక్రమ (72 బంతుల్లో 93; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. కుశాల్ మెండిస్ (73 బంతుల్లో 50; 6 ఫోర్లు, 1 సిక్స్), నిసాంక (60 బంతుల్లో 40; 5 ఫోర్లు) రాణించారు. అనంతరం బంగ్లా 48.1 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. తౌహీద్ హృదయ్ (97 బంతుల్లో 82; 7 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలం కావడంతో బంగ్లాకు ఓటమి తప్పలేదు. 'సూపర్ 4' దశలో ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఓడిన బంగ్లా ఫైనల్ చేరే అవకాశాలు దాదాపుగా కోల్పోయినట్లే! వన్డేల్లో వరుసగా 13వ విజయం సాధించిన లంక ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా మాత్రం వరుసగా 21 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. మరో వైపు వరుసగా 13 మ్యాచ్‌లలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి శ్రీలంక మరో కొత్త రికార్డు కూడా సృష్టించింది.

స్కోరు వివరాలు:

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (ఎల్బీ) (బి) షరీఫుల్ 40; కరుణరత్నే (సి) ముష్ఫికర్ (బి) హసన్ 18; మెండిస్ (సి) తస్కిన్ (బి) షరీఫుల్ 50; సమరవిక్రమ (సి) (సబ్) అఫీఫ్ (బి) తస్కిన్ 93; అసలంక (సి) షకీబ్ (బి) తస్కిన్ 10; ధనంజయ (సి) ముష్ఫికర్ (బి) హసన్ 6; షనక (బి) హసన్ 24; వెలలాగె (రనౌట్) 3; తీక్షణ (సి) ముష్ఫికర్ (బి) తస్కిన్ 2; రజిత (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 257.**
వికెట్ల పతనం: 1-34, 2-108, 3-117, 4-144, 5-164, 6-224, 7-243, 8-246, 9-257.
బౌలింగ్: తస్కిన్ 10-0-62-3, షరీఫుల్ 8-0-48-2, హసన్ 9-0-57-3, షకీబ్ 10-0-44-0, నసుమ్ 10-1-31-0, మెహదీ 3-0-14-0.

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: నయీమ్ (సి) మెండిస్ (బి) షనక 21; మెహదీ (సి) (సబ్) హేమంత (బి) షనక 28; దాస్ (సి) మెండిస్ (బి) వెలలాగె 15; షకీబ్ (సి) మెండిస్ (బి) పతిరణ 3; ముష్ఫికర్ (సి) రజిత (బి) షనక 29; హృదయ్ (ఎల్బీ) (బి) తీక్షణ 82; షమీమ్ (ఎల్బీ) (బి) తీక్షణ 5; నసుమ్ (బి) పతిరణ 15; తస్కిన్ (ఎల్బీ) (బి) తీక్షణ 1; షరీఫుల్ (బి) పతిరణ 7; హసన్ (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (48.1 ఓవర్లలో ఆలౌట్) 236. వికెట్ల పతనం:** 1-55, 2-60, 3-70, 4-82, 5-155, 6-181, 7-197, 8-200, 9-216, 10-216. **బౌలింగ్:** రజిత 7-0-29-0, తీక్షణ 9-0-69-3, షనక 9-0-28-3, పతిరణ 9.1-1-58-3, వెలలాగె 10-1-26-1, ధనంజయ 4-0-18-0.

పీలే రికార్డును దాటిన నెమార్



సావోపాలో: బ్రెజిల్ జాతీయ జట్టు తరపున అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నెమార్ కొత్త రికార్డు సృష్టించాడు. బొలీవియాతో జరిగిన వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో అతను ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో నెమార్ నమోదు చేసిన గోల్ అతని కెరీర్‌లో 78వది. దాంతో ఫుట్‌బాల్ ఆల్‌టైమ్ గ్రేట్, దిగ్గజ క్రీడాకారుడు పీలే పేరిట ఉన్న 77 గోల్స్ రికార్డు బద్దలైంది.

ఫైనల్లో మనీశ్, మంజు రాణి

న్యూఢిల్లీ: ముస్తఫా హజ్రులాహోవిక్ స్మారక బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత బాక్సర్లు మనీశ్ కౌశిక్, మంజురాణి ఫైనల్లోకి ప్రవేశించారు. బోస్నియాలోని సరాజెవోలో ఈ టోర్నీ జరుగుతోంది. 63 కేజీల విభాగం సెమీఫైనల్లో మనీశ్ 5-0 స్కోరుతో మొహమ్మద్ సర్వరి (అఫ్గనిస్తాన్)పై విజయం సాధించాడు. ఫైనల్లో పాలస్తీనాకు చెందిన మొహమ్మద్ సాద్‌తో అతను తలపడతాడు. 50 కేజీల కేటగిరి సెమీస్‌లో మంజు కూడా 5-0తో పెట్రా మెజీ (హంగేరీ)ని చిత్తు చేసింది. తుది పోరులో ఆమె సాదియా బ్రోమండ్ (అఫ్గనిస్తాన్)ను ఎదుర్కొంటుంది.

ఫైనల్లో జొకోవిచ్, మెద్వెదెవ్

- సెమీస్‌లో ఓడిన నంబర్‌వన్ అల్‌కరాజ్
- యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్
- నేడు అర్ధరాత్రి 1.30నుంచి తుది పోరు



జొకోవిచ్

న్యూయార్క్: కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌కు స్టార్ ఆటగాడు నొవాక్ జొకోవిచ్ మరో అడుగు దూరంలో నిలిచాడు. యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో పదో సారి ఫైనల్‌కు చేరిన ఈ సెర్బియా దిగ్గజం తుది పోరుకు సన్నద్ధమయ్యాడు. అయితే అతని టైటిల్ వేటలో రష్యా ఆటగాడు డానిల్ మెద్వెదెవ్ అడ్డుగా ఉన్నాడు. ఇదే వేదికపై తన ఏకైక గ్రాండ్‌స్లామ్ నెగ్గిన మెద్వెదెవ్ మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు. రెండేళ్ల క్రితం 2021లో యూఎస్ ఓపెన్ ఫైనల్ వీరిద్దరి మధ్య జరిగింది. అనూహ్య ప్రదర్శనతో చెలరేగిన మెద్వెదెవ్ వరుస సెట్‌లలో జొకోను ఓడించి విజేతగా నిలిచాడు. ఈ సారి గత పోరుకు ప్రతీకారం తీర్చుకోవాలని నొవాక్ పట్టుదలగా ఉన్నాడు. శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన తొలి సెమీ ఫైనల్లో జొకోవిచ్ 6-3, 6-2, 7-6 (7/4) స్కోరుతో అమెరికన్ కుర్రాడు బెన్ షెల్టన్‌పై విజయం సాధించగా... మెద్వెదెవ్ వరల్డ్ నంబర్ వన్, ఈ ఏడాది వింబుల్డన్ చాంపియన్ కార్లోస్ అల్‌కరాజ్ (స్పెయిన్)కు షాక్ ఇచ్చాడు. సెమీస్ పోరులో మెద్వెదెవ్ 7-6 (7/3), 6-1, 3-6, 6-3తో అల్‌కరాజ్‌ను ఓడించాడు.



మెద్వెదెవ్



అల్‌కరాజ్

ఏకపక్షంగా...

గ్రాండ్‌స్లామ్‌లో హార్డ్‌కోర్ట్ వేదికపై తన 100వ మ్యాచ్ బరిలోకి దిగిన జొకోవిచ్ స్థాయికి తగ్గ ప్రదర్శనతో చెలరేగాడు. 149 కిలోమీటర్ల వేగంతో మెరుపు సర్వీస్‌లే బలంగా షెల్టన్ పోటీ ఇచ్చినా చివరకు దిగ్గజం ముందు తలవంచక తప్పలేదు. మూడో సెట్‌లో ఒక దశలో 5-4తో సెట్ కోసం సర్వీస్ చేసినా...జొకో ప్రశాంతంగా ప్రత్యర్థిని నిలువరించగలిగాడు. 2 గంటల 41 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో ఇద్దరూ చెరో 5 ఏస్‌లు సంధించారు. అయితే జొకోవిచ్ 25 అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్స్‌తో పోలిస్తే 43 తప్పులు చేసిన షెల్టన్ మూల్యం చెల్లించుకున్నాడు. 36 ఏళ్ల జొకోవిచ్‌కు ఇది 36వ గ్రాండ్‌స్లామ్ ఫైనల్ కావడం విశేషం కాగా...టైటిల్ గెలిస్తే ఓపెన్ ఎరాలో అతి పెద్ద వయసులో యూఎస్ ఓపెన్ నెగ్గిన ఆటగాడిగా నిలుస్తాడు. యూఎస్ ఓపెన్‌లో గతంలో 9 సార్లు ఫైనల్ చేరిన జొకోవిచ్ 3 టైటిల్స్ సాధించి 6 సార్లు ఓడాడు.

మరో టైటిల్ వేటలో...

రెండో సెమీస్‌లో సగటు అభిమాని ఊహించని ఫలితం వచ్చింది. ఈ సీజన్‌లో రెండు సార్లు అల్‌కరాజ్ చేతిలో ఓడిన రష్యా ఆటగాడు అసలు సమరంలో సత్తా చాటాడు. జొకోవిచ్-అల్‌కరాజ్ మధ్య టైటిల్ పోరు అంటూ సాగిన అంచనాలను అతను బద్దలుకొట్టాడు. తొలి సెట్ హోరాహోరీగా సాగినా ఒక దశలో 19 పాయింట్లలో 16 నెగ్గి మెద్వెదెవ్ టైబ్రేక్‌లో సెట్ సొంతం చేసుకున్నాడు. మూడో సెట్‌లో అల్‌కరాజ్ అవకాశం అందిపుచ్చుకున్నా, ఆ తర్వాత అతని జోరు సాగలేదు. మెద్వెదెవ్ 9 ఏస్‌లు కొట్టగా, అల్‌కరాజ్ ఒక్క ఏస్ కూడా కొట్టలేకపోవడం ఈ మ్యాచ్‌లో అతని బలహీనతను చూపించింది. మెద్వెదెవ్ 10 డబుల్ ఫాల్ట్‌లు చేసినా తుది ఫలితంపై అది ప్రభావం చూపించలేదు.

సినిమా

బాలీవుడ్‌లో కొన్ని ఫ్రాంచైజీ మూవీస్ ఉన్నాయి. ప్రతి ఏడాది వీటిలో కొన్ని సెట్స్‌పైకి వెళితే.. మరికొన్ని రిలీజ్‌కు రెడీ అవుతుంటాయి. అయితే ఈ ఏడాది విశేషం ఏంటంటే... వివిధ ఫ్రాంచైజీస్‌లోని మూడో భాగాలు కొన్ని రిలీజ్‌కు రెడీ అవుతుండగా, మరికొన్ని సెట్స్‌పైకి వెళ్తున్నాయి. ఇలా 'ఏక్ దో తీన్..' అంటూ థర్డ్ పార్ట్‌తో బిజీగా ఉన్న కొందరు స్టార్స్ గురించి తెలుసుకుందాం.

ఏక్ దో తీన్



● రణ్‌వీర్ సింగ్ ● అక్షయ్ కుమార్ ● అజయ్ దేవగన్ ● సల్మాన్ ఖాన్

మళ్లీ టైగర్

కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో పదేళ్ల క్రితం విడుదలైన 'ఏక్తా టైగర్' ఒకటి. ఇందులో కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటించారు. ఇదే చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన 'టైగర్ జిందా హై' (2017)లోనూ సల్మాన్, కత్రినా జంటగా నటించారు. ఈ చిత్రం కూడా సూపర్ హిట్. ఇక సల్మాన్, కత్రినా 'టైగర్ 3'కి కూడా జోడీ కట్టారు. 'ఏక్తా టైగర్', 'టైగర్ జిందా హై' చిత్రాల మాదిరి 'టైగర్ 3' కూడా స్పై ఫిల్మే. 'ఏక్తా టైగర్'కు కబీర్ ఖాన్, 'టైగర్ జిందా హై'ను అలీ అబ్బాస్ జాఫర్ తెరకెక్కించగా, 'టైగర్ 3'కు మనీష్ శర్మ దర్శకుడు. 'టైగర్' ఫ్రాంచైజీలోని మూడు సినిమాలకు ముగ్గురు దర్శకులు దర్శకత్వం వహించగా, హీరో హీరోయిన్లు మాత్రం సల్మాన్, కత్రినాలే కావడం ఓ విశేషం.

ఓ వైపు దృశ్యం.. మరోవైపు సింగమ్

హిందీ తెరపై 'దృశ్యం' ఫ్రాంచైజీ బ్లాక్ బస్టర్. హిందీ 'దృశ్యం' (2015), 'దృశ్యం 2' (2022) చిత్రాల్లో అజయ్ దేవగన్ హీరోగా నటించారు. మలయాళంలో హీరో మోహన్‌లాల్– దర్శకుడు జీతూ జోసెఫ్ కలయికలో రూపొందిన 'దృశ్యం', 'దృశ్యం 2' చిత్రాలకు హిందీ రెండు భాగాల 'దృశ్యం' రీమేక్. అయితే ఈసారి మలయాళంలో మోహన్‌లాల్‌తో, హిందీలో అజయ్ దేవగన్‌తో ఒకేసారి 'దృశ్యం 3'ను సెట్స్‌పైకి తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నారట జీతూ జోసెఫ్. ఇక హిందీ 'దృశ్యం'కు నిషికాంత్ కామత్, 'దృశ్యం 2'కి అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహించారు. ఇక దర్శకుడు రోహిత్ శెట్టి–హీరో అజయ్ దేవగన్ కాంబినేషన్‌లో 'సింగమ్', 'సింగమ్ రిటర్న్స్'ల తర్వాత 'సింగమ్ వెర్సస్ ఎగైన్' చిత్రం తెరకెక్కనుంది. ఇలా డైరీలో రెండు థర్డ్ పార్ట్ చిత్రాలకు డేట్స్ కేటాయించారు అజయ్ దేవగన్.

బిజీ కిలాడి

బాలీవుడ్ కిలాడి అక్షయ్ కుమార్ వరుస చిత్రాలతో బిజీగా ఉంటారు. ఈ క్రమంలో ఈ బిజీ హీరో మూడు ఫ్రాంచైజీస్‌లోని మూడు థర్డ్ పార్ట్ సినిమాలకు అసోసియేట్ కావడం విశేషంగా చెప్పుకోవాలి. బాలీవుడ్ హిట్ కామెడీ ఫ్రాంచైజీలో 'వెల్‌కమ్' తప్పక ఉంటుంది. 2007లో వచ్చిన 'వెల్‌కమ్', 2015లో విడుదలైన 'వెల్‌కమ్ బ్యాక్' (వెల్‌కమ్ 2) చిత్రాల తర్వాత 'వెల్‌కమ్ టు ది జంగిల్ (వెల్‌కమ్ 3)' షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అర్షద్ వార్సీ, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సంజయ్ దత్, పరేష్ రావల్ లీడ్ రోల్స్ చేస్తున్నారు. 'వెల్‌కమ్, 'వెల్‌కమ్ బ్యాక్' చిత్రాలకు అనీజ్ బాజ్మీ దర్శకత్వం వహించగా, 'వెల్‌కమ్ టు ది జంగిల్'ను దర్శకుడు అహ్మద్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. అలాగే 'హేరా ఫేరీ' (2000), 'ఫిర్ హేరా ఫేరీ' (2006) చిత్రాల తర్వాత ఈ ఫ్రాంచైజీలో వస్తున్న 'హేరా ఫేరీ' థర్డ్ పార్ట్ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని.. ఈ మూడో భాగంలో అక్షయ్ కుమార్, తాను కలిసి నటించనున్నామని ఇటీవల సునీల్ శెట్టి పేర్కొన్నారు. మరో వైపు 'జాలీ ఎల్ఎల్‌బీ 3' ఉంటుందని, ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, తాను కలిసి నటిస్తామన్నట్లుగా అర్షద్ వార్సీ ఇటీవల పేర్కొన్నారు. 2013లో 'జాలీ ఎల్ఎల్‌బీ', 2017లో 'జాలీఎల్ఎల్‌బీ 2' చిత్రాలు వచ్చాయి.

కొత్త డాన్

బాలీవుడ్ బాక్సాఫీస్ మార్కెట్‌లోకి కొత్త డాన్ వచ్చాడు. ఈ డాన్ పేరు రణ్‌వీర్ సింగ్. హిందీలో 'డాన్' అనగానే తొలుత అమితాబ్ బచ్చన్, ఆ తర్వాత షారుక్ ఖాన్ గుర్తొస్తారు. రచయితలు సలీమ్–జావేద్‌లు సృష్టించిన డాన్ క్యారెక్టర్‌తో అమితాబ్ బచ్చన్ టైటిల్ రోల్‌లో చంద్ర బరోత్ తెరకెక్కించిన 'డాన్' (1978) బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాలీవుడ్ తొలి డాన్‌గా అమితాబ్‌ని నిలిపింది. ఇక దాదాపు మూడు దశాబ్దాలకు 'డాన్' సినిమా ఆధారంగానే ఫర్హాన్ అక్తర్ 2006లో 'డాన్: ది చేజ్ బిగిన్స్ ఎగైన్' తీశారు. ఇందులో షారుక్ ఖాన్ హీరోగా నటించారు. షారుక్ కూడా బెస్ట్ డాన్ అనిపించుకున్నారు. ఇక ఈ సినిమా హిట్ కావడంతో హీరో షారుక్ ఖాన్, దర్శకుడు ఫర్హాన్ అక్తర్ కాంబినేషన్‌లో 'డాన్ 2: ది కింగ్ ఈజ్ బ్యాక్' (2011) వచ్చి హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలోనే 'డాన్ 3' తెరకెక్కనుంది. అయితే ఇందులో షారుక్ నటించడంలేదు. డాన్‌గా రణ్‌వీర్ సింగ్ నటిస్తారు. ఈ ఏడాది చివర్లో ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్‌ను ఆరంభించాలనుకుంటున్నారు.



● రణ్‌బీర్ కపూర్ ● ఆదిత్యా రాయ్ కపూర్ ● పుల్‌కిత్ సామ్రాట్

బాలీవుడ్ బ్రహ్మాస్త్రం

ఒక సినిమా హిట్ సాధించిన తర్వాత, ఆ సినిమా సెకండ్ పార్ట్, థర్డ్ పార్ట్ సెట్స్‌పైకి వచ్చిన సినిమాలు బాలీవుడ్‌లో చాలా ఉన్నాయి. అయితే 'బ్రహ్మాస్త్ర' మాత్రం ఇందుకు విభిన్నం. ఎందుకంటే 'బ్రహ్మాస్త్ర' చిత్రం మూడు భాగాలుగా వస్తుందని ఈ సినిమాను ప్రకటించిన సమయంలోనే వెల్లడించారు మేకర్స్. రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ హీరో హీరోయిన్లుగా, అమితాబ్ బచ్చన్, నాగార్జున, డింపుల్ కపాడియా కీలక పాత్రల్లో నటించిన 'బ్రహ్మాస్త్రం' సినిమా తొలి భాగం 'బ్రహ్మాస్త్రం: పార్ట్ 1 శివ' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా 'బ్రహ్మాస్త్రం పార్ట్ 2: దేవ్', 'బ్రహ్మాస్త్రం పార్ట్ 3' చిత్రాలకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయని ఈ చిత్రదర్శకుడు అయాన్ ముఖర్జీ వెల్లడించారు. అయితే సెకండ్, థర్డ్ పార్ట్ షూటింగ్ ఒకేసారి జరుగుతుందని వరుసగా 2026, 2027లో ఈ సినిమాలు విడుదల అవుతాయనే ప్రచారం జరుగుతోంది. దర్శకుడు అయాన్ ముఖర్జీ తాజా ప్రాజెక్ట్ 'వార్ 2' కాబట్టి ఈ కారణంగా 'బ్రహ్మాస్త్ర' సెకండ్ అండ్ థర్డ్ పార్ట్ రిలీజ్ మరింత ఆలస్యం కానుందని తెలుస్తోంది.

ఇటు ప్రేమ.. అటు భయం

'ప్రేమ.. జీవితాన్ని జీవించేలా చేస్తుంది' అంటూ 1990లో వచ్చిన 'ఆషికీ'కి బాలీవుడ్ ప్రేమకథా చిత్రాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. మహేశ్ భట్ దర్శకత్వంలో రాహుల్ రాయ్, అనూ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ఇది. కాగా రెండు దశాబ్దాల తర్వాత ఆదిత్యా రాయ్ కపూర్, శ్రద్ధా కపూర్ జంటగా మోహిత్ సూరి దర్శకత్వంలో రూపొందిన 'ఆషికీ 2' (2013) సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఇప్పుడు 'ఆషికీ 3'కి శ్రీకారం జరిగింది. కార్తీక్ ఆర్యన్ హీరోగా ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తారు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇంకా హీరోయిన్ ఎంపిక పూర్తి కాలేదు. మరోవైపు హారర్ ఫిల్మ్ 'భూల్ భూలెయ్య 3'లో కూడా హీరోగా నటిస్తున్నారు కార్తీక్ ఆర్యన్. 'భూల్ భూలెయ్య 2'ను డైరెక్ట్ చేసిన అనీస్ బాజ్మీ, ఆ చిత్రంలో ఓ లీడ్ రోల్ చేసిన కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్‌లోనే 'భూల్ భూలెయ్య 3' చిత్రం తెరకెక్కనుంది. ఈ దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది. అక్షయ్ కుమార్ హీరోగా ప్రియ దర్శన్ దర్శకత్వంలో 2007లో 'భూల్ భూలెయ్య' చిత్రం విడుదలైన విషయం గుర్తుండే ఉంటుంది.

కామెడీ ఫుక్రే

హీరో పుల్‌కిత్ సామ్రాట్, దర్శకుడు మృగ్‌దీప్ సింగ్ లంబా కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'ఫుక్రే 3' ఈ నెల 28న విడుదల కానుంది. 2013లో వచ్చిన 'ఫుక్రే', 2017లోని 'ఫుక్రే రిటర్న్స్' ప్రేక్షకులను మెప్పించాయి. ముఖ్యంగా 'ఫుక్రే రిటర్న్స్' చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మంచి ఆదరణ లభించింది.

ఇలా బాలీవుడ్‌లో ముస్తాబు అవుతున్న మూడో భాగం చిత్రాలు మరికొన్ని ఉన్నాయి.

కొత్త చిత్రం షురూ

గోపీచంద్ హీరోగా నటించనున్న తాజా చిత్రం శనివారం ఆరంభమైంది. సూపర్‌స్టార్ కృష్ణ ఆశీస్సులతో ప్రారంభమైన చిత్రాలయం స్టూడియోస్ పతాకంపై వేణు దోనేపూడి ఈ సినిమాను నిర్మిస్తుండగా, శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్నారు. తొలి సన్నివేశానికి నిర్మాత నవీన్ ఎర్నేని కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు కె. రాఘవేంద్ర రావు క్లాప్ ఇచ్చారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించారు. ''ప్రధాన భాగాన్ని విదేశాల్లో చిత్రీకరిస్తాం. గోపీచంద్‌గారిని విభిన్న పాత్రలో చూపిస్తూ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, కెమెరా: కేవీ గుహన్.



● గోపీచంద్, శ్రీను వైట్ల, వేణు దోనేపూడి

సిత్తరాల సిత్రావతి...



● వైష్ణవ్ తేజ్, శ్రీలీల

'సిత్తరాల సిత్రావతి.. ఉన్నపాటుగా పోయే మతి' అని పాడుకున్నారు వైష్ణవ్ తేజ్. శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం నవంబరు 10న రిలీజ్ కానుంది. ఈ చిత్రంలోని 'సిత్తరాల సిత్రావతి.' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా రమ్య బెహ్రా, రాహుల్ సిప్లిగంజ్ పాడారు.

రన్.. ఫన్.. గన్



● ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న చిత్రం 'గం..గం..గణేశా'. ఉదయ్‌శెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. శనివారం ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు హీరోయిన్ సమంత. ఈ పోస్టర్‌లో 'రాజావారి పల్లి.. రన్.. ఫన్.. గన్' అనే క్యాప్షన్ ఉంది. ''ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం'' అని యూనిట్ పేర్కొంది.

రాజా రెడీ

కార్తీక్ రత్నం, గోల్డీ నిస్సీ జంటగా నటించిన చిత్రం 'ఛాంగురే బంగారు రాజా'. సతీష్ వర్మ దర్శకత్వంలో ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి హీరో రవితేజ నిర్మించిన చిత్రం ఇది. ఈ సినిమాను ఈ నెల 15న విడుదల చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ శనివారం వెల్లడించింది. ఈ చిత్రానికి సంగీతం: కృష్ణ సౌరభ్, కెమెరా: ఎస్‌సీ సుందర్, క్రియేటివ్ ప్రొడ్యూసర్స్: శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు.



● కార్తీక్ రత్నం

పీరియాడికల్ యాక్షన్

'ఉయ్యాల జంపాల', 'మజ్ను' వంటి ప్రేమకథా చిత్రాలను తెరకెక్కించిన విరించి వర్మ దర్శకత్వంలో పీరియాడికల్ యాక్షన్ మూవీ 'జితేందర్ రెడ్డి' చిత్రం తెరకెక్కుతోంది. ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను దర్శకుడు దేవా కట్టా రిలీజ్ చేశారు. ''తెలంగాణ నేపథ్యంలో 1980లో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. హీరో, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గోపీసుందర్, కెమెరా: వీఎస్ జ్ఞానశేఖర్.



● 'జితేందర్ రెడ్డి' పోస్టర్

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC మాల /ఏకైక కుమారుడు/B.Tech/ C.Govt. గ్రూప్-II కేడర్ ఆఫీసర్/Asst in ఇంటెలిజెన్స్ Dept/ 70,000/-PM / 5'11" ఎత్తు /30 సం॥ల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-14729]

యాదవ/కట్నప్రసక్తి లేదు/ B.Tech/Govt. బ్యాంక్ మేనేజర్/యూనియన్ బ్యాంక్/ 80,000/- PM/ 5'10" ఎత్తు/29 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14729]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్/ 43/ 5'10"/ MBA, BE/SWE/4 Lakhs.PM/ Hyd/ కోట్ల ఆస్తి గల వరుడికి 1st మ్యారేజ్ వధువు కావలెను. Ph: 8367619529, 9515349877 [HA-14729]

గౌడ/B.Tech/C.Govt.Asst.మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/80,000/-PM/5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14729]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech (EEE)/Govt.A.E.E/ట్రాన్స్‌కో/14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14729]

మాల/28/5'8"/ B.Tech, CSE, GST Central Excise Inspector, 12 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. No Brokers. Ph: 9493285326 [HA-14736]

కులప్రసక్తి లేదు: M.Tech/ C.Govt/ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ రైల్వే/ 80,000/- pm/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 9618008271 [H-14728]

క్రిస్టియన్ మాల: M.Tech/ Govt.Asst.Exq. ఇంజనీర్/ ట్రాన్స్‌కో/ 10 Lakhs. PA/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [H-14728]

1 వ పెళ్లి/30, 1L.PM & 2వ పెళ్లి/36Y/కుల పట్టింపు లేదు/2L.PM, బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర: 7386429819, 8520829819 [HA-13700]

రెడ్డి: 35y/ 5'8"/B.Tech/1L P/M/25 Acares Land Well Settled వరుడికి మిడిల్ క్లాస్ అమ్మాయి కావలెను. Ph: 7396608019, 8897213126 [H-189394]

వైశ్య: 48y/ 5'8"/ Business/ 2 Lakhs P/M/ 10 Acares Land Own Company కల్గిన Widow వరుడికి వధువు కావలెను. Ph: 7396608019, 8019468462 [H-189394]

యాదవ/31 సం॥/5'.9"/B.Tech/Fair / బిజినెస్ చేస్తున్న వరునికి అందమైన తగిన వధువు కావలెను. (విజయవాడ) 90003 45360, 98660 41540 [B-376]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 26, 6", Data Analyst, 80 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS (USA), MBA (ISB), 27, 5' 7", Rich Family, Hyd. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", Engineer, 300 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MD, 25, 5' 2", Doctor, 50 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 120 K, Rich, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", SWE, 20 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MHA, 28, 5' 4", Doctor, 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 31, 5' 11", 250 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr. Cloud Engineer, 170 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA (IIM), 29, 6' 1", Sr. Consultant, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, PG, 29, 5' 9", 50 L P/A, Rich, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA, 25, 5' 5", 12 L P/A, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 3", SWE, 150 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 9", PG Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 31, 5' 5", SWE, 100 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

యాదవ/34 సం॥/5'.10"/ Fair / సాఫ్ట్‌వేర్ / వెల్‌సెటిల్డ్/కెనడాలో జాబ్ చేస్తున్న వరునికి సాఫ్ట్‌వేర్ / డాక్టర్ వధువు కావలెను (విజయవాడ) 90003 45360, +1 (437)233-6936 [B-375]

మాల : MBBS; MD (Gen. Medicine), DM (Neuro) 5'11/32 Y/V.Fair/10 Cr. / 2L జీతంతో జాబ్ చేస్తున్న వరుని కొరకు / మెడిసిన్, IIT, IIM జాబ్ చేస్తున్న వధువులు సం॥ 75699 05551, 92484 94810. [M-272]

SC మాదిగ, 27Yrs, 5'7", B.Tech, డేటా ఇంజనీర్ 23L P/A వరునకు తగిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ నో బ్రోకర్స్. ✆ 88970 72152 [O-191494]

కమ్మ, 56Y, 5'10H, Fair, NRI Doctor ఇక్కడే స్థిరపడిన అతనికి ఏ బాదర బంధి లేని అందమైన చదువుకున్న 45 సం॥లోపు ఇంట్లో ఉండిపోయే యువతి కావలెను. CNB Ph : 80746 87749 [V-1162484]

బ్రాహ్మణ: 45y, 5'6" లేట్ మ్యారేజ్, బిజినెస్, 1 Lakh, 5కోట్ల ఆస్తి గల వరుడికి తగిన 1వ, 2వ వధువు కావలెను. కట్నం పట్టింపు లేదు. 9701605100 [H-788414]

Sunni Muslim Boy/MBBS, MD, Age:30, HT: 5'9", Fair, Handsome. Looking for MBBS/MD/MS Good looking Girl. Ph: 7013583822, 9849490137 [HA-14736]

★★

ఆర్యవైశ్య 46yrs/5'.5"/బిజినెస్/జాబ్ 30Cr. స్థిరాస్తి గల అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను(డైరెక్ట్ కాంటాక్ట్, నో బ్రోకర్స్). సంప్ర: 9182161015, 7680872085. [T-4577]

కాపు/డైవర్సీ / వయస్సు : 50 సం॥, ఎత్తు : 5'.3", RMP డాక్టరుకి తగిన వధువు కావలెను. (నో బ్రోకర్స్, డైరెక్ట్) సంప్ర : 78422 92566 [B-790427]

రెడ్డి, 42 సం॥, విడో, నో చిల్డ్రన్స్, అమెరికాలో జాబ్ నెలకు 7 లక్షలు ఆదాయం గల వరునికి చదువుకున్న అందమైన వధువు కావలెను. అర్జంట్ సంప్ర: 9441275534, 9949054914 [G-751707]

34సం॥/హిందూమాల/ఎం.టెక్/5'.8"/Asst. Manager (U.B.I), Sal: 70k, 2వ పెండ్లి వరునికి ఉద్యోగం/వ్యాపారం చేయుచున్న వధువు కావలెను. పిల్లలు లేని 2వ సంబంధమైనను OK. డైరెక్ట్(నో బ్రోకర్స్) 9247150678, 9989103416 [G-787464]


కాపు : 57 సం॥ 5'7", బిజినెస్ 40,000/- PM ఆదాయం కలిగి వెల్ సెటిల్డ్ ఒంటరి వరునకు వెల్ సెటిల్డ్ వధువు కావలెను. OC,BC వారు ✆ 99120 69692 డైరెక్ట్ [O-191611]

2nd మేష్ శాఖ పట్టింపులేదు వయస్సు 46 H-5'-5" పౌరోహిత్యం, నెలకు 40 వేలు జీతం. సొంత ఇళ్ళు వరుడికి ఏ బాధ్యత లేని వధువు కావలెను. డైరెక్ట్ ✆ 99897 96771, 77949 11019 [R-1942]

కమ్మ 38/MBA / 5'9 / 75K PM / వ్యాపారం చేయు వరుడికి తగిన 1వ, 2వ, విడో వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్నా సరే. ఫోన్ : 80746 74048 [V-778144]

డైరెక్ట్/45/ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి, లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్ – 83417 12438 [L-780966]

వరుడు కావలెను



కాపు/23/5'4"/B.Tech/8L. P.A/5 Cr.ప్రాపర్టీ గల అందమైన వధువుకి M.Tech, B.Tech, MBA, MCA, M.Sc, CA, జాబ్/బిజినెస్ వరుడు కావలెను. Ph: 8074545221, 9396877322 [H-189491]

No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-189491]

FC/విడో /53y / Fair / Insurance Officer/ సొంత ఇల్లు & రెంట్స్/1L/PM/ సిటికి దగ్గరలో 5 ఎకరాల ల్యాండ్ గల అందమైన వధువుకి మధ్య తరగతి వరుడు కావలెను. Ph: 8019324258 [H-788948]

కమ్మ/ విడో /57yrs/ 5'5"/ V.Fair / Govt. Teacher/సొంత ఇల్లు/25 ఎకరాల మాగాణి/ 2L PM గల సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7287079096 [H-788948]

కులపట్టింపు లేదు/51y/కాపు/గవర్నమెంట్ హెడ్‌నర్సు/80,000/-PM/సొంత ఇల్లు & రెంట్స్/ఆంధ్ర, తెలంగాణలో వ్యవసాయ భూములు కలిగిన వధువుకు ధనప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 9640543186 [H-788948]

రెండోపెళ్ళి /52y /Fair/వైజాగ్ / College Job/వెల్ సెటిల్ పిల్లలులేని ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-788948]

బ్రాహ్మణ/విడో / 56y/5'4"Fair / బిజినెస్/ సొంత ఇల్లు/5 ఎకరాల పొలం/ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7386734478 [H-788948]

రజక/C.A/Govt. అకౌంటెంట్/40,000/- PM /5'4"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14729]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/ B.Tech /Govt. Sr.Asst./ R&B Dept/45000/-PM/ 5'4"ఎత్తు/30 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14729]

ముదిరాజ్/B.Tech /C.Govt. బ్యాంక్ P.O/SBI /50,000/-PM/ 5'5"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-14729]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ C. Govt.డిప్యూటీ మేనేజర్ /SBI/ 65000/-PM/ 5'4" ఎత్తు/ఏకైక కుమార్తె/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను Ph: 9676995093 [HA-14729]

SC మాదిగ & క్రిస్టియన్/M.Tech C.Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/65000/-PM/5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9912280929 [HA-14729]

కాపు/35y/కుల పట్టింపులేదు/Govt. ఎంప్లాయ్/ 60K (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (1st & 2nd మ్యాచ్, ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-788677]

రెడ్డి/28y/1st మ్యాచ్/కుల పట్టింపు లేదు/ఫెయిర్/ Govt.ఎంప్లాయ్/ 80K (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, సొంత బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-788677]

2వ పెళ్లి/Govt.ఎంప్లాయ్ 3,00,000/- (PM) 38 years కుల పట్టింపు లేని కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడి కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 9133715309 [H-788677]

కాపు/46yr/5'4"/కుల పట్టింపు లేదు/ఫెయిర్/PG/ Govt ఎంప్లాయ్ 80K (PM) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ &సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-788677]

వయసు:35yrs/ఎత్తు 5'8" గవర్నమెంటు జాబ్, 1.5 Lakhs జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 8019954482. [H-788677]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/A: 30, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను. (ఇల్లరికం Ok). Ph: 9121300377 [HA-14736]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 32, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయినా Ok). Ph: 8143011223 [HA-14736]

SC మాల: B.Tech /C.Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్ ట్యాక్స్ Dept/ 60,000/- PM/ 5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195. [H-30503]

SC హిందు మాదిగ: ఏకైక కుమార్తె/ M.Sc. (Agri)/Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept./ 50,000/- PM/ 5'5" ఎత్తు/ 24సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [H-14728]

రజక: 50 లక్షల ఆస్తి/ C.A/ చార్టర్డ్ అకౌంటెంట్/ 8 Lakhs. P.A/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [H-14728]

కుల, ఆస్తి ప్రసక్తి లేదు: /విడో/52/ District రెవెన్యూ ఆఫీసర్ 1.5L p/m/ Own House/30ఎ॥ Lands/కోట్ల ఆస్తి గల ఆర్థికంగా స్థిరపడిన వెల్‌సెటిల్ వధువుకు వరుడు కావలెను. Ph: 9515330584 [H-788537]

కాపు: 28y/5'4"/ Fair /CA/35 Lakhs P/A/ Own House 20ఎ॥ Land, అందమైన సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-788537]

రెడ్డి: 25y/5'4"/ V.Fair /B.Tech/ SWE/ 1Lakh PM/ గల సాంప్రదాయ వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-788537]

రెడ్డి: విడో/31y/Fair/M.Tech/ 24 Lakhs P/A Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-788537]

రెడ్డి/కుల, ఆస్తి పట్టింపు లేదు. బిజినెస్, జాబ్, 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించి త్వరగా ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-189491]

గౌడ్స్/విడో/53y/ప్రాపర్ ఖమ్మం/Hydలో సొంత ఫర్నీచర్ షో రూం, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. అర్జెంట్, నో బ్రోకర్స్. Ph: 7799083500, 7386660643 [H-189491]

2వ పెళ్ళి/ఫ్యామిలీ పెన్షనర్ 55yr's & 12 ఎ॥రాలు బత్తాయి తోట గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 7569259489 [H-189491]

1వ పెళ్లి/26, 1L.PM & 2వ పెళ్లి/32Y/కుల పట్టింపులేదు/2.5L.PM, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర:8520829819, 7386429819 [HA-13699]

రెడ్డి: 26y/5'6"/B.Tech/75K P/M/ 10Cr Property Only One Daughter కి వరుడు కావలెను. Ph: 8019484384, 8019468462 [H-189394]

కమ్మ: 37y/ 5'4"/ Degree/ Govt Employee/ 60K P/M/ Own House Well Settled వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8019484384, 8019468462 [H-189394]

29, 5.3", MNC Job, 50K ముస్లిం సున్నీ వధువునకు Hydలో జాబ్ చేస్తున్న 30-33 సం॥లలోపు SW / MNC (ముస్లిం/దూదేకుల) వరుడు కావలెను. ✆ 86396 56798 [B-66]

మహేంద్ర/27yrs, 5'4", M.S (Computer) / SW Engineer కెనడా వీసా గల వధువుకు కెనడా Software (Same Job) వరుడు కావలెను. కులపట్టింపు లేదు. ✆ 98482 42880. [B-788183]

ఆర్యవైశ్య:22y &23y&24y &25y&26y &27y &28y& 29y&31y&32y&34y&36y&38y&40y&42y&44y&46y &48y&50y&52y & 54y&56y &58y& 59y/ జి.సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [H-788414]

2వపెళ్లి కాపు: 33Y, బ్యాంక్ ఎంప్లాయి/ అందమైన వధువుకి తగిన మంచి ఎంప్లాయి Any FC/BC వరుడు కావలెను. Ph: 9542098659 [H-788414]

SC మాల హిందూ : B.Tech/ 25y/5'4"/ సాఫ్ట్ వేర్ ఇన్ఫోసిస్ (hyd) 60k per month/ చాల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270. [H-788414]

రెండోపెళ్ళి:62y&60y&59y&57y&56y&54y&53y &52y&51y&49y&47y&45y&44y&42y&41y&39y &36y& 34y&33y & 31y & 29y & 27y&25y&24y" మాసేవ (Since 1998): PH/WA: 9291503949 [H-788414]

Direct : 2nd: 36 homely Woman/ have 17 yrs Daughter/ No Dowry expectations/ has to take care of me & my Daughter: 7842621394 [HA-14736]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-788537]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సం॥ Exp. Ph: 8712384555 [H-30503]

మైత్రి రెడ్డి మ్యారేజ్ బ్యూరో India/ Abroad Doctors, Engineers, Govt Employ & Matches చూడబడును G.S. Reddy. Ph: 8897213126, 8019468462 L.B.Nagar Hyderabad. [189394]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14731]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14731]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14731]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14731]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14731]

ఇంటర్, డిప్లొమా, ITI, డిగ్రీ, ఇంజనీర్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, అడ్వకేట్, డాక్టర్, బిజినెస్ లో నెలవారి జీతం 1 లక్ష నుండి 5 లక్షలు కలిగిన ఆర్యవైశ్య వధూవరుల సంబంధాలకై వెంటనే సంప్రదించండి. ఆంధ్ర, తెలంగాణ & ఓవర్సీస్ లోని వధువులకు కట్నం ముఖ్యం కాదు, సంప్రదించండి. ఫోన్ : 8667325268 [HA-8670]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM / Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విడో సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-788938]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10225]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్, Hyd. Ph: 9000541008 [H-189411]

శ్రావణమాసం–పెళ్లిళ్ల సీజన్ అబ్రాడ్, సాఫ్ట్‌వేర్స్, రిచ్, IAS, IPS, IRS వారికి ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, సంప్రదించండి: 7093722724. [T-1918]

క్రైస్తవులకు మాత్రమే. OC/BC/BC-C/SC/ST కులముల నుండి రక్షింపబడిన IAS / IPS/ GOVT. / DOCT/SOFT సంబంధములు వేల సంఖ్యలో కలవు. కార్నర్ స్టోన్ ✆ 9959836577 [B-788004]

కురవ/కురుమ/కురుబ: వివాహ వేదిక 24-09-2023, ఉ॥9:00 గం॥లకు జిల్లా పరిషత్‌లో, కర్నూలు, ఆంధ్ర. బయోడేటా, కలర్ ఫోటోలు, రిజిస్ట్రేషన్ ఫీజు:800/-. 99857 39713, 90327 41194 [L-780961]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-500]

మీరు పెళ్ళి సంబంధాల కోసం వెతుకుతున్నారా! అయితే మా దగ్గర "1st, 2nd, లేటు" అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధాలు చూడబడును. N.G.G.O.S' కాలనీ, మురళీనగర్, విశాఖ. ఫోన్: 94917 52662 [V-11074]



ఏపీ చాంబర్స్ ప్రెసిడెంట్‌గా పొట్లూరి భాస్కరరావు



సాక్షి, అమరావతి: ఏపీ చాంబర్స్ ప్రెసిడెంట్‌గా పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్.రఘురామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.రాజశేఖర్, కోశాధికారిగా ఎస్.అక్కయ్య నాయుడు ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో ఏపీ చాంబర్స్ సభ్యుల సమావేశం జరిగింది. సమావేశంలో 2023–25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ నూతన అధ్యక్షుడు భాస్కరరావును అభినందించారు. ఇప్పటి వరకు కార్యదర్శిగా ఏపీ చాంబర్స్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారని, ఇప్పుడు అధ్యక్షుడిగా మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

గోనె సంచుల సమస్యకు చెక్

- మిల్లర్లే గోనె సంచులను సరఫరా చేసేలా ఉత్తర్వులు
- సహకరించని మిల్లర్లు సీఎంఆర్ ప్యానల్ నుంచి తొలగింపు
- ప్రస్తుత ఖరీఫ్‌లో 40 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు



సాక్షి, అమరావతి: ఖరీఫ్ 2023–24 ధాన్యం సేకరణకు ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే)ల ద్వారా 40 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సమాయత్తం అవుతోంది. ఇందులో 5 లక్షల టన్నుల వరకు బాయిల్డ్ రకాలను కొనుగోలు చేసేలా లక్ష్యం నిర్దేశించింది. ముఖ్యంగా ధాన్యం తరలింపులో గోనె సంచుల సమస్యను అధిగమించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, చౌక దుకాణాలతో పాటు మిల్లర్ల నుంచి పెద్దఎత్తున గోనె సంచులను సేకరించి.. ముందస్తుగా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు రూపొందించింది. వాస్తవానికి ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లులకు తరలిస్తోంది. ఇక్కడ మిల్లులు తమ సామర్థ్యానికి అనుగుణంగా చేసిన ధాన్యం కేటాయింపులకు తగినన్ని గోనె సంచులను ముందుగానే ఆర్బీకేలకు సమకూర్చాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూరకంగా మిల్లర్లు సహకరించకుంటే వారిని కస్టమ్ మిల్లింగ్ నుంచి తొలగించే బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించింది.

వినియోగ చార్జీలు చెల్లింపు

కేంద్ర ప్రభుత్వ నిబంధల ప్రకారం గోనె సంచుల (ఇప్పటికే ఒకసారి వినియోగించినవి) వినియోగానికి అయ్యే చార్జీలను సైతం మిల్లర్లకు ఇవ్వనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక మిల్లర్లు ఇచ్చే గోనె సంచుల నాణ్యత తనిఖీ చేసిన తర్వాతే వాటిని ధాన్యం నింపడానికి వినియోగించనున్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని సబ్ కలెక్టర్/ఆర్డీవోలు తమ పరిధిలోని మొత్తం కొనుగోళ్ల ప్రక్రియ, రైస్ మిల్లర్ల నుంచి గోనె సంచుల సేకరణను పర్యవేక్షించనున్నారు. ఆయా సీజన్‌లలో కొనుగోళ్లు పూర్తయిన తర్వాత మిల్లర్లు సరఫరా చేసిన గోనె సంచులను తిరిగి అప్పగించనున్నారు.

ముతవల్లీ కోటాలో వక్ఫ్ బోర్డు సభ్యుడి ఎన్నిక

సాక్షి, అమరావతి:ఏపీ వక్ఫ్ బోర్డుకు ముతవల్లీ కోటాలో సభ్యుడిని ఎన్నుకునేందుకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. విజయవాడ పంజా సెంటర్‌లోని షాజహూర్ ముసాఫిర్ ఖానాలో పోలింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 243 మంది ముతవల్లీలు ఉండగా.. వారిలో 234 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయవాడకు చెందిన షేక్ ఖాజా, అనంతపురానికి చెందిన షకీల్ షఫీ, మంగళగిరికి చెందిన అక్రమ్ బరిలో నిలిచారు. ఎన్నికల అధికారి ఇంతియాజ్ పర్యవేక్షణలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముస్లిం పెద్దలు ఎన్నికల తీరును పరిశీలించారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం 234 ఓట్లలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన షేక్ ఖాజాకు 200 ఓట్లు, షకీల్ షఫీకి 19 ఓట్లు, అక్రమ్‌కు 7 ఓట్లు వచ్చాయి. 8 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఓట్ల లెక్కింపును పూర్తి చేసిన అధికారులు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో విజేతను ప్రకటించలేదు. ఇందుకు సంబంధించిన వివరాలను నివేదించిన అనంతరం హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి ఇంతియాజ్ తెలిపారు.

రాజన్నదొరకు ప్రపంచ కాఫీ సమ్మేళనం ఆహ్వానం




రాజన్నదొరను ప్రపంచ కాఫీ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్న దృశ్యం

సాలూరు: బెంగళూరులో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న 5వ వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమంలో పాల్గొనాలని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొరకు అరకు కాఫీబోర్డు సీనియర్ లైజన్ ఆఫీసర్ సామల రమేష్ శనివారం ఆహ్వానం పలికారు. సాలూరులోని రాజన్నదొర స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాఫీ సమ్మేళనంలో ప్రపంచంలో సుమారు 80 దేశాల ప్రతినిధులు, దేశం నుంచి 12 రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభిస్తారని, దేశంలో మొదటిసారిగా జరుగుతున్న సమ్మేళనానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సుమారు 10 భారీ, 136 మధ్య, చిన్నతరహా కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు.

మనోళ్ల 'హెల్త్ కవర్' అంతంతే..!

- అన్‌లిమిటెడ్ కవరేజీ, కన్జుమబుల్స్, రూమ్‌రెంట్ క్యాపింగ్‌పై అంతగా అవగాహన లేని పాలసీ హోల్డర్లు
- కోవిడ్ సమయంలో జీవిత బీమా లేనివారు రూ.20 వేల కోట్లకు పైగానే ఖర్చు చేశారని అంచనా
- 68 శాతం మందికి రూ.10 లక్షలలోపే ఆరోగ్య బీమా కవరేజీ
- కరోనా అనంతరం హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తప్పనిసరి అని భావిస్తున్నవారు 46 శాతం
- భారతీయ టెక్–ఫస్ట్ ఇన్సూరెన్స్ కంపెనీ–అక్నో అధ్యయనంలో వివిధ అంశాలు వెల్లడి



సాక్షి, హైదరాబాద్: జీవిత బీమా, హెల్త్ కవర్–ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా కవరేజీ వంటి విషయాల్లో భారతీయులు అంత చురుకుగా వ్యవహరించడం లేదనే అభిప్రాయం ఉంది. కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో జీవిత బీమా, సరైన ఆరోగ్య రక్షణలు లేనివారు రూ. 20 వేల కోట్లకు పైగానే కరోనా సంబంధిత ఆరోగ్య సమస్యలపై చికిత్స కోసం వ్యయం చేయాల్సి వచ్చిందనే అనధికార అంచనాలున్నాయి. కరోనా కేసులు ఉధృతంగా ఉన్న రోజుల్లో ఎదురైన పరిస్థితుల కారణంగా మధ్య, దిగువ, పేద వర్గాల ప్రజలకు చెందిన వారు తీవ్రమైన ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్న ఉదంతాలు చాలానే వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం కరోనా మహమ్మారి అనంతర పరిస్థితుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తప్పనిసరి అని 46 శాతం మంది భావిస్తున్నారు. ఇప్పుడు పెరుగుతున్న వైద్యఖర్చులకు ఈ హెల్త్ పాలసీలు ఉపయోగపడతాయని 43 శాతం మంది అభిప్రాయపడుతున్నారు.

ఇదీ అధ్యయనం...

తాజాగా భారతీయ టెక్–ఫస్ట్ ఇన్సూరెన్స్ కంపెనీ–అక్నో అధ్యయనంలో వివిధ అంశాలు వెల్లడయ్యాయి. 68 శాతం మందికి రూ.10 లక్షలలోపే ఆరోగ్య బీమా కవరేజీ ఉందని, వారిలోనూ 27 శాతం మందికి మెడికల్ కవర్ రూ. 5 లక్షలలోపే ఉన్నట్టుగా ఇది స్పష్టం చేసింది. దేశంలోని ఆరు మెట్రో నగరాల్లోని 28–55 ఏళ్ల మధ్య వయసున్న వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ సంస్థ నివేదికను సిద్ధం చేసింది. అన్‌లిమిటెడ్ కవరేజీ, కన్జుమబుల్స్, రూమ్‌రెంట్ క్యాపింగ్ వంటి వాటిపై పాలసీ హోల్డర్లకు అంతగా అవగాహన ఉండటం లేదన్న విషయం నివేదికలో వెల్లడైంది.

- తమ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలో మొత్తం ఆసుపత్రి ఖర్చులన్నీ కవర్ అవుతాయని 46 శాతం భావిస్తున్నారు.
- కొత్తగా ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది 'వంద శాతం ఆసుపత్రి బిల్లులను చెల్లించే సంస్థల' నుంచి బీమా పాలసీ కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు.
- ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్‌లో భాగంగా... తమ తల్లిదండ్రులు, భార్య లేదా భర్త, పిల్లలు అందరినీ భాగస్వాములను చేసే పాలసీలపై మొగ్గుచూపుతున్నారు.
- హెల్త్ పాలసీ ఏదైనా క్లెయిమ్స్‌ను సెటిల్ చేసుకునే విధానంలో ఇన్సూరెన్స్ సంస్థలు జాప్యం చేస్తున్నాయని, ప్రక్రియ క్లిష్టంగా ఉంటున్నట్టుగా 43 శాతం పాలసీ హోల్డర్లు, కొత్తగా పాలసీలు తీసుకునే వారు అభిప్రాయపడ్డారు. తాము తీసుకున్న పాలసీలో నెట్‌వర్క్ కవరేజీ ఆసుపత్రుల సంఖ్య తక్కువగా ఉన్నట్టుగా 41 శాతం పాలసీ హోల్డర్లు భావిస్తున్నారు.

ట్రెండింగ్‌లో అవినీతి చక్రవర్తి బాబు

సాక్షి, అమరావతి: జీ–20 సమావేశాల తర్వాత అత్యధికంగా ట్విట్టర్‌లో 'అవినీతి చక్రవర్తి చంద్రబాబు' అన్న పదమే ట్రెండింగ్‌లో ఉంది. శనివారం ఉదయం స్కిల్ కుంభకోణంలో చంద్రబాబు అరెస్టయినప్పటి నుంచి సామాజిక మాధ్యమాల్లో చంద్రబాబు అవినీతిపై పెద్దఎత్తున చర్చ జరిగింది. కరప్షన్ కింగ్ సీబీఎన్ పేరుతో క్రియేట్ చేసిన హ్యాష్ ట్యాగ్ శనివారమంతా ట్విట్టర్ ట్రెండింగ్‌లో రెండో స్థానంలో ఉంది. నెటిజన్లు ఉదయం నుంచి ఈ హ్యాష్ ట్యాగ్‌తో లక్షలాది పోస్టులను ట్విట్టర్ ద్వారా షేర్ చేసుకున్నారు. దీంతోపాటు స్కామ్ స్టార్ చంద్రబాబు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం పేరుతో క్రియేట్ చేసిన హ్యాష్ ట్యాగ్‌లు కూడా ట్రెండింగ్‌లో నిలిచాయి. జీ–20 సమావేశాల సందర్భంగా జాతీయ మీడియా చంద్రబాబు అంశాన్ని ఈ వార్తలకు ఎక్కువ సమయం కేటాయించకపోయినా సామాజిక మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు షేర్ చేసుకుంటూనే ఉన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో ఇప్పటికే ఈడీ రంగంలోకి దిగి రూ.30 కోట్లకుపైగా ఆస్తులను అటాచ్ చేసిన విషయాన్ని జాతీయ మీడియా ప్రధానంగా ప్రస్తావించింది.

క్లుప్తంగా...

మెడికల్ పీజీ యాజమాన్య కోటా సీట్ల కేటాయింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023–24 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ వైద్య కళాశాలల్లో పీజీ యాజమాన్య కోటా ప్రవేశాల్లో భాగంగా తొలి దశ కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయిస్తూ శనివారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు తమకు కేటాయించిన కళాశాలల్లో ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా రిపోర్ట్ చేయాలని పేర్కొంది.

'పీఎం కిసాన్'కు ఈ-కేవైసీ తప్పనిసరి

కలెక్టర్లకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు

సాక్షి, అమరావతి: ప్రతి విడతకు ఈ-కేవైసీ ఉంటేనే పీఎం కిసాన్ పథకం కింద రైతులకు నిధులు జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న రైతుల రికార్డులను ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరులోగా రైతుల బ్యాంకు ఖాతాలకు ఈ-కేవైసీ ప్రమాణీకరణను పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. ఇందుకు మూడు పద్ధతులకు కేంద్రం అనుమతించినట్టు చెప్పారు. ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ ఓటీపీ లేదా బయోమెట్రిక్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేయాలన్నారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఫేస్ అథెంటికేషన్ మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 38.56 లక్షల మంది రైతుల ఖాతాలకు ఈ-కేవైసీ పూర్తి చేశారు. ఇంకా 3.13 లక్షల రైతుల ఖాతాల ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నెలాఖరులోగా వాటిని పూర్తి చేయించాలని, లేదంటే రైతులకు పీఎం కిసాన్ నిధులకు అర్హత ఉండదని సీఎస్ పేర్కొన్నారు.

ఏఎన్‌యూ వీసీకి ఏపీ ఫ్రెండ్‌షిప్ అవార్డ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్



వీసీ తరఫున అవార్డు అందుకుంటున్న ఏఎన్‌యూ ఐఎస్‌సీ డైరెక్టర్ చెన్నారెడ్డి

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య పి.రాజశేఖర్‌కు థాయిలాండ్–తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ ఫ్రెండ్‌షిప్ అవార్డ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్–2023 లభించింది. పైమూడింటి మధ్య ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా చెన్నైకి చెందిన రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ డాక్టర్ సుకృదీ సుఖాయ్ ఈ అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఏఎన్‌యూ వీసీ తరఫున ఏఎన్‌యూ ఐఎస్‌సీ(ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్) డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఏఎన్‌యూలో గతంలో యూజీసీ నెట్ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్‌గా, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్‌గా, రిజిస్ట్రార్‌గా, ప్రస్తుతం వీసీగా ఆచార్య పి.రాజశేఖర్ అందిస్తున్న సేవలు, బోధన, పరిశోధన, విద్య రంగాల్లో చూపించిన ప్రతిభను గుర్తించిన కాన్సులేట్ జనరల్ ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసింది.

15న ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభం




విజయనగరం ప్రభుత్వ వైద్యకళాశాలను పరిశీలిస్తున్న మంత్రులు విడదల రజిని, బొత్స సత్యనారాయణ తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సుమారు రూ.8,500 కోట్లతో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని తలపెట్టారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. తొలి విడతలో నిర్మాణం పూర్తయిన ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను సీఎం వైఎస్ జగన్ ఈ నెల 15వ తేదీన ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించడానికి సీఎం జగన్ వస్తారని, ఇక్కడి నుంచే రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలను వర్చువల్‌గా ప్రారంభిస్తారని వివరించారు. వచ్చే సంవత్సరం మరో ఐదు మెడికల్ కాలేజీలు, ఆ తర్వాత సంవత్సరానికి మిగతా ఏడు కాలేజీలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విజయనగరం మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం పర్యటనకు ఏర్పాట్లను ఆమె శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. సీఎం పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి రజిని తెలిపారు.

'స్కిల్' స్కామ్ సామాజిక, ఆర్థిక నేరం

రెండు వేర్వేరు సందర్భాల్లో తేల్చి చెప్పిన హైకోర్టు

- రూ.371 కోట్ల ప్రజాధనం ముడిపడి ఉంది..
- అందువల్ల నిందితుల రిమాండ్ తిరస్కరణ సరికాదు
- రిమాండ్ సమయంలో మినీ ట్రయిల్ తగదు
- కీలక నిందితులపై తీవ్ర ఆరోపణలున్నాయని వ్యాఖ్య



సాక్షి, అమరావతి : గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌ను భారీ కుట్రకు సంబంధించిన సామాజిక, ఆర్థిక నేరంగా గతంలో విచారణకు వచ్చినప్పుడు హైకోర్టు అభివర్ణించింది. బెయిల్ మంజూరు చేసే సమయంలో న్యాయస్థానాలు ఇలాంటి కేసులను ప్రత్యేక దృష్టి కోణంలో చూడాలని తేల్చి చెప్పింది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం చెప్పిందని గుర్తు చేసింది. ఈ స్కామ్‌లో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన నిందితులపై ఉన్నవి తీవ్ర ఆరోపణలని తెలిపింది. ఈ స్కామ్‌లో రూ.371 కోట్ల ప్రజాధనం ముడి పడి ఉందని, చాలా తీవ్రత ఉందని హైకోర్టు తెలిపింది. ఈ స్కిల్ కుంభకోణంలో ఇద్దరు కీలక నిందితులు ముందస్తు బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేయగా, హైకోర్టు వారి పిటిషన్లు కొట్టేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. ఇద్దరు వేర్వేరు న్యాయమూర్తులు వేర్వేరు సందర్భాల్లో ఈ మేరకు తీర్పు ఇచ్చారు. షెల్ కంపెనీల కొనుగోలుకు సంబంధించిన డాక్యుమెంట్‌లను దర్యాప్తు అధికారులు కోర్టు ముందు ఉంచలేదన్న నిందితుల వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఆ విషయాలన్నీ తుది ట్రయల్‌లో చెప్పుకోవాలని స్పష్టం చేసింది. కేసు రికార్డులను పరిశీలించిన హైకోర్టు.. షెల్ కంపెనీల కొనుగోలు జరిగిన తీరును గమనించింది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, వారి బెయిల్ పిటిషన్లను కొట్టేస్తున్నట్లు తెలిపింది.

రిమాండ్ తిరస్కరణ సరికాదు..

ఇదే కుంభకోణంలో కీలక నిందితుడి రిమాండ్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించడాన్ని కూడా హైకోర్టు తప్పు పట్టింది. రిమాండ్ సమయంలో కింది కోర్టు మినీ ట్రయల్ నిర్వహిస్తూ ఫలానా సెక్షన్ వర్తించదంటూ తేల్చేయడంపై హైకోర్టు ఆక్షేపణ తెలిపింది. రిమాండ్ సమయంలో మినీ ట్రయిల్ తగదని స్పష్టం చేసింది. నిందితునిపై నమోదు చేసిన కేసు విచారణకు స్వీకరించదగ్గదా.. కాదా.. అన్నది మాత్రమే చూడాలని స్పష్టం చేసింది. నేరంలో నిందితుల పాత్ర గురించి క్షుణ్ణంగా చెప్పాల్సిన అవసరం లేదంది. 41ఏ సీఆర్పీసీ కిందకు రాని నేరాలకు కూడా 41ఏ ఇవ్వాలని చెప్పడం సరికాదంది. ఈ మొత్తం కేసులో ఐపీసీ 120బి ప్రకారం నేరపూరిత కుట్ర ఉందన్న విషయాన్ని ఏసీబీ ప్రత్యేక కోర్టు విస్మరించిందని హైకోర్టు ఆక్షేపించింది. రిమాండ్ తిరస్కరిస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

నోటీసులిచ్చాకే చంద్రబాబు అరెస్టు

హోం మంత్రి తానేటి వనిత స్పష్టీకరణ



కొవ్వూరు: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాతే అరెస్టు చేశారని హోం మంత్రి తానేటి వనిత చెప్పారు. అంతా చట్టప్రకారమే జరిగిందని.. ఈ విషయంలో విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ కుంభకోణాన్ని గత ప్రభుత్వ హయాంలోనే గుర్తించారని పేర్కొన్నారు. అవినీతి చేయడం వల్లే.. చంద్రబాబు ఇటీవల అరెస్ట్ పేరుతో సానుభూతి డ్రామా మొదలుపెట్టారని చెప్పారు. ఆయన అరెస్టును బీజేపీ నేత పురందేశ్వరి ఖండించడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై రాళ్లు వేయించి, ప్రధాని మోదీని తిట్టిన వ్యక్తులను సమర్థిస్తున్నారా? అని పురందేశ్వరిని ప్రశ్నించారు. ఆమె బీజేపీకి నిబద్ధతగా ఉంటున్నారో? లేదంటే తన మరిది చంద్రబాబుతో కలిసిపోయారో చెప్పాలని హోం మంత్రి తానేటి వనిత డిమాండ్ చేశారు. చంద్రబాబు కేసులో ఈడీ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు తప్పు చేశాయని బీజేపీ నేతగా పురందేశ్వరి చెప్పాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ స్కామ్‌పై ఇన్నాళ్లు నోరు మెదపని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్.. ఈరోజు చంద్రబాబుకు అండగా ముందుకు రావడాన్ని వనిత తప్పుబట్టారు. ఈ కుంభకోణంలో మీకు అందుతున్న ప్యాకేజీ ఎంతని పవన్‌ను ప్రశ్నించారు. సమావేశంలో పశ్చిమ గోదావరి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్ట్ విషయం తెలిసి స్వీట్లు పంచిన టీడీపీ నేత

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): చంద్రబాబును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసి విజయవాడకు చెందిన టీడీపీ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు విజయవాడ కోర్టుల వద్దకు చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. అక్కడకు వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు చేశారు. ఆకుల వెంకటేశ్వరరావు టీడీపీలో కార్పొరేటర్ సీటు ఆశించి భంగపడ్డారు. ఆయన కొంత సొమ్ము పోగొట్టుకున్నారు. ఆయనను పార్టీ వాడుకుని వదిలేసింది. ఆయన భూమిని టీడీపీ వాళ్లే కబ్జా చేశారు. ఈ విషయం పార్టీలోని పెద్దల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. 'పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకున్నా. జూబ్లీ హిల్స్‌లో 400 గజాల భూమిని చంద్రబాబు మనిషి కేఎల్ నారాయణ లాక్కున్నారు. న్యాయం చేయాలని అడిగితే పట్టించుకోవడం లేదు. నన్ను వాడుకుని వదిలేశాడు. నాకు చంద్రబాబు అన్యాయం చేశాడు' అని ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ లేదు, బొక్కా లేదంటూ వ్యాఖ్యానించిన అచ్చెన్నాయుడిని పార్టీ అధ్యక్షుడిగా అందలం ఎక్కించారంటూ వాపోయారు. వెంకటేశ్వరరావు చర్య టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా ఉందని పోలీసులు అతనిని అక్కడి నుంచి పంపించి వేశారు.



స్వీట్లు పంచుతున్న ఆకుల వెంకటేశ్వరరావు

ఏసీబీ కోర్టు జడ్జి ఇంటి వద్ద టీడీపీ లాయర్ల హంగామా

- హౌస్‌మోషన్ పిటిషన్ వేయడానికి వచ్చిన న్యాయవాదులు
- తీసుకోవడానికి నిరాకరించిన జడ్జి
- కోర్టుకే రావాలని స్పష్టీకరణ



సాక్షి, అమరావతి: విజయవాడలో ఏసీబీ కోర్టు జడ్జి ఇంటి వద్ద శనివారం అర్ధరాత్రి టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు హంగామా సృష్టించారు. టీడీపీ న్యాయవాదులు నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి జడ్జిని కలిసేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో న్యాయవాదులు వారితో వాగ్వాదానికి దిగారు. చంద్రబాబు అరెస్టుకు సంబంధించి హౌస్ మోషన్ పిటిషన్ ఇచ్చేందుకు రాత్రి 12 గంటల సమయంలో టీడీపీ న్యాయవాదులు వెళ్లారు. పిటిషన్ తీసుకునేందుకు జడ్జి నిరాకరించారు. కోర్టుకే రావాలని సూచించారు. జడ్జి సూచనల మేరకు పోలీసులు న్యాయవాదులను బయటకు వెళ్లాలని కోరారు. దీంతో లాయర్లు పోలీసులతో గొడవకు దిగారు. జడ్జి చెప్పడం వల్లే తాము బయటకు వెళ్లాలంటున్నామని పోలీసులు చెబుతున్నా వినలేదు.

లోకేశ్ హైడ్రామా



రాజోలు మండలం పొదలాడ శుభం గ్రాండ్ హోటల్ ఎదుట బైఠాయించిన లోకేశ్

- తన తండ్రి చంద్రబాబును చూడటానికి విజయవాడ వెళ్తానని పట్టు
- రాజోలు మండలం పొదలాడలో రోడ్డుపై బైఠాయింపు

సాక్షి అమలాపురం/రాజోలు: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ అరెస్టు చేయడంతో ఆయన కుమారుడు నారా లోకేశ్ బస చేసిన హోటల్ వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు లోకేశ్‌ను బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయితే తన తండ్రిని చూసేందుకు విజయవాడ వెళ్లడానికి అనుమతి ఇవ్వాలంటూ తాను బస చేసిన హోటల్ బయట రోడ్డుపై బైఠాయించి లోకేశ్ నిరసన తెలిపారు. ప్రస్తుతం ఆయన పాదయాత్ర బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడలో సాగుతోంది. శుక్రవారం రాత్రి లోకేశ్ పాదయాత్ర ముగించుకుని పొదలాడలోని శుభం గ్రాండ్ హోటల్‌లో బస చేశారు. తన తండ్రి చంద్రబాబు అరెస్టు వార్త తెలిసి విజయవాడ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఇప్పుడు విజయవాడ వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేమని చెప్పడంతో వారిపై లోకేశ్ విరుచుకుపడ్డారు. రాజోలు సీఐ గోవిందరాజుతో వాగ్వాదానికి దిగారు. అలాగే కొత్తపేట డీఎస్పీ కేవీ రమణతో సైతం గొడవపడ్డారు. పరిస్థితిని చక్కదిద్దాక బయటకు వెళ్లేందుకు అనుమతిస్తామని పోలీసులు వారిస్తున్నా లోకేశ్ వినిపించుకోలేదు. తీవ్ర పదజాలంతో పోలీసులపై విరుచుకుపడ్డారు. 'మీకు సిగ్గులేదా? నన్ను అడ్డుకోమన్న వాడు ఎవరు?' అంటూ పరుష పదజాలంతో దూషణలకు దిగారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ అక్కడే ఉన్నారు. పోలీసులు పలు సందర్భాల్లో నచ్చజెప్పినా లెక్క చేయలేదు. 'తండ్రిని చూసేందుకు కొడుక్కి పోలీసు అనుమతి కావాలా' అనే ప్లకార్డు, రాజ్యాంగ ప్రతులను చేతితో పట్టుకుని నిరసనకు దిగారు. ఎట్టకేలకు పోలీసులు అనుమతి ఇవ్వడంతో లోకేశ్ మధ్యాహ్నం విజయవాడ బయలుదేరి వెళ్లారు. నిరసన తెలుపుతున్న సమయంలో ముఖ్యమైన సన్నిహితులతో లోకేశ్ ఫోనులో మంతనాలు జరిపారు.

తప్పుచేయని వారిని ప్రభుత్వం అరెస్టుచేస్తోంది

మీడియాకు వీడియో సందేశంలో పవన్‌కళ్యాణ్

- చంద్రబాబుకు జనసేన సంపూర్ణ మద్దతు
- రోడ్డు మార్గంలో విజయవాడ వచ్చేందుకు యత్నం
- జగ్గయ్యపేట వద్ద పోలీసుల అడ్డగింత
- రోడ్డుపైనే పడుకున్న జనసేన అధినేత.. రెండు గంటలపాటు హైడ్రామా
- చివరికి పోలీసుల అదుపులో పవన్, నాదెండ్ల.. వాహనంలో అక్కడ నుంచి తరలింపు
- జాతీయ రహదారిపై ప్రయాణికుల నరకయాతన

సాక్షి, అమరావతి/గన్నవరం/గరికపాడు (జగ్గయ్యపేట): తప్పుచేయని నేతలను ఈ ప్రభుత్వం అరెస్టు చేస్తోందంటూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆయన స్పందిస్తూ.. చంద్రబాబుకు జనసేన సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాకు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'ప్రాథమిక ఆధారాలు చూపించకుండా అర్ధరాత్రి అరెస్టు విధానాన్ని రాష్ట్రంలో అవలంబిస్తున్నారు. గతేడాది అక్టోబరులో విశాఖపట్నంలో కూడ జనసేనపట్ల పోలీసు వ్యవస్థ, ఈ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో అందరూ చూశారు. ఏ తప్పు చేయని మా పార్టీ నాయకులపై హత్యాయత్నం కేసులు పెట్టి అరెస్టుచేశారు. ఇప్పుడు చంద్రబాబు విషయంలో నంద్యాలలో జరిగిన సంఘటన కూడా అలాంటిదే. ఆయన అరెస్టును జనసేన ఖండిస్తోంది. ఒక నాయకుడు అరెస్టయితే, ఆయనకు మద్దతుగా పార్టీ అనుచరులు, వాళ్ల పార్టీ క్యాడర్ కచ్చితంగా బయటకొస్తారు. అది ప్రజాస్వామ్యంలో భాగం. వాళ్లు ఇళ్లలోంచి బయటకు రాకూడదనుకుంటే ఎలా? దీనిని కచ్చితంగా రాజకీయ కక్షసాధింపు చర్యగా చూస్తున్నాం' అంటూ పవన్ వ్యాఖ్యానించారు.



గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద రోడ్డుపై పడుకున్న పవన్‌కల్యాణ్

పవన్ ప్రత్యేక విమానం ల్యాండింగ్‌కు అనుమతి నిరాకరణ..

ఇక పవన్‌కళ్యాణ్ ప్రత్యేక విమానం ల్యాండింగ్‌కు గన్నవరం ఎయిర్‌పోర్ట్ అధికారులు అనుమతి నిరాకరించారు. తొలుత కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువా ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌కు శాంతిభద్రతల సమస్యను వివరిస్తూ విమానం ల్యాండింగ్‌కు అనుమతులు ఇవ్వవద్దని లేఖలో కోరారు. దీంతో ఎయిర్‌పోర్ట్ అధికారులు అనుమతివ్వలేదు. మరోవైపు.. చంద్రబాబు అరెస్టుకు సంఘీభావం తెలపడానికి పవన్ కళ్యాణ్ విజయవాడ రావడానికి ప్రయత్నిస్తే హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లోనే పోలీసులు అడ్డుకున్నారని గన్నవరంలో జనసేన నేత నాదెండ్ల ఆరోపించారు.

రోడ్డుపై పడుకుని పవన్ నిరసన

అరెస్టయిన చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు పవన్ శనివారం రాత్రి విజయవాడ చేరుకునేందుకు రోడ్డు మార్గాన బయల్దేరారు. దీంతో ఆ పార్టీ నేతలు నాదెండ్ల మనోహర్ సహా కొందరు కార్యకర్తలు జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్దకు చేరుకున్నారు. అయితే, పవన్‌ను గరికపాడు చెక్‌పోస్టు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ నుంచి విజయవాడకు బయల్దేరినప్పటికీ, ఆ తర్వాత మరోసారి అనుమంచిపల్లి వద్ద పోలీసులు నిలువరించారు. ఆంక్షల నేపథ్యంలో అనుమతిలేదని పోలీసులు ఎంత నచ్చచెప్పినప్పటికీ పవన్ వినకపోవటంతో పాటు ఆయన మొండిగా రోడ్డుపై పడుకున్నారు. దాదాపు రెండు గంటలపాటు ఇలా హైడ్రామా నడిచింది. చివరికి ఆయనతోపాటు నాదెండ్ల మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనంలో తరలించారు. వీరిని ఎక్కడికి తరలిస్తున్నదీ పోలీసులు వెల్లడించలేదు. మరోవైపు.. పవన్, ఆ పార్టీ శ్రేణుల తీరుతో జాతీయ రహదారికి ఇరువైపుల ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా, పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌ను చిల్లకల్లు మీదుగా విజయవాడకు పోలీసులు తరలించారు.

యూనివర్సిటీలు సామాజిక బాధ్యత పెంచే కేంద్రాలు



జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునకు డాక్టరేట్ అందిస్తున్న గవర్నర్



కొలకలూరి ఇనాక్‌కు డాక్టరేట్ అందిస్తున్న గవర్నర్



ఇంద్రకుమార్‌కు డాక్టరేట్ అందిస్తున్న గవర్నర్

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా జ్ఞాననిధి

- గవర్నర్ సయ్యద్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- జీఎంఆర్, అల్లూరి ఇంద్రకుమార్, కొలకలూరి ఇనాక్‌లకు గౌరవ డాక్టరేట్ల ప్రదానం

సాక్షి, విశాఖపట్నం: విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని పెంచడమే కాకుండా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచే కేంద్రాలుగా నిలుస్తున్నాయని ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి కాన్వొకేషన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఆంధ్ర విశ్వ విద్యాలయం స్నాతకోత్సవానికి చాన్సలర్ హోదాలో గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమలు–శాస్త్ర రంగంలో జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జున, అవంతి ఫీడ్స్ సంస్థ ఎండీ అల్లూరి ఇంద్రకుమార్, సాహిత్యం–కళా రంగాలలో ఎస్వీ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్‌లకు గౌరవ డాక్టరేట్లను గవర్నర్ అందించారు. 690 మంది డాక్టరేట్లను, 600 మంది మెడల్స్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య హాస్టల్, భారత్–ది జీ20 ప్రెసిడెన్సియల్ హాస్టల్, శతాబ్ది క్లాసిక్ హాస్టల్ భవనాల్ని గవర్నర్ ప్రారంభించారు. అనంతరం గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. జ్ఞానం అంతఃదృష్టి కలిగి ఉండాలని, దానికి నైతికత జోడిస్తేనే విలువ ద్విగుణీకృతమవుతుందని వ్యాఖ్యానించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత విద్య జ్ఞాననిధిగా మారిందని.. దేశంలోని అత్యంత పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలుస్తోందని అన్నారు. శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఈ విశ్వవిద్యాలయం సర్ సీఆర్ రెడ్డి, సర్వేపల్లి, డాక్టర్ వీఎస్ కృష్ణ వంటి వారి సారథ్యంలో ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు. ఏయూ అమలు చేస్తున్న నూతన విధానాలను ఇతర విశ్వవిద్యాలయాలు సైతం అమలు చేస్తే ప్రతిభ కలిగిన యువతను దేశంలో స్థిరపడే విధంగా చేయడం సాధ్యమన్నారు. నాక్‌లో ప్రతిసారి అత్యుత్తమ గ్రేడ్ సాధించడం శుభపరిణామమని అభినందించారు.

ఏయూ తెలుగు ప్రజలందరిదీ: బొత్స

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు ప్రజలందరిదీ అన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని.. విద్య కోసం ఏ రాష్ట్రం చేయనంత ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య, నైపుణ్యాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. సమగ్రాభివృద్ధి, విద్యా నైపుణ్యం దిశగా ఏయూ అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతకు అనుగుణంగా ఇంజినీరింగ్, సైన్స్, ఫార్మసీ రంగాల్లో ఆవిష్కరణలు జరిపే సౌలభ్యంతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రోటో టైప్, కమర్షియలైజేషన్ దిశగా నడిపిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నెలకొల్పిన నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ 17 స్టార్టప్స్‌కు స్థానం కల్పించిందన్నారు. ఏయూ పరిశోధన, మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయుక్తంగా 54 ఎంఓయూలు చేసుకున్నట్టు చెప్పారు. ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం బలోపేతంలో ఆర్టీఐది కీలక పాత్ర

- అవినీతి నిరోధం, పారదర్శకత, సుపరిపాలనకు దోహదం
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

సాక్షి, విశాఖపట్నం: ప్రజాస్వామ్యం బలోపేతం కావడంలో సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కీలక పాత్ర పోషిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో శనివారం నిర్వహించిన 28 బోర్డు ఆఫ్ గవర్నర్లు, సమాచార కమిషన్ల నేషనల్ ఫెడరేషన్ 12వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో 2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. దేశ ప్రజల ప్రయోజనానికి, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపునకు, గోప్యత మినహాయింపునకు దోహదపడుతోందని చెప్పారు. ప్రభుత్వంలోని అన్ని స్థాయిల్లోని అధికారుల వద్ద ఉన్న సమాచారాన్ని తెలుసుకునే శక్తివంతమైన సాధనం ఆర్టీఐ అని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా చేస్తూ అవసరమైన సమాచారాన్ని తెలుసుకునే హక్కును సులభంగా వినియోగించుకునేలా చేస్తోందన్నారు. ఆర్టీఐ పౌరుల ప్రాథమిక హక్కును గుర్తించడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చేసిందని వివరించారు. అవినీతిని అరికట్టడంలోను, సుపరిపాలన అందించడానికి, అవినీతి, అధికార దుర్వినియోగాలను బహిర్గతం చేయడానికి ఇది సహకరిస్తోందన్నారు. ఏదైనా తప్పు చేస్తే పరిహారం పొందే అధికారం ఇచ్చిందన్నారు. అలాగే బ్యూరోక్రాట్ల జాప్యాన్ని తగ్గించడం, సత్వర సేవలను మెరుగు పరచడం, ప్రభుత్వ అధికారులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడం, అట్టడుగు వర్గాలపై ప్రత్యేక సాధికారత వంటి అంశాల్లో సానుకూల ప్రభావం చూపడానికి ఈ చట్టం దోహదం చేస్తోందన్నారు. ఇంకా వివక్ష, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఒక యంత్రాంగాన్ని అందించిందని, ఇది సమాచార అంతరాన్ని తగ్గించడంలో సహాయ పడుతోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల కమిషన్లు ఒకే విధమైన అధికారాలు, బాధ్యతలను, ఒకదానితో ఒకటి స్వతంత్రతను కలిగి ఉంటాయన్నారు. ఈ ఫెడరేషన్ కమిషన్లు, రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల కమిషన్లను సభ్యులుగా చేర్చుకున్నందున కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్ల మధ్య పరస్పర సంప్రదింపులు సులభతరం అవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.


సందేశం పంపించిన సీఎం జగన్

విదేశీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాచార కమిషన్‌ల వార్షిక సమావేశానికి తన సందేశాన్ని పంపించారు. 'ప్రభుత్వం తరఫున మీ అందరికీ సాదర స్వాగతం పలుకుతున్నాను. దేశం నలుమూలల నుంచీ మీరు విశాఖకు రావడం సంతోషానిస్తోంది. రెండు దశాబ్దాలుగా సమాచార హక్కు చట్టం ప్రజల నుంచి మంచి ఆదరణ పొందుతోంది. అనేక మందికి ప్రయోజనం చేకూరుస్తోంది. ప్రజాస్వామ్యంలో చట్టం పాత్ర, పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, జవాబుదారీతనాన్ని పెంచుతోంది' అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆర్. మహబూబ్ బాషా చదివి వినిపించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.30 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 11,956 క్యూసెక్కులు విడుదలవుతోంది.



పేరంటాలమ్మ సేవలో..
రామవరప్పాడు: స్థానిక శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మను దేవదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు
ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు శనివారం భారీగా తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది.

న్యూస్‌రీల్

శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయం



విజయవాడ కల్చరల్: స్థానిక పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో తిరుమల వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదాలను శనివారం విక్రయించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను భక్తులకు చేరువచేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రెండో శనివారం విక్రయిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన శ్రీవారి భక్తులు నాలుగు వేల లడ్డూలను కొనుగోలు చేశారు. దాతలు ఎస్.మోహనరావు, లక్ష్మి, జి.వి.సురేంద్రనాథ్, జి.వి.శిరీషకుమారి, ఇ.కృష్ణమూర్తి, లక్ష్మీకుమారి, వేణు, మౌనిక సహకారంతో 700 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

12న గుడివాడలో జాబ్ మేళా

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు ఉండి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారు దీనికి అర్హులని సూచించారు. నెలకు కనీస వేతనం రూ.10 వేలు గరిష్టంగా రూ.35 వేల వరకు ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను స్కిల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 79819 38644, 98488 19682 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 13,511 కేసుల పరిష్కారం



చిలకలపూడి(మచిలీపట్నం): ఉమ్మడి కృష్ణా జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 13,511 కేసులను పరిష్కరించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా లోక్ అదాలత్ నిర్వహించామని పేర్కొన్నారు. 12,819 క్రిమినల్, 224 సివిల్, 143 చెక్ బౌన్స్, 257 ప్రీలిటిగేషన్ కేసులు, 68 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లను పరిష్కరించామని వివరించారు. 68 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లకు సంబంధించి రూ.3,22,25,000 నష్టపరిహారంగా ఇచ్చేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయని తెలిపారు. 257 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించి అవార్డులు జారీ చేశామని పేర్కొన్నారు. మచిలీపట్నం కోర్టులో 2,082 కేసులు, విజయవాడ 3,037, గుడివాడ 630, నందిగామ 1056, నూజివీడు 1,300, మైలవరం 192, జగ్గయ్యపేట 783, బంటుమిల్లి 516, కైకలూరు 1,022, తిరువూరు 345, గన్నవరం 988, అవనిగడ్డ 498, మొవ్వ 727, ఉయ్యూరు కోర్టులో 335 కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్ దోహదపడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా శనివారం లోక్‌అదాలత్ నిర్వహించారు. మోటారు వాహన ప్రమాద బీమా కేసుకు సంబంధించి చిల్లిముంత వెంకటకృష్ణమోహన్‌కు రూ.1.30 లక్షల చెక్కును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక చేతుల మీదుగా అందించామన్నారు.

టీడీపీ స్కిల్
ప్రజా స్పందన నిల్

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేయడంతో ఇన్నాళ్లకు పాపం పండిందంటూ ప్రజలు చర్చించుకున్నారు. తమ అధినేత అరెస్టు నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నించినా ప్రజల నుంచి స్పందన కరువైంది. తప్పు చేస్తే చట్టం పరిధిలో ఎవరైనా ఒకటే, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినంత మాత్రాన అవినీతికి పాల్పడితే అరెస్ట్ చేయరా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా జనజీవనం సాధారణంగా కొనసాగింది.

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో నిందితుడు చంద్రబాబు అరెస్ట్
- ప్రజలను రెచ్చగొట్టేందుకు టీడీపీ నేతల యత్నం
- పట్టించుకోని ప్రజలు, సామాన్య కార్యకర్తలు
- హౌస్ అరెస్టుల పేరుతో టీడీపీ నేతలు ఇళ్లకే పరిమితం
- విజయవాడలో యథావిధిగా జనజీవనం
- శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల ముందస్తు జాగ్రత్తలు



విజయవాడ కోర్టుల వద్ద బందోబస్తు విధుల్లో పోలీసులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు నాయుడి పాపం పండింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి, ఏ1 నిందితుడైన ఆయనను పోలీసులు నంద్యాలలో శనివారం ఉదయం అరెస్ట్ చేసి రోడ్డు మార్గాన గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని కుంచనపల్లి సీఐడీ కార్యాలయానికి తరలించారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రజలు, పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే కుట్రలకు టీడీపీ నేతలు తెరలేపారు. అయితే ప్రజలు, పార్టీ సామాన్య కార్యకర్తల నుంచి స్పందన లభించలేదు. దీంతో టీడీపీ నేతలు హౌస్ అరెస్టుల పేరుతో ఇళ్లకే పరిమితమయ్యారు. కొంత మంది పోలీసులకు ఫోన్‌చేసి, తమను హౌస్ అరెస్ట్ చేయాలని కోరడం గమనార్హం. టీడీపీ నేతలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారని, పెద్ద ఎత్తున జనాలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వస్తున్నారని, పచ్చ మీడియా ఊదరగొట్టినా సామాన్య ప్రజలు పట్టించుకోకపోవడం గమనార్హం. అక్కడక్కడా కొంత మంది తెలుగుదేశం కార్యకర్తలు నామమాత్రంగా కొద్దిసేపు నిరసన తెలిపి మిన్నకున్నారు. 'తప్పు చేస్తే చట్టం పరిధిలో ఎవరైనా ఒకటే. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినంత మాత్రాన అవినీతికి పాల్పడితే అరెస్ట్ చేయరా? ఇప్పుడు జరిగింది అదేగా' అంటూ ప్రజలు చర్చించుకున్నారు. ఎన్నో కుంభకోణాలు చేసి, అవినీతికి పాల్పడినా వ్యవస్థలను మేనేజ్ చేసుకొని, అరెస్టు కాకుండా స్టేలతో కాలం వెళ్లదీసే చంద్రబాబు పాపం ఇన్నాళ్లకు పండిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టును స్వాగతిస్తూ విజయవాడలోని కోర్టు సమీపంలో సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు స్వీట్లు పంచడం గమనార్హం.

యథావిధిగా కార్యకలాపాలు

టీడీపీ నేతలు అల్లర్లు సృష్టించాలని, ప్రజలను రెచ్చగొట్టినా ఎవరూ పట్టించుకోలేదు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రజల దైనందిన కార్యకలాపాలు యథావిధిగా సాగాయి. ముందస్తుగా ఆర్టీసీ బస్సులను కొద్దిసేపు నిలిపివేసినా ఆ తరువాత యథావిధిగా నడిపారు. వ్యాపార, వాణిజ్య దుకాణాల్లో మామూలుగానే కార్యకలాపాలు కొనసాగాయి. విజయవాడలో ముఖ్య కూడళ్లలో పోలీస్ పికెట్‌ల ఏర్పాటు తప్ప, ఆందోళనకు దిగిన ప్రజలు ఎక్కడా కనిపించలేదు. టీడీపీకి ఆయువు పట్టులా ఆ పార్టీ నాయకులు భావించే ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే చంద్రబాబుపై ప్రజల నుంచి కనీస స్పందన లేకపోవడం పార్టీ శ్రేణులను సైతం విస్మయానికి గురిచేసింది. ముందస్తు జాగ్రత్తగా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడలోని సిటీ కోర్టు కాంప్లెక్స్, ప్రభుత్వాస్పత్రి వద్ద పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకుని, కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. లోకేష్ యువగళం పాదయాత్రను విరమించుకొని, ఉండవల్లిలోని తన ఇంటికి చేరుకున్నారు. అరెస్ట్ ద్వారా ప్రజల్లో సానుభూతి వచ్చేలా నాటకానికి తెరలేపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సైతం విజయవాడ చేరుకొని చంద్రబాబును కలుస్తారనే ప్రచారం జరిగింది. మొత్తం మీద చంద్రబాబు అరెస్ట్‌ను రాజకీయంగా వాడుకొని, లబ్ధి పొందాలనే ప్రయత్నానికి ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో టీడీపీ బొక్కబోర్లా పడిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బాబు బండారం బయట పడింది



అధికారాన్ని అడ్డు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రూ.కోట్ల కొద్దీ ప్రజాధనాన్ని లూటీ చేశారు. అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిపోయి ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించడం సిగ్గుచేటు. ఇంతకాలం తాను నిప్పునని, నిజాయతీ పరుడినని బుకాయించిన చంద్రబాబు బండారం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంతో బయట పడింది. ఆయన ఇంకా ఎన్ని కుంభకోణాలకు పాల్పడిందీ తేలాలి.

– కె.రక్షణనిధి, తిరువూరు ఎమ్మెల్యే

స్టేలు తెచ్చుకునే సీజన్ పోయింది



చంద్రబాబునాయుడు స్టేలు తెచ్చుకొనే సీజన్ పోయింది. ఇక ఆయనను కాపాడే వారు లేరు. ఎన్టీ రామారావు ఆత్మ శాంతించిన రోజు నేడు. కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేయడం అక్రమం కాదు. అత్యంత ఆవశ్యం. రూ.371 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దోచుకు తిన్నట్లు తేలింది. ఇలా దోచుకుని తినడానికేనా మళ్లీ ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరేది?

– సామినేని ఉదయభాను, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే

బాబులా దిగజారిన వారు లేరు



చంద్రబాబు పాలన అందిన కాడికి దండుకోవడమే ధ్యేయంగా సాగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్ర ముఖ్యమంత్రీ ఇన్ని కోట్ల రూపాయలను షెల్ కంపెనీల పేరిట దోచుకోలేదు. పూర్తి విచారణ తరువాతే చంద్రబాబును అరెస్టు చేశారు. అడ్డంగా దొరికిన బాబుకు జనసేన, సీపీఐ, బీజేపీ నేతలు రాజకీయ కక్ష అంటూ ముసుగు వేసి అండగా ఉంటున్నారు. చంద్రబాబుకు మద్దతు ఇస్తే వారు కూడా అవినీతి పరులుగా ముద్రపడతారు.

– ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్

తగిన శిక్ష పడాలి



చంద్రబాబు పాపం ఇన్నాళ్లకు పండింది. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అక్రమ మార్గాన టీడీపీని హస్తగతం చేసుకుని ఆయన చేయని పాపం లేదు. తప్పులు చేస్తూ అన్ని వ్యవస్థలనూ నియంత్రిస్తూ అక్రమాలకు పాల్పడ్డ ఘనుడు చంద్రబాబు. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించి ఎన్నెన్నో మోసాలకు పాల్పడ్డారు. జనం నుంచి పుట్టిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అయితే వెన్నుపోటు నుంచి పుట్టిన నాయకుడు చంద్రబాబు. చంద్రబాబు పాపం పండి అరెస్టయ్యారు. తగిన శిక్ష పడాల్సిందే.

– తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి), కమ్మ కార్పొరేషన్ చైర్మన్

చంద్రబాబుకు శిక్ష ఖాయం



చంద్రబాబు అవినీతి బండారం ఆధారాలతో బయటపడింది. ఇక ఆయన తప్పించుకోలేరు. ఈ వ్యవహారంలో శిక్ష పడడం ఖాయం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన స్కామ్ గురించి కాకుండా టీడీపీ నాయకులు సొల్లు మాట్లాడుతున్నారు. దగ్గుబాటి పురందరేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కాక చంద్రబాబు వదినలా మాట్లాడుతున్నారు. ఆమె చంద్రబాబును అడ్డుపెట్టుకుని ఎంపీ అవ్వాలని చూస్తున్నారు. ఈ స్కాం గురించి 2018 లోనే కేంద్ర సంస్థ ప్రశ్నించింది. పురందరేశ్వరి కేంద్ర దర్యాప్తు సంస్థలను కూడా తప్పు పట్టగలరా?

– వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే

యువతను దగా చేశారు



రాష్ట్ర యువతను చంద్రబాబు దగా చేశారు. జాబు కావాలంటే బాబు రావాలనే నినాదంతో 2014 ఎన్నికల సమయంలో నిరుద్యోగులను ఆకట్టుకున్నారు. స్కిల్ కుంభకోణంలో ఆయన అరెస్టులో ఎటువంటి కక్షసాధింపు లేదు. తనకు చాలా అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు క్యాబినెట్ ఆమోదం లేకుండా నిధులు ఎలా డ్రా చేశారు? కేంద్ర దర్యాప్తు సంస్థలతో పాటు, సీఐడీ విచారించి నిధుల కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి అరెస్టు వ్యవహారాన్ని రాజకీయం చేయడం తగదు.

– కొలుసు పార్థసారథి, పెనమలూరు ఎమ్మెల్యే

చంద్రబాబు పాపం పండింది



ఇన్నాళ్లు తనపై ఉన్న అభియోగాలపై వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ స్టే తెచ్చుకున్న చంద్రబాబు పాపాలు పండి అరెస్ట్ అయ్యారు. స్కాములకు చంద్రబాబు కొత్త భాష్యం నేర్పించారు. షెల్ కంపెనీలను అడ్డంపెట్టుకుని ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ ధనం దోచేశారు. ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తికి శిక్ష తప్పదు. దీనిపై జీఎస్టీ ఇంటెలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబీ వంటి కేంద్ర సంస్థలు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమాలు జరిగాయని నిర్ధారణకు వచ్చాయి. ఈ కేసులో ఇద్దరు నిందితులను ఎప్పుడో దేశం దాటించారు. జైలుకు వెళ్లడం తప్పదని చంద్రబాబుకు ముందే తెలుసు. అందుకే రెండు రోజుల కిందటే సానుభూతి రాజకీయాలు మొదలు పెట్టారు.

– దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి

తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులు



సభలో మాట్లాడుతున్న అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

- ఏపీ అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

విజయవాడ కల్చరల్: తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులని, వారి సాహిత్య సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు అన్నారు. శ్రీదేవి కళానాట్య మండలి, గుమ్మడి జయరాజ్ కళాపీఠం, సాయి హృదయ నాట్య మండలి ఆధ్వర్యంలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్యహరిశ్చంద్ర జాతీయ పద్యగాన పోటీలను గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం విలాస్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం విజయబాబు మాట్లాడుతూ.. పద్యనాటకం తెలుగు వారి ఆత్మ అని, దానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో కవి జాషువా వంటి సాహితీమూర్తులు అరుదుగా కనిపిస్తారని, ఆయన జీవితంలో జరిగిన అనేక ఘటనలు మహాకవిగా తీర్చిదిద్దాయని వివరించారు. బలిజేపల్లి రచించిన హరిశ్చంద్ర నాటకం తెలుగు నాటకరంగంలో విశిష్ట స్థానం దక్కించుకుందని కొనియాడారు. డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి పద్యనాటక పోటీల నిర్వాహకుల కృషిని అభినందించారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ మాట్లాడుతూ.. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. కార్పొరేటర్ బాలి గోవింద్, రంపచోడవరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇట్టా విఠల్, రంగస్థల ప్రముఖులు అగురు త్రినాథ్ నాయుడు, గుమ్మడి జీవన్‌కుమార్, చింతలపూటి నాగేశ్వరరావు, మోత్రు ఆంథోని పాల్గొన్నారు. పద్యగాన పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 30కి పైగా జట్లు పాల్గొన్నాయి.

16న బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

మచిలీపట్నంటౌన్: ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన అండర్-14, అండర్-17 బాలబాలికల బాస్కెట్ బాల్ జిల్లా జట్లను ఎంపిక చేస్తామని స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి తోట అజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడులోని బీఏఎస్ సీబీఎస్ఈ స్కూల్ ఆవరణలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.. క్రీడాకారులను సకాలంలో హాజరయ్యేలా చూడాలని వ్యాయామ ఉపాధ్యాయులు కోరారు. మరిన్ని వివరాలకు 84998 14311 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

మేరిమాత పుణ్యక్షేత్రం.. శతాబ్ది వైభవం

- శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించిన బిషప్ రాజారావు
- మేరిమాత స్వరూపంతో భారీ ఊరేగింపు
- వేలాదిగా పాల్గొన్న ఏసుక్రీస్తు విశ్వాసులు



దివ్య బలిపూజ సమర్పిస్తున్న బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు తదితరులు

గుణదల (విజయవాడ తూర్పు): క్రైస్తవ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం శతాబ్ది ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు పుణ్యక్షేత్ర ప్రధానాలయం వద్ద లూర్థుమాత శతాబ్ది ఉత్సవాల జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. శతాబ్ది ఉత్సవాల పుణ్యక్షేత్ర చరిత్రతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కొండ దిగువన ఉన్న బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. అనంతరం భక్తులకు బిషప్ రాజారావు సందేశమిచ్చారు. గుణదల మాత నిష్కళంక మాతగా భక్తుల నీరాజనాలు అందుకుంటోందని పేర్కొన్నారు. లోక రక్షకుడైన క్రీస్తుకు తల్లిగా, పవిత్రమాతగా విరాజిల్లుతోందన్నారు. గుణదల పుణ్యక్షేత్రం ఈ శతాబ్ది ఉత్సవాలతో చరిత్రలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఈ పుణ్యక్షేత్రం నిలిచిందన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని స్థాపించి నాటి నుంచీ నేటి వరకూ అనేక మంది బిషప్‌లు, గురువులు ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు సత్ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ పసల థామస్, ఫాదర్ విజయకుమార్, ఫాదర్ కొలగాని మరియన్న, పలువురు గురువులు, మఠకన్యలు పాల్గొన్నారు.



మేరిమాత విగ్రహంతో భక్తుల ఊరేగింపు

పుణ్యక్షేత్ర చరిత్ర ఇదీ..

గుణదల కొండపై 1924వ సంవత్సరంలో ఫాదర్ అర్లాటి గురువు ప్రకృతి సిద్ధంగా ఉన్న ఓ గుహను గుర్తించారు. భక్తులను నిత్యం ఆశీర్వదించేలా మరియమాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. నాటి నుంచి ఏటా ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో ఉత్సవాలు జరిపేందుకు నిర్ణయించారు. ఆలయ కమిటీ నిర్ణయం మేరకు ఉత్సవాలకు ముందుగా గురువులు, మఠకన్యలు, భక్తులను ఆధ్యాత్మికంగా సిద్ధం చేసేందుకు నవదిన ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. అనతి కాలంలో కతోలిక పీఠాధిపతులు గుణదల పుణ్యక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కొండ మధ్య భాగంలో మరియమాత విగ్రహం వద్ద సమష్టి దివ్యబలి పూజలు నిర్వహించేందుకు బలిపీఠాన్ని ఏర్పాటు చేశారు. కొండ శిఖరాగ్రాన ఏసుక్రీస్తు శిలువను నిర్మించారు. కాల క్రమేణా గుణదల పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికుల సంఖ్య పెరిగింది. ఈ పుణ్యక్షేత్రానికి కులమతాలకు అతీతంగా భక్తులు నిత్యం వస్తుంటారు. ఏటా ఫిబ్రవరిలో జరిగే తిరునాళ్లకు లక్షల మంది భక్తులు తరలివచ్చి మరియమాతను దర్శించుకుని తరిస్తారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కంకిపాడు: ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొన్న ఘటన కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఘటనలో మహిళ మృతి చెందింది. ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం పెడన పట్టణంలోని 4వ వార్డుకు చెందిన షేక్ చాందిని (45) కిరాణా షాపు నిర్వహిస్తోంది. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై పెడన నుంచి విజయవాడ వెళ్తుండగా కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద వన్‌వేలోకి వెళ్లింది. ఎదురుగా కంకిపాడు నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్న వ్యాన్ తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. చాందిని కిందపడి గాయపడింది. స్థానికులు ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుమారుడు నాగూర్ షరీఫ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

మరో ఘటనలో..

కంకిపాడు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి మృతి చెందిన ఘటనపై స్థానిక పీఎస్‌లో శనివారం కేసు నమోదైంది. కుందేరు గ్రామానికి చెందిన మరీదు శ్రీనివాసరావు అతని పెద్ద కుమారుడు హేమచంద్ (4)ను తన ద్విచక్ర వాహనంపై ముందు భాగాన కూర్చోపెట్టుకుని ఈనెల 5వ తేదీన నెప్పల్లి సెంటర్‌కు వచ్చాడు. తిరిగి కుందేరు వెళ్తుండగా స్థానికంగా ఉన్న కోళ్లఫారాల వద్దకు చేరుకునేటప్పుడు ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. ఘటనలో ద్విచక్రవాహనంపై కూర్చున్న హేమచంద్ ఒక్కసారిగా ఎగిరి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం ..ఆనందాల పందిరి



రాయచోటి కళాశాల 1978-79 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పూర్వ విద్యార్థుల కలయిక సందడిగా సాగింది. పాఠశాల మిత్రులు గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. నగరంలోని ఏపీ టూరిజం బెరంపార్క్‌లో శనివారం రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1978-79 విద్యాసంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. సమ్మేళనంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డి పాల్గొని తనతో పదో తరగతి చదివిన క్లాస్‌మేట్స్‌ను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్కిరెడ్డి శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన అపూర్వ సమ్మేళనంలో అదే బ్యాచ్ లో చదివిన ధనుంజయరెడ్డితో పాటు 48 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ధనుంజయరెడ్డితో కలిసి చదవడం మాకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనలో ముఖ్య హోదాలో చేస్తున్న ధనుంజయ రెడ్డితో రాయచోటి గ్రామానికి, తమకు గర్వంగా ఉందన్నారు. రాయచోటి నుంచి వచ్చిన మిత్రులు ధనుంజయరెడ్డి, శ్రీధర్‌రెడ్డితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ధనుంజయరెడ్డి మాట్లాడుతూ తనను బ్యాచ్‌మేట్‌గా మాత్రమే చూడాలని కోరారు. తనను గౌరవిస్తూ మాట్లాడి మీ నుంచి దూరం చేయవద్దని కోరారు. తన కోసం రాయచోటి నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వచ్చి ప్రేమాభిమానాలు చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. గ్రామానికి, తన క్లాస్‌మేట్స్ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు. మిత్రుడు శ్రీధర్‌రెడ్డిని అభినందించారు.

దుర్గమ్మ సన్నిధిలో నారా భువనేశ్వరి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఇతర కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భువనేశ్వరి, రామకృష్ణలకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

క్లుప్తంగా

తెలుగు భాష విశిష్టతను తెలుసుకోవాలి

గుణదల (విజయవాడ తూర్పు): ప్రతి ఒక్కరూ తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకోవాలని ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ అన్నారు. కళాశాల ఆవరణలో రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది మహోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారత దేశాన్ని పరిపాలించిన శ్రీకృష్ణ దేవరాయలు సైతం దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ కీర్తించారని గుర్తు చేశారు. పాశ్చాత్య పోకడల కారణంగా తెలుగు భాష పై ఆదరణ తగ్గుతోందన్నారు. తెలుగు భాష విశిష్టతను తెలుసుకుని దశ దిశలా వ్యాపింప చేయాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి కోలా శేఖర్ , అధ్యాపకులు శ్రీకుమార్, సహాయభాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి



లబ్బీపేట(విజయవాడతూర్పు): రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జెఎన్ శంకర్‌గుప్తా అన్నారు. టిక్కిల్‌రోడ్డులోని అనంత్ డైమండ్స్ అధినేత జాస్తి వెంకట భానుప్రకాష్ జన్మదినం సందర్భంగా శనివారం షోరూమ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో అనంత్ డైమండ్స్ షోరూమ్ సిబ్బంది, మిత్రులు 35 మంది రక్తదానం చేశారు. లయన్స్ ప్రతినిధులు, షోరూమ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





వైభవంగా గుణదల శతాబ్ది ఉత్సవాలు





గుణదల మేరీమాత పుణ్యక్షేత్ర శతాబ్ది ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు, పుణ్య క్షేత్ర రెక్టార్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు ప్రధానాలయం వద్ద లూర్దుమాత శత జయంతి ఉత్సవాల జెండాను ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించారు.

సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

800 మందికి వైద్య పరీక్షలు

ఆటోనగర్(విజయవాడతూర్పు): మెస్సీయ ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా క్యాంపునకు విశేష స్పందన లభించింది. విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గైనకాలజీ, పల్మనాలజీ, ఆర్థోపెడిక్, దంత, గ్యాస్ట్రో, కార్డియాలజీ, ఈఎన్‌టీతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. 800 మంది వైద్య శిబిరంలో పాల్గొన్నారు. సుమారు రూ.1.50 లక్షల విలువైన మందులను పంపిణీ చేసినట్టు పాస్టర్ సజ్జా రత్నకుమార్ తెలిపారు.

వోల్వో ఎలక్ట్రికల్ కారు విడుదల



రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం నిడమానూరులోని కార్ల తయారీ సంస్థ వోల్వో కంపెనీకు చెందిన సి 40 ఎలక్ట్రిక్ కారు శనివారం రాత్రి నగర మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూమ్ జీఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో సరికొత్త ఫ్యూచర్లతో వినియోగదారులకు తగ్గట్టుగా ఈ కారును రూపొందించినట్లు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ కారును ఒక్క సారి చార్జ్ చేస్తే 530 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుందని తెలిపారు. తక్కువ సమయంలో ఈ కారుకు దేశ వ్యాప్తంగా మంచి పేరు వచ్చిందన్నారు. అతి తక్కువ సమయంలోనే కారును చార్జ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈఈసీ 40 ఈవీ కారు ధర సుమారు రూ.61లక్షల వరకు ఉంటుందని తెలిపారు. పర్యవరణాన్ని పర్యరక్షిస్తూ ఈ కారును వినియోగించడానికి ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

గర్భిణుల సేవలపై ప్రత్యేక దృష్టి

డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతల సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, వారికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గూడవల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న కుటుంబ డాక్టర్ కార్యక్రమాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన వారికి అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు ఇచ్చేందుకు మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. అనంతరం ఆ ప్రాంతంలో నిర్వహిస్తున్న డ్రైడే ఫ్రైడే, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, అంగన్‌వాడీ సేవలు, ఆశ యాప్ లాగిన్ పర్యవేక్షణ వంటి అంశాలను తనిఖీ చేశారు. నగరంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో రూరల్ వైద్యాధికారులకు జగనన్న ఆరోగ్య సురక్ష శిక్షణ నిర్వహించారు. డీపీఎంఓ డాక్టర్ నవీన్, కుటుంబ డాక్టర్ నోడల్ అధికారి డాక్టర్ మోతీ బాబు, డాక్టర్ వాసంతి తదితరులు పాల్గొన్నారు.



గూడవల్లిలో కుటుంబ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని

దోమల లార్వా నిర్మూలనకు చర్యలు

పటమట(విజయవాడతూర్పు): నగర పరిశుభ్రతలో భాగంగా పరిసరాల శుభ్రతతో పాటు నగరంలోని పాత బావులను మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా జరిగేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని బయాలజిస్ట్ సూర్య నాయక్ అన్నారు. వన్ టౌన్, సత్యనారాయణపురం ఏరియాలో శనివారం ఆయన పర్యటించారు. పాత బావులను గుర్తించి వాటిలో దోమల లార్వా వృద్ధి చెందకుండా మందులు కొట్టి బావులను పైన వస్త్రాలతో కప్పాలని సిబ్బందికి సూచనలు చేశారు. నగరంలో దోమల నివారణకై ప్రతి రోజు హ్యాండ్, లితో ఫాగింగ్ యంత్రాల ద్వారా ఫాగింగ్ నిర్వహిస్తూ, నీరు నిల్వున్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని తెలిపారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పూల తొట్లు, పనికిరాని సామగ్రిలో దోమల ఆవాసాలుగా తయారవుతాయని చెప్పారు. అటువంటి ప్రదేశాలు శుభ్ర పరచుకొని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. మలేరియా ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



బావిలో నిల్వ నీటిని పరిశీలిస్తున్న దృశ్యం

చంద్రబాబు అరెస్ట్ సబబే

- తప్పుచేస్తే చట్టం పరిధిలో ఎవరైనా ఒకటే
- 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేస్తే.. అవినీతికి పాల్పడినా అరెస్ట్ చేయరా ?
- అరెస్ట్‌ను పట్టించుకోని ప్రజలు, సామాన్య కార్యకర్తలు
- అన్ని ఆధారాలతోనే అరెస్ట్ చేశారని నిపుణుల వెల్లడి
- దీనిలో రాజకీయ కక్ష సాధింపు ఏముంది అంటున్న సామాన్యులు
- పలువురి అభిప్రాయాలతో ప్రత్యేక కథనం

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేయడం సబబేనని ప్రజలు భావిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడితే అరెస్ట్ చేయరా అని సామాన్యులు సైతం ప్రశ్నిస్తున్నారు. దీంతో చంద్రబాబును నంద్యాలలో ఉదయం అరెస్ట్ చేసినా, సాయంత్రం వరకూ విజయవాడలో ప్రశాంత వాతావరణం నెలకొంది. ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. వ్యాపారాలు ఎప్పటిలాగానే కొనసాగాయి. షోరూమ్‌లు వినియోగదారులతో కిటకిటలాడాయి. బస్సులు యథాతథంగా తిరిగాయి. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని సీఐడీ అధికారులు ఆధారాలతో సహా చెబుతుంటే, అరెస్ట్ చేయరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవినీతి కేసులో అరెస్ట్ చేస్తే రాజకీయ కక్ష సాధింపు అనడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకూ అనేక కేసుల్లో స్టేలపై తప్పుకున్న చంద్రబాబు పాపం పండిందని, అందుకే అరెస్ట్ అయ్యాడని ప్రజలు అంటున్నారు.

సాక్ష్యాలతో సహా దొరికాడు



సాక్ష్యాలతో సహా బాబు దొరికిపోయాడు. చంద్రబాబు సూచనలతోనే నిధులు విడుదల చేశామని అప్పటి అధికారులు స్పష్టంగా చెబుతున్నందు వల్లనే సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా ఆధారాలతోనే అరెస్ట్ చేశారు. కక్ష సాధింపు అంటూ టీడీపీ నాయకులు చేస్తున్న విమర్శల్లో ఏమాత్రం వాస్తవం లేదు. తప్పు ఎవ్వరూ చేసినా శిక్ష పడాల్సిందే.

–వియ్యపు అమర్‌నాథ్, 6వ డివిజన్ కార్పొరేటర్

చంద్రబాబు పతనం ప్రారంభం



చట్టం దృష్టిలో అందరూ సమానమే. ఎంతటి వారు తప్పు చేసినా శిక్ష అనుభవించాల్సిందే. చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయన పతనం ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజుగా మిగిలిపోనుంది. అవినీతికి పాల్పడ్డాడనే పక్కా సమాచారంతోనే సీఐడీ పోలీసులు బాబును అరెస్ట్ చేశారు. ఎక్కడా రాజకీయ కోణం లేదు. అవినీతి చేసిన ఎంతటి వారైనా శిక్ష తప్పించుకోలేరు.

అడపా శేషు, కాపు కార్పొరేషన్ చైర్మన్

లోకేష్‌కు జైలు తప్పదు



అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబుకు తగిన శాస్తి జరిగింది. ఆయన బాటలోనే నడుస్తున్న నారా లోకేష్ సైతం జైలుపాలు కాక తప్పదు. చంద్రబాబు అరెస్టులో ఎటువంటి రాజకీయ కోణం లేదు. నలభై సంవత్సరాల అపార రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు అరెస్ట్ కావడం ఆయన నీచ రాజకీయాలకు తార్కాణం.

భీమిశెట్టి ప్రవల్లిక – 3వ డివిజన్ కార్పొరేటర్

చట్టానికి అందరూ సమానమే.



చంద్రబాబు చేసిన అక్రమార్జనపై పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు. తమకేదో అన్యాయం జరుగుతుందంటూ టీడీపీ నాయకులు హడావుడి చేయటం విడ్డూరంగా ఉంది. టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఎన్ని స్కాంలు చేశారో అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఇక పై టీడీపీ భూస్థాపితం కాక తప్పదు.

గల్లా రవికుమార్, 4వ డివిజన్ అధ్యక్షుడు

పాపం పండింది



ఎన్నో అక్రమాలకు పాల్పడి, స్టేలపై బయట తిరుగుతూ నేను నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు పాపం పండింది. నైపుణ్య శిక్షణ అంటూ రూ.వందల కోట్లు దోపిడీ చేసి, అడ్డంగా దొరికిపోయాడు. సీఐడీ పూర్తి విచారణ చేసి, అన్ని ఆధారాలతో అరెస్ట్ చేస్తే రాజకీయ కక్ష సాధింపు అనడం సిగ్గుచేటు. అవినీతికి పాల్పడిన వాడిని అరెస్ట్ చేస్తే తప్పేముంది.

డాక్టర్ మెహబూబ్ షేక్, జోనల్ ఇన్‌చార్జి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం

ఆధారాలతోనే అరెస్ట్



చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతనే అరెస్ట్ చేశారు. ఇందులో రాజకీయ కక్ష సాధింపు ఏమీ లేదు. ఈ కేసు విషయంలో టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తుంది. చట్టం పరిధిలో ఎవరైనా ఒక్కటే. తప్పు చేసినప్పుడు ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటారు. రూ.వందల కోట్లు నిధులు మళ్లిస్తే అరెస్ట్ చేయరా మరి.

ఎండీ రెహానా నాహీద్, 19వ డివిజన్ కార్పొరేటర్

ప్రజాస్వామికంగానే అరెస్టు



అవినీతికి అడ్రస్‌గా ఉండే చంద్రబాబు అరెస్ట్ పూర్తి ప్రజాస్వామికంగా సాగింది. అరెస్ట్‌కు ముందు సీఐడీ పోలీసులు నోటీసు ఇచ్చి మరీ అరెస్ట్ చేశారు. దీన్ని చంద్రబాబు భజన బ్యాచ్ వక్రీకరించి ప్రచారం చేస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో పకడ్బందీగా విచారణ చేశాకే పక్కా ఆధారాలతో చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఇది 100 శాతం టీడీపీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కాం.

బెల్లందుర్గ, డెప్యూటీ మేయర్

అడ్డదారుల్లో నొక్కేశాడు



40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను.. నేను నిప్పు, నిజాయితీపరుడని ప్రగల్భాలు పలికే చంద్రబాబు తన నిజాయితీని కోర్టులో నిరూపించుకోవాలి. యువతకు నైపుణ్య శిక్షణ పేరుతో షెల్ కంపెనీల ద్వారా నకిలీ ఇన్వాయిస్‌లతో రూ.370 కోట్లు ప్రజల సొమ్మును అడ్డదారుల్లో నొక్కేశాడు. ఇలాంటి వారిని అరెస్ట్ చేయకుండా సన్మానం చేస్తారా..? అరెస్ట్ నేపథ్యాన్ని టీడీపీ, ఎల్లో మీడియా వక్రీకరిస్తుంది.

బొప్పన భవకుమార్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు

పూర్తి ఆధారాలతోనే అరెస్టు



సీఐడీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన తర్వాతే చంద్రబాబును అరెస్ట్ చేశారు. ప్రజల సొమ్మును షెల్ కంపెనీల ద్వారా ఆరగించేటప్పుడు గుర్తుకు రాని ప్రజలు అరెస్ట్ సమయంలో ప్రజలే తనకు అండగా ఉండాలని మాట్లాడటం విడ్డూరంగా ఉంది. నిరుద్యోగ యువతను మోసం చేసినందుకు చంద్రబాబును అరెస్ట్ చేస్తే టీడీపీ నాయకులు నానా యాగీ చేస్తున్నారు. పూర్తి ఆధారాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారు.

రాయన భాగ్యలక్ష్మి, మేయర్ విజయవాడ నగరపాలక సంస్థ

అక్రమాలపై విచారణ చేపట్టాలి



చంద్రబాబును అరెస్ట్ చేయడం సబబే. అక్రమాలపై పూర్తి విచారణ చేసిన తర్వాతే సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. దీన్ని రాజకీయ కక్ష సాధింపు అనడం దుర్మార్గం. చంద్రబాబు అమరావతి పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డాడు. వాటన్నిటిపై విచారణ జరపాలి. దళితులు, బలహీనవర్గాలను చిన్నచూపు చూస్తూ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ సామాజిక వర్గం వారికే అన్నీ కట్టబెట్టారు. ఆయన దుర్మార్గాలకు అరెస్ట్‌తో తగిన శాస్తి జరిగింది.

మెరకనపల్లి మాధురి, 7వ డివిజన్ కార్పొరేటర్

అరెస్ట్ చేయడం న్యాయమే



చంద్రబాబును అరెస్ట్ చేయడం న్యాయమే. అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా దోపిడీ చేసి, అరెస్ట్ చేయడంతో ప్రజలెవరూ స్పందించలేదు. ఆయన చేసిన అక్రమాలను సాక్ష్యాలతో సహా సీఐడీ వివరించడంతో ప్రజలకు అర్థమైంది. దీంతో అరెస్ట్‌ను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. టీడీపీవి అన్నీ అసత్య ప్రచారాలే.

సయ్యద్ అలీం, కో ఆప్షన్ సభ్యుడు,

బాబు ప్రజల మద్దతు కోల్పోయాడు



చంద్రబాబు ప్రజల మద్దతు కోల్పోయాడు. ఆయన మాటలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. అవినీతికి పాల్పడి అరెస్ట్ అవడంతో ఎవరూ పట్టించుకోలేదు. అవినీతికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయక ఏమి చేస్తారని ప్రజలు భావిస్తున్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. చంద్రబాబుపై ఉన్న మరిన్ని ఆరోపణలపై విచారణ జరపాలి.

చింతగుంట విజయ్ ఆనంద్‌కుమార్, ఎస్సీ నేత , ఫకీరుగూడెం

చట్టం నుంచి తప్పించుకోలేరు



స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో సీఐడీ రెండేళ్లుగా దర్యాప్తు చేస్తుంది. నాలుగు నెలల కాలంలో నాలుగు సార్లు నోటీసులిచ్చారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసే చంద్రబాబు నాయుడు సీఐడీ నోటీసులకు సరిగ్గా స్పందించకుండా వారిపైనే ఎదురు విచారణ చేసినంతగా వ్యవహరించారు. నాటి పాపాలకు నేడు చంద్రబాబు పరిహారం చెల్లిస్తున్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ కలిగిన వ్యక్తంటూ ప్రచారం చేస్తే అరెస్ట్ నేపథ్యాన్ని వక్రీకరించటం హేయం.

బండి పుణ్యశీల, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్

టీడీపీ నాయకులకు ఓటమి భయం

గుణదల (విజయవాడ తూర్పు): ఎన్నికలు దగ్గర పడుతున్న ప్రస్తుత తరుణంలో టీడీపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని వైఎస్సార్ సీపీ నగర ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ అన్నారు. గుణదలలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజకీయ నీచుడిగా పేరు తెచ్చుకున్న టీడీపీ నాయకుడు పట్టాభికి మతి భ్రమించిందని ధ్వజమెత్తారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్న వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌ను విమర్శించడం హేయమన్నారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్ కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న పట్టాభి తమ నాయకుడు అవినాష్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అవినాష్ గెలవటం కల అంటూ పట్టాభి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. వయసులో చిన్నవాడైనా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నిత్యం ప్రజల్లో ఉంటున్న అవినాష్ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలవటం ఖాయమని స్పష్టం చేశారు. కో ఆప్షన్ సభ్యుడు ముసునూరి సుబ్బారావు మాట్లాడుతూ టీడీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. సమావేశంలో 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, మాజీ డెప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

180 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): పొట్టి శ్రీ రాములు నగర పాలక సంస్థ పాఠశాల ఆవరణంలో జేసీఐ విజయవాడ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ (జేసీఐ) ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు జరుగుతున్న జేసీఐ వీక్ జైత్రాలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ముఖ్య అతిథులుగా 20వ డివిజన్ కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, 21, 22 డివిజన్ల కార్పొరేటర్లు పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకులను అభినందించారు. దంత, కంటి, ఫిజియోథెరఫీ,, క్యాన్సర్ స్క్రీనింగ్, షుగర్ వ్యాధి, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. సుమారు 180 మంది రోగులు శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జేసీఐ విజయవాడ ఇంపాక్ట్ ప్రెసిడెంట్ బి.స్వాతి, జేసీఐ వీక్ కో ఆర్డినేటర్ కె.గణేష్‌బాబు, ప్రోగ్రాం డైరెక్టర్ జె.శివ, ఈవెంట్ స్పాన్సర్లు దీప్తి, రంగా, సంస్థ సభ్యులు ఇఫ్రాన్, సాంబశివరావు, డాక్టర్ ప్రవీణ్ కలపాల, డాక్టర్ భార్గవి, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్లు అడపా శేషు, పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 10-9-2023

వైరల్




గ్రీన్ సిగ్నల్

పట్టణాల్లోని చిన్న అపార్ట్‌మెంట్‌వాసుల నోటి నుంచి తరచుగా వినిపించే మాట 'మొక్కలు అంటే మాకు చాలా ఇష్టం. కాని స్థలం ఎక్కడిది?'

'స్థలం పెద్దగా అక్కర్లేదు. పెంచాలనే సంకల్పం ఉంటే చాలు' అంటుంది బిహార్‌కు చెందిన కమల్‌సింగ్.

ఉద్యోగ నిమిత్తం బెంగళూరులో ఉంటున్న కమల్‌సింగ్ తన చిన్న అపార్ట్‌మెంట్ బాల్కనీలో రకరకాల మొక్కలు పెంచుతుంది.

'వంటగది వ్యర్థాలతో కంపోస్ట్‌ను ఎలా తయారు చేయాలి?' అనే విషయం నుంచి ఏ మొక్కలను ఎలా పెంచాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వరకు... ఎన్నో విషయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తోంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీ 'అర్బన్ హోమ్ వైబ్స్'కు ఎంతోమంది ఫాలోవర్స్ ఉన్నారు.

'స్టార్ట్ వేర్ యూ ఆర్ విత్ వాటెవర్ యూ హ్యావ్' అంటున్న కమల్‌సింగ్ స్ఫూర్తితో ఎంతో మంది పట్టణ వాసులు తమ బాల్కనీలో మొక్కల పెంపకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి 'మేము సైతం' అంటున్నారు.



మలాలాతో మహ్నూర్

బహుముఖ ప్రజ్ఞాశాలి

పదహారు సంవత్సరాల బ్రిటీష్-పాకిస్థానీ మహ్నూర్ ఛీమ లండన్‌లోని జనరల్ సర్టిఫికేట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జీసీఎస్ఈ) లెవెల్‌లో 34 సబ్జెక్‌లలో టాప్ గ్రేడ్ సాధించి రికార్డ్ సృష్టించింది. గణిత శాస్త్రం, ఖగోళశాస్త్రంలాంటి శాస్త్రాలు, ఫ్రెంచ్, లాటిన్... మొదలైన భాషలలో అద్భుతమైన ప్రతిభ చూపుతుంది మహ్నూర్. ఆమె ఎంచుకున్న 34 సబ్జెక్ట్‌లలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, లిటరేచర్, ఫిల్మ్ స్టూడియోస్, సైకాలజీ... మొదలైన సబ్జెక్ట్‌లు ఉన్నాయి.

'ఇది మహ్నూర్‌కు మాత్రమే పరిమితమైన విజయం కాదు. ఈతరంలో ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే విజయం' అని ట్వీట్ చేశారు పాక్ మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్.

'వైద్యురాలిగా పదిమందికి సేవ చేయాలి' అనేది తన జీవిత ఆశయంగా చెబుతుంది మహ్నూర్.

ఇదిగో సారూ... నా మేక టికెటు



గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జంతువులను కుటుంబసభ్యులుగా చూసుకుంటారు. పేర్లు పెట్టి ప్రేమగా పిలుచుకుంటారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఒక మహిళ మేకను పెంచుకుంటుంది. ఒకరోజు ఆమె వేరే ఊరికి పోవాల్సి వచ్చింది. మేకను ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టడం ఇష్టం లేక తనతో పాటు తీసుకెళ్లింది. విశేషం ఏమిటంటే మేకకు కూడా ట్రైన్ టికెట్ తీసుకుంది. ఐఏఎస్ అధికారి అవినాష్ శరణ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ వైరల్ అయింది.

'తన మేకకు కూడా టికెట్ తీసుకున్న విషయాన్ని టీటీయితో ఎంత గర్వంగా చెబుతుందో చూడండి' అని రాశారు అవినాష్.

ఇక వీడియో క్లిప్ విషయానికి వస్తే... టికెట్ చూపించమని ఆమెను టీటీయి అడుగుతాడు. 'ఇదిగో' అంటూ చూపిస్తుంది.

'నీ సంగతి సరే, మరి మేకకు టికెట్ తీసుకున్నావా?' అని సరదాగా అడుగుతాడు టీటీయి.

'అమ్మో...తీసుకోకుండా ఎలా ఉంటాను. ఇదిగో టిక్కెట్టు' అని చూపిస్తుంది.

'నేను తరచుగా రైల్లో ప్రయాణిస్తుంటాను. టికెట్ లేకుండా ట్రైన్‌లో ప్రయాణించి టీటీయికి దొరికి పోయేవారిని చాలామందిని చూస్తుంటాను. వారిని గుర్తు తెచ్చుకున్నప్పుడు ఈమె చాలా గొప్పగా అనిపిస్తుంది' అని ఒక యూజర్ స్పందించాడు.

కాలం కలిసి వస్తే డంప్‌యార్డ్ కూడా నందనవనం అవుతుంది!



కాలం కలిసే వస్తే... కంపు కొట్టే డంపు యార్డ్ కూడా కనుల విందు చేసే పార్క్ అవుతుంది. రాజస్థాన్‌లోని రాజ్‌గఢ్‌లో ఒక డంప్ యార్డ్ ఉండేది. దుర్వాసన వల్ల ఆ చుట్టుపక్కల నుంచి నడిచి వెళ్లాలంటే జనాలు జడుసుకునేవారు. అలాంటి చోటుకు ఇప్పుడు జనాలు వెదుక్కుంటు వస్తున్నారు. దీనికి కారణం ఈ డంప్‌యార్డ్‌ను మున్సిపాలిటీ సిబ్బంది అందమైన పార్క్‌గా తయారుచేయడమే.

వాటర్ ఫౌంటెన్‌లు, పచ్చటి గడ్డితో ఈ పార్క్ కనువిందు చేస్తోంది.

ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ సవిత దావియా ఈ క్లిప్‌ను ట్విట్టర్‌లో షేర్ చేశారు.

'ఎన్నో పట్టణాలలో ఎన్నో డంప్‌యార్డ్‌లు భయపెడుతున్నాయి. అవి కూడా ఇలాగే నందనవనంలా మారితే ఎంత బాగుంటుంది' అంటూ ఒక ఎక్స్ యూజర్ స్పందించాడు.

కథక్ నుంచి తీన్మార్ వరకు

బెల్జియన్ కంటెంట్ క్రియేటర్ ఈడీ పీపుల్ వివిధ ప్రాంతాలలో లోకల్స్‌తో కలిసి చేసే డ్యాన్స్ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా ఫేమ్ అయ్యాయి. ఏదైనా ప్రాంతానికి వెళ్లిన పీపుల్ స్థానికులను 'మీకు ఇష్టమైన డ్యాన్స్ ఏమిటి?' అని అడగడమే కాదు 'నాకు నేర్పించగలరా?' అని రిక్వెస్ట్ చేసి ఓపిగ్గా నేర్చుకుంటాడు.

అలా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలకు చెందిన డ్యాన్స్‌లను నేర్చుకుంటూ, స్థానికులతో పోటీ పడి డ్యాన్స్ చేస్తుంటాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.

తాజాగా మన దేశానికి సంబంధించి వివిధ ప్రాంతాలకు చెందిన డ్యాన్స్‌లు చేసి 'వారేవా' అనిపించుకున్నాడు.

'మీ డ్యాన్స్ చూస్తుంటే భారతీయ పౌరసత్వం ఇవ్వాలనిపిస్తుంది'

'మా దేశంలోని కొన్ని అద్భుతమై డ్యాన్స్‌లను మిస్ అయ్యారు. వాటిని కూడా చేస్తే బాగుంటుంది' అంటూ వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఈడీ పీపుల్ షేర్ చేసిన డ్యాన్స్ వీడియోలపై నెటిజనులు స్పందించారు.





అటు చూస్తే జవాన్ ఇటు చూస్తే ఆఫీస్...

అటు చూస్తే బాదం హల్వా ఇటు చూస్తే సేమ్యా ఇడ్లీ... అని శ్రీశ్రీ అన్నట్టుగా ఆ బెంగుళూరు ఐ.టి ఉద్యోగికి కూడా సంకటం వచ్చింది. ఒకవైపు జవాన్ రిలీజ్. మరోవైపు సాఫ్ట్‌వేర్ డ్యూటీ. చివరకు అతను రెండూ చేశాడు. వైరల్ అయ్యాడు.

బెంగళూరులోనే ఇటువంటివి జరుగుతుంటాయి. మొన్నా మధ్య ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ర్యాపిడో బైక్ వెనుక కూచుని ఆఫీస్‌కు వెళుతూ ట్రాఫిక్‌లో చిక్కుకుపోతే బైక్ మీదే ల్యాప్‌టాప్ తెరిచి లాగిన్ అయ్యి డ్యూటీ మొదలెట్టేశాడు. భారీ ట్రాఫిక్ వల్ల క్యాబుల్లో ఎక్కగానే ల్యాప్‌టాప్‌లు తెరిచే వాళ్లూ అక్కడ ఎక్కువే. ఇప్పుడు ఒక ఉద్యోగి ఏకంగా సినిమా హాల్లోనే ల్యాప్‌టాప్ తెరిచాడు. ఏం చేస్తాడు మరి? షారూక్ ఖాన్ ఫ్యాన్. ఫస్ట్ డే ఫస్ట్ షో. సరిగ్గా ఆ టైమ్‌కే లాగిన్ అవ్వాలి. అందుకని థియేటర్‌లో ల్యాప్‌టాప్‌లో వేళ్లు టిక్కుటక్కుమంటుంటే కళ్లు సినిమాకు అంకితం అయ్యాయి. వెనుక కూచున్న ఒక వ్యక్తి ఇది ఫొటో తీసి ఇన్‌స్టాలో పెడితే లక్షల కొద్దీ వ్యూస్ వచ్చాయి. 'బెంగళూరులో ఇక పని చేయకుండా వదిలేసిన చోటు ఏదీ లేదు' అని కామెంట్లు చేస్తూ ఏడవలేక నవ్వుతున్నారు.



హెల్త్



చాలారకాల వైరల్ జ్వరాల్లాగే డెంగీ కూడా తనంతట తానే తగ్గిపోయే (సెల్ఫ్ లిమిటింగ్) వ్యాధి. అయితే కొంత మందిలో మాత్రం ప్లేట్‌లెట్లు ప్రమాద స్థాయి కంటే కిందికి పడిపోతాయి. అది మినహా చాలావరకు డెంగీ నుంచి దాదాపుగా అందరూ కోలుకుంటారు. పైగా ఇది వైరల్ జ్వరం కావడంతో కేవలం లక్షణాలకు మాత్రమే చికిత్స చేస్తూ... ప్లేట్‌లెట్ కౌంట్‌ను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. ఇటీవల పెద్దసంఖ్యలో ఈ కేసులు వస్తున్న నేపథ్యంలో డెంగీపై అవగాహన కోసం ఈ కథనం.

డెంగీ నివారణ ఇలా...!



డెంగీలో రకాలు

డెంగీ రకాలను ఈ కింది విధంగా పేర్కొనవచ్చు. అవి... ఏ హెచ్చరికలూ లేకుండా వచ్చే డెంగీ (**డెంగీ విదవుట్ వార్నింగ్ సైన్స్**) ; కొన్ని హెచ్చరికలతో వచ్చే డెంగీ (**డెంగీ విత్ వార్నింగ్ సైన్స్**) ; తీవ్రమైన డెంగీ (**సివియర్ డెంగీ**)

లక్షణాలు

హెచ్చరికలు లేకుండా అకస్మాత్తుగా వచ్చే డెంగీ : డెంగీ ఎండెమిక్ ప్రాంతాల్లో... అంటే డెంగీ ఎక్కువగా వస్తున్న ప్రాంతంలో ఇది కనిపిస్తుంటుంది. వీళ్లలో జ్వరం, వికారం/వాంతులు, ఒళ్లు నొప్పులు, ఒంటి మీద ర్యాష్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

కొన్ని హెచ్చరికలతో కనిపించే డెంగీ : పైన చెప్పిన లక్షణాలతో పాటు పొట్ట నొప్పి, ఊపిరితిత్తుల చుట్టూ ఉండే ప్లూరా అనే పొరలో లేదా పొట్టలో నీరు చేరడం. కొందరిలో పొట్ట లోపలి పొరల్లో రక్తస్రావం అవుతుండటం, బాధితులు అస్థిమితంగా ఉండటం, రక్తపరీక్ష చేయించినప్పుడు ఎర్ర రక్త కణాలకూ, మొత్తం రక్తం పరిమాణానికి ఉన్న నిష్పత్తి కౌంట్ పెరగడంతో పాటు ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోతుంది.

తీవ్రమైన డెంగీ (సివియర్ డెంగీ) కేసుల్లో : అంతర్గత అవయవాల్లో రక్తస్రావం కారణంగా బాధితుడు తీవ్రమైన షాక్‌కు గురవుతాడు. ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాసప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. తీవ్ర రక్తస్రావంతో బాధితుడు స్పృహకోల్పోవచ్చు లేదా పాక్షిక స్పృహలో ఉండవచ్చు. మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో కీలకమైన అవయవాలు పనిచేయకుండా పోవచ్చు.

నిర్ధారణ పరీక్షలు :

● సీబీపీ ప్రతి 24 గంటలకు ఒకసారి చేయాలి. ● నిర్ధారణ కోసం డెంగీ ఎన్ఎస్1 యాంటీజెన్ పరీక్ష అవసరం కావచ్చు.

● డెంగీ ఐజీఎమ్ అనే పరీక్ష కూడా చేయాలి. కొన్ని అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ రిపోర్టులు వచ్చేందుకు పట్టే సమయం కూడా ఎక్కువే కాబట్టి డాక్టర్లు అవి వచ్చే వరకు ఆగకుండా... లక్షణాలను బట్టి చికిత్స అందించడం ప్రారంభిస్తారు.

● పై పరీక్షలతో పాటు ఇప్పుడు ఐపీఎఫ్ (ఇమ్మెచ్యూర్ ప్లేట్‌లెట్ ఫ్రాక్షన్) అనే అత్యాధునిక పరీక్ష అందుబాటులో ఉంది. ఇది ప్లేట్‌లెట్లను ఎప్పుడు, ఎంత పరిమాణంలో ఎక్కించాలో తెలుసుకోవడంతో పాటు మరెన్నో అంశాలు తెలుసుకోడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

టీకా ఉందిగానీ...

ప్రస్తుతం డెంగీకి టీకా (వ్యాక్సిన్) అందుబాటులో ఉన్నప్పటికీ ఇది అందరూ తీసుకునే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. గతంలో ఓసారి డెంగీకి గురైన వారికి మాత్రమే టీకా ఇవ్వాలి. ఎందుకంటే రెండోసారి వచ్చే డెంగీ రావడం రావడమే చాలా ప్రమాదకరంగా ఉండి ప్రాణాపాయమూ కల్పించవచ్చు. కాబట్టి ఆ పరిస్థితిని నివారించేందుకు ఒకసారి డెంగీ వచ్చినవారికి మాత్రమే టీకా ఇస్తారు.



డా॥ రవీంద్ర కుమార్
కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

డెంగీలో మరింత ప్రమాదకరమైన కొన్ని లక్షణాలివి...

● ప్లేట్ లెట్స్ తక్కువ కావడంతో అంతర్గత అవయవాలలోకి రక్తస్రావం అయ్యే ప్రమాదంతో పాటు ఒంట్లోకి నీరు చేరడం, సివియర్ డీహైడ్రేషన్‌కు గురికావడం జరగవచ్చు. ● కొందరిలో హీమోగ్లోబిన్ కాన్సంట్రేషన్ పెరుగుతుంది. హెమటోక్రిట్ పెరుగుతుంది. దీనివల్ల రక్తం గడ్డకట్టదు. రక్తపోటు పడిపోతుంది. లివర్ ఎన్‌లార్జ్ అయి, అది దెబ్బతినే ప్రమాదముంటుంది. గుండెస్పందనలు నిమిషానికి 60 కంటే తక్కువకు కూడా పడిపోవచ్చు. ఇలా గుండె స్పందనలు తగ్గినప్పుడు బాధితుల్ని ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచాల్సి వస్తుంది. బ్లీడింగ్, ఫిట్స్ వల్ల మెదడు దెబ్బతినే ప్రమాదమూ ఏర్పడవచ్చు. వ్యాధినిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పూర్తిగా దెబ్బతినడానికి అవకాశముంది.

నివారణ ఇలా...

అన్ని వ్యాధుల్లోలాగే డెంగీలోనూ చికిత్స కంటే నివారణ ఎంతో మేలు. డెంగీని కలిగించే టైగర్ దోమ పగటిపూటే కుడుతుంది. దీని సంతానోత్పత్తి మంచి నీటిలోనే. ఈ ప్రక్రియకు పదిరోజుల వ్యవధి పడుతుంది. కాబట్టి వారంలోని ఏదో ఒక రోజు ఇంటిలోని నీటిని పూర్తిగా ఖాళీ చేసి డ్రై డే గా పాటిస్తే, దీని జీవితచక్రానికి విఘాతం కలిగి ప్రత్యుత్పత్తికి అంతరాయం ఏర్పడుతుంది.

● ఇళ్ల మూలలూ, చీకటి, చల్లటి ప్రదేశాలే టైగర్ దోమల ఆవాసం. ఇల్లంతా వెలుతురు, సూర్యరశ్మి ధారాళంగా వచ్చేలా చూసుకోవడంతో పాటు, దోమలు రాకుండా తలుపులకు, కిటికీలకు మెష్ అమర్చుకుంటే...ఒక్క డెంగీ దోమలే కాకుండా...మలేరియా, ఇతర వ్యాధులకు గురి చేసే దోమల్నీ నివారించినట్లు అవుతుంది.

● టైగర్ దోమ పెద్దగా ఎత్తుకు ఎగరలేదు. అందువల్ల కాళ్లు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులతో, ఫుల్‌స్లీవ్‌తో చాలావరకు రక్షణ కలుగుతుంది. ● నిల్వ నీటిలోనే దోమ గుడ్లు పెడ్తుంది కాబట్టి కొబ్బరి చిప్పలు, డ్రమ్ములు, బ్యారెల్స్, టైర్లు, కూలర్లు, పూలకుండీల కింద పెట్టే ప్లేట్లు మొదలైన వాటిల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. అలాగే వాడని డ్రమ్ముల్ని బోర్లించి ఉంచాలి.

● దోమలను తరిమివేసేందుకు మస్కిటో రిపలెంట్స్ వాడవచ్చు.

డెంగీ వస్తే ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. కొందరిలో మినహాయించి అది అందరిలోనూ ప్రమాదకరం కాదు. కాకపోతే గర్భిణులు, చిన్నారులు, పెద్దవయసు వారికి డెంగీ సోకినప్పుడు అది తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది.

చికిత్స...

డెంగీ అన్నది వైరస్ కారణంగా వచ్చేది కాబట్టి దీనికి నిర్దిష్టంగా మందులేమీ ఉండవు. అందువల్ల లక్షణాలకు మాత్రమే చికిత్స (సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్) ఇస్తారు. అంటే... అవసరమైనప్పుడు రక్తనాళం ద్వారా ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించడం, అవసరాన్ని బట్టి రక్తాన్ని, ప్లేట్‌లెట్స్‌ను, ప్లాస్మా ఎఫ్ఎఫ్‌పి (ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా) ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ ప్లేట్‌లెట్స్ కౌంట్ 20 వేల నుంచి 15 వేలు లేదా అంతకంటే తక్కువకు పడిపోతేనే ప్లేట్‌లెట్స్ ఎక్కించాలి.

పిన్‌వార్మ్ / థ్రెడ్ వార్మ్ ఇన్ఫెక్షన్ అంటే...?



కొందరు చిన్నారుల్లోని ప్రైవేట్ ప్రాంతాల్లో సన్నటి దారాల్లాంటి క్రిములు కనిపిస్తుంటాయి. మూత్ర ద్వారం నుంచి వస్తున్నట్లు కనిపించే ఇవి నిజానికి మల ద్వారం నుంచి వస్తుంటాయి. అవయవ నిర్మాణపరంగా (అనటామికల్‌గా) మూత్ర విసర్జన ప్రాంతం (యురెథ్రా)... మల ద్వారానికి దగ్గరగా ఉండటంవల్ల ఇవి మూత్ర ద్వారం నుంచి వస్తున్నట్లు అనిపిస్తుంటాయి. సన్నటి దారాల్లాంటి ఆకృతిని బట్టి వాటిని థ్రెడ్‌వార్మ్స్ లేదా పిన్‌వార్మ్స్ అంటారు. ఈ ఇన్ఫెక్షన్‌ను 'ఎంటిరోబియాసిస్' అని కూడా చెబుతారు.

యుక్తవయసుకు వచ్చిన (అడల్ట్) పిన్‌వార్మ్స్ పెద్ద పేగుల్లో నివాసముంటాయి. ప్రతి అడల్ట్ జీవి 10,000 గుడ్లు పెడుతుంది. రాత్రివేళల్లో ఆడ పిన్‌వార్మ్ పెద్దపేగు (కోలన్) నుంచి మలద్వారం (రెక్టమ్) ద్వారా బయటకు వచ్చి పిరుదుల ప్రాంతంలో గుడ్లను వదిలేస్తుంది. ఆ గుడ్లు పిరుదుల మీద, మలద్వారం పరిసరాల్ని అంటిపెట్టుకుని ఉంటాయి. కొన్ని గుడ్లు గాల్లోకి కూడా వ్యాపిస్తాయి. వాటి నుంచి బయటకు వచ్చిన లార్వాలు బయటకు పిరుదులు, మలద్వారం, మూత్రద్వారం దగ్గర తచ్చాడుతుంటాయి. దురద కారణంగా పిల్లలు అక్కడ గీరుకున్నప్పుడు అవి గోళ్లలోకి చేరుతాయి. అవే చేతుల్ని నోట్లో పెట్టుకున్నప్పుడు అవి కడుపులోంచి మళ్లీ పెద్ద పేగుల్లోకి చేరి... ఇలా జీవిత చక్రాన్ని కొనసాగిస్తుంటాయి. వాటి లైఫ్ సైకిల్ పూర్తి కావడానికి 4-6 వారాలు పడుతుంది.

వ్యాప్తి ఇలా...

పిల్లలు ఆడుకునే బొమ్మలు, బెడ్ షీట్స్, తువాళ్లూ, లోదుస్తులు, టాయిలెట్ సీట్స్ ద్వారా తేలిగ్గా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. మరీ చిన్నపిల్లల్లో వాడిన డయపర్స్‌ను పెద్దలు ముట్టుకున్న తర్వాత వేరే పిల్లలను పట్టుకున్నప్పుడు కూడా వ్యాప్తి చెందే అవకాశాలుంటాయి. అయితే ఈ పిన్‌వార్మ్ ఇన్ఫెక్షన్ పెంపుడు జంతువుల (పెట్స్) ద్వారా ఇతరులకు వ్యాపించదు.

నివారణ చర్యలివి...

● పిల్లలకు ప్రతిరోజూ రెండుపూటలా స్నానం చేయించాలి. ● పిల్లలు తరచూ చేతులు శుభ్రంగా కడుక్కునేలా తల్లిదండ్రులు అలవాటు చేయాలి. ముఖ్యంగా మలవిసర్జన తర్వాతా, మట్టిలో ఆడిన తర్వాత పిల్లలు శుభ్రంగా చేతులు కడుక్కునేలా చూడాలి. ● పిల్లల గోళ్లు ఎక్కువగా పెరగకుండా వాటిని ఎప్పటికప్పుడు కత్తిరిస్తుండాలి. ● పిల్లలు తమ గోళ్లు కొరక్కుండా చూడాలి. గోళ్లు కొరికే అలవాటు ఉంటే మాన్పించాలి. ● ఇంట్లో ఎవరికైనా పిన్‌వార్మ్ ఇన్ఫెస్టేషన్ ఉంటే వాళ్లతో పాటు మిగతావాళ్లూ చికిత్స తీసుకోవాలి. లేకపోతే ఇది తరచూ తిరగబెడుతుండే అవకాశాలు ఎక్కువ.

చికిత్స... మెబెండజోల్, ఆల్బెండజోల్, పెరెంటల్ పామోయేట్ అనే మందుల్ని తగిన కోర్సులుగా ఇవ్వడం ద్వారా దీన్ని పూర్తిగా నయం చేయవచ్చు.

పిల్లల్లో పొరబోయిందా? గొంతులో ఏదైనా ఇరుక్కుందా?

పిల్లలు తినే సమయంలో వారి గొంతులో ఏదైనా ఇరుక్కున్నపుడు పొర పోయిందని పెద్దలు అంటుంటారు. తిన్న ఆహారం కిందికి కదలడం కోసం తలపై తడుతుంటారు. కానీ గొంతులో ఇరుక్కున్న ఆహారంగానీ లేదా నాణెంలాంటి వస్తువుగానీ ఊపిరితిత్తుల్లోకి వెళ్లే వాయునాళంలోకి పోతే చాలా ప్రమాదం. ఇలా ఆహారం ఇరుక్కున్నా లేదా ఏదైనా వస్తువు గొంతులో ఇరుక్కున్నా హాస్పిటల్‌కు వెళ్లేలోపు ఈ కింద పేర్కొన్న సూచనలు పాటించాలి.

● పిల్లల నోరు బాగా తెరిపించి, నాలుక బాగా చాపేలా చేసి, గొంతులోకి వేళ్లుపోనిచ్చి చేతికి ఏదైనా తగులుతుందేమో చూడాలి. తగిలితే వెంటనే బయటకు తీసేయాలి. ● పిల్లాడి వెనక పెద్దలెవరైనా నిల్చుని, వారి రెండు చేతుల్నీ పొట్టచుట్టూ బిగించి, అకస్మాత్తుగా చేతుల్తో పట్టుబిగుస్తున్నట్లుగా కదిలించాలి. ఇది క్రమపద్ధతిలో (రిథమాటిక్‌గా) చేస్తుండాలి. దాంతో పొట్ట దగ్గర ఒత్తిడి పెరిగి, గొంతులో ఇరుక్కున్నది బయటకు రావచ్చు. దీన్ని హీమ్‌లిచ్ మెనోవర్ అంటారు.



● ఇదే గనక చాలా చిన్నపిల్లల్లో / పసిపాపల్లో చేయాల్సి వస్తే... పెద్దలు కుర్చీలో కూర్చుని, చిన్నారులు తలకిందులుగా ఉండేలా, వాళ్లను తమ కాళ్లపైన బోర్లా పడుకోబెట్టాలి. ఇలా పడుకోబెట్టాక, చిన్నారుల వీపుపై అకస్మాత్తుగా ఒత్తిడి కలిగేలా నొక్కాలి. ఇది ఎలా జరగాలంటే... చిన్నారుల నడుము నుంచి వారి రెండు భుజాల మధ్య ప్రాంతంలో మృదువుగా ఒత్తిడి కలిగేలా కదిలిస్తుండాలి. ఇది కూడా క్రమపద్ధతిలో (రిథమాటిక్‌గా) చేయాలి. ఒకవైపు పొట్ట మీద పెద్దల కాళ్ల ఒత్తిడీ, మరోవైపు వీపు మీద చేతుల ఒత్తిడి కారణంగా గొంతులో అడ్డు పడ్డ పదార్థం బయటకు వచ్చే అవకాశం ఉంది. ● ప్రథమ చికిత్సగా ఇవి చేస్తూ... వీలైనంత త్వరగా పిల్లల్ని హాస్పిటల్‌కు తరలించాలి. ఈ ప్రక్రియలతో గొంతులో ఇరుక్కున్నవి బయటకు వస్తే సరి. లేదంటే హాస్పిటల్‌లో అవసరాన్ని బట్టి ఎండోస్కోప్ వాడి, ఇరుక్కున్న పదార్థాన్ని డాక్టర్లు బయటకు తీస్తారు.